




మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 218: సోమవారం 6 ఏప్రిల్ 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



## కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటాం

పాక్ విదేశాంగ మంత్రి ఆసిఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు

.. వివరాలు 4లో

### క్షమాపణలు చెప్పినా..

## వదిలిపెట్టం

- హిమంత బిశ్వ శర్మపై చట్టపరమైన చర్యలు తప్పవు
- అస్సాంను బీజేపీ ఏటీఎంలా మార్చేశారు
- అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే జుబిన్ మృతిపై విచారణ
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజం



4



## నరకం చూపిస్తాం

హర్మూజ్ జలసంధిని మూసివేస్తే ప్రళయమే

ఇరాన్‌కు ట్రంప్ 48 గంటల అల్టిమేటం

20 రెట్లు ఎక్కువ బలంతో దాడి చేస్తాం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌హెచ్చరిక

4

## ట్రంప్‌తోనే మీకు ప్రమాదం

'ట్రంప్ కంటే మా వద్దే మీ కొడుకు సురక్షితం'

అమెరికా పైలట్ తల్లికి ఇరాన్ ఎంబసీ షాకింగ్ రిప్లై

4





## దమ్ముంటే కోర్టు తీర్పు చూపించు..

మంత్రి కొల్లు రవీంద్రకు పేర్ని నాని సవాల్

.. వివరాలు 3లో



ఏపీ తీర ప్రాంతంలో

## చేపల అక్రమ వేట

తమిళనాడు బోట్లపై ఏపీ ప్రభుత్వం ఆగ్రహం..

.. వివరాలు 3లో



## అమరావతి పునర్నిర్మాణానికి కేంద్రం భారీ అండ

.. వివరాలు 2లో

# 100 రోజుల్లో జల విప్లవం

## ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ యాక్షన్ ప్లాన్

### సాగునీటి సంఘాలకు కీలక బాధ్యతలు

### నేటి నుంచే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం

**అమరావతి, ఏప్రిల్ 5 (మనసులో మాట):** రాష్ట్రంలో నీటి ఎద్దడిని శాశ్వతంగా నివారించి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరికొత్త 'జల' సంరక్షణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. 'నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ఆయన ఆదివారం ప్రకటించారు. రాష్ట్రంలోని సుమారు 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ఏప్రిల్ 6 (రేపు) నుంచి జూలై 14వ తేదీ వరకు యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు జరగనున్నాయి. టెలీకాన్ఫరెన్స్ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు.. ఇందులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం. ప్రతి వర్షపు చుక్కను ఒడిసి పట్టుకోవాలి, భూగర్భ జలాలను పెంచాలి. అన్నమయ్య జిల్లాలో 'జలధార' పేరుతో చేపట్టిన నీటి సంరక్షణ చర్యలు అద్భుత ఫలితాలను ఇచ్చాయి. అదే స్ఫూర్తితో

మిగతా 2 లో

అణగారిన వర్గాల ఆశాజ్యోతి

## జగ్జీవన్ రామ్

సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీశాలి

సీఎం చంద్రబాబు ఘన నివాళి

2







### చౌడమ్మ హత్య కేసులో

## మాచర్ల సీఐపై వేటు

సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ

కేసును తప్పుదోవ పట్టించారనే ఆరోపణలు

లంచం తీసుకుని యువతిని అప్పగించారా?

పల్నాడు జిల్లాలో సంచలనం సృష్టించిన కామనబోయిన చౌడమ్మ పరువు హత్య కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మాచర్ల టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) తురక వెంకటరమణపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

2

## 'మావిగన్' జగన్ కొత్త ఆలోచన కాదు..

11 ఏళ్ల క్రితమే చంద్రబాబు విజన్

2015లోనే జీవో 207 ద్వారా గ్రోత్ కారిడార్ ఖరారు

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ నేత పట్టాభిరామ్

3





## విదేశాలకు వెళ్లిన అర్చకులకు గర్భగుడిలో ప్రవేశం లేదు

ఏపీ హైకోర్టు కీలక తీర్పు

2

## శ్రీకాళహస్తిలో రాజకీయ ఉద్రిక్తత

జనసేన నేత కోట వినుత ఆరోపణలు టీడీపీ ఎమ్మెల్యేపై విమర్శలు

2



## చట్టపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉంది

- రాజధాని నిర్ణయం రాష్ట్ర పరిధిలోని అంశం
- సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలగకూడదు
- అమరావతిపై సీఎంకు విజయసాయిరెడ్డి సూచనలు

3

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని కొనసాగించే విషయంలో భవిష్యత్తులో ఎదురయ్యే చట్టపరమైన చిక్కులపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయంగా ఈ అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తున్నా, న్యాయపరంగా కొన్ని లోపాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్

**సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీశాలి**

**సీఎం చంద్రబాబు ఘన నివాళి**

**ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిద్దామని పిలుపు**

**అమరావతి, ఏప్రిల్ 5:** భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సమానత్వం కోసం ఆజన్మాంతం కృషి చేసిన గొప్ప ధీశాలి జగ్జీవన్ రామ్ అని ఆయన కొనియాడారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా వేదికగా చంద్రబాబు తన సందేశాన్ని పంచుకున్నారు. విద్యార్థి దశ నుంచే అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించి, సమాజంలో చైతన్యం తీసుకువచ్చిన అరుదైన సామాజిక సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని చంద్రబాబు ప్రశంసించారు. "సుదీర్ఘ కాలం పాటు పార్లమెంటేరియన్‌గా దేశానికి సేవలందించిన ఆయన, చట్టసభల్లో తనదైన ముద్ర వేశారు. ఆఖరి శ్వాస వరకు దళిత జాతి సముద్ధరణ కోసమే తపించిన మహనీయుడు ఆయన" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన బాటలో నడవడమే ఆ మహనీయుడికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తిని భావి తరాలు ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది.

# చౌడమ్మ హత్య కేసులో మాచర్ల సీఐపై వేటు

**సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ**

**కేసును తప్పుదోవ పట్టించారనే ఆరోపణలు**

**తండ్రి నుంచి లంచం తీసుకుని యువతిని అప్పగించారా?**



**పల్నాడు, ఏప్రిల్ 5(మనసులో మాట):** పల్నాడు జిల్లాలో సంచలనం సృష్టించిన కామనబోయిన చౌడమ్మ పరువు హత్య కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మాచర్ల టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) తురక వెంకటరమణపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. బాధితురాలి హత్య కేసు విచారణలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంతో పాటు, కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్న తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. కులాంతర వివాహం చేసుకుందనే కోపంతో కన్నతండ్రే తన కుమార్తె చౌడమ్మ (21)ను దారుణంగా హత్య చేసిన ఘటన మార్చి 18న వెలుగుచూసింది. అయితే, ఈ కేసును దర్యాప్తు చేయాల్సిన సీఐ వెంకటరమణ, దీనిని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారని మొదటి నుంచి ఆరోపణలు వెల్లువెత్తాయి. పోలీసుల ప్రాథమిక విచారణలో సీఐ పాత్రపై అనుమానాలు బలపడటంతో ఉన్నతాధికారులు సీరియస్‌గా స్పందించారు. కేసు విచారణలో మరో షాకింగ్ అంశం వెలుగులోకి వచ్చింది. గతంలో బాధితురాలి ఆచూకీ కనుగొన్న సీఐ, ఆమె తండ్రి నుంచి భారీ మొత్తంలో నగదు తీసుకుని, యువతి ఇష్టానికి వ్యతిరేకంగా ఆమెను తండ్రికి అప్పగించారని ప్రచారం జరుగుతోంది. రక్షణ కోరిన యువతిని నిబంధనలకు విరుద్ధంగా కుటుంబ సభ్యులకు అప్పగించడం వల్లే ఈ హత్య జరిగిందన్న విమర్శలు రావడంతో శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. విచారణలో ప్రాథమిక ఆధారాలు లభించడంతో సీఐని సస్పెండ్ చేస్తూ ఎస్పీ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటన పల్నాడు జిల్లా పోలీసు శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# 100 రోజుల్లో 'జల' విప్లవం

మొదటి పేజీ తరువాయి



అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి సంఘాలు పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 8.7 మీటర్ల లోతున ఉన్న భూగర్భ జలాలను కనీసం 1.5 మీటర్ల మేర పెంచడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 100 రోజుల షెడ్యూల్ ప్రకటించారు. ఏప్రిల్ 6 నుంచి 15 వరకు క్షేత్రస్థాయిలో పనుల గుర్తింపు, ఏప్రిల్ 16 నుంచి 20 వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు, 21 నుంచి జూలై 9 వరకు పూడికతీత, చెక్ డ్యాంల మరమ్మతులు, గుర్రపు డెక్క తొలగింపు పనులు, జూలై 10 నుంచి 14 వరకు పూర్తి చేసిన పనులపై సమగ్ర నివేదికల సమర్పణ చేయాల్సి ఉంటుంది. ఇరిగేషన్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రతి సాగునీటి సంఘం తమ పరిధిలో 'వాటర్ బడ్జెట్' తయారు చేసుకోవాలని, ఎక్కడ ఎంత నీటి లభ్యత ఉంది, ఎంత డిమాండ్ ఉందనే లెక్కలు వేసుకోవాలని సూచించారు. మైక్రో ఇరిగేషన్ పద్ధతులను ప్రోత్సహించి నీటి వినియోగాన్ని క్రమబద్ధీకరించాలని వెల్లడించారు.

# శ్రీకాళహస్తిలో రాజకీయ ఉద్రిక్తత

- జనసేన నేత కోట వినుత ఆరోపణలు
- టీడీపీ ఎమ్మెల్యేపై విమర్శలు
- కార్యకర్తలను వేధిస్తే సహించేది లేదు
- ఇళ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే అనుమతి తీసుకోవాలా?



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 5:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. స్థానిక టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి లక్ష్యంగా జనసేన నాయకురాలు కోట వినుత తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పట్టణంలో జనసేన కార్యకర్తలను వేధింపులకు గురిచేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆమె మండిపడ్డారు. ఆదివారం శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "శ్రీకాళహస్తి పట్టణంలో జనసేన కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసే ధోరణి కనిపిస్తోంది. సొంత ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నా ఎమ్మెల్యే అనుమతి తీసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కే పరిమితమైన ఎమ్మెల్యే, ఇప్పుడు అధికారంలోకి రాగానే స్థానికంగా ఒత్తిడి రాజకీయాలు చేస్తున్నారు" అని ఆరోపించారు. అధికారులను అడ్డుపెట్టుకుని సామాన్య కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం సరికాదని హితవు పలికారు. మున్సిపల్, పోలీస్ అధికారులు తటస్థంగా వ్యవహరించడం లేదని కోట వినుత విమర్శించారు. నిబంధనల ప్రకారం జరగాల్సిన పనులను కూడా అడ్డుకుంటుంటే అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ఈ వేధింపులు ఇలాగే కొనసాగితే జనసేన పార్టీ తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉంటూనే, క్షేత్రస్థాయిలో ఇలాంటి విభేదాలు రావడం చర్చనీయాంశంగా మారింది. ప్రజాస్వామ్య విలువలను గౌరవించి, రాజకీయ కక్షసాధింపులకు స్వస్తి పలకాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై టీడీపీ శ్రేణులు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

# అమరావతి పునర్నిర్మాణానికి కేంద్రం భారీ అండ

**ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎస్ మాధవ్**



**అమరావతి, ఏప్రిల్ 5:** నవ్యాంధ్ర రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా అండగా నిలుస్తోంది. 2014 విభజన అనంతరం రాష్ట్రానికి నూతన రాజధాని అవసరాన్ని గుర్తించిన కేంద్రం, అప్పటి నుంచి నేటి వరకు నిరంతర ఆర్థిక, రాజకీయ మద్దతును అందిస్తూ వస్తోందని ఎపి చీఫ్ పివిఎన్ మాధవ్ వివరించారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రాజధాని నిర్మాణానికి తొలి విడతగా ₹1,500 కోట్లను మోదీ ప్రభుత్వం విడుదల చేసింది దీనికి అదనంగా అత్యవసర మౌలిక సదుపాయాల కల్పన కోసం మరో ₹1,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయాన్ని అందించిందన్నారు. 2015 అక్టోబర్ 22న స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్దండరాయునిపాలెంలో అమరావతికి శంకుస్థాపన చేయడం ద్వారా ఈ ప్రాజెక్టుకు జాతీయ స్థాయి ప్రాముఖ్యతను కల్పించారు. 2015 నుంచి 2018 మధ్య కాలంలో అమరావతి అభివృద్ధికి కేంద్రం ఆర్థిక వెన్నెముకగా నిలిచింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు , హడ్కో వంటి సంస్థల ద్వారా దాదాపు ₹26,000 కోట్ల ఆర్థిక సహకారాన్ని కేంద్రం సులభతరం చేసింది. ఈ నిధులతోనే నగరానికి కీలకమైన ప్రధాన రహదారులు, విద్యుత్ గ్రిడ్లు, నీటి పైపులైన్లు వంటి మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేయబడ్డాయి . అలాగే రాజధాని సమీపంలో ఐఐటీ , ఎయిమ్స్ వంటి ప్రతిష్టాత్మక విద్యా, వైద్య సంస్థల ఏర్పాటుకు కేంద్రం భారీగా నిధులు వెచ్చించిన విషయం గుర్తు చేశారు. 2019-2024 మధ్య కాలంలో రాజధాని పనులు స్తంభించినప్పటికీ, 2024లో కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడటంతో అమరావతికి మళ్ళీ పూర్వవైభవం లభించింది. ఈ బిల్లు ద్వారా అమరావతికి శాశ్వత చట్టబద్ధత లభించింది, తద్వారా భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ విధానాన్ని మార్చే అవకాశం లేకుండా కేంద్రం పటిష్టమైన చర్యలు తీసుకుంది. అమరావతి ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, "డబుల్ ఇంజిన్" సర్కార్ రాజధానిని రికార్డు వేగంతో అభివృద్ధి పథంలో నడిపిస్తోందని మాధవ్ బిజెపి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు

# పిడుగుపాటుకు తల్లీకుమార్తె మృతి..

**శ్రీకాకుళం:** జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. మందస మండలం బి.కేసుపురంలో పిడుగుపాటుకు గురై ఇద్దరు మృతిచెందారు. గ్రామానికి చెందిన తల్లీకూతురు మడియ కృష్ణవేణి(35), మడియ యోగేశ్వరి(15) ఇవాళ(ఆదివారం) వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లారు. పనులు చేస్తుండగా ఒక్కసారిగా మేఘాలు అలుముకున్నాయి. భారీ వర్షం మట్నదలైంది. దీంతో తల్లీకూతురు ఇద్దరూ అక్కడే ఉన్న ఓ చెట్టు కిందకు పరుగులు తీశారు. అప్పటికే ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తోంది. ఎటూ వెళ్లలేక వారిద్దరూ ఆ చెట్టు కిందే ఉండిపోయారు. అయితే, ఒక్కసారిగా పెద్ద శబ్దంతో భారీ పిడుగు పడడంతో కృష్ణవేణి, యోగేశ్వరి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇది గమనించిన పక్క చేనులో పనికి వచ్చిన వ్యవసాయ కూలీలు హుటాహుటిన వారి వద్దకు పరుగులు తీశారు. బాధితులిద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికే వారు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. బంధువులు, గ్రామస్థులు సైతం కన్నీటిపర్యంతం అయ్యారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.



# టెర్రర్ లింక్స్ కేసులో బలం లేదు

**నిందితుల తరపు న్యాయవాది**

**అమరావతి, ఏప్రిల్ 5:** ఉగ్రవాద సంస్థలకు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. పోలీసులు విజయవాడకు చెందిన రెహ్మతుల్లా షరీఫ్, డానిష్, సొహైల్ బేగ్.. హైదరాబాద్‌కు చెందిన సయిదా బేగం.. బళ్లారికి చెందిన అబ్దుల్ సలాంలను కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. విచారణ ఆదివారంతో ముగుస్తుంది. ఐదవ రోజు కస్టడీలో భాగంగా ఏటీఎస్, ఎన్ఐఏ ఇంటెలిజెన్స్ అధికారులు టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో ఐదుగురిని విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిందితుల తరఫు న్యాయవాది సలీం మాట్లాడుతూ.. 'ఈ రోజుతో ఐదుగురి కస్టడీ ముగుస్తుంది. టెర్రర్ లింక్స్ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతుంది. కేసులో ఎటువంటి బలం లేదు. పోలీసులు ఫారిన్ హ్యాండ్లర్ గురించి కూడా విచారిస్తున్నారు. అరెస్టయిన వాళ్లంతా నిరుపేదలు. వాళ్లు టెర్రరిజం వైపు వెళ్లాలని అనుకోలేదు. రాడికల్ భావజాలానికి మాత్రమే ఆకర్షితులయ్యారు. కేరళలో ఐఎస్ఐఎస్ జెండాలు ఉన్న టీ షర్ట్స్ వేసుకున్న కేసులో నిందితులను నిర్దోషులుగా తేల్చి విడుదల చేశారు. ఈ కేసులో వీళ్లు పోస్టులు మాత్రమే పెట్టారు. ఎటువంటి దేశ వ్యతిరేక చర్యలకు దిగలేదు' అని అన్నారు.

# విదేశాలకు వెళ్లిన అర్చకులకు గర్భగుడిలో ప్రవేశం లేదు

**ఏపీ హైకోర్టు కీలక తీర్పు**

**అమరావతి, ఏప్రిల్ 5:** ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాల్లో అర్చకులు నిర్వహించే పూజా కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్ర హైకోర్టు అత్యంత కీలకమైన తీర్పును వెలువరించింది. విదేశీ పర్యటనలు చేసి వచ్చిన అర్చకులు ఆలయాల్లోని ప్రధాన గర్భాలయంలోకి ప్రవేశించి పూజలు చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఆగమ శాస్త్ర నియమాలు, శృంగేరి శారదా పీఠం నిర్దేశించిన మార్గదర్శకాలు మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ గతంలో జారీ చేసిన సర్క్యులర్‌లను తు.చ. తప్పకుండా అమలు చేయాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మార్చి 30న తుది ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానానికి చెందిన శ్రీచక్ర నవావరణ అర్చన పారాయణదారు డీఎస్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం సోమయాజి ఈ అంశంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. 2010లో ధార్మిక పరిషత్ జారీ చేసిన నిబంధనలను, శృంగేరి శారదా పీఠాధిపతి జగద్గురువు భారతీ తీర్థ స్వామి వారు విడుదల చేసిన ప్రామాణిక మార్గదర్శకాలను ఆలయాల్లో సరిగ్గా అమలు చేయడం లేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

-- నిబంధనలు ఏం చెబుతున్నాయి?

పిటిషనర్ తరపు న్యాయవాది కేఆర్ శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ.. సనాతన ధర్మం, ఆగమ శాస్త్రం ప్రకారం అర్చకులు విదేశాలకు వెళ్లకూడదని, అత్యవసర పరిస్థితుల్లో వెళ్లినా తిరిగి వచ్చాక గర్భగుడిలో పూజలు చేసే అర్హతను కోల్పోతారని వివరించారు. అలాంటి వారు కేవలం ఆలయ ప్రాంగణం బయట జరిగే వ్రతాలు, ఇతర సాధారణ పూజల్లో మాత్రమే పాల్గొనవచ్చు. త్రికాల సంధ్యావందనం, వేద అధ్యయనం, మంత్ర జపం, కఠినమైన ఆహార నియమాలు పాటించే వారు మాత్రమే గర్భగుడి పూజలకు అర్హులు. విదేశాలకు వెళ్లి సంప్రదాయ విరుద్ధంగా క్షవరం చేయించుకోవడం, జుట్టు కత్తిరించుకోవడం వంటి పనులు చేసిన వారు గర్భగుడి ప్రవేశానికి అనర్హులని కోర్టుకు నివేదించారు. ఈ




వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. శృంగేరి పీఠం మార్గదర్శకాలను, శాఖాపరమైన సర్క్యులర్‌లను తప్పనిసరిగా అమలు చేయాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్‌లను ఆదేశించింది. హైకోర్టు తాజా తీర్పుతో రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో అర్చకుల నియామకాలు మరియు గర్భాలయ పూజల విషయంలో నిబంధనలు మరింత కఠినతరం కానున్నాయి.



# ఏపీ తీర ప్రాంతంలో చేపల అక్రమ వేట..

**తమిళనాడు బోట్లపై ఏపీ ప్రభుత్వం ఆగ్రహం..**

**రంగంలోకి స్పెషల్ టాస్క్ ఫోర్స్**

**మన మత్స్య సంపదను కొల్లగొడితే ఊపేక్షించం**

**24 గంటలూ సముద్రంలో గస్తీకి సీఎం చంద్రబాబు ఆదేశం**

**నెల్లూరు:** ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో తమిళనాడు బోట్లు తిరగడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ అయినట్లు గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఏపీ తీర ప్రాంతంలోని బంగాళాఖాతంలోకి ఆ రాష్ట్ర బోట్లు అక్రమంగా చొరబడి చేపల వేట చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు తమిళనాడు బోట్లను ఎదుర్కొనేందుకు టాస్క్ ఫోర్స్‌ను రంగంలోకి దింపినట్లు మంత్రి వెల్లడించారు. మన రాష్ట్ర మత్స్య సంపదను తమిళనాడు మత్స్యకారులు కొల్లగొడుతున్నారని.. అందుకే ఆధునిక స్పీడ్ బోట్ల సహాయంతో టాస్క్ ఫోర్స్ గస్తీ కాస్తోందని పేర్కొన్నారు. మెరైన్ బోట్ల ద్వారా చేపల అక్రమ వేటకు అడ్డుకట్ట వేసేందుకు సీఎం చంద్రబాబు సర్కార్ చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు తెచ్చి మరీ ఏపీ మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై ప్రతిపక్షం లేనిపోని ఆరోపణలు చేస్తూ అనుమానాలు సృష్టిస్తోందని మంత్రి కొల్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. జువ్వలదిన్నె హార్బర్ వద్ద సాగర్ డిఫెన్స్‌కి 7.5 ఎకరాలు మాత్రమే ఏపీ ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. పులికాట్‌లో పూడిక తొలగించేందుకు చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. కృష్ణపట్నం పోర్ట్ వద్ద జెట్టీల ఏర్పాటుకూ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఏపీ తీరంలో తమిళనాడు, పాండిచ్చేరి బోట్ల ఆగడాలు, అక్రమ చేపల వేటని అస్సలు ఊపేక్షించవద్దని సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారని మెరైన్ ఐజీ గోపీనాథ్ తెలిపారు. దీంతో తీరంలో 24గంటలూ గస్తీ ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 4 బోట్లలో టాస్క్ ఫోర్స్ బృందాలు ముమ్మర గస్తీ కాస్తున్నట్లు ఆయన తెలిపారు. మరో 4 బోట్లు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఐజీ వెల్లడించారు. ఇటీవల కాలంలో మూడు ఇతర రాష్ట్రాల బోట్లని టాస్క్ ఫోర్స్ బృందాలు పట్టుకున్నట్లు తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్‌లో మెరైన్ ఐజీ గోపీనాథ్, డీఎస్పీలు ఘట్టమనేని శ్రీనివాసరావు, గొట్టిపాటి చెంచుబాబు, శ్రీధర్, శ్రీనివాసులు, బాలిరెడ్డి పర్యటించారు. సముద్రంలో సుమారు 30 నాటికల్ మైళ్లు బోటులో వెళ్లి పరిశీలించారు.

# నేడు అనంతపురం జిల్లాలో సీఎం పర్యటన

**సాగునీటి భద్రతపై కీలక సమీక్షలు**

**హంద్రీనీవా విస్తరణ, సాగునీటి సంఘాలతో సమావేశం**

**యాడికిలో 'ప్రజావేదిక' బహిరంగ సభ**



**అమరావతి, ఏప్రిల్5:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు(సోమవారం) అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. హంద్రీనీవా, సాగునీటి భద్రత వంటి పలు అంశాలపై కీలక సమీక్షలు, చర్చలు చేయనున్నారు. ఈ మేరకు సీఎం పర్యటన షెడ్యూల్ విడుదలైంది. సోమవారం ఉదయం 10:30కు అమరావతి నుంచి అనంతపురానికి సీఎం చంద్రబాబు బయలుదేరుతారు. మధ్యాహ్నం 12:10 గంటలకు వేములపాడు చేరుకుంటారు. సాయంత్రం 7:35 గంటలకు తిరిగి అమరావతికి బయలుదేరుతారు. ఈ పర్యటన సందర్భంగా రైతులు, సాగునీటి సంఘాలు, అధికారులు, టీడీపీ శ్రేణులతో సీఎం చంద్రబాబు సమావేశం అవుతారు. మట్నదటగా తాడిపత్రి నియోజకవర్గంలో సాగునీటి భద్రతపై సీఎం చంద్రబాబు సమీక్షించనున్నారు. ఇందుకు యాడికిలో సాగునీటి సంఘాలు, రైతులు, అధికారులతో సమావేశం కానున్నారు. అనంతరం హంద్రీనీవా కాలువ నీటి ప్రయోజనాలపైనా రైతులతో చర్చిస్తారు ముఖ్యమంత్రి. కాలువ విస్తరణ, సాగు విస్తీర్ణంపైనా సమీక్షిస్తారు. నీటి నిర్వహణ, భూగర్భ జలాలపై రైతులు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. సాగునీటి సంఘాలకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అందించనున్నారు. అనంతరం యాడికి మార్కెట్ యార్డ్ వద్ద ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించనున్నారు. ఆ తర్వాత వేములపాడు సమీపంలోని పెండేకల్లు రిజర్వాయర్ పనులను పరిశీలిస్తారు చంద్రబాబు. ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, హాఫ్ మూన్ వ్యవసాయాన్నీ పరిశీలించనున్నారు. అనంతరం స్థానిక నేతలు, కార్యకర్తలతో సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. రానున్న కాలంలో పార్టీ కార్యక్రమాలపై వారికి దిశానిర్దేశం చేయనున్నారు. నియోజకవర్గానికి సంబంధించి పలు వ్యూహాత్మక నిర్ణయాలను తీసుకోనున్నారు.

# 'చట్టపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉంది'

- రాజధాని నిర్ణయం రాష్ట్ర పరిధిలోని అంశం
- సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలగకూడదు
- అమరావతిపై సీఎంకు విజయసాయిరెడ్డి సూచనలు



**అమరావతి, ఏప్రిల్ 5:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని కొనసాగించే విషయంలో భవిష్యత్తులో ఎదురయ్యే చట్టపరమైన చిక్కులపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయంగా ఈ అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తున్నా, న్యాయపరంగా కొన్ని లోపాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆదివారం ఆయన సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పలు సూచనలు చేస్తూ వరుస ట్వీట్లు చేశారు. "రాజధానిని నిర్ణయించడం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని 2020లో కేంద్ర ప్రభుత్వమే హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఇప్పుడు అదే కేంద్రం చట్టం ద్వారా రాజధానిని నిర్ధారించడం తన పాత వైఖరిని తానే వ్యతిరేకించుకున్నట్లు అవుతుంది" అని విజయసాయి పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3, 4 ప్రకారం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు మాత్రమే కేంద్రానికి అధికారం ఉంటుందని, ఒక శాశ్వత రాజధానిని నిర్దేశించే అధికారం లేదని ఆయన వాదించారు. రాజధాని ఎంపిక అనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక విధి అని గుర్తు చేశారు. కేంద్రం ఒక చట్టం ద్వారా రాజధానిని రాష్ట్రంపై రుద్దడం సమాఖ్య వ్యవస్థ ప్రాథమిక స్వరూపాన్నే దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఏ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోనూ రాజధానిని కేంద్రం నిర్దేశించిన దాఖలాలు లేవని ఆయన స్పష్టం చేశారు.

**న్యాయస్థానాల్లో సవాళ్లు ఎదురైతే?**

ఒకవేళ ఈ అంశంపై ఎవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే, చట్టపరమైన ప్రాతిపదిక లేనందున కోర్టులు దీనిని కొట్టివేసే ప్రమాదం ఉందని విజయసాయిరెడ్డి హెచ్చరించారు. అలా జరిగితే రాష్ట్ర పాలనలో మళ్లీ అనిశ్చితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజధాని అనేది చట్టం ద్వారా రుద్దబడటం కాకుండా.. ఆర్థిక వెసులుబాటు, పరిపాలనా సౌలభ్యం, ప్రజా పెట్టుబడుల ఆధారంగా సహజంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ న్యాయపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సలహా ఇచ్చారు.

# 'మావిగన్' జగన్ కొత్త ఆలోచన కాదు..

- 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు విజన్
- 2015లోనే జీవో 207 ద్వారా గ్రోత్ కారిడార్ ఖరారు
- అమరావతి అభివృద్ధిని అడ్డుకున్నది వైసీపీనే
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ నేత పట్టాభిరామ్



**విజయవాడ, ఏప్రిల్ 5:** విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం ప్రాంతాలను కలుపుతూ 'మావిగన్' పేరుతో గ్రోత్ కారిడార్‌ను అభివృద్ధి చేస్తామన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ నేత కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రంగా స్పందించారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ ఇప్పుడు చెబుతున్నది కొత్త విషయమేమీ కాదని, 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు నాయుడు ఈ ప్రణాళికను రూపొందించారని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లోనే చంద్రబాబు అన్ని ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారని పట్టాభి గుర్తుచేశారు. "2015 సెప్టెంబర్ 22న జారీ చేసిన జీవో నంబర్ 207ను ఒక సారి చూస్తే జగన్ గారికి అర్థమవుతుంది. మచిలీపట్నం నుంచి ఎడ్లపాడు వరకు ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనేది నాడే చంద్రబాబు నిర్ణయించారు. అందుకే 8,350 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో సీఆర్డీఏను ఏర్పాటు చేశారు. ఈ మ్యాప్ చూస్తే ఎవరికైనా చంద్రబాబు విజన్ ఏమిటో అర్థమవుతుంది" అని వ్యాఖ్యానించారు.

**అభివృద్ధిని అడ్డుకుని ఇప్పుడు ప్రేమ నటిస్తారా?**

మూడు రాజధానుల పేరుతో అమరావతి ప్రాంత అభివృద్ధిని ఐదేళ్ల పాటు జగన్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని పట్టాభి మండిపడ్డారు. సీఆర్డీఏ చట్టాన్ని రద్దు చేయడానికి ప్రయత్నించి, ఇప్పుడు మళ్లీ అదే ప్రాంతంపై ప్రేమ ఒలకబోయడం విడ్డూరంగా ఉందన్నారు. బిల్లుకు, తీర్మానానికి ఉన్న వ్యత్యాసం తెలియకుండా వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్రం సూచన మేరకే అసెంబ్లీలో అమరావతిపై తీర్మానం చేశామని, పార్లమెంటు ఆమోదించిన చట్టాన్ని మార్చే శక్తి ఏ రాష్ట్ర అసెంబ్లీకి లేదని ఆయన హితవు పలికారు.

**కూటమి ప్రభుత్వంలో వేగంగా అభివృద్ధి**

ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, లోకేష్ నేతృత్వంలో అమరావతి పనులు మళ్లీ వేగం పుంజుకున్నాయని పట్టాభి తెలిపారు. రాజధాని నిర్మాణంతో పాటు ఉత్తరాంధ్రకు అదానీ డేటా సెంటర్, రాయలసీమకు పరిశ్రమలు, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు వంటి అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ధీమా వ్యక్తం చేశారు.

# జగన్ పాలన.. 'తుగ్లక్' పాలన

- మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట
- విశ్వసనీయత గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదు
- మంత్రులు అచ్చెన్నాయుడు, పార్థసారథి ఫైర్



**అమరావతి, ఏప్రిల్ 5:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీరుపై రాష్ట్ర మంత్రులు కే అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ఐదేళ్ల పాలనను చరిత్రలోని 'తుగ్లక్' పాలనతో పోలుస్తూ ఎద్దేవా చేశారు. ఆదివారం వేర్వేరుగా నిర్వహించిన మీడియా సమావేశాల్లో మంత్రులు జగన్ వైఖరిని ఎండగట్టారు.

**జగన్‌ను చూస్తే తుగ్లక్ గుర్తొస్తున్నారు: మంత్రి పార్థసారథి**

మంగళగిరిలో మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ.. "చరిత్రలో తుగ్లక్ గురించి వినడమే తప్ప చూడలేదు.. కానీ జగన్మోహన్ రెడ్డిని చూస్తుంటే ఆ తుగ్లక్ పాలనే గుర్తొస్తోంది" అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర భవిష్యత్తుతో జగన్ మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. తాను చెప్పిందే వేదం అనే అహంకార ధోరణి వల్లే ప్రజలు ఎన్నికల్లో జగన్‌కు తగిన బుద్ధి చెప్పారని పార్థసారథి వ్యాఖ్యానించారు. చంద్రబాబుపై నమ్మకంతో రాజధాని కోసం భూములిచ్చిన రైతులను అవమానించిన వైసీపీకి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని ఆయన హెచ్చరించారు.

**అమరావతిపై అంత కక్ష ఎందుకు?: మంత్రి అచ్చెన్నాయుడు**

మరోవైపు టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. జగన్‌కు తెలుగు జాతిపైనా, అమరావతిపైనా ఎందుకంత కక్ష అని ప్రశ్నించారు. "మొదట ప్రతిపక్ష నేతగా అమరావతికి మద్దతు తెలిపి, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టారు. అలాంటి వ్యక్తికి విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడుంది?" అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించామని, అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



# దమ్ముంటే కోర్టు తీర్పు చూపించు.. బినామీలను బయటపెట్టు

- బందరు అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- ప్లాన్ లేని మీ భవనాలపై చర్యలు తీసుకునే దమ్ముందా?
- మంత్రి కొల్లు రవీంద్రకు పేర్ని నాని సవాల్

**మచిలీపట్నం, ఏప్రిల్ 5:** ఆంధ్రప్రదేశ్ మంత్రి కొల్లు రవీంద్ర చేసిన విమర్శలపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, జనసేన కార్యకర్త ఇంటి కూల్చివేత వ్యవహారంలో ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. దమ్ముంటే తనపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపాలని కొల్లు రవీంద్రకు బహిరంగ సవాల్ విసిరారు. "జనసేన కార్యకర్త ఇంటిని కూల్చేస్తే బాధితుడికి అండగా నిలవడానికి నేను వెళ్లాను. కోర్టు తీర్పు ప్రకారమే కూల్చివేతలు చేపట్టామని చెబుతున్నారు కదా.. ఆ తీర్పు కాపీని బయటపెట్టే దమ్ముందా? నేను అక్రమంగా ఎవరి ఆస్తులను కూల్చలేదు. రోడ్డు విస్తరణ సమయంలో కోర్టు ఆదేశాల మేరకే అధికారులు చర్యలు తీసుకున్నారు. ఒకవేళ నేనే అక్రమంగా కూల్చివేయిస్తే, ఇప్పుడు మీదే ప్రభుత్వం కదా.. ఆధారాలు తీసి నాపై కేసు పెట్టించండి" అని పేర్ని నాని సవాల్ చేశారు. కావాలంటే తన కాల్ డేటా కూడా చెక్ చేసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. తనకు బినామీలు ఉన్నారని చేస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. "నా బినామీల కోసం నేను ఏదైనా చేసి ఉంటే బినామీ చట్టాన్ని ఉపయోగించి చర్యలు తీసుకోండి. మీకు ఆ సత్తా లేదా? బందరు కోటలో మీరు కట్టిన ఇంటికి, మార్కెట్‌లోని మీ కాంప్లెక్స్‌కు ప్లాన్ లేదు. లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద కట్టిన భవనాలకు ప్లాన్లు లేవు. నేను చెప్పేవి అన్నీ ఆన్ రికార్డు విషయాలు. ప్లాన్ లేని భవనాల లిస్ట్ ఇస్తా.. వాటిని కూల్చే దమ్ము మీకు ఉందా?" అని నిలదీశారు. 2004 నుంచి 2014 వరకు, ఆపై వైఎస్సార్‌సీపీ హయాంలో బందరు అభివృద్ధికి తానే కృషి చేశానని పేర్ని నాని పేర్కొన్నారు. "అందరినీ ఒప్పించి బందరులో రోడ్డు విస్తరణ చేపట్టింది నేను. గతంలో మీరు మంత్రిగా ఉన్నప్పుడు, ఇప్పుడు రెండేళ్లలో బందరుకు మీరు ఏం చేశారో చెప్పగలరా? బందరు అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు" అని విమర్శించారు. విజయవాడ కేంద్రంగా కొల్లు రవీంద్ర ఆరు న్యూస్ ఛానళ్లను నడిపిస్తున్నారని ఆయన ఆరోపించారు. మంత్రి పదవిలో ఉండి బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు.



# శత్రువుల వేట నుంచి 'మా వాడిని రక్షించాం'

## అమెరికా పైలట్ రెస్క్యూపై ట్రంప్ సంచలన ప్రకటన

## ఇరాన్ గడ్డపై అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్

## యుద్ధ విమానాలతో వెళ్లి కాపాడుకొచ్చిన అమెరికా సైన్యం

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** ఇరాన్ గగనతలంలో కూలిపోయిన ఎఫ్-15ఈ ఫైటర్ జెట్‌కు చెందిన రెండో పైలట్‌ను అమెరికా సైన్యం అత్యంత సాహసోపేతంగా రక్షించింది. దాదాపు రెండు రోజుల పాటు శత్రువుల కళ్లుగప్పి ఇరాన్ పర్వత ప్రాంతాల్లో తలదాచుకున్న సదరు పైలట్‌ను క్షేమంగా వెనక్కి తీసుకొచ్చినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. అమెరికా సైనిక చరిత్రలోనే ఇది ఒక అద్భుతమైన 'సెర్చ్ అండ్ రెస్క్యూ' ఆపరేషన్ అని ఆయన అభివర్ణించారు. తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఈ విషయాన్ని వెల్లడిస్తూ.. "మా వాడిని రక్షించాం! ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ఆయుధాలతో కూడిన డజన్ల కొద్దీ విమానాలను పంపి, నా ఆదేశాల మేరకు మన అధికారిని సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చాం. ఆయనకు కొన్ని గాయాలయ్యాయి, కానీ త్వరలోనే కోలుకుంటారు" అని ట్రంప్ పోస్ట్ చేశారు. శత్రువుల వేట కొనసాగుతున్నా, తమ సైనికాధికారులు 24 గంటల పాటు పైలట్‌ను పర్యవేక్షిస్తూనే ఉన్నారని ఆయన వివరించారు.

### గోప్యంగా ఉంచిన ఆపరేషన్

కొన్ని రోజుల క్రితం యుద్ధ విమానం కూలిపోయిన వెంటనే ఒక పైలట్‌ను రక్షించగా, రెండో పైలట్ కోసం జరిగిన గాలింపును అమెరికా అత్యంత గోప్యంగా ఉంచింది. రెస్క్యూ ఆపరేషన్‌కు ఎటువంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. "శత్రు భూభాగంలో ఇద్దరు పైలట్లను వేర్వేరుగా, క్షేమంగా కాపాడటం చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ ఆపరేషన్‌లో ఒక్క అమెరికన్ సైనికుడికి కూడా హాని జరగలేదు. ఇది ఇరాన్ గగనతలంపై మా ఆధిపత్యాన్ని రుజువు చేస్తోంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### ఇరాన్ రివార్డు ప్రకటన వృథా

మరోవైపు, పైలట్ ఆచూకీ తెలిపిన వారికి ఇరాన్ ప్రభుత్వం 60,000 డాలర్ల రివార్డును కూడా ప్రకటించింది. పైలట్ తమ వద్దే ఉన్నాడని, సజీవంగా అప్పగిస్తే బహుమతి ఇస్తామని ఇరాన్ మీడియా ప్రచారం చేస్తున్న తరుణంలోనే.. అమెరికా సైన్యం మెరుపు దాడి తరహాలో ఈ ఆపరేషన్‌ను పూర్తి చేయడం విశేషం. మధ్య ఇరాన్‌లోని కోగిలుయే అండ్ బోయర్-అహ్మద్ ప్రావిన్స్‌లో ఈ విమానం కూలిపోయినట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ రెస్క్యూ ఆపరేషన్ విజయవంతం కావడంతో అమెరికా రక్షణ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# 'నరకం చూపిస్తాం'

## హర్మూజ్ జలసంధిని మూసివేస్తే ప్రళయమే

## ఇరాన్‌కు ట్రంప్ 48 గంటల అల్టిమేటం

## 20 రెట్లు ఎక్కువ బలంతో దాడి చేస్తాం

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌హెచ్చరిక




**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ ప్రభుత్వానికి అత్యంత కఠినమైన హెచ్చరిక జారీ చేశారు. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన 'హర్మూజ్ జలసంధి'ని మూసివేసే ప్రయత్నం చేస్తే, కేవలం 48 గంటల్లోనే ఇరాన్ 'నరకం' చూడాల్సి ఉంటుందని అల్టిమేటం ఇచ్చారు. తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా-ఇజ్రాయెల్ కూటమి మరియు ఇరాన్ మధ్య యుద్ధం నాలుగో వారానికి చేరిన తరుణంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "హర్మూజ్ జలసంధి ద్వారా అంతర్జాతీయ చమురు సరఫరాను అడ్డుకోవాలని చూస్తే, అమెరికా 20 రెట్లు ఎక్కువ బలంతో విరుచుకుపడుతుంది. ప్రళయం విరుచుకుపడటానికి కేవలం 48 గంటలే మిగిలి ఉంది. సమయం మించిపోకముందే ఒక ఒప్పందానికి రండి" అని ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించారు. ఇప్పటికే యుద్ధ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో, ఇరాన్ లోని పవర్ ప్లాంట్లపై కూడా దాడులు చేస్తామని ఆయన బెదిరించారు. హర్మూజ్ జలసంధి భద్రత విషయంలో ట్రంప్ మరో కీలక ప్రక్రియను వెల్లడించారు. ఇకపై ఆ ప్రాంతంలో చమురు నౌకల భద్రత బాధ్యతను అమెరికా తీసుకోదని స్పష్టం చేశారు. "చమురు అవసరమైన దేశాలు తమ నౌకలను తామే రక్షించుకోవాలి లేదా అమెరికా నుంచి చమురు కొనుగోలు చేయాలి" అని ఆయన ఖరాకండిగా చెప్పారు.

### అంతర్జాతీయంగా ఆందోళన

ట్రంప్ అల్టిమేటంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. ఒకవేళ ఇరాన్ పర్యవసానాలను లెక్కచేయకుండా జలసంధిని మూసివేస్తే, అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కోలుకోలేని దెబ్బ తీస్తుందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, ఇరాన్ చమురు ఎగుమతులపై ఇప్పటికే విధించిన ఆంక్షలు ఆ దేశ ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చాయి. ట్రంప్ ఇచ్చిన 48 గంటల గడువు ముగిసేలోపు ఇరాన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.

# ట్రంప్‌తోనే మీకు ప్రమాదం

- 'ట్రంప్ కంటే మా వద్దే మీ కొడుకు సురక్షితం'
- అమెరికా పైలట్ తల్లికి ఇరాన్ ఎంబసీ షాకింగ్ రిప్లై

**వాషింగ్టన్/టెహ్రాన్, ఏప్రిల్ 5:** అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధ జ్వాలలు ఇప్పట్లో చల్లారేట్టు లేవు. శుక్రవారం తమ దళాలు రెండు అమెరికన్ సైనిక విమానాలను కూల్చివేసినట్లు ఇరాన్ ప్రకటించడంతో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ ఘటనలో ఒక పైలట్‌ను రక్షించగా, మరొకరు గల్లంతయ్యారు. ఈ నేపథ్యంలో, తన కొడుకు (పైలట్) ఆచూకీ తెలియడం లేదంటూ ఓ అమెరికన్ మహిళ సోషల్ మీడియాలో వ్యక్తం చేసిన ఆవేదనకు ఇరాన్ రాయబార కార్యాలయాలు ఊహించని రీతిలో సమాధానం ఇచ్చాయి. "ఈ రాత్రి కూల్చివేయబడిన రెండు ఎఫ్-15 విమానాల పైలట్ల కోసం ప్రార్థించండి. నా కొడుకుల్లో ఒకడు ఫైటర్ పైలట్. అతని నుంచి లేదా అతని యూనిట్ నుంచి ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు. నా గుండె ఆందోళనతో నిండిపోయింది," అంటూ ఆ తల్లి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ పోస్టుపై పాకిస్థాన్‌లోని ఇరాన్ ఎంబసీ తీవ్రంగా స్పందించింది. "మీ కొడుకులు డొనాల్డ్ ట్రంప్ వద్ద కంటే ఇరాన్ కస్టడీలో ఎక్కువ సురక్షితంగా ఉంటారని నమ్మండి. అతను అమెరికన్ రెస్క్యూ టీముల చేతిలో పడకుండా, ఇరాన్ చేత బంధించబడి ఉండాలని ప్రార్థించండి. ముస్లింలుగా, నాగరిక ఇరానియన్లుగా బందీలను గౌరవంగా ఎలా చూసుకోవాలో మాకు తెలుసు," అని పేర్కొంది. ఇదే తరహాలో దక్షిణాఫ్రికాలోని ఇరాన్ ఎంబసీ కూడా, "మేము బందీలతో జియోనిస్టుల్లా వ్యవహరించం. మాకు ఇరానియన్ నాగరికత ఉంది. అమెరికాలా రాతియుగంలో జీవించడం లేదు" అని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించినప్పటి నుంచి ఈ యుద్ధం కొనసాగుతోంది. అప్పటి నుంచి మధ్యప్రాచ్యం అంతటా ఇరాన్ ప్రతీకార దాడులకు దిగుతోంది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు



1,900 మందికి పైగా మరణించారు. గల్లంతైన పైలట్ కోసం అమెరికా డ్రోన్లు, విమానాలతో ముమ్మరంగా గాలిస్తోంది. మరోవైపు, ఆ పైలట్ పారాషూట్‌తో దిగినట్లు తమ వద్ద సమాచారం ఉందని, అతన్ని సజీవంగా అప్పగిస్తే బహుమతి ఇస్తామని ఇరాన్ మీడియా ప్రకటించడం గమనార్హం. ఓ సైనిక ఘటనకు మానవత్వపు కోణాన్ని జోడిస్తూనే, తమ ప్రచారాన్ని ఇరాన్ బలంగా వినిపించడం ఈ ఘటనలో కీలకాంశంగా మారింది.

# రాజకీయాలు, కుటుంబం వేర్వేరు

- భర్త నామినేషన్ వేడుకలో మెరిసిన కుష్బూ
- మధురై సెంట్రల్ నుంచి సుందర్ సి పోటీ
- అన్నాడీఎంకే కూటమి అభ్యర్థిగా బరిలోకి



**మధురై, ఏప్రిల్ 5:** రాజకీయ సిద్ధాంతాలు వేరైనా కుటుంబ బంధం గొప్పదని ప్రముఖ నటి, బీజేపీ నాయకురాలు కుష్బూ చాటిచెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆమె భర్త, ప్రముఖ దర్శకుడు, నటుడు సుందర్ సి శనివారం మధురై సెంట్రల్ నియోజకవర్గం నుంచి తన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీల పరంగా కుష్బూ బీజేపీలో ఉన్నప్పటికీ, అన్నాడీఎంకే కూటమి తరఫున పోటీ చేస్తున్న తన భర్తకు మద్దతుగా ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొనడం అందరి దృష్టిని ఆకర్షించింది. సుందర్ సి 'పుదియ నీతి కట్చి' పార్టీ తరఫున బరిలోకి దిగుతున్నారు. అయితే, పొత్తులో భాగంగా అన్నాడీఎంకేకు కేటాయించిన ఈ స్థానంలో ఆయన 'రెండాకుల' గుర్తుపై పోటీ చేయనున్నారు. శనివారం జరిగిన ఈ నామినేషన్ కార్యక్రమంలో పుదియ నీతి కట్చి వ్యవస్థాపకుడు ఏ.సి. షణ్ముగంతో పాటు అన్నాడీఎంకే కూటమికి చెందిన కీలక నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భర్త వెంటే ఉండి నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్న కుష్బూ, కుటుంబ సభ్యురాలిగా ఆయనకు తన పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సుందర్ సి రాకతో మధురై సెంట్రల్ నియోజకవర్గంలో పోరు ఆసక్తికరంగా మారింది. ఇక్కడ గట్టి పోటీ నెలకొంది. సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పళనివేల్ త్యాగరాజన్ మళ్లీ బరిలో ఉన్నారు. విజయ్ నేతృత్వంలోని పార్టీ నుంచి వీఎంఎస్ ముస్తఫా పోటీ చేస్తున్నారు. సీమాన్ పార్టీ తరఫున కే. అబ్దుల్ హకీమ్ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రముఖ సినీ సెలబ్రిటీ సుందర్ సి పోటీలో ఉండటంతో ఈ నియోజకవర్గంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరగనుండగా, మే 4న ఫలితాలు విడుదల కానున్నాయి. నామినేషన్ల స్వీకరణకు ఏప్రిల్ 6 చివరి తేదీ కావడంతో ప్రచారం మరింత ఊపందుకుంది.

# 'సినిమా ఇంకా ఉంది మిత్రమా!'

## ఆప్ విమర్శలపై రాఘవ్ చడ్డా ఘాటు స్పందన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఉపనేత పదవి నుంచి తొలగించబడిన రాఘవ్ చడ్డా, తనపై పార్టీ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పంజాబ్ సమస్యలపై పార్లమెంటులో మౌనం వహిస్తున్నారన్న పార్టీ విమర్శలకు ఆయన తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేస్తూ, "సినిమా ఇంకా మిగిలే ఉంది మిత్రమా!" అంటూ సెటైర్ వేశారు.పార్టీ తనను టార్గెట్ చేస్తూ చేస్తున్న ప్రచారాన్ని రాఘవ్ చడ్డా తోసిపుచ్చారు. "పంజాబ్ సమస్యలను లేవనెత్తడంలో నేను విఫలమయ్యానని నా మిత్రులు వీడియోలు విడుదల చేస్తున్నారు. కానీ పంజాబ్ నాకు కేవలం ఒక రాజకీయ అంశం కాదు. అది నా ఆత్మ, నా ఇల్లు, నా భూమి మరియు నా విధి" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. పంజాబ్‌తో తనకు విడదీయలేని బలమైన సంబంధం ఉందని ఉద్ఘాటించారు. తాను ఎంపీగా పంజాబ్ ప్రయోజనాల కోసం నిరంతరం గళం విప్పానని రాఘవ్ చడ్డా గుర్తుచేశారు. 'రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని పోరాడాను. నన్‌కనా సాహిబ్ కారిడార్ అంశాన్ని ప్రస్తావించాను. రాష్ట్రంలో వేగంగా తగ్గిపోతున్న భూగర్భ జలాల సమస్యపై మాట్లాడాను. విప్లవ వీరుడు భగత్ సింగ్‌కు 'భారతరత్న' ఇవ్వాలి' అని డిమాండ్ చేశాను. వీటికి సంబంధించిన దృశ్యాలతో కూడిన వీడియోను షేర్ చేస్తూ, "ఇది కేవలం చిన్న ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది" అని తన రాజకీయ ప్రత్యర్థులకు మరియు పార్టీలోని విమర్శకులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. రాజ్యసభలో పార్టీ కీలక బాధ్యతల నుంచి ఆయన్ను తొలగించడం, దానికి ఆయన ఈ విధంగా స్పందించడంతో ఆమ్ ఆద్మీ పార్టీలో అంతర్గత విభేదాలు ఒక్కసారిగా రచ్చకెక్కాయి.

# క్షమాపణలు చెప్పినా.. వదిలిపెట్టం

- హిమంత బిశ్వ శర్మపై చట్టపరమైన చర్యలు తప్పవు
- అస్సాంను బీజేపీ ఏటీఎంలా మార్చేశారు
- అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే జుబిన్ మృతిపై విచారణ
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజం



**అస్సాం, ఏప్రిల్ 5:** అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హిమంత క్షమాపణలు చెప్పినా ఆయన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయన అవినీతిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బిశ్వనాథ్ చరియాలీలో జరిగిన భారీ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. హిమంత బిశ్వ శర్మను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. "హిమంత అవినీతి చిట్టా అంతా ప్రధాని మోదీ, అమిత్ షా దగ్గర ఉంది. అందుకే ఇక్కడి ప్రభుత్వాన్ని ఢిల్లీ నుంచి నియంత్రిస్తున్నారు. అస్సాంను బీజేపీకి ఒక ఏటీఎంలా మార్చేశారు" అని విమర్శించారు. రాష్ట్ర ప్రజల సంపదను దోచుకుంటూ విద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నారని మండిపడ్డారు. అస్సాం ప్రజలను ఆకట్టుకునేలా రాహుల్ గాంధీ పలు కీలక హామీలు ఇచ్చారు. దివంగత గాయకుడు జుబిన్ గర్గ్ మృతి కేసులో నిందితులను తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఆరు సామాజిక వర్గాలకు ఎస్టీ హోదా కల్పిస్తామని స్పష్టం చేశారు. తేయాకు తోటల్లో పనిచేసే కూలీలకు రోజువారీ వేతనాన్ని రూ. 450కి పెంచుతామని వెల్లడించారు. తమ పార్టీ సిద్ధాంతం ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమేనని రాహుల్ పేర్కొన్నారు. "జుబిన్ గర్గ్ లాంటి వారు అస్సాం ప్రజలను ఏకం చేయడానికి కృషి చేశారు. మా భావజాలం కూడా అదే. మరికొన్ని రోజుల్లో అస్సాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుంది. అప్పుడు హిమంత బిశ్వ శర్మ ఎన్ని క్షమాపణలు కోరినా విడిచిపెట్టేది లేదు" అని ఆయన పునరుద్ఘాటించారు. అస్సాం అస్తిత్వాన్ని కాపాడేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# కోల్‌కతాను కూడా లక్ష్యంగా చేసుకుంటాం

## పాక్ విదేశాంగ మంత్రి ఆసిఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు

**ఢిల్లీ:** భవిష్యత్తులో భారత్ తమపై దాడులకు పాల్పడితే.. కోల్‌కతాను కూడా లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరించారు. ఇటీవల భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఇరాన్ యుద్ధాన్ని సాకుగా తీసుకుని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. రాజ్‌నాథ్ వ్యాఖ్యలపై తాజాగా పాకిస్థాన్ మంత్రి స్పందించారు. తన స్వస్థలమైన సియాల్‌కోట్‌లో ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడారు. 'భవిష్యత్తులో భారత్ మాపై దాడులకు పాల్పడితే.. కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటాం. మేం చేసే ప్రతి దాడిని కోల్‌కతా వరకు తీసుకెళ్తాం. ఎక్కడో ఒక చోట కొందరి మృతదేహాలను పడేసి.. వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా బూటకపు ఆపరేషన్లు చేయడం భారత్‌కు అలవాటు' అంటూ ఖవాజా పేర్కొన్నారు. అయితే ఆయన తన వాదనలకు బలం చేకూర్చేలా ఎలాంటి ఆధారాలనూ చూపించలేకపోయారు. గతేడాది ఏప్రిల్ నెలలో ఉగ్రవాదులు పెహల్గామ్‌లో అత్యంత హేయమైన ఘాతుకానికి పాల్పడ్డారు. పర్యాటకుల మతం తెలుసుకుని మరీ కాల్పులు జరిపారు. ఈ ఘటన జరిగి దాదాపు ఏడాది కావస్తున్న సమయంలో తాజాగా రాజ్‌నాథ్ స్పందించారు. 'పహల్గామ్‌లో ఉగ్రవాదులు మతం ఆధారంగా ప్రజలను లక్ష్యంగా చేసుకుని దాడి చేశారు.



ఈ దాడి కేవలం భారతదేశంపైనే కాదు, దేశ సామాజిక ఐక్యత, సామాజిక వ్యవస్థపై కూడా జరిగింది' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.




మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

అమరావతి

| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| --- | --- | --- |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

సోమవారం 19 మార్చి 2026




# మావిగన్ పై నేతలు, మేధావులలో భిన్నాభిప్రాయాలు..!!




- " మావిగన్ "పై నేతలు, మేధావులలో భిన్నాభిప్రాయాలు..!!
- లక్షల కోట్ల వ్యయం తగ్గుతుందంటోన్న కొందరు నేతలు
- ఆ పేరే ఆమోదయోగ్యం కాదంటున్న మరి కొందరు లీడర్లు
- ఇదంతా సిఆర్‌డిఏ పరిధే కదా అంటోన్న అధికారులు
- సిఆర్‌డిఏ 1006 గ్రామాల పరిధి పెరుగుతోంది
- అదే విధంగా మున్సిపాలిటీ, మండలాలు కూడా పెరిగే అవకాశం
- మచిలీపట్నం కూడా చేరిస్తే ఇండస్ట్రియల్ కారిడార్ అవుతుంది
- జగన్ చెప్పిన మావిగన్‌పై ప్రజల్లో చర్చ జరుగుతోంది
- కేంద్రం డబ్బులతో కట్టాల్సిన రాజధానిని అప్పులతో కడుతున్నారు
- కేంద్రం ఘూరిటీతో రూ 36 వేల కోట్లు రుణాలు
- ప్రభుత్వం పునరాలోచించాలి అంటున్న మేధావులు
- అమరావతికి విస్తృత ప్రయోజనాలు చేకూరే అవకాశం

**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**

జగన్..ఈ పేరు రాష్ట్రంలో కూటమి నేతలకు మింగుడుపడని పేరు.ఆ పేరు చెపితేనే విమర్శించడానికి ఆగ్రహంతో ఊగిపోతారు. అదే పేరు వైసిపి నేతలు, కేడర్ లో ఉత్సాహాన్ని నింపుతుంది.ఈ రెండంటి మద్య అనేక వ్యత్యాసాలు కనిపిస్తాయి. టిడిపి నేతలకు జగన్ ఏం చెప్పినా బూతులాగానే కనిపిస్తుంది. వైసిపి నేతలకు భగవద్గీత వినిపిస్తుంది. ఈనేపథ్యంలో అమరాతికి చట్టబద్దత కల్పించడానికి పార్లమెంట్‌లో చర్చ జరుగుతోన్న నేపథ్యంలో జగన్ "మావిగన" (మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు) గురించి ప్రస్తావించారు.మూగు రాజధానుల మాట అటుంచితే కొత్తగాజగన్ ప్రకటించిన మావిగన్ ఎలా ఉందంటే పిచ్చోడి చేతిలో రాయిలాగా ఉందని కూటమి నేతలు చెప్పుకొచ్చారు. జగన్ పిచ్చిగా మాట్లాడుతున్నారని టిడిపి విపరీతంగా ట్రోల్ చేసింది. గతంలో ఏ రాజకీయ నాయకుడిమీ ట్రోల్ చేయనంతగా సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. అయితే,
జగన్ ఏ ముహూర్తంలో 'మావిగన్ 'పేరు వెల్లడించారో కాని ప్రజల్లో విస్తృతంగా చర్చకు దారి తీసింది. జగన్ ప్రకటించిన మావిగన్ విషయంలో ఆ పార్టీకే చెందిన కొందరు నేతలు తొలిదశలో ( కృష్ణ, గుంటూరుకు) చెందిన నేతలు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం ఉంది.. అయితే రోజు రోజుకు దీనిపై చర్చ జరుగుతోన్న క్రమంలో ఇది కూడా మంచి సూచనే కదా అన్న భావనకు వస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, మాజీ మంత్రి అంబటి రాంబాబు సైతం ప్రెస్ పెట్టి మావిగన్‌పై వివరణ ఇచ్చారు. ఇది విస్తృతంగా చర్చ జరగాలని సూచించారు.

**జగన్ సూచించినది సిఆర్‌డిఏ పరిధినా..:**

మాజీ సిఎం జగన్మోహనరెడ్డి మావిగన్ పేరుతో సూచించిన రాజధాని అమరావతి సిఆర్ డిఏ పరిధిలోనేదే కదా అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం అనుకున్న ఔటర్ రింగ్ రోడ్డుకు దగ్గరలోనే ఉంది. అంటే మచిపట్నం కలిపితే పోర్టు కూడ ఇందులోకే వస్తుంది. తద్వార దాని ఆదాయం కూడా అమరావతి వచ్చే అవాశం ఉంది. కాగా, అమరావతి సీఆర్ డిఏ పరిధిని పరిశీలిస్తే, 4 కార్పోరేషన్లు, 9 మున్సిపాలిటీలు, ఒక నగర పంచాయితీ,58 మండలాలు,1006 గ్రమాలతో కూడిన అమరావతి సిఆర్‌డిఏ. దీనిని కొద్దిగా విస్తరిస్తే అంగే మచిలీపట్నం కలిపితే జగన్ చెప్పిన విధంగా మావిగన్ కూడా వస్తుంది.

**జగన్ పాసుపతాస్త్రాన్ని వదులు కున్నారా..?**

మావిగన్ విషయాన్ని ప్రస్తావించిన జగన్ కూటమిపై సందించే పాసుపతాస్త్రాన్ని వదులు కున్నట్లే కనిపిస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణం చేయాలంటే సుమారు 2 లక్షల కోట్లు వ్యయం అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఇదంతా కేంద్రం భరించాలని విభజన చట్టంలో పొందు పరిచారు.అమరావతిని చట్టం చేయాలన్న భావన అయితే బాగానే ఉంది. రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చు కేంద్రం నుంచి వచ్చే అవకాశాలు లేవన్న భావన వ్యక్తమవుతోంది. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం మభ్య పెడుతోంది. కేంద్రం ఘూరిటీతో సుమారు36 వేల కోట్లు అప్పుతో నిర్మిస్తున్నారు. ఇవన్నీ మళ్ళీ చెలించాల్సినవే. ఈ విషయాలపై జగన్ వ్యాఖ్యానిస్తే కూటమిలో కదలిక వచ్చేది. అదే విధంగా ఎన్నికలు మరో మూడేళ్ళు మాత్రమే ఉన్నాయి. అప్పటిలోగా రాజధాని నిర్మానం అయ్యే అవకాశం లేదు. ఈ విషయాలపై కూడా జగన్ వ్యాఖ్యానించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టవచ్చు. కాని మావిగన్ తో అసలు సమస్యలు పక్కకు వెళ్ళాయి.

**మచిలీపట్నంను కూడా సిఆర్‌డిఏ పరిధిలోకి చేరిస్తే..**

జగన్ ప్రస్తావించినట్లు మచిలీపట్నంను కూడా సిఆర్‌డిఏ పరిధిలో చేరిస్తే ఎలా ఉంటుందన్న దానిపై కూడా చర్చ జరుగతోంది. ఇప్పటికే 4 కార్పోరేషన్లు, 9 మున్సిపాలిటీలు,ఒఒక నగర పంచాయితీ,58 మండలాలు, 1006 గ్రామాలను సిఆర్‌డిఏ పరిధిలో ఉన్నాయి. అదే మచిలీపట్నం చేరిస్తే మరొతీఇకొన్న గ్రామాలు చేరే అవకాశం ఉంది. ఇదంతా చేసేత ఇండస్ట్రియల్ కారిడార్‌గా మారే అవకాశం ఉంది.మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు పరిధిలో తీసుకుంటే అది విశ్వనగరం అయ్యే అవకాశం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆదాయం కూడ డబుల్ అవుతుందంటున్నారు. దీనినే అమరావతిగా మారిస్తే బాగుంటుందని మరి కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# మిట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తి సంద్రం రెండవ రోజు సామూహిక హోమాలు

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని శ్రీ మిట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న ధ్వజస్థంభ, నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు భక్తి పారవశ్యంతో కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు నిర్వహించిన సామూహిక హోమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య 80కు పైగా దంపతులు ఒకేసారి హోమంలో కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమకుండాల నుంచి ఎగిసిన పవిత్ర అగ్నిజ్వాలలు, ఘంటానాదాలు, వేదఘోషల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది.

ఈ హోమాల్లో పాల్గొన్న భక్తులు కుటుంబ శ్రేయస్సు, ఆయురారోగ్యాలు, సకల సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.

దేవాలయ కమిటీ సభ్యులు భక్తులకు సముచిత ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, మహోత్సవాల్లో భాగంగా మరిన్ని ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు కొనసాగనున్నాయని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

మొత్తంగా రెండవ రోజు సామూహిక హోమాలు భక్తి భావాన్ని మరింత పెంచుతూ, మహోత్సవాలకు ప్రత్యేక శోభను తెచ్చాయి. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. రేపు జరగబోయే ప్రతిష్ఠ మహోత్సవానికి కూడా పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి , పట్టణ ప్రముఖులు, హిందూ ధార్మిక నిర్వాహకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# భార్య మరో వ్యక్తితో లేచిపోవడం జీర్ణించుకోలేక ఓ వ్యక్తి తన కాలును రెండుగా తెగిపోయేలా కొడవలితో నరికేసుకున్నాడు

**అన్నమయ్య జిల్లా...**భార్య మరో వ్యక్తితో లేచిపోవడం జీర్ణించుకోలేక ఓ వ్యక్తి తన కాలును రెండుగా తెగిపోయేలా కొడవలితో నరికేసు కున్నాడు. ఆదివారం మదనపల్లె మాదిన కొండలో జరిగిన ఘటనపై బాధితుని కథనం.. కర్ణాటక రాష్ట్రం చింతామణి తాలూకా నారాయణ హల్లికి చెందిన ఎన్. వెంకటేశప్ప కుమారుడు శ్రీరాములు(35) శ్రీనివాసపురం జెవి కాలనీకి చెందిన పవిత్రను 15 ఏళ్ళ క్రితం పెళ్లి చేసుకున్నాడు. భవన కార్మికునిగా పనిచేస్తూ తన భార్యా ఇద్దరి పిల్లలను పోషించు కునేవాడు. ఈ క్రమంలో నెల రోజుల క్రితం అదే ఊరికి చెందిన సిద్దప్ప తో లేచిపోయింది. దీంతో అవమానంగా భావించిన శ్రీరాములు మదనపల్లెలో ఉన్న తన సోదరి సిద్దమ్మ ఇంటికి పిల్లలను వెంట తీసుకొని వచ్చేసాడు. భార్య లేని జీవితం ఉహించుకోలేక పోయాడు మాదిన కొండకు వెళ్లి అడవిలో పూటుగా తాగి చనిపోవాలని నిర్ణయం తీసుకున్నాడు. వెంట తెచ్చుకున్న కత్తితో తన ఎడమ కాలు ను రెండు గా తెగనారికేసాడు. రక్తం అధికంగా కారిపోతే చనిపోతాను అనుకున్నాడు. కొంత సేపటికే నొప్పి తీవ్రం కావడంతో కేకలు పెట్టాడు. స్థానికులు గమనించి వెంటనే ఓ బైక్ లో స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి, ప్రథమ చికిత్సల అనంతరం అతని పరిస్థితి విషమంగా మారడంతో తిరుపతి రుయాకు వెళ్లాలని రెఫర్ చేశారు. బాధితుని సోదరి దేవి జిల్లా ఆసుపత్రికి చేరుకొని తన భర్త సాయంతో తమ్ముడిని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించింది. ఘటనకు గల మరిన్ని వివరాలను తాలూకా పోలీసుల దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది.

## నేర ప్రవృత్తిని విడనాడి సమాజంలో

# మంచి పౌరులుగా జీవించాలి

- రౌడీ షీటర్లు మరియు నేర చరిత్ర గల వారి కదలికలపై నిరంతరం నిఘా...
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు



**పల్నాడు, ఏప్రిల్ 5, (మనసులో మాట):** నేర ప్రవృత్తిని విడనాడి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని పల్నాడు జిల్లా పోలీసులు తెలిపారు.

పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాలమేరకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధులలో రౌడీషీటర్లు, నేరచరిత్ర కలవారికి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన,వారు నిర్వహించే పనులు వారి జీవన విధానంపై నిఘా ఉంటుందని కౌన్సిలింగ్ కు వచ్చిన వారికి పోలీసు అధికారులు తెలియజేశారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తిని మానుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రౌడీషీటర్ లు పాత పంథా మార్చుకొని సత్ప్రవర్తనతో మెలగా లని, పంథా మార్చుకోకుండా గ్రామాలలో గొడవలు సృష్టించడానికి ప్రయత్నిస్తే అట్టి వారిపై పోలీసు వారు నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉచిత హోమియో శిబిరానికి అపూర్వ స్పందన



**పల్నాడు, ఏప్రిల్ 5, (మనసులో మాట):** వాసవి మణికంఠ క్లబ్ , విజయం ఫౌండేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సత్తనపల్లి మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న రామాలయం నందు డాక్టర్ సునీల్, శ్రీవల్లి ఇంటర్నేషనల్ హోమియోకేర్ వారి సహకారంతో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఎన్నో రకాల దీర్ఘకాలిక వ్యాధులకు వందమందికి పైగా రోగులు వచ్చి ఉచితంగా మందులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఏ రకమైన దీర్ఘ వ్యాధులు ఉన్న తక్కువ ఖర్చుతో శాశ్వత పరిష్కారానికి మమ్మల్ని సంప్రదించి పూర్తి ఆరోగ్యవంతులుగా జీవించాలని సూచించారు ఈ కార్యక్రమం లో డాక్టర్ పివి సునీల్ కుమార్ వాసవి మణికంఠ క్లబ్ అధ్యక్షులు కొప్పురావూరి కాశీ వెంకట సుబ్బారావు రోటరీ క్లబ్ జోన్ చైర్మన్ బెల్లంకొండ నాగసాయి ప్రసాద్ విజయం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్ తుమ్మల వెంకటేష్ బాబు కోఆర్డినేటర్ ఎస్ రాజేష్ బెల్లంకొండ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లంకొండ నరసింహారావు,వాసవి మణికంఠ క్లబ్ సెక్రటరీ సూరె శ్రీనివాసరావు ట్రెజరర్ దేవరపల్లి కాశీ విశ్వేశ్వర రావు శ్రీవల్లి ఇంటర్నేషనల్ హోమియో కేర్ సత్తెనపల్లి ఇంచార్జ్ ప్రశాంత్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ఉచిత వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసిన డాక్టర్ పి వీ సునీల్ కుమార్ ని నిర్వాహకులు అభినందించడం జరిగింది.

# 55వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్

# 100 రోజులు 100 గ్రామాలు



**పల్నాడు , ఏప్రిల్ 5, (మనసులో మాట):** బెల్లంకొండ మండలంలోని మాచాయపాలెం గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన 55వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమం పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిర ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలమని ఆయన అన్నారు.మన పిల్లల భవిష్యత్తు మన భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు మరో రెండు పర్యాయాలు సీఎం కావాలని ఆయన పేర్కొన్నారు.హైదరాబాద్ చుట్టుపక్కల గ్రామాలు ఎటువంటి అభివృద్ధి చేందాయే మీ అందరికీ తెలుసు అని అదేవిధంగా అటువంటి అభివృద్ధి మన రాష్ట్రంలో జరుగుతుందని ఆయన సూచించారు.రాజధానికి 45 నిమిషాల్లో చేరుకునే విధంగా రోడ్లు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను స్వయంగా విని వెంటనే పరిష్కారించేలా సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలు మంచి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు గ్రామ అభివృద్ధి కి చేసిన కార్యక్రమాలు గురించి ఆయన ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు.మెగా డీఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగం పొందిన సందర్భంగా పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ ఆలా సురేష్ ను సన్మానం చేయడం జరిగింది. మండలంలోని పాపాయ పాలెం వన్నాయపాలెం గ్రామస్తులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అక్కల వెంకటరామిరెడ్డి, గ్రామ నాయకులు గుడిసె కొండయ్య, కోమటి చెన్నయ్య, బంగారు, పూర్ణయ్య,మండల గ్రామ ముఖ్య నాయకులు, మండల గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం

# పేట నూతన కమిటీ ఎన్నిక

**పల్నాడు ,ఏప్రిల్ 5. (మనసులో మాట):** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం చిలకలూరిపేట నియోజకవర్గం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఆదేశాల మేరకు, పల్నాడు జిల్లా చిలకలూరిపేట లోని మెట్రో ఉదయం కార్యాలయంలో ఈ ఎన్నికల ప్రక్రియ ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు.

**నూతన కార్యవర్గ వివరాలు:**

2026-27 సంవత్సరానికి గాను నూతన బాధ్యతలు స్వీకరించేలా కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. అధ్యక్షులు గా తుర్లపాటి వెంకట నగేష్, ఉపాధ్యక్షులు బత్తుల విక్రమ్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాటి సీతారామయ్య, సహాయ కార్యదర్శి బి. రాంబాబు నాయక్, కోశాధికారి సిహెచ్. హరి ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**ముఖ్య అంశాలు, డిమాండ్లు:**

సమావేశం అనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వంపై పలు డిమాండ్లను సంధించారు. గతంలో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, గృహ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చిందని, కానీ ప్రస్తుతం ఆ ఊసే ఎత్తకపోవడం శోచనీయమని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సంఘం తరపున ఒత్తిడి తీసుకువస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుల మార్గదర్శకత్వంలో ప్రతి జర్నలిస్టుకు రూ. 15-20 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతీ ఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా రెండు తెలుగు రాష్ట్రాల్లోని జర్నలిస్టుల ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించేందుకు "ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు" అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూనే, ప్రజల పక్షాన నిలబడి వార్తలు రాయాలని నూతన కమిటీ తీర్మానించింది. క్రమశిక్షణతో కూడిన జర్నలిజం చేస్తూ, ప్రతి నెలా సమావేశమై సంఘ బలోపేతానికి కృషి చేయాలని సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలు పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజధానిపై జగన్ ది గంటకో మాట

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఆ 11 సీట్లు కూడా రావు
- జగన్ కు మంచి వైద్యమందించాలని వైసీపీ శ్రేణులే గొణుక్కుంటున్నాయి : మంత్రి సవిత
- పెనుకొండలో రూ.40 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ
- పూల మార్కెట్ ప్రారంభించిన మంత్రి సవిత




పెనుకొండ/శ్రీసత్యసాయి : 'దేశం మొత్తం ఏపీ రాజధాని అమరావతి అని అంటుంటే... జగన్ మాత్రం గంటకో మాట మాట్లాడుతున్నాడు. ఒకసారి అమరావతే రాజధాని అంటారు.. మరోసారి మూడు రాజధానులంటారు... ఇంకోసారి మావిగన్ అంటారు... తాను ఉంటున్న లోటస్ పాండ్ ప్యాలెస్ కూడా రాజధానే అని అంటున్నారు... జగన్ కు మంచి వైద్యం అందించాలని స్వయాన వైసీపీ నాయకులు గొణుక్కుంటున్నారు ' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. తన పార్టీ ఉనికి కోసమే జగన్ చేస్తున్న వ్యాఖ్యలను ప్రజలు పట్టించుకోవడంలేదన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజతో పాటు రూ.6 లక్షలతో నిర్మించిన ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఘనగిరి పూల మార్కెట్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పెనుకొండ పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. పూల వ్యాపారులను ప్రోత్సహించేలా పూల మార్కెట్ ను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సౌకర్యాలు కల్పించేందుకు రూ.50 లక్షలతో శానిటేషన్ సెంటర్లను నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే రూ.5 కోట్లతో చేపట్టిన పనులు త్వరలో పూర్తి కానున్నాయన్నారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి మడకశిర రోడ్ వరకు కూడా సెంటర్ లైటింగ్ ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

**ఆ 11 సీట్లు కూడా రావు**

విలేకరులకు అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత స్పందిస్తూ... గంటకో మాట మార్చే వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. దేశం మొత్తం ఏపీ రాజధాని అమరావతి అని అంటుంటే జగన్ మాత్రం గంటకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. ఒకసారి అమరావతే రాజధాని అంటారని, మరోసారి మూడు రాజధానులని, ఇంకోసారి మావిగన్ అని, తాను ఉంటున్న లోటస్ పాండ్ ప్యాలెస్ కూడా రాజధానే అని అంటున్నారని అన్నారు. ఇలా రాజధానిపై గంటకో మాట మాట్లాడే జగన్ కు మంచి వైద్యం అందించాలని స్వయాన వైసీపీ నాయకులు గొణుక్కుంటున్నారని మంత్రి సవిత అన్నారు. అమరావతి రైతులు, మహిళలను ఇబ్బందులకు గురిచేయడం వల్లే వైసీపీకి ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో గతంలో వచ్చిన సీట్లు కూడా రావని వ్యాఖ్యానించారు. గెలిచినప్పుడు ఒకలా, ఓడినప్పుడు మరోలా వ్యవహరించే వ్యక్తి జగన్ అని మంత్రి సవిత విమర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.91.75 కోట్ల నిధులతో మౌలిక సదుపాయాల కల్పన

- తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుకు ప్రణాళికలు
- సిల్ట్ తొలగించడానికి రూ.7 లక్షలు మంజూరు
- మంత్రి, శాసన సభ్యులు , కలెక్టర్ పర్యటన



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 :** పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ విస్తృత పర్యటన చేపట్టారు. జిల్లా కలెక్టర్ మరియు మునిసిపల్ ప్రత్యేక అధికారి డా ఎన్ ప్రభాకర రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బొనెల విజయచం ద్రతో కలిసి పర్యటించారు. రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ స్థానిక మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, డ్రైనేజీ మరియు రహదారుల అభివృద్ధిపై ఉన్నతాధికారులు మరియు ప్రజాప్రతినిధులు కీలక సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ఇవ్వాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా, ఈ నియోజకవర్గానికి భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మొత్తం 91.75 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. దీని ద్వారా చేపట్టబోయే ప్రధాన పనులు ఏవిజన్ వాటర్ స్కీమ్ కింద 71.94 కోట్లు, వాటర్ బాడీస్ అభివృద్ధి: 78 లక్షలు. మురుగునీటి శుద్ధి ప్లాంట్: 16.4 కోట్లు. ఎన్ స్ ఫ్ పి స్కీమ్: 2.4 కోట్లు. ఎస్సీ ఎస్టీ ఫండ్స్ కింద 2.5 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు 7.48 కోట్లు మరియు ఇతర అభివృద్ధి పనులకు 23 లక్షలు కేటాయించారు. గతంలో పేరుకుపోయిన 153 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ (చెత్త కుప్పల) సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఇప్పటికే 85 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేసినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో చెత్త సమస్య లేకుండా ఉండేందుకు ?3 కోట్లతో కొత్తగా ప్రాసెసింగ్ ప్లాంట్‌ను మంజూరు చేశారు. ఈ ప్లాంట్ ఏర్పాటుకు కలెక్టర్ ఒక ఎకరం భూమిని కేటాయించారు. కేవలం 45 రోజుల్లో ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి, రోజువారీ వచ్చే చెత్తను ఎప్పటికప్పుడు రీసైకిల్ చేస్తామని వెల్లడించారు. పట్టణ ప్రజల చిరకాల కోరికలను నెరవేరుస్తూ, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు సంబంధించి వివిధ అభివృద్ధి పనుల వివరాలను అధికారులు వెల్లడించారు. ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి పట్టణంలోని ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం కల్పించే లక్ష్యంతో ప్రత్యేక ప్రాజెక్టును చేపట్టారు. ప్రాజెక్ట్ వివరాలు,అమృత్ 2.0 పథకాల ద్వారా ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయి, ఏజెన్సీలు క్షేత్రస్థాయిలో లెవల్స్ తనిఖీ చేస్తున్నాయి. మరో నెల రోజుల్లో గ్రౌండ్ వర్క్ ప్రారంభం కానుంది. పైపులైన్ల ఏర్పాటు, వాటర్ కనెక్షన్లు, ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణంతో కూడిన ఈ ప్రాజెక్టు రెండు ఏళ్లలో పూర్తి కానుంది. డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ పట్టణంలో మురుగునీటి పారుదల సమస్యను పరిష్కరించేందుకు భారీ వ్యయంతో డ్రైనేజీ పనులను చేపట్టారు. సుమారు 15 కోట్ల రూపాయల వ్యయంతో 22 కిలోమీటర్ల మేర కాంక్రీట్ డ్రైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలు మరియు ఇళ్లు ఉన్న చోట 100% డ్రైనేజీ సౌకర్యం కల్పించడమే లక్ష్యం. ఏడాదిన్నర కాలంలో ఈ డ్రైనేజీ పనులన్నీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పట్టణంలోని పాత వ్యర్థాలను తొలగించి, రోజువారీ వ్యర్థాలను ప్రాసెస్ చేసేందుకు 3 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కలెక్టర్ భూమి కేటాయించిన వెంటనే ఈ పనులు ప్రారంభమవుతాయి. టిడ్కో ఇళ్ల వద్ద మౌలిక సదుపాయాలు టిడ్కో గృహ సముదాయాల వద్ద పెండింగ్‌లో ఉన్న రోడ్లు, విద్యుత్ దీపాలు (లైట్లు) వంటి మౌలిక సదుపాయాలను త్వరలోనే పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా పార్వతీపురం పట్టణ రూపురేఖలు మారి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందుతాయని ఆశిస్తున్నారు.

**పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: రూ. 1 కోటి కేటాయింపు**

ఆంధ్రప్రదేశ్ పట్టణాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా, ఎమ్మెల్యే కోరిన విధంగా ఒక ముఖ్యమైన పార్కు అభివృద్ధికి తక్షణమే రూ. 1 కోటి నిధులను మంజూరు చేస్తున్నట్లు మంత్రివర్యులు ప్రకటించారు. ఎమ్మెల్యే సూచించిన మూడు పార్కులలో మొదటి పార్కును ఒక మోడల్ పార్కుగా తీర్చిదిద్దడానికి రూ. 1 కోటి తక్షణమే కేటాయించారు. దీనికి సంబంధించి రేపే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రింకింగ్ వాటర్ (తాగునీరు), డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడానికి ప్రభుత్వం 100% బాధ్యత తీసుకుంటుందని స్పష్టం చేశారు. అయితే, రోడ్లు మరియు విద్యుత్ దీపాల (లైట్స్) నిర్వహణ మున్సిపాలిటీలు చూసుకోవాలని సూచించారు. జూన్ నెల నుండి పట్టణాల్లో కొత్త ఎల్ఈడి లైట్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం కానుంది. దాదాపు 10 లక్షల కొత్త లైట్లను ఏర్పాటు చేయడమే కాకుండా, రాబోయే ఏడేళ్ల పాటు వాటి నిర్వహణ బాధ్యతను కూడా సంబంధిత సంస్థలే చూసుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. 2014-19 మధ్య కాలంలో విశాఖపట్నం హుదూద్ తుపాను సమయంలో 98,000 లైట్లను కేవలం 30 రోజుల్లోనే మార్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ లోని 110 మున్సిపాలిటీలలో ఎల్ఈడి లైట్ల ప్రక్రియను దేశంలోనే మొదటిసారిగా పూర్తి చేసిన ఘనత మన రాష్ట్రానిదేనని ఆయన కొనియాడారు. ?పట్టణాల్లో వెలుతురు పెంచడంతో పాటు విద్యుత్ ఖర్చులను తగ్గించడమే ఈ నూతన ఎల్ఈడి ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని మంత్రి వెల్లడించారు. అనంతరం కౌన్సిల్ సభ్యులకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తో కలిసి ఘనంగా సత్కరించారు. పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ 1959లో మున్సిపాలిటీగా ఏర్పడిన పార్వతీపురం, ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని, తెనాలి, అమలాపురం వంటి పట్టణాల తరహాలో దీన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న ఈ మున్సిపాలిటీని, పెరుగుతున్న జనాభా మరియు జిల్లా కేంద్రంగా ఉన్న ప్రాముఖ్యతను బట్టి తదుపరి గ్రేడ్‌కు పెంచాలని ప్రభుత్వానికి విన్నవించారు. సుమారు 192 కోట్ల భారీ నిధులతో బొబ్బిలి, పలాస మున్సిపాలిటీలతో కలిపి మంజూరైన తాగునీటి ప్యాకేజీ ద్వారా పట్టణ ప్రజల నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పాత డంపింగ్ యార్డ్‌ను శుభ్రం చేసి, అక్కడ ఉన్న చెరువును పునరుద్ధరించి పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. పట్టణంలో అదనంగా మూడు పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. వై.కె.ఎం కాలనీ, హైవే పరిసరాల్లోని ప్రభుత్వ భూములపై ఉన్న ఆక్రమణలను తొలగించి, 3.5 కోట్ల నిధులతో వాకింగ్ ట్రాక్‌లు మరియు పాత్‌వేలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. మున్సిపాలిటీకి వచ్చే ప్రధాన రహదారికి 'ఎన్టీఆర్ మార్గ్' గా నామకరణం చేసి, దాని అభివృద్ధికి ఇప్పటికే టెండర్లు పిలిచినట్లు తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలకుండా డ్రైనేజీ మరియు శానిటేషన్ పనులపై ప్రత్యేక శ్రద్ధ. పెట్టాలని అధికారులను కోరారు. కౌన్సిలర్లు అందరూ సమన్వయంతో పనిచేసి వార్డుల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పర్యటనలో ముందుగా మంత్రివర్యులు, స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ మరియు ఇతర ప్రభుత్వ అధికారులు కలిసి నగరంలోని పలు వార్డులలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వారు సమీక్షించారు. 10వ వార్డు పర్యటించి అక్కడి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఈఎన్సీ తో మాట్లాడుతూ, డ్రైనేజీ ఆధునీకరణకు అవసరమైన నిధుల గురించి చర్చించారు. దీనిని ఓవరాల్ గ్రాంట్‌లో చేర్చి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అధికారులు ఎస్.ఎన్.ఎం నగర్‌లోని పార్కును సందర్శించారు. పార్కు నిర్వహణ మరియు సౌకర్యాలను పరిశీలించిన ఎమ్మెల్యే, తదుపరి ప్రాంతానికి బయలుదేరారు. నగర శివార్లలోని డంపింగ్ యార్డ్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించింది. యార్డ్ సామర్థ్యం సరిపోవడం లేదని, కనీసం ఒక ఎకరా స్థలం అదనంగా కావాలని అధికారులు మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కలెక్టర్ త్వరలోనే తగిన స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పర్యటనలో టిడ్కో గృహ సముదాయాన్ని సందర్శించి, అక్కడి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. కార్యక్రమంలో అమరావతి బిల్లు పార్లమెంట్ ఆమోదం సందర్భంగా మంత్రివర్యులు కేక్ కట్ చేసి జై అమరావతి, జై తెలుగుదేశం, జై బి.జె.పి అని నినాదాలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డి.పావని, సంబంధిత శాఖల అధికారులు కౌన్సిల్ సభ్యులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా 'ముఖ్యమంత్రి సహాయనిధి' : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నాతవరం , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గౌరవ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఆదివారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఒకే రోజు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 7,28,729 విలువైన చెక్కులను ఆయన అందజేశారు. ఇందులో గొలుగొండ మండలానికి 6, మాకవరపాలెం 3, నాతవరం 6, నర్సీపట్నం మండలం మరియు మున్సిపాలిటీకి సంబంధించి 7 చెక్కులు ఉన్నాయి. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబా లకు ఆపద సమయంలో కొండంత అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. గత ఏడాది కాలంలో నర్సీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 184 మందికి పైగా లబ్ధిదారులకు రూ. 1,73,62,000 ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకున్నామని ఆయన వెల్లడించారు.

అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వారికి ఈ నిధులు ఎంతో ఊరటనిస్తున్నాయని, భవిష్యత్తులోనూ ప్రతి అర్హుడికి ప్రభుత్వం నుండి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తమ కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆర్థికంగా ఆదుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ప్రత్యేక చొరవ చూపిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు లబ్ధిదారులు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆర్థిక సాయం తమ కుటుంబాలకు ఎంతో భరోసానిచ్చిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రవాణా సౌకర్యాలే కీలకం : రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి**



**పార్వతీపురం / బలిజిపేట , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 :** రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు మౌలిక వసతులు, పెట్టుబడులు శాఖ మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రవాణా సౌకర్యాలే కీలకమని ఉద్ఘాటించారు. ఆదివారం స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర తో కలిసి బలిజిపేట మండల పరిధిలోని పలు రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు చేశారు. రూ.240 లక్షలు అంచనా వ్యయంతో బొబ్బిలి – బలిజిపేట ప్రధాన రహదారి నుండి అరసాడ వరకు (0/0 కి.మీ నుండి 4/5 కి.మీ వరకు) బి.టి. రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పణుకువలస నుంచి నారాయణపురం వరకు నిర్మించిన నూతన రోడ్డును మంత్రి లాంచనంగా ప్రారంభించారు. అంతకుముందు సీతానగరం మండలం చినభోగిలి వద్ద రూ.41 కోట్ల అంచనా విలువతో మక్కువ నుండి అజ్జాడ వెళ్ళు రహదారిలో (0/0 కి.మీ నుండి 15/480 కి.మీ వరకు) రహదారి విస్తరణ మరియు బలోపేతం చేసే పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మెరుగైన రవాణా సౌకర్యాలే కీలకమని అన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. అత్యున్నత ప్రమాణాలతో ఈ రహదారుల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు , మంత్రి బిసి జనార్ధనరెడ్డికి, ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఘనస్వాగతం పలికారు. వారితో కలిసి మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు : జిల్లా కలెక్టర్ టి.నిశాంతి



**పాడేరు , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, 'బాబు' జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఈరోజు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి. నిశాంతి బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో, ముఖ్యంగా సామాజిక సమానత్వం కోసం బాబు జగజీవన్ రామ్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడమే కాకుండా, వాటిని నిజజీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ?జగజీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను అధికారులు గుర్తు చేసుకున్నారు.ఆయన స్ఫూర్తితో సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అతి చిన్న వయసులో మంత్రి పదవి చేపట్టి, మొదటి క్యాబినెట్ కార్మిక శాఖ మంత్రిగా, భారత రాజ్యాంగ సభ్యుడిగా, భారత పార్లమెంట్లో సుదీర్ఘంగా 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులలో సేవలందించారన్నారు . ఇండో -పాక్ తో జరిగిన యుద్ధ సమయంలో ఆయన భారత రక్షణ మంత్రిగా ఉన్నారని, భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, అలాగే కేంద్ర వ్యవసాయ మంత్రిగా రెండుసార్లు చేసినప్పుడు 1974లో కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా ఆదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించారన్నారు.1977లో ఆయన కాంగ్రెస్ పార్టీని విడిచి జనత పార్టీ కూటమిలో చేరారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ, డెమోక్రసీ పార్టీతో పాటు అతను భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశారని, దేశానికి ఎనలేని సేవ చేశారని పేర్కొన్నారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడి ప్రాజెక్టర్ అధికారి తిరుమాని శ్రీ పూజ, ఇన్చార్జి డిఆర్ఓ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి నీలకంఠరావు, ఇన్చార్జ్ ఆర్డిఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవీఎస్ లోకేశ్వరరావు, డిడి సోషల్ వెల్ఫేర్ అధికారి పివి ఎస్ ఎస్ విజయలక్ష్మి, డిడి బీసీ వెల్ఫేర్ అధికారి వేణుగోపాల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, సమాచార శాఖ డివిజనల్ పౌరసంబంధాల అధికారి కె. వెంకటరావు, జిల్లా పంచాయతీ గారి కృష్ణారావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి..సమతా దివాస్ వేడుకలు

**సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయం : జిల్లా కలక్టర్ ఎం.రామ సుందరరెడ్డి**



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 :** భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సమానత్వ యోధుడు 'బాబూ' జగజీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. జిల్లా కలక్టర్ ఎం.రామసుందరరెడ్డి, జిల్లా రెవెన్యూ అదికారి సిహెచ్.సత్తిబాబు, అధికారులు, దళిత సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొని బాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల విద్యార్థులు బాబూ జగ్జీవన్‌రాం జీవిత విశేషాలు, ఆయన సాగించిన పోరాటాలు, సాధించిన విజయాలతో నృత్య సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కలక్టరు ఎం.రామసుందరరెడ్డి మాట్లాడుతూ,మాజి ఉప ప్రధాని బాబు జగజ్జీవన్రరామ్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు శ్లాఘనీయమని, చిరస్మరణీయమన్నారు. ఆయన కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, దేశానికి ఆహార భద్రతను అందించిన హరిత విప్లవ సారథి అన్నారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన చూపిన ధైర్యం దేశ చరిత్రలో నిలిచి పోతుందని అని కొనియాడారు.ఆయన జయంతిని సమతా దివాస్ అంటరానితనం, కుల వివక్ష లేని సమాజం కోసం బాబూజీ పడిన తపనను గుర్తుచేస్తూ నేటి రోజును 'సమతా దివాస' (సమానత్వ దినోత్సవం)గా జరుపుకున్నట్లు తెలిపారు. కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా ఆయన చేసిన సంస్కరణలు నేటికీ దేశాభివృద్ధికి పునాదులుగా ఉన్నాయని కలక్టరు పేర్కొన్నారు. బాబూజీ క్రమశిక్షణను, దేశభక్తిని స్ఫూర్తిగా అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశ రాజకీయ సామాజిక చరిత్రలో "బాబు జగజీవన్ రామ" ఒక ధ్రువతార. ఆయనను ప్రజలు ప్రేమగా "బాబూజీ" అని పిలుచుకుంటారని, ఆయన దేశానికి చేసిన సేవలు, ముఖ్యంగా సామాజిక సమానత్వం కోసం ఆయన పడ్డ తపన వెలకట్టలేనివన్నారు. జగజీవన్ రామ్ దళితుల,అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాంతం పోరాడారని తెలిపారు. సమాజంలో అందరూ సమానమే అనే భావనను పెంపొందించడానికి ఆయన కృషి చేసినందుకు గుర్తుగా, ఆయన జన్మదినాన్ని ప్రభుత్వం సమతా దివాస్ గా ప్రకటిం చిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో యుక్తవయసు నుండే బాబూజీ స్వాతంత్ర్య కాంక్షతో ఉండేవారని తెలిపారు.1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారన్నారు. గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ, అంటరానితనం నిర్మూలనకు మరియు దేశ విముక్తికి ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆయన స్వతంత్ర భారత తొలి మంత్రిమండలిలో సభ్యునిగా ఉండి, సుదీర్ఘ కాలం పాటు వివిధ శాఖలకు మంత్రిగా సేవలందిం చారన్నారు. కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనాల చట్టం, భవిష్య నిధి వంటి కీలక సంస్కరణలు తెచ్చారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో "హరిత విప్లవం" విజయవంతం కావడంలో ఈయన పాత్ర కీలకంగా మారి దేశం ఆహార స్వయం సమృద్ధి సాధించడానికి బాబూజీ ఎంతో కృషి చేశారన్నారు. రక్షణ శాఖ మంత్రిగా 1971లో జరిగిన భారత్-పాకిస్థాన్ యుద్ధంలో భారతదేశం విజయం సాధించినప్పుడు ఆయనే రక్షణ మంత్రి అని, బంగ్లాదేశ్ ఆవిర్భావంలో ఆయన వ్యూహాలు అమోఘంమని వివరించారు. 1977లో జనతా పార్టీ ప్రభుత్వంలో ఉప ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహించారన్నారు. ఆయన పార్లమెంటు లో సుమారు 50 ఏళ్ల పాటు సభ్యునిగా ఉండి రికార్డు సృష్టించారన్నారు. దళిత వర్గాల నుండి వచ్చి, దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన ఆయన ఎందరికో స్ఫూర్తిప్రదాతని బాబు జగజీవన్ రామ్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, సామాజిక విప్లవకారుడు, కుల వివక్ష లేని సమాజం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శంమని కలక్టరు తన సందేశం ద్వారా వివరించారు. దళిత బహుజన శ్రామిక యూనియన్ అధ్యక్షుడు మరియ డివిఎంసి సభ్యులు పి.చిట్టిబాబు,డివిఎంసి సభ్యులు బసవ సూర్య నారాయణ, భానుమూర్తి, దళిత సంఘాల నాయకులు డా.జగ్జీవన్ రాం జీవిత విశేషాలపై మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తి బాబు, సాంఘిక సంక్షేమ డిడి అన్నపూర్ణమ్మ, ఎస్.సి .కార్పోరేషను ఇ.డి. వెంకటేశ్వరరావు, కలక్టరేటు ఎ.ఒ. దేవి ప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థినులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## మహిళ అదృశ్యం



**విజయనగరం , (మనసు లో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 :** గుర్ల మండలం, జమ్మూపేట గ్రామానికి చెందిన గట్టు రమణమ్మ (01/04/2026) బుధవారం రోజున విజయనగరం పట్టణానికి చిన్న పని నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఆ రోజు నుంచి ఆమె ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత నాలుగు రోజులుగా బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద గాలించినప్పటికీ ఆమె జాడ దొరకలేదు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతూ ఆచూకీ తెలిస్తే సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 8897601192 ,7780586790 ,ఎవరైనా ఈమెను చూసినా లేదా ఆమె గురించి ఏదైనా సమాచారం తెలిసినా వెంటనే పై నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా కోరుతున్నారు. ఒకచిన్న సమాచారం ఒక కుటుంబాన్ని కాపాడగలదు.

## బాబు జగ్జీవ్ రామ్ కు నివాళులు



**గాజువాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** బాబు జగ్జీవనరామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి విశాఖ పార్లమెంటరీ టీడిపియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, అణగారిన వర్గాలకి అభ్యున్నతికి అహర్నాంతం పనిచేసిన దీరుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బలిరెడ్డి సత్యనారాయణ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు విశాఖ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు పెద్దాడ పోలిపిల్లి పాల్గొన్నారు.

## టిప్పర్ లారీ ఢీకొని వ్యక్తి మృతి



**గాజువాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** గాజువాక ప్రాంతానికి చెందిన అశోక్ పటేల్ (46) గాజువాక నుండి కూర్మన్న పాలెం వైపు వస్తూ ఉండగా వడ్లపూడి వంతెనపైన టిప్పర్ లారీ ఢీ వెనుక నుండి ఢీ కోవడం తో అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై స్టీల్ ప్లాంట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రధాన రహదారి పై జరగడం తో కొంతసేపు ట్రాఫిక్ కు అంతరాయము కలిగి వాహనాలు నిలిచి పోయాయి. అశోక్ పటేల్ కుటుంబ సభ్యులు కు పోలీసులు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆల్కహా లిక్స్ ఎనాని మాస్ అవగాహన సమావేశం



**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** మద్యం సేవించే వారికి త్రాగడం మానిపించడంపై ఎ ఏ పరివర్తన గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఎస్వీఎస్ హోం లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎలమంచిలి జడ్జిటిని సహాతి సంధ్యారాణి మాట్లాడుతూ త్రాగుడు వ్యసనానికి లోనై కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, భార్యా భర్తలు విడిపోవడం, పిల్లలు జీవన పరిస్థితి ధనదీయంగా మారటం సమాజంలో చూస్తూనే ఉన్నాం. దీనికి అడ్డుకట్ట వేసేందుకే నాకు ఈ స్వచ్ఛంద సంస్థలు మనకు చేయూతనిచ్చి మంచి సమాజాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చేయని అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం అనుబంధ గ్రూపు లు ప్రతినిధులు సంబంధిత బాధితులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను రక్షించండి

**గాజువాక , ఏప్రిల్ 05 (మనసు లో మాట) :** గాజువాక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను రక్షించండని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు సిపిఎం స్టీల్ డివిజన్ మరియు గాజువాక డివిజన్ ఆధ్వర్యం లో కాలుష్యం కోరల నుండి గాజువాక ప్రజల ప్రాణాలు ఆరోగ్యాలను రక్షిం చండి అని నినాదంతో ఈరోజు నుంచి 12 వ తారీకు వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ పాదయాత్రను కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం, జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి ఎం జగ్గు నాయుడు నేడు కూర్మన్నపాలెం ఆర్చి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా కె లోకనాథం మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం ప్రతి ఒక్కరి హక్కు కానీ నేడు కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టేందుకు కాలుష్యం పరిశ్రమల తో గాజువాక ప్రజల ఆరోగ్యం గా జీవించే హక్కు ను స్థానిక ప్రజా ప్రతినిధులు హరిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇవి వెదజల్లే విష పూరిత వాయువుల ద్వారా గాజువాక, కూర్మన్నపాలెం, గంట్యాడ, గంగవరం, వడ్లపూడి, అగనంపూడి తదితర ప్రాంతాలలో నివసించే ప్రజ లు నిరం తరం ఆస్మా, బ్రాక్రైటీస్ వంటి శ్వాస కోశ వ్యాధులతో బాధపడు తున్నారని ఆయన వివరించారు. ఢిల్లీ మహా నగరం కంటే నేడు గాజువాకలో వా యు, శబ్ద కాలుష్యం అధికంగా ఉన్నా యని అనేక నివేదికలు తెలియ జేస్తున్న కాలుష్యం నియంత్రణ అధికా రులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిం చడానికి ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. టిడిపి, జనసేన, బిజెపి కూట మి ప్రభుత్వం గత వైసిపి ప్రభుత్వం ఈ కాలుష్యాన్ని అరికడతామని ప్రజలు నమ్మించి



అధికారం చేపట్టి ప్రజా ఆరోగ్యాలను గాలికి వదిలి అదానీ పక్షం వహిస్తున్నాయని ఆయన అన్నారు. అదాని పోర్ట్ 31 బెర్త్ లతో 64 మిలియన్ టన్నుల నుంచి 250 మిలియన్ టన్నుల కు విస్తరిస్తే కాలుష్యం ఎంత ఎక్కువ ఉంటుందో ఊహించలేమని ఆయన స్పష్టం చేశారు. అత్యంత చవకైన సముద్ర రవాణా తో కోట్లు కొల్లగొట్టేందుకు స్టీల్ ప్లాంట్ భూముల్లో ఐరన్ ఒర్ క్రషింగ్ ప్లాంట్ స్థాపించేందుకు ప్రభుత్వం అనుమతులు ఇస్తోంది. ఇవే జరిగితే స్థానిక ప్రజానీకం ఇక్కడ నివాస ప్రాంతం కనుమరుగవుతుందని ఆయన అన్నారు. కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్యాలను వెదజల్లే పరిశ్రమలకు ఇక్కడ అనుమతించరాదని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి ఎం జగ్గు నాయుడు మాట్లాడుతూ ఈ కాలుష్యానికి తల్లి గర్భంలోని బిడ్డ మొదలు వృద్ధుల వరకు అన్ని వయసుల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని, క్యాన్సర్ వ్యాధి పెరిగిపోతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. పోర్టు నుంచి గాజువాక వరకు వివిధ కాలనీలలో అపార్ట్మెంట్ లలో నివసిస్తున్న ప్రజలు రణగొణ ధ్వనులతో దూసుకుపోతున్న వాహన శబ్దాలకు నిద్రలేని రాత్రులు గడపడమే కాక ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన వివరించారు. అభివృద్ధి అంటే అనారోగ్యంతో బ్రతుకు జీవుడా అంటూ బ్రతకడం కాదు, ఆరోగ్యంతో జీవించడం ముఖ్యం అని ఆయన అన్నారు. గాజువాక మౌలిక వసతులు కల్పనలో నిర్లక్ష్యానికి గురి అవుతున్నదని కనుక ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన వివరించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పాలకుల నిర్లక్ష్యాన్ని నిలదీయాలి, కాలుష్యం నుంచి మన ప్రాణాలను మనమే రక్షించుకోవాలి, కాలుష్య పరిశ్రమలను తిప్పి కొట్టాలి అనే నినాదాలతో జరుగుతున్న పాదయాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం స్టీల్ డివిజన్ కార్యదర్శి పి శ్రీనివాసరాజు, సిపిఎం గాజువాక డివిజన్ కార్యదర్శి ఎం రాంబాబు, సిపిఎం పార్టీ నాయకులు జె అయోధ్య రామ్, యు రామస్వామి, వైటి దాస్, నమ్మి రమణ, టి వి కె రాజు, ఓ వి రావు, గౌరీ శంకర్, రాము, వి వి రమణ, యు వెంకటేశ్వర్లు, పాండే, ఎల్ బంగారు నాయుడు, వి ప్రసాద్, వీరస్వామి, కె సత్యనారాయణ, జి శ్రీనివాస్, డి.ఎస్.ఆర్.సి మూర్తి ఐద్వా నాయకులు కె వేణు, సంతోష్ తదితరులతోపాటు అధిక సంఖ్యలో మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. పి శ్రీనివాసరాజు కార్యదర్శి సిపిఎం స్టీల్ డివిజన్

# నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్న కు మద్దతుగా దళిత సంఘాలు

### డాక్టర్ సుధాకర్ కుటుంబానికి స్పీకర్ న్యాయం చేశారని స్పష్టీకరణ

**నర్సీపట్నం , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన డాక్టర్ సుధాకర్ మృతి విషయంలో నర్సీపట్నంలో శనివారం దళిత సంఘాల నాయకులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ పై తీవ్ర విమర్శలు చేశారు. బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక అభిద్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం దళిత నాయకులు మాట్లా డుతూ, దళితుడైన డాక్టర్ సుధాకర్ మృతికి ముందు నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే గణేష్ ఇంటికి డాక్టర్ సుధాకర్ ను పిలిపించి హింసించి లెటర్ రాయిం చుకున్న సంచలన వీడియోను దళిత సంఘాల నాయ కులు ఈ సందర్భంగా విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం డాక్టర్ సుధాకర్ ఉదంతా న్ని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి



బాధితులకు న్యాయం చేశారన్నారు. ఆయన అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేష్ డాక్టర్ సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించి, కోటి రూపాయల ఆర్థిక సాయం అందించడం తో పాటు ఆ కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి భరోసా కల్పించారన్నారు. సుధాకర్ మృతికి కారణమైన వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇటువంటి వారికి గౌరవ స్పీకర్ ను విమర్శించే అర్హత లేదన్నారు.

# గాజువాకలో బిజేపి వర్క్ షాప్..పాల్గొన్న ఎంఎల్సి సోము వీర్రాజు

**గాజువాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** బూత్ స్థాయి నుండి కార్యకర్తలు పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని బీజేపీ ఎమ్మెల్సీ, రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు అన్నారు. ఈ మేరకు పాతకర్నావాని పాలెం శ్రీ కృష్ణ దేవరాయ కల్యాణ మండపం లో పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ 2026 వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు,బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామ్ రాజు ముఖ్య అధితి గా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో ప్రతి కార్యకర్త నాయకులే అని కుటుంబాలకు అతీతంగా కింద స్థాయి నాయకులునే పార్టీ గుర్తించి వారికీ సముచిత స్థానం కల్పిస్తుంది అన్నారు. దేశంలో అత్యధిక సభ్యత్వం గల పార్టీ బీజేపీ అన్నారు. 800 మండలాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమలు జరుగుతున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు అని 11 వ స్థానం లో ఉన్న దేశ ఆర్థిక రంగాన్ని 4 వ



స్థానానికి తెచ్చిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రత్యర్థి దేశాలు మనవైపు దాడి చేయడానికి వీలు లేకుండా రక్షణ రంగాన్ని బలోపేతం చేసారన్నారు. ప్రజలకు భరోసా కల్పించడానికి అనేక సంక్షేమ పధకాలు ప్రవేశపెట్టారు అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కరణంరెడ్డి నరసింగరావు, సిరసపల్లి నూకరాజు,పిల్లై,గోలి శంకరరావు,సోమశేఖర్,వర్రి లలిత, సత్యనారాయణ, నాగేశ్వరరావు, రోహిణి, ఈశ్వరరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## పెదబయలు లో మోదకొండమ్మ ఆలయ వార్షికోత్సవం భారీగా అన్న సంతర్పణ

**పెదబయలు,ఏప్రిల్ 05 (మనసులో మాట) :** స్థానిక మోద కొండమ్మ ఆలయ0 20వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు. ఉదయం 6 గంటల నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి ఆలయ ధర్మకర్తలు జోగి రాము, జోగి చిన్నాపాల్గొని అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.



## ఎక్కడ దాక్కున్నాయి..
# ఈ భూముల వివరాలు : సంతపాలెం రైతుల సందేహం

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 :** జిల్లాలో కొత్తవలస మండలం సంతపాలెం రెవిన్యూలో 2/3 దెందేటి కన్నయ్య పేరుని డి పట్టా 1961 సంవత్సరంలో ఇవ్వడం జరిగింది. డిఆర్ నెంబర్ 944 ఈ సర్వే నంబర్ విస్తీర్ణం 61 రీ సర్వే కాకముందు రిసర్వ్ అయిన తర్వాత 75 ఎమ్మార్వో చేత డిస్టెన్స్ ఏం కాలేదు ఎల్పీఎం నెంబర్ 9 ఆన్లైన్లో చూపిస్తుంది. 2/1 ఈ సర్వే నెంబరు ఆఫ్లైన్లో ఉన్నది గ్రీన్ ఫీల్డ్ అయిన తర్వాత నెంబరు 2/1 సుమారు రెండు ఎకరాలు నష్ట పరిహారం ఇవ్వలేదు అలాగే గ్రీన్ ఫీల్డ్ అయిపోయేవారు డి పట్ట భూముల్లోనూ కాంట్రాక్టు మైనింగ్ తీసుకుని పోయారు. జీడిమడు మొక్కలు తొలగించి వా సర్వే నెంబర్లు కూడా నష్టపరిహారం ఇవ్వలేదు. 2/3, 2/4 ఈ రెండు సర్వే నంబర్లు మైనింగ్ తీసినవి తాసిల్దార్కి చాలా సార్లు...రిపోర్టు చేయడం కూడా జరిగింది ఆర్డీవోకి కలెక్టర్ కూడా ఎస్సీ కమిషనర్ కూడా కార్య నిర్వహణ



శాఖ షెడ్యూల్ కులాల వారు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. మండలం ఆరఐ, విఆర్ తప్పుడు నివేదిక పంపించడం వల్ల పై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు.రెండుసార్లు సర్వే చేయడం జరిగింది కానీ నివేదికలు మాత్రం రాలేదని వాపోయారు.

# హైకోర్టు తీర్పుపై సిపిఐ(ఎం) హర్షం

**పాడేరు (టౌన్ ) , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** రాష్ట్ర ప్రభుత్వం తక్కువ వేతనాలతో ఏళ్ళ తరబడి తాత్కాలిక ఉద్యోగులతో పని చేయించు కోవడం శ్రమ దోపిడీ క్రిందకే వస్తుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇవ్వడాన్ని సిపిఐ(యం) జిల్లా కమిటీ స్వాగతిస్తున్నదాని పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస తెలిపారు. పాడేరు ఆఫీస్ లో సీ.పి.ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందర్ రావు, పి. లక్కు, మండలం కార్యదర్శి సోమేలి చిట్టిబాబు తో కలసి పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస నిర్వహించిన విలేకరుల సమా వేశం లో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ళతరబడి 3 లక్షల మందిని



ఔట్సోర్సింగ్ పేరిట, మరో లక్ష మందిని కాంట్రాక్టుపేరిట, దాదాపు 30 వేల మందిని దినసరి, కంటింజంట్, పార్టమ్, కన్సాలిడేటెడ్, ఎన్ఎంఆర్ పేరిట ఏళ్ళతరబడి అతి తక్కువ వేతనాలతో, ఎటువంటి సౌకర్యాలు అమలు చేయకుండా కొనసాగిస్తున్నది. కనీసం రెగ్యులర్ ఉద్యోగుల మినిమమ్ టైమ్ స్కెల్ ను కూడా అమలు చేయడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీరందరినీ రెగ్యులర్ చేయాలని, ఈలోగా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు ఈ నెలనుండే అమలు చేయాలని సిపిఐ(యం) కోరుతున్నది.

# రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ఛాంపియన్స్ చెస్ అకాడమీ ప్రారంభం

**గాజువాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** చెస్ ఇన్స్ట్రక్టర్ పట్నాల శివ ఆధ్వర్యంలో ఏపీ పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జిల్లా అధ్యక్షులు అండిబోయిన అప్పారావు సభా అధ్యక్షులుగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయవాది అంతర్జాతీయ క్రీడాకారుని అండీ బోయిన లక్ష్మి మాజీ కార్పొరేటర్ నరసింహ పాత్రుడు విచ్చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు అండిబోయిన లక్ష్మి దీప ప్రజ్వలన చేసి అకాడమీ ప్రారంభించారు ఆమె మాట్లాడుతూ చెస్ అనేది ఒక ఆట మాత్రమే కాదు మనసుకు వ్యాయామం ఆలోచనలకు పదును విజయానికి పునాది చెస్ లో ఒక తప్పు కదలిక ఓటమికి దారితీస్తుంది జీవితంలో ఒక తప్పు నిర్ణయం మన దిశను మార్చేస్తుంది అందుకే చెన్ మనకు ముందుగా ఆలోచించడం జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవడం నేర్పిస్తుంది కావున చెస్ అకాడమీ విద్యార్థులు కేవలం ఆటను నేర్చుకోవడమే కాకుండా సహనం క్రమశిక్షణ మరియు విజయం కోసం కావలసిన ధైర్యం నేర్చుకోవాలని పిల్లల తల్లితండ్రులు వాళ్లని క్రీడల వైపు ప్రోత్సహించాలని క్రీడలు మనసుకు శరీరానికి మెదడుకు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని తెలియజేశారు పిల్లలకు చెస్ నేర్పించాలి అనుకునే తల్లిదండ్రులు ఇన్స్ట్రక్టర్ శివ 9247



598640 కి సంప్రదించాలి అని తెలిపారు మాజీ కార్పొరేటర్ నరసింహ పాత్రుడు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం లో అన్ని రకాల ఆటలను ప్రోత్సహిస్తుందని దీనిలో చెస్ బ్యాట్మెంటన్ స్విమ్మింగ్ జిమ్ యోగ మొదలగు అన్ని రకాల ఇండోర్ గేమ్స్ ఉన్నాయని దీనిని జీవీఎంసీ వారు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు క్రీడలు పిల్లలకు పెద్దలకు ఆరోగ్యానికి ఎంత అవసరమని అందరూ ఏదో ఒక క్రీడల రాణించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఓం శాంతి శ్రీను మల్లుల సూర్యనారాయణ బత్తిన రాము పట్నాలగంగరాజు నాగేశ్వరరావు వెంకటరమణ క్రీడాకారులు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమం

**నర్సీపట్నం , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** నర్సీపట్నం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నంగిన రమణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి బాబుజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . దేశానికి అపార సేవలందించిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ 1908లో జన్మించి 1986లో పరమపదించిన బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన ప్రముఖ నాయకుడిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. ముఖ్యంగా దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు అపారమని నాయకులు గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మాజీ డిసిసి అధ్యక్షులు మీసాల సుబ్బన్న,



అనకాపల్లి జిల్లా ఓబీసీ చైర్మన్ బొంతు రమణ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిద్ధ, జిల్లా సంయుక్త కార్యదర్శి అధికార చిన్నబ్బాయి, నాతవరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల సన్యాసినాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు బైపు రెడ్డి శేషబాబు మన్ని లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి

**ఎన్. రాయవరం , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** భారత దేశతొలి దళిత ఉపప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబుజగజ్జీవన్ రామ్118 వజయంతి వేడుకలు ఎన్. రాయవరం మండలం వొమ్మవరం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలోని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిరైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు, వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి ఎంసత్య నారయణ మాట్లాడుతూ అనేక ప్రాంతాలలో దళితులపై దాడులు పెరుగుతు



న్నాయన్నారు. అయినప్పటికి పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ చిన్నతనంలో బీహార్ లోకుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు బాలంసూరిబాబు, మాజీసర్పంచ్ పాపారావు, దోసపాత్రుని హనుమంత రావు, బుజ్జి, కొండలరావు, చిందాడ మంగ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధతపై ప్రభుత్వ విప్ హర్షం



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అమరావతి రాజధానికి పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత లభించిన సందర్భంగా ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే శ్రీమతి తోయక జగదీశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "అమరావతికి పట్టిన గ్రహణం వీడింది. ప్రజా రాజధానికి న్యాయం జరిగింది" అని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందినందుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు, నాయకులకు, భారతదేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి నివాసం వద్ద దీపాలు వెలిగించి ఆనందం వ్యక్తం చేశారు. అమరావతి మన రాష్ట్ర గర్వకారణమైన రాజధాని అని, ప్రతి ఆంధ్రుడు గర్వంగా చెప్పుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతితో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత పాలకుల విధానాలపై ప్రజలు సాధించిన విజయంగా ఈ పరిణామాన్ని అభివర్ణించారు. ఇకపై అమరావతిని ఎవరూ మార్చలేరని, ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక స్వర్ణ ఘట్టమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ నిర్ణయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## కలెక్టరేట్‌లో నేడు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

### రెవెన్యూ సమస్యల కోసం ప్రత్యేకంగా 'రెవెన్యూ క్లినిక' : జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 :** జిల్లా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని నేరుగా ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారని పేర్కొన్నారు. అర్జీదారులు ముఖ్య అంశాలు గమనించాలనివివరించారు. దరఖాస్తులో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ స్పష్టంగా ఉండాలి. సమస్యకు సంబంధించిన పూర్తి ఆధారాలను జతపరచాలి. గతంలో ఫిర్యాదు చేసిన వారైతే, దానికి సంబంధించిన పాత అర్జీ రశీదును తప్పనిసరిగా తీసుకురావాలి. అర్జీ స్థితిగతులను తెలుసుకోవడానికి ప్రభుత్వం సౌకర్యం కల్పించింది. పరిష్కారం తర్వాత నోటీసులు/ఎండార్స్‌మెంట్లు వాట్సాప్ మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపబడతాయి. కలెక్టరేట్‌కు రాలేని వారు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. అలాగే సమీపంలోని మండల, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా దరఖాస్తులు అందజేయవచ్చు. భూ సమస్యల కోసం ప్రత్యేకంగా 'రెవెన్యూ క్లినిక' ఏర్పాటుచేయబడింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో 'రెవెన్యూ క్లినిక' నిర్వహించబడుతుంది. ముగ్గురు ఆర్డీవోలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు మరియు వీఆర్వోలు తమ వద్ద ఉన్న రికార్డులతో ఈ క్లినిక్‌కు హాజరవుతారు. రైతులు తమ భూ వివాదాలు, మ్యుటేషన్లు లేదా ఇతర రెవెన్యూ సమస్యల కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## మాజీ దేశ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

### - అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్



**మునగపాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** మాజీ దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు ఆచరణీయమని అనకాపల్లి వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. స్థానిక బొడ్డేడ ప్రసాద్ క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళిఅర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ ఎంత గానో కృషి చేశారన్నారు. దేశ స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించమే కాకుండా రాజకీయంగా ఎన్నో పదవులను అలంకరించారన్నారు. గ్రామీణ కార్మిక ఉద్యమంతో పేదల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పిఎసిఎస్ కొనపల్లి రామ్మోహనరావు ,మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు దిమ్మల శివ, మాజీ ఎంపీటీసీ రాజాన బుజ్జి బాబు, ఆడారి రాంబాబు, కాండ్రేగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేదలకు ఆర్థిక సాయం : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

**శృంగ వరపుకోట , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** శృంగవరపుకోట నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. ఆదివారం ఎల్.కోట క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.16,54,033 విలువైన చెక్కులను 25 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియోజకవర్గంలో ఇప్పటివరకు మొత్తం 373 మంది బాధితులకు రూ.3,09,14,078 ఆర్థిక సాయాన్ని అందించామని వివరించారు. రాష్ట్రం ఆర్థిక ఒడిదుడుకుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో నెలలో రెండుసార్లు చెక్కులను మంజూరు చేయించి బాధితులకు వేగంగా అందజేస్తున్నామని తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఈ ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులు తమ కుటుంబ అవసరాలకు, చిన్న చిన్న వ్యాపారాలకో లేదా పాడి పశువుల కొనుగోలుకో వినియోగించుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. ఐదు కోట్ల ఆంధ్రుల కల అయిన అమరావతి రాజధానికి ఇటీవల పార్లమెంట్‌లో చట్టబద్ధత లభించడం హర్షణీయమని, ఇది రాజధాని రైతుల విజయమని పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంలో అమరావతి అభివృద్ధి అంచలంచెలుగా ముందుకు సాగుతోందని, రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన వంటి కీలక బిల్లులు ఆమోదం



పొందబోతున్నాయని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. చివరగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త గ్రామ గ్రామాన ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేయాలని, తద్వారా ఓటు బ్యాంకును పెంచుకోవాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి తాను పూర్తి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస PACS చైర్మన్ కోళ్ల వెంకట రమణ, ఎస్ కోట PACS చైర్మన్ గొర్రుపోటు సింహాచలం నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి నక్కరాజు చిన్నరాము,, ఐదు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు



## నువ్వు పంటలో పురుగుల నివారణకు జిగురు అట్టలు



**బుచ్చియ్యపేట , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** మండలంలోని కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం (కె వి కె) ఆధ్వర్యంలో జరుగుతున్న రూరల్ అగ్రికల్చర్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం (ఆర్ ఏ డబ్లు ఇ పి)కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆదివారం మండలంలోని వివిగా గ్రామాలలో క్షేత్ర పరిశీలన కార్యక్రమం జరిగింది. కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల (ఎచ్చెర్ల)కు చెందిన విద్యార్థులు లంక జ్ఞానేంద్ర, ఇ. మహేష్ నాయక్, వి. కిరణ్ కుమార్ నాయక్ మరియు షేక్ రహీమ్ స్థానిక నువ్వుల చేలలో రైతులతో కలిసి క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నువ్వుల పంటలో జిగురు అట్టల (స్టిక్ ట్రాప్స్) ప్రాముఖ్యతపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. నువ్వుల పంటను ప్రధానంగా ఆశించే తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక వంటి రసం పీల్చే పురుగులను నివారించడంలో పసుపు మరియు నీలం రంగు జిగురు అట్టలు కీలక పాత్ర పోషిస్తాయని విద్యార్థులు వివరించారు.

## అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని సందర్శించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**నెల్లిమర్ల , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** భోగాపురం మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రాష్ట్ర రోడ్లు ఉ భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధనరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విమానాశ్రయం నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారాజు మంత్రివర్యులతో కలిసి పనులపై చర్చించి, ప్రాజెక్టును సమయానికి పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ విమానాశ్రయం నిర్మాణం పూర్తయితే ప్రాంతీయ అభివృద్ధికి, ఉపాధి అవకాశాల పెంపుకు, పెట్టుబడుల ఆకర్షణకు ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి



శ్రీనివాస్,విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు,నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి,జిల్లా కలెక్టర్ రామసుందర్ రెడ్డి , జి ఎం ఆర్ సంస్థ ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెలో అమరావతి పండుగ : కొక్కిరాపల్లి లో పప్పల చలపతిరావు

**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** అమరావతికి చట్టబద్ధత లభించడంపై యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి గ్రామంలో గ్రామ జ్యోతి యువత ఆధ్వర్యంలో ఇంటింటా సంబరాలు నిర్వహించారు. ప్రతి గడపలోనూ అమరావతి రంగవల్లులు మెరిశాయి. యలమంచిలి నియోజకవర్గమంతటా అమరావతి పేరుతో మారుమ్రోగింది. మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి గ్రామంలో అమరావతి కి మద్దతుగా వేసిన రంగవల్లుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజధానికి మద్దతుగా రంగవల్లులు వేసి అమరావతికి జై కొట్టారు. అమరావతి వర్ధిల్లాలంటూ నినదించారు. రంగుల హోలీ ఆడి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధాని అమరావతి అంటూ జేజేలు పలికారు. ఈ



కార్యక్రమా న్ని ఉద్దేశించి పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆకాంక్షల నెరవేరాయని అందుకే ఊరు వాడా అని తేడా లేకుండా ఇంటింటా అమరావతి సంబరాలు చేసుకుంటున్నారన్నారు. మూడు ముక్కలాట ఆడిన జగన్ కు బుద్ధి వచ్చిందని అమరావతి కోసం భూములు త్యాగం చేసిన రైతుల కోరిక నెరవేరిందని భవిష్యత్తులో ఎవరూ మార్చలేని విధంగా చట్టబద్ధత లభించిన శుభ సందర్భంగా యలమంచిలి నియోజకవర్గం తరపున ప్రధాని మోడీ గారికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ కి, యువనాయకులు నారా లోకేష్ కి తెలుగు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అమరావతి ఏకైక రాజధాని కావాలని తపించిన ప్రతి హృదయానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి,రాజాన సూర్య నాగేశ్వరరావు,మాజీ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ,దాడి రమేష్, వీసం కోటిబాబు,దంట్ల వెంకట స్వామి,సేనాపతి రాజారావు తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ 'వజ్రప్రహార్'తో గంజాయిపై ఉక్కుపాదం

### కోటగున్నలులో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ : చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా

**చింతపల్లి , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగు, అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా పోలీసులు శనివారం ఉదయం మెరుపు తనిఖీలు చేపట్టారు. అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటగున్నలు గ్రామంలో ఆపరేషన్ 'వజ్రప్రహార్'లో భాగంగా భారీ కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామాన్ని దిగ్బంధించి సోదాలు నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున 5 గంటల నుంచే సుమారు 45 మంది పోలీస్, సీఆర్పీఎఫ్ సిబ్బంది గ్రామంలో తనిఖీలు ప్రారంభించారు. చింతపల్లి సీఐ వినోద్ బాబు, అన్నవరం ఎస్ఐ సాయిరామ్ తమ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సోదాల్లో భాగంగా సరైన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు సరైన రికార్డులు చూపిస్తే వాటిని తిరిగి అప్పగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా స్థానిక యువతతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు. యువత గంజాయి వంటి వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. ఏజెన్సీ యువతలో అద్భుతమైన ప్రతిభ ఉందని, దానిని క్రీడలు మరియు చదువుపై మళ్లించాలని కోరారు. అక్రమ మార్గాల్లో సంపాదించే డబ్బు తాత్కాలికమేనని, అది కుటుంబ గౌరవాన్ని బజారున పడేస్తుందని హెచ్చరించారు. యువతను ప్రోత్సహించేందుకు ఆయన వాలీబాల్ కిట్లను అందజేశారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను పెంచుతాయని, యువత సన్మార్గంలో నడిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం గతంలో





గంజాయి కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లొచ్చిన వ్యక్తులకు పోలీసులు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చారు. అక్రమ సాగు వల్ల కలిగే అనర్థాలను వివరించి, భవిష్యత్తులో ఇటువంటి నేరాలకు పాల్పడబోమని గ్రామస్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి అక్రమ రవాణాపై సమాచారం ఇచ్చేందుకు 1908 (లేదా 1972) టోల్ ఫ్రీ నంబర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి, సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, గంజాయి రహిత ఏజెన్సీని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలనీ ఏఎస్పీ స్థానిక ప్రజలకు, యువతకు విజ్ఞప్తి చేశారు.

## రూ.84.5 కోట్ల నిధులతో అభివృద్ధి కి శ్రీకారం : మంత్రి నారాయణ

**పార్వతీపురం / పాలకొండ , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నగర పంచాయతీ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ విస్తృత పర్యటన చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవర్‌తో కలిసి పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించిన మంత్రి, ప్రజా సమస్యలను స్వయంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై ప్రజలు మంత్రికి మొరపెట్టుకున్నారు. డ్రైనేజీ కాలువల గుండా పైపులైన్లు ఉండటం వల్ల కలుషిత నీరు వస్తోందని, తద్వారా రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి, మంచినీటి మరియు డ్రైనేజీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి కీలక ప్రకటనలు చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఇంటికీ మంచినీటి సౌకర్యం కల్పించేందుకు రూ. 72.5 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. రాబోయే రెండేళ్లలో ఈ లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. పట్టణంలో మురుగునీటి సమస్య పరిష్కారానికి రూ. 11 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్రంలోని 23 మున్సిపాలిటీల్లో అత్యాధునిక



ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా పాలకొండలో మే నెల నుంచి చెత్త ప్రాసెసింగ్ పనులు మొదలవుతాయని చెప్పారు. దీనివల్ల పట్టణంలో డంపింగ్ యార్డ్ సమస్య తలెత్తదన్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్న వెంకటరాయ కోనేరు అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేశామని, రోడ్డు విస్తరణలో భాగంగా ప్రతి ఐదు మీటర్లకు ఒక మొక్క నాటి పట్టణాన్ని పచ్చదనంతో నింపాలని అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది నాటికి శానిటేషన్, డంపింగ్ యార్డ్ సమస్యలను పూర్తిగా పరిష్కరించి పాలకొండను సుందర నగరంగా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.



## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**కె.కోటపాడు , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించిన మహోన్నతుడు జగ్జీవన్ రామ్ అని ఎం. అర్. పి. ఎస్. సీనియర్ నాయకులు పెదమట్ల సింహాచలం అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త,రాజకీయవేత్త జగ్జీవన్ రామ్ 119 జయంతి సందర్భంగా కె. కోటపాడు లో ఆ మహనీయుని చిత్ర పటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు .మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ జాగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరం కృషి



చేయాలన్నారు. మండల దళిత అధ్యక్షులు గాలి కోటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు కనితి సన్యాసిరావు, మండల అధ్యక్షుడు నిమిడితల్లి దేవుడు, మండల ప్రధాన కార్యదర్శి కొరువాడ నారాయణరావు, ఉపాధ్యక్షులు పెదమట్ల గిరిధర్, మండల నాయకులు కణితి అప్పారావు, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు కొత్తల నాగరాజు, ప్రధాన కార్యదర్శి కణితి రమణ, కోశాధికారి కణితి గోవింద తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధానిగా చట్టబద్ధత పొందినందుకు మహిళలచే దీప కాంతులు : కొణతాల రత్న కుమారి

**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** అమరావతి రాజధానికి పార్లమెంట్ లో చట్టభద్దత కల్పించేలా సవరణ బిల్లు ఆమోదం పొందడానికి కృషి చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి పవన్ కళ్యాణ్ కి, నారా లోకేష్ కి,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కూటమి నాయకులు ధన్యవాదములు తెలిపారు., అదేవిధంగా అమరావతి రైతు లకు, ఆంధ్ర ప్రజలు కి శుభాకాంక్షలు తెలుపుతూ అనకాపల్లి ఇంచార్జ్ పీలా గోవిందసత్యనారాయణ ఆదేశాలు తో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి ఆధ్వర్యంలో స్థానిక మహిళలు చే దీపాలు వెలిగించే కార్యక్రమం చేశారు.
ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## తైవాన్ ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఓపెన్ పోటీలకు చైత్రదీపిక



**నర్సీపట్నం రూరల్ , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** తైవాన్‌లో ఈ నెల 11 నుండి 20వ తేదీ వరకు జరగనున్న '2026 తైవాన్ ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఓపెన్ కాంపిటీషన్స్'లో నర్సీపట్నంకు చెందిన క్రీడాకారిణి పెదిరెడ్ల చైత్రదీపిక భారతదేశం తరపున పాల్గొననున్నారు. ఇటీవల ఆస్ట్రేలియాలోని మౌంట్ వారెన్‌లో జరిగిన 2025 వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆమె, పలు విభాగాల్లో మూడు బంగారు పతకాలను గెలుచుకుని అంతర్జాతీయ స్థాయిలో దేశానికి విశేషమైన గౌరవాన్ని తీసుకొచ్చారు. తన అద్భుతమైన క్రీడా ప్రతిభతో చైత్రదీపిక వరుసగా నాలుగోసారి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై, మరిన్ని పతకాలు సాధించే అవకాశాన్ని దక్కించుకున్నారు. ఈ తైవాన్ పోటీలలో కూడా స్కేటింగ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి దేశానికి, రాష్ట్రానికి, అలాగే తన సొంత జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, స్నేహితులు, ప్రవాసాంధ్రులు మరియు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## పౌర్ణమి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణా తరగతులు ప్రారంభించిన డాక్టర్ కేకేవీవీ. నారాయణ రావు



**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** పౌర్ణమి సేవా సంస్థ సేవా కార్యక్రమంలో భాగంగా 17 సం॥ల నుండి ఉచిత పాలిటెక్నిక్ శిక్షణా తరగతులు కళ్యాణి నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ నారాయణరావు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా ఉచిత పాలిటెక్నిక్ శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు పూర్తి చేసుకుని పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు వారి ఉచిత శిక్షణ కొరకు సేవా సంస్థలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇస్తున్న ఈ సంస్థలో చేరి మంచి ర్యాంకులు సాధించాలన్నారు. ఈ శిక్షణా తరగతులు ఉచితంగా ఏర్పాటు చేయడమే కాకుండా పేద విద్యార్థుల కు స్టడీ మెటీరియల్ కూడా ఇస్తున్నాము అన్నారు. సెంటర్‌లో శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థు లు మంచి ఫలితాలు సాధించాలని కోరారు. రాష్ట్ర ప్రభు త్వం నిర్వహించే పాలిటెక్నిక్ పరీక్షలో సునాయా సం గా మంచి ర్యాంకులు సాధించి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలు పొందే అవకాశం పొందా లన్నారు .దరిమిలా పాలిటెక్నిక్ అభ్యాసం వలన అన్ని పరిశ్రమలలోనూ, ఉద్యోగ అవకా శాలు పొంద గలరని, భవిష్యత్తు బంగార మయం చేసుకు నేందుకు ఈ శిక్షణ ఉపయోగపడు తుందన్నారు .అనం తరం శిక్షణా తరగతులు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమం లో సేవాసంస్థ సభ్యులు పేతకంశెట్టి అదే కోటి,బుద్ధ సోమేశ్వర రావు, బి.కాశీ, కర్రీ త్రినాధ రావు,మళ్ళ భాస్కర్ రావు, కే.సు బ్రహ్మణం, ఆళ్ల మాధవ్, అడారీ, శివాజీ, కివిఎస్అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే యు వి కన్నబాబు రాజును కలిసిన మునగపాక ఎంపీటీసీ సభ్యులు



**మునగపాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** మునగపాక ఎంపీపీ పై అవిశ్వాసం పెట్టి శనివారం జరిగిన సమావేశంలో నూతనంగా మొల్లేటి కృష్ణవేణి తాత్కాలిక అధ్యక్షురాలిగా ఎంపీటీసీ సభ్యులంతా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ను,ఎలమంచిలి మాజీ ఎమ్మెల్యే యు వి కన్నబాబు రాజును ఎంపీటీసీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మద్దాల వీరు నాయుడు, బొడ్డేడ బుజ్జి, బొగడకుట్టి గణేష్, మాజీ సర్పంచ్ శరడం జగన్నాథరావు, వైసిపి జిల్లా నాయకుడు మొల్లేటి శంకర్ పలువురు పాల్గొన్నారు.

## గ్యాస్ ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలి : సీపీఎం డిమాండ్




**చీడికాడ , ఏప్రిల్ 05 (మననులో మాట) :** మండలంలో కొండల కొత్తూరు గ్రామంలో రోడ్డుపైనే కర్లపొయ్యి పెట్టి వినూత్నంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ఆదివారం తెలియజేయడం జరిగింది. వంట గ్యాస్ సిలిండర్‌కు రూ.60, వాణిజ్య సిలిండర్‌కు రూ.115 కేంద్ర ప్రభుత్వం పెంచడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూ ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి, రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై భారాలు మోస్తున్నారు . దీంతో పాటు ప్రజలకి గ్యాస్ అందడం లేదు గిరిజన ప్రాంతంలో బుకింగ్ సౌకర్యాలు లేకపోవడంతో గిరిజనులకు అవగాహన లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వాపోయారు మూడు నెలల పైగా గ్యాస్ రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు, ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైంది. భారాన్ని నేడు ప్రజలపై నెట్టడం ఘోరం. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంటగ్యాస్ ధర పెంపు పెద్ద దెబ్బ. అలాగే ఉపాధి కోసం తోపుడు బళ్ళు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో పొట్ట గడుపుకుంటున్న చిరు వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుంది. అంతేకాక అసంఘటిత కార్మికులు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే టిఫిన్, కర్రీ తదితర ఆహార ధరలు కూడా పెరుగుతాయి. అన్ని విధాల ప్రజా జీవితాన్ని ఘోరంగా నష్టపరిచే గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు . కేంద్ర ప్రభుత్వ మనుగడకు ఆక్సిజన్ సమాకు రుస్తున్న టిడిపి కూడా ఒత్తిడి చేయాలని కోరుతున్నాం. గ్యాస్ భారాన్ని ఉపసంహారించాలని సీపీఎం పార్టీకోరుతున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మాజీ వార్డ్ మెంబర్ బొబ్బది నాగరాజు గ్రామ శాఖ కార్యదర్శి కుంభాయిన కన్నబాబు వంటంగి రాము పోతురాజు రాజు లవ్ కుమారుడు సన్నిబాబు పాల్గొన్నారు

## నేటి బాలలే రేపటి పౌరులు..ఆధ్యాత్మిక శిక్షణా తరగతులు ప్రారంభం



**గాజువాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** జీవీఎంసీ పరిధి 65వ వార్డు భానోజీ తోట వాంబే కోలనీ గరుడాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆధ్యాత్మిక శిక్షణ తరగతులు ప్రారంభించారు. 6 సంవత్సరాల నుండి 18సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సనాతన ధర్మం పై అవగాహనా కలిపించాలానే లక్షంతో విష్ణుసహస్ర నామం, భగవత గీత, రామాయణం, పెద్దలు, గురు వులపై భక్తి బావాలతో ఎలా మెల గాలి, మంత్ర ధ్యానం, విలువుల తో కూడిన విద్య వంటి అంశాలపై ఏప్రిల్ 5నుండి 45రోజులు పాటు ఉద యం 9నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నేర్పడం జరుగుతుందని తెలి పారు. ఈ తరగతులు ఉచితంగా అందించడమే కాకుండా పిల్లలకు రుచి కరమైన అల్పాహారం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పేరు. ఈ శిక్షణ తరగతులకు విజయకుమార్ నాయక్ నేషనల్ వైస్ చైర్మన్ హ్యూ మన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ వారిచే శిక్షణ తరగతులు నిర్వహి ంచనున్నట్లు తిలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థు లు పాల్గొన్నారు.

## తలాష్ స్టేట్ లెవెల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

### విద్యార్థుల్లో సృజనాత్మకతకు వేదిక: రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్





**పాడేరు (టౌన్ ) , ఏప్రిల్ 05 (మననులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలోని కిడారి క్యాంపు కార్యాలయంలో కాకినాడ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న "తలాష్" స్టేట్ లెవెల్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఫెస్ట్ పోస్టర్‌ను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లోని సృజనాత్మకత మరియు ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కామర్స్ మరియు మేనేజ్మెంట్ విద్యార్థులు ఈ ఫెస్టివల్‌లో పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ డా. ఎల్. మధు కుమార్, ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రతినిధి జర్సింగి అనిల్ కుమార్, మాజీ జడ్పీటీసీ సుబ్బారావు, మాజీ సర్పంచ్ రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు బాబూ జగ్జీవనరామ్ : ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం , (మననులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 :** విజయనగరం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో దళిత వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పట్టణంలోని మహిళా పోలీసు స్టేషనులో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిథిగా హాజరై, డా॥ బాబూ జగ్జీవరామ్ చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ – అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. ముఖ్యంగా హరిత విప్లవం విజయవంతం కావడంలో బాబు జగ్జీవన్రామ్ ముఖ్యపాత్ర పోషించి దేశాభివృద్ధికి కృషి చేశారన్నారు. కేంద్రంలో కమ్యూనికేషన్, రవాణా, రైల్వే, రక్షణ, వ్యవసాయ మంత్రిగా వివిధ శాఖల్లో సమర్ధవంతంగా పని చేసి, దేశ ప్రగతికి బాటలు వేసారన్నారు. భారతదేశంకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారని, భారతదేశ చరిత్రలో ఎక్కువ కాలం (28 సం॥లు) కేంద్రమంత్రిగా పని చేసి, ఉత్తమ పార్లమెంటేరియన్ గా చరిత్ర సృష్టించారన్నారు. ఆనాటి కాలంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న దళితుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డా॥ బాబూ జగ్జీవన్రామ్ అన్నారు. చిన్నతనం నుండి తనకు ఎదురైన అంటరానితనం, కుల వివక్ష, సామాజిక అసమానతలపై నిరసన గళం వినిపించారన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ, అణగారిన వర్గాల్లో సమానత్వం కోసం ఉద్యమించారన్నారు. అక్టోబరు 19, 1935 లో దళితుల ఓటు హక్కు కోసం హమ్మండ్ కమీషన్ ముందు వాదనలు వినిపించారని, రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా సేవలందించారని, 1977-79లో జనతా పార్టీ ప్రభుత్వంలో ఉపప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. స్వతంత్ర భారత దేశంలో జరిగిన తొలి ఎన్నికలు 1952-86 వరకు పార్లమెంటు సభ్యుడిగా ఉన్నారన్నారు. డా॥ బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలు దేశవ్యాప్తంగా ప్రజలు, నేతలు స్మరించుకొంటున్నారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ డిఎస్పీ ఈ.కోటిరెడ్డి, సిఐలు ఈ నర్సింహమూర్తి, ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, సిహెచ్. సూరి నాయుడు, ఆర్ ఐ పి. శ్రీనివాసరావు, ఇతర పోలీను అధికారులు, సిబ్బంది పాల్గొని, బాబూ జగజ్జీవన్రామ్ చిత్ర పటానికి పూలను సమసర్పించి నివాళులు అర్పించారు.

## రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం , (మననులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 :** జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణకు, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్ రెడ్డికి జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకున్న రాష్ట్ర మంత్రులకు కలెక్టర్ పుష్పగుచ్ఛాలు అందజేసి, సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోలీస్ గెస్ట్ హౌస్ లో పార్వతీపురం పురపాలక సంఘం అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే పట్టణాన్ని స్వచ్ఛ సుందర పార్వతీపురంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిని వివరించారు. అంతకుముందు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రికి జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా చేపడుతున్న, చేపట్టిన రహదారుల వివరాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా అభివృద్ధి కోసం ఆర్ అండ్ బి శాఖ ద్వారా అందిస్తున్న సహకారానికి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, మున్సిపల్ కమిషనర్ డి.పావని, ఆర్అండ్‌బి అధికారులు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు

**- డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శం**
**- అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఏపీయూఎఫ్ డిసి చైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ**



**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 05 (మననులో మాట) :** భారతదేశ మాజీ ఉపప్రధాని, షెడ్యూల్డ్ కులాల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక గుండాల జంక్షన్ సమీపంలోని ఎన్ ఆర్ శంకరన్ మీటింగ్ హాల్ లో ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిధి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించారు. అంతకుముందు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల అడుగుజాడల్లో నడిచి, ఎన్ని వివక్షలు ఎదురైనా ధైర్యంతో పోరాడి ఉన్నత శిఖరాలను అధిరోహించిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. భారత రాజకీయ చరిత్రలో సుమారు 40 ఏళ్ల పాటు నిరంతరాయంగా ప్రజా సేవలో గడిపిన ఏకైక వ్యక్తిగా పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంలో రక్షణ, వ్యవసాయం, నీటిపారుదల, కమ్యూనికేషన్ మరియు రవాణా వంటి కీలక శాఖలకు మంత్రిగా వ్యవహరించి దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. 1977-79 మధ్య కాలంలో దేశ ఉప ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు దేశం సుస్థిరంగా ముందుకు సాగుతోందని కొనియాడారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం నాల్గవ అతిపెద్ద దేశంగా ఎదగడానికి అంబేద్కర్, జగజీవన్ రామ్ వంటి మహనీయులు వేసిన పునాదులే కారణమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు సాగునీరు మరియు త్రాగునీరు అందించేందుకు 2007లో ప్రారంభించిన 'ఉత్తరాంధ్ర సుజల స్రవంతి' ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు . సుమారు 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టును రాబోయే ఐదేళ్లలో పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. కాగా 14 న జరగబోయే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను భీమునిపట్నంలో భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు ప్రకటించారు. 1944 లో అంబేద్కర్ స్వయంగా అడుగుపెట్టిన పవిత్ర ప్రాంతాన్ని సుందరీకరించాలని, అక్కడ లైటింగ్ మరియు ఇతర వసతులు కల్పించాలని జీవీఎంసీ అధికారులను కోరారు. తదనంతరం కొక్కిరాపల్లి, కశింకోట మరియు తాళ్ళపాలెం ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పట్టుదలతో చదువుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా ఎదగబోతోందని, దానికి యువతే పునాదని శాసనసభ్యులు రామకృష్ణ తెలిపారు.

ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి యువతకు ఒక ఆదర్శమన్నారు. ప్రతి అడ్డంకిని ఒక అవకాశంగా మలుచుకుని అభివృద్ధి పథంలో సాగాలని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలు విద్యార్థులకు ఆదర్శమని, వారి అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పెద్దలు చెప్పిన విషయాలను, మహనీయుల చరిత్రలను చదువుకుని వాటి నుంచి స్ఫూర్తి పొందాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో చదివి, భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య, ఏపీ ఎస్సీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ, ఏపి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథం సూర్యప్రభ, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ నూర్ భాషా, ఆర్డీవో షేక్ ఆయేషా, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రామానందం, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, అధికారులు, అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధతపై వైకాపా తప్పుడు ప్రచారాలు మానుకోవాలి : ప్రసాదుల శ్రీనివాస్



**గాజువాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** లోక్ సభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం లభించిన సంద ర్భంగా గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో లీగల్ సెల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కొవ్వొత్తు లు వెలిగించారు . నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు మండా నరేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ. లోకసభలో అమరావతి బిల్లుకి ఆమోదం ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు న్యాయం జరిగిందని తెలిపారు. వైకాపా నాయకులు రాజధాని,రైతుల పట్ల చేసిన వ్యాఖ్యలకు సిగ్గు తెచ్చుకోవాలని అన్నారు. గత వైకాపా ప్రభుత్వం మూడు రాజధానులు అని రాష్ట్ర ప్రజలకు గందరగోళాన్ని సృష్టించారన్నారు. ఇకనైనా వైకాపా నీచ రాజకీయాలు మానుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు మండ నరేంద్ర,లీగల్ సెల్ ప్రతినిధులు పోతిన రాంబాబు, ప్రవీణ్ కుమార్, పల్లా శ్రీనివాసరావు, పీవీ సత్యనారాయణ, ప్రవీణ్, నర్సింగ్ యాదవ్, రాజకుమార్, పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## పెంటమాంబ పండగకు ఎమ్మెల్యే కు ఆహ్వానం



**గాజువాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ పల్లా శ్రీనివాస రావు ని ఆహ్వానించిన నెల్లి ముక్కు గ్రామ పెద్దలు మరియు శ్రీ పెంటమాంబ ఆలయ కమిటీ సభ్యులు 14 గ్రామాల నెల్లి ముక్కు గ్రామ పంచాయతీ ఆరాధ్య దైవం పెంటమాంబ అమ్మవారి వార్షికోత్సవం పండుగ సోమవారం జరగనున్న నేపథ్యంలో గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస రావు నినెల్లి ముక్కు గ్రామ పంచాయతీ పెద్దలు గొందేసి మహేశ్వర రెడ్డి,గొందేశీ సత్యరావు,పులి వెంకట రమణారెడ్డి,గొందేసి అప్పల రెడ్డి , మొల్లి రమణ మరియు ఇతర పెద్దలు మరియు శ్రీ పెంట మాంబ ఆలయ కమిటీ సభ్యులుయెల్లటి శ్రీనివాస్, మొల్లి అప్పల నాయుడు,కోన అప్పల రాజు, దల్లి రాజులతో పాటు పులి సురేష్ రెడ్డి (బాబీ) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రావ్ జన్మదిన వేడుకలు

- డాక్టర్ బాబు జగజీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలి

**చీడికాడ , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** మండలంలో జైతవరం గ్రామంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి మహాజన సోషలిస్ట్ పార్టీ చీడికాడ మండల అధ్యక్షులు మారడపూడి నాగరాజు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా మాదిగ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ దేశానికి గొప్ప ప్రధానిగా, రైల్వే శాఖ మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రిగా తరితితపాల శాఖ మంత్రిగా న్యాయశాఖ మంత్రిగా పలు ఉన్నత పదవులు అలంకరించారన్నారు.1972 పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో గేరిల్లా యుద్ధాన్ని ప్రవేశపెట్టారన్నారు. సమ సమాజ స్థాపన కోసం ఎంతో ప్రయాస పడ్డారన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులతో కేక్ కటింగ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కంటిపాము గుమ్మాలు, కంటి పాము పెద్ద సంతోష్, ఏలుచూరి పైడ్రాజు, ఏలుచూరి అర్చన, మారేడుబుడి దాలప్ప, కంటి పాము రాజేశ్వరి, ఏలు నూరి స్వామి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పిల్లలు పాల్గొన్నారు

## ఆరోగ్యశ్రీ నిలిపివేతతో సంబవించే మరణాలు భాద్యత ప్రభుత్వానిదే

- సిపిఐ నేతలు తాకాశి వెంకటేశ్వరరావు, వై.ఎన్ భద్రం విమర్శ




**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** ఎన్టీఆర్ వైద్య సేవ (ఆరోగ్యశ్రీ ) బకాయిలు ఆస్పత్రులకు చెల్లించకపోవడంతో కార్పొరేట్ ఆసుపత్రులు అత్యవసర ఆపరేషన్లు కూడా నిలిపివేయడం వల్ల సంబవించే పేద రోగుల మరణాలకు ప్రభుత్వమే భాద్యత వహించవలసి ఉంటుందని సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి తాకాసి వెంకటేశ్వరరావు, వై.ఎన్ భద్రం, శ్రీరామదాసు అబ్బులు, కోరుబిల్లి శంకర్రావు విమర్శించారు. స్థానిక సిపిఐ భవనం లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కు విద్య,వైద్యం పట్ల చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మూడుసార్లు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడం జరిగిందన్నారు. పేదల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమన్నారు. కాగా ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ వారికి అప్పగించాలన్న నిర్ణయం వల్ల పేద వైద్య విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా ఎన్టీఆర్ వైద్య సేవలు పునరుద్ధరించి పేద రోగులకు మెరుగైన సేవలు అందించాలని లేకుంటే వారి ఆగ్రహాన్ని కి గురు కాక తప్పదని అన్నారు. ఆరోగ్యశ్రీ పునరుద్ధరించ కుంటే ప్రజల తరపున సిపిఐ పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కాక తప్పదని వారన్నారు.

# అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తజనం

## బారులు తీరిన భక్తులతో కిక్కిరిసిన క్యూలైన్లు





**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** ఉత్తరాంధ్ర ఇలివేల్పు అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి భక్తులు బారులు తీరారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. మాజీమంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి రాష్ట్ర జాతర మహోత్సవాల్లో భాగంగా మూడవ ఆదివారం అధిక సంఖ్యలు భక్తులు అమ్మవారి ని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాగా 10 వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జ నరేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర శెట్టి రామకృష్ణ (రామ్కి) వారికి అమ్మవారి చిత్రపటం ప్రసాదాలు ఇచ్చి ఘనంగా సత్కరించారు. అలాగే దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు , పిల్లలకు పాలు, పంపిణీ చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.





## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్



**మునగపాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మండల ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనకాపల్లి జిల్లాలో మునగపాక మండలంలో శ్రీ తులసి కళ్యాణ మండపంలో మండల అధ్యక్షులు మల్ల కాళీశ్వరరావు , మరియు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర రావు , ఆధ్వర్యంలో జరిగినది. జిల్లా అధ్యక్షులు శ్రీ ద్వారపురెడ్డి పరమేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తులుగా సోషల్ మీడియా ఐటీ సెల్ కాలాంశం జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ కొణతాల సాయిప్రసాద్ , కార్య విస్తరణ, బూత్ మేనేజ్మెంట్, సర్ కాలాంశం మీద ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోటివాడ సామ్రాట్ కుమార్ , కేంద్ర ప్రభుత్వ పథకాల మీద జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు రాజాన సన్యాసినాయుడు,రాష్ట్రంలో బిజెపి నాలుగు కార్యక్రమాలు మీద జిల్లా ఉపాధ్యక్షులు కొరుపోలు చిన్నారావు, కార్య పద్ధతి కాలాంశం మీద సీనియర్ నాయకులు పుట్టగంగయ్య , సైద్ధాంతిక పునాది మీద బీవీ ఎస్ వర్మ ,బిజెపి చరిత్ర మీద, జిల్లా ఉపాధ్యక్షులు పట్టాభి ప్రసాద్ ,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బద్దం సూర్యనారాయణ , మాజీ మండల అధ్యక్షులు దొడ్డి సత్యనారాయణ , ఎల్లపు రాజేశ్వరరావు, మల్ల మల్లయ్య నాయుడు, మండల ప్రధాన కార్యదర్శిలు భార్గవాచారి, రంగబాబు,సూరిశెట్టి రామకృష్ణ , మద్దాల వెంకట,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.

## కూటమి సహకారంతో 65 కోట్లతో 84వ వార్డు లో అభివృద్ధి పనులు

- 84 వ వార్డు కార్పొరేటర్ గా మాదము శెట్టి నీల బాబు చిన్న తల్లి పదవీకాలం పూర్తి చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** 84 వ వార్డు కార్పొరేటర్ గా మాదము శెట్టి చిన్న తల్లి నీలబాబు పదవీకాలం పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ ధరి గాయత్రి ఫంక్షన్ హాల్ లో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు విచ్చేశారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ వీరి పదవి కాలం ఐదు సంవత్సరాలలో మూడు సంవత్సరాల కాలం వైసీపీ ప్రభుత్వంలో గడిచిపోయింది అన్నారు. ఆ సమయంలో వార్డ్ సరైన అభివృద్ధి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినా ఈ రెండు సంవత్సరాల్లోనే కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు ఈ వార్డులో జరిగాయి అన్నారు. వైసిపి వార్డుల్లో కూడా జరగని అభివృద్ధి కేవలం ఈ ఒక్క వార్డులోనే 65 కోట్ల రూపాయలు అభివృద్ధి జరగడం విశేషం అన్నారు. పిలా గోవింద మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ కాలంలో కార్పొరేటర్ గా పోటీ చేసి విజయం పొందడం చిన్న విషయం కాదని అది దంపతులకే చెల్లిందన్నారు. మొదట ఈ వ్యక్తి కాదని తరువాత నీల బాబు పేరు పైకి వచ్చిందని అదే విధంగా గెలుపు తీసుకువచ్చిందని తెలిపారు. చిన్న తల్లి, నీలబాబు మాట్లాడుతూ తమకు ఈ అవకాశం ఇచ్చి పట్టణంలో ఎక్కడా జరిగిన విధంగా ఈ వార్డులో కేవలం రెండు సంవత్సరాల కాలంలో ఇంత అభివృద్ధి జరగడం అదిమా ద్వారా చేయడం అదృష్టమన్నారు. పలువురు నీల బాబు దంపతులను శాలువాలు జ్ఞాపికలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థా నం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## నర్సీపట్నంలో మల్టీ స్పెషాలిటీ 'శారదా హాస్పిటల్' ప్రారంభం

- వ్యాధి నిర్ధారణతోనే మెరుగైన వైద్యం: స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- నర్సీపట్నంలోనే అత్యాధునిక శస్త్రచికిత్సలు: డాక్టర్ అజయ్ శ్రవంత్



**నర్సీపట్నం , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** నర్సీపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ 'శారదా హాస్పిటల్'ను ఆదివారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. నర్సీపట్నం ప్రాంత ప్రజలకు మరో మంచి ఆసుపత్రి అందుబాటులోకి రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. డాక్టర్ అజయ్ తండ్రి, తన పూర్వ మిత్రుడు, నాయకుడు అయిన దివంగత సత్తిబాబుతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. ఆంధ్రా యూనివర్సిటీతో పాటు కేరళలో వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్ అజయ్, లండన్‌లో సైతం శిక్షణ పొందారని తెలిపారు. అంతేకాకుండా చింతపల్లి ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసి గిరిజనుల ఆహారపు అలవాట్లు, వారి ఆరోగ్య సమస్యలపై పూర్తి అవగాహన పెంచుకున్నారని ప్రశంసించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలంటే ముందుగా వ్యాధి నిర్ధారణ (ఇన్వెస్టిగేషన్) ఎంతో కీలకమని ఆయన స్పష్టం చేశారు. సరైన సర్టిఫికెట్లు, అర్హత లేని వారు కనీస పరీక్షలు చేయకుండా మందులు ఇవ్వడం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనుభవం, సరైన విద్యార్హతలు ఉన్న డాక్టర్లు అందుబాటులోకి వచ్చినప్పుడే రోగుల ప్రాణాలకు పూర్తి రక్షణ ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ అజయ్ శ్రవంత్ మాట్లాడుతూ.. ఇకపై ఎటువంటి ఆపరేషన్ల కోసమైనా విశాఖపట్నం లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నర్సీపట్నంలోనే అత్యాధునిక వైద్య సేవలు అందు బాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. లేటెస్ట్ పరికరాలతో కూడిన మేజర్ ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేశామని, జనరల్ సర్జరీకి సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్లతో పాటు, లాపరోస్కోపిక్ శస్త్రచికిత్సలు కూడా తమ హాస్పిటల్‌లో చేయను న్నట్లు ఆయన వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర,డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ మద్దు రమణ, జాలమూరి బంగారురాజు తదితరులు పాల్గొన్నారు.



# అనకాపల్లి లో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరానికి విశేష స్పందన

- సంప్రదాయ ఆయుర్వేదమే ఆరోగ్యానికి రక్ష
- ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వై. శ్రీరామమూర్తి

**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** అనకాపల్లి గవరపాలెం లోని గౌరీ గ్రంథాలయం అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా మాధవ్‌బాగ్ అడ్వాన్స్‌డ్ ఆయుర్వేద క్లినికల్స్ అండ్ హాస్పటల్స్, స్టీల్ ప్లాంట్ సహకారం తో శ్రీ గౌరీ గ్రంథాలయ యంగ్ స్టూడెంట్స్ క్లబ్, కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్, శ్రీ గౌరీ గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఉచిత ఆయుర్వే ద వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి అతిదులు ప్రారంభించారు. వైద్య శిబిరం లో ఇసిజీ, బిఎంఐ విశ్లేషణ, హార్ట్ రేట్, రక్తపోటు కొలత, రాండమ్ బ్లడ్ షుగర్ (ఆర్బీఎస్) తదితర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యలమంచిలి శ్రీరామూర్తి మాట్లాడుతూ వారసత్వ సంపద, సహజసిద్ధమైన వనమూలికలు, వంట దినుసులు, ప్రకృతిలో లభించే వివిధ పదార్థాల సమ్మేళనమే ఆయుర్వేదమని పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలకు సంప్రదాయ ఆయుర్వేద వైద్యం సమర్ధవంతంగా పనిచేస్తుందన్న నమ్మకం ప్రజల్లో నానాటికీ పెరుగుతోందన్నారు. 2025 నుంచి ఏటా సెప్టెంబరు 23న 'ఆయుర్వేద దినోత్సవం'గా నిర్వహించాలని భారత ప్రభుత్వం నిర్ణయించడం అందుకు నిదర్శనమన్నారు. ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎస్.వి.ఎస్.నాయుడు (వాసు) మాట్లాడుతూ ప్రకృతి ఆధారిత జీవన విధానం పాటించడం ఆరోగ్యానికి కీలకమన్నారు. ఆరోగ్య సమస్యలు వచ్చిన తరువాత చికిత్స తీసుకోవడం కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ఉత్తమమని అందుకు ఉచిత వైద్య శిబిరాలు దోహదపడ తాయన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. మాధవ్‌బాగ్ అడ్వాన్స్‌డ్ ఆయుర్వేద క్లినికల్స్ అండ్ హాస్పటల్స్ వైద్యులు పి.సుస్మ, అడ్మిన్ పీఆర్ జి.నానాజీ మాట్లాడుతూ క్రమబద్ధమైన ఆహారపు అలవాట్లు, యోగా, ప్రకృతి సిద్ధమైన మూలికల ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చన్నారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ (దుష్ప్రభావాలు) లేకుండా దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయడంలో ఆయుర్వేదం అద్భుతంగా పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా ఒత్తిడి, కీళ్ల నొప్పులు, జీర్ణక్రియ సమస్యలతో బాధపడే రోగులకు ఆయర్వేదం వరప్రసాదమన్నారు. శ్రీ జగన్నాథస్వామి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ దాడి ఈశ్వరరావు మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఆయుర్వేద ఉపయోగంపై అవగాహన కల్పించి, అందరూ దీన్ని ఆచరించేలా చేయడం ఉచిత వైద్య శిబిరం లక్ష్యమన్నారు. కాగా గౌరీ గ్రంథాలయం చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ రెగ్యులారిటీ



కమిషన్ సలహా కమిటీ సభ్యులు కాంద్రేగుల వెంకటరమణ, శ్రీ గౌరీ గ్రంథాలయ అధ్యక్షుడు బుద్ద రమణాజీ, గ్రంథాలయ సభ్యులు యల్లపు శ్రీను, మళ్ల బాపునాయుడు, కాంద్రేగుల సత్యనారాయణ (ఎస్ ఎఫ్ ఐ), యంగ్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## తెగిపడిన విద్యుత్ తీగ తప్పిన ప్రమాదం



**రావికమతం , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** మండలంలో మేడివాడ జీడి పిక్కల ఫ్యాక్టరీ వద్ద ఆదివారం సాయంత్రం విద్యుత్ స్తంభానికి ఉన్న తీగ తెగి కింద పడి మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఎటు వంటి నష్టం జరగలేదు. గ్రామంలో గాలి ఉరుములు తో కూడిన వర్షం కురిసింది . ఫ్యాక్టరీకి వద్ద ఉన్న విద్యుత్ స్తంభానికి సమీపంలో పడిన పిడుగు కు విద్యుత్ విద్యుత్ సరఫరా ఉన్న తీగ తెగి నేలపై పడింది.దింతో ఈ ప్రాంతంలో ఉన్న చెత్త కు నిప్పు అంటుకొని మంటలు చెలరేగాయి. ఈ సమయంలో సంఘటన స్థలంలో ఏ ఒక్కరు లేకపోవడంతో ఇటువంటి నష్టం చోటు చేసుకోలేదు. ఈ ప్రమాదం వలన మేడివాడ పంచాయతీ శివారు అప్పలమృపాలెంకి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

## సత్తెమ్మతల్లి నూతన మండపం ప్రారంభోత్సవం

- మండపాన్ని ప్రారంభిస్తున్న అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్



**మునగపాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** మునగపాక మండలం మునగపాక మరియు వాడ్రాపల్లి రహదారి మధ్యలో వెలసియున్న శ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి ఆలయ నూతన మండపం ప్రారంభోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ మండపాన్ని వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ప్రసాద్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాడ్రాపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, మునగపాక, వాడ్రాపల్లి గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## టిటిడిలో జరుగుతున్న అపచారాలపై సిఎం చంద్రబాబు మౌనం ఎందుకు?

- వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ



**నెల్లిమర్ల , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** గత వైసిపి పాలనలో తిరుమల లడ్డూపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఇప్పుడు టీటీడీలో జరుగుతున్న అపచారాలపై ఎందుకు మౌనంగా ఉన్నారని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ ప్రశ్నించారు. కొండగుంపాంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కల్తీ నెయ్యి పేరుతో రాజకీయాలు చేసి, ఆలయాల శుద్ధి అంటూ డ్రామాలు ఆడారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు చుట్టూ ముసురుకున్న వివాదాలు పవిత్ర పుణ్యక్షేత్రాన్ని అపవిత్రం చేస్తున్నాయని, పవిత్రమైన దేవాలయంలోనే రాసలీలలు బయటపడుతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. తక్షణమే ఆయన్ని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అమరావతి విషయంలో చంద్రబాబు గతంలో చేసిన తప్పే మళ్లీ పునరావృతం చేస్తున్నారని పతివాడ ఆరోపించారు. విభజన చట్టం ప్రకారం పదేళ్లు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉండొచ్చు అని ఉన్నా, చంద్రబాబు దాన్ని దిక్కరించి మధ్యలోనే వచ్చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో రాజధానిని మార్చే అవకాశం వచ్చే పాలకుల ఇష్టంపై ఉంటుందని చెప్పారు. రాజధాని మార్పు విషయంలో అప్పటి చట్టసభలో చట్టాలు చేసే అవకాశం కూడా ఉందని చెప్పారు. రాష్ట్రమంతా అభివృద్ధి చెందాలంటే రాజధాని ఒకే చోట ఉండకూడదని శివరామకృష్ణ కమిటీ చెప్పిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. హైదరాబాద్ తరహాలో ఒకే మెగా సిటీ నిర్మించడం వల్ల మిగతా ప్రాంతాలు వెనుకబడతాయని, అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని ఆయన సూచించారు. అమరావతి నిర్మాణం పూర్తి కావడానికి 30 ఏళ్లు పడుతుందని, కేవలం రాజధాని కోసమే రాష్ట్ర నిధులన్నీ కేటాయించి ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రభుత్వం గాలికి వదిలేసిందని ధ్వజమెత్తారు.

## వైసిపిలో ప్రతి కార్యకర్తకూ సముచిత గుర్తింపు

- జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**నెల్లిమర్ల , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకూ, నాయకుడికీ తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆదివారం డెంకాడ మండలం పెదతాడివాడలో నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, పదవీకాలం ముగిసిన సర్పంచులు, కౌన్సిలర్లను పార్టీ తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సురేష్ బాబు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు నెక్కల నాయుడు బాబు హాజరయ్యారు.

**మాజీ ప్రజాప్రతినిధులకు ఘన సత్కారం**

పార్టీ ఆదేశాల మేరకు, ఐదేళ్ల పాటు ప్రజలకు సేవలందించి పదవీ విరమణ చేసిన సర్పంచులు, కౌన్సిలర్లను గౌరవించుకోవడం మన బాధ్యత అని నేతలు పేర్కొన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మజ్జి శ్రీనివాసరావు సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ వైసిపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**కూటమి ప్రభుత్వంపై నిప్పులు..**

రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై మజ్జి శ్రీనివాసరావు తీవ్ర విమర్శలు చేశారు. గత రెండేళ్ల పాలనలో సంక్షేమాన్ని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. మళ్లీ గెలవలేమని భయంతోనే కూటమి నాయకులు కేవలం దోచుకోవడం, దాచుకోవడంపైనే దృష్టి సారించారని ఆరోపించారు. వైసిపిని వీడి వెళ్లిన నాయకులకు అక్కడ కనీస గౌరవం దక్కడం లేదని, వారు ప్రస్తుతం తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తున్నారని ఎద్దేవా చేశారు.

**స్థానిక ఎమ్మెల్యేపై మనీలాండరింగ్ ఆరోపణలు**

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవిపై మజ్జి శ్రీనివాసరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో మనీలాండరింగ్‌కు పాల్పడి, ఓటర్లను కొనుగోలు చేసి గెలిచారన్న ఆరోపణలపై కేంద్ర ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్‌ను విచారణకు ఆదేశించిందని గుర్తు చేశారు. జిల్లా చరిత్రలో ఏ ఎమ్మెల్యేపై ఇటువంటి విచారణ జరగలేదని, దీనిపై ఎమ్మెల్యే కనీసం వివరణ ఇవ్వకపోవడం దారుణమని ధ్వజమెత్తారు.

**జగన్ పాలనే శ్రీరామరక్ష**

నియోజకవర్గ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి హయాంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ఉండేవని కొనియాడారు. తిరుమల పవిత్రతను కాపాడుతామని పదేపదే చెబుతున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు వ్యవహారంపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి వంద రోజులలో వంద కంపెనీలు స్థాపిస్తానన్న స్థానిక ఎమ్మెల్యే లోకం మాధవి ఆ కంపెనీలు ఎక్కడ స్థాపించారో చూపించాలని కోరారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నియోజకవర్గంలోని అన్ని స్థానాలను కైవసం చేసుకునేలా కార్యకర్తలు విజయదుందుభి మోగించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను ఎలా విస్మరించిందో ప్రజలకు వివరించాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నాలుగు మండలాలు, నగరపంచాయతీ పార్టీ అధ్యక్షులు గదల సన్యాసి నాయుడు, పిన్నింటి తమ్మినాయుడు, పతివాడ అప్పలనాయుడు, ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, చిక్కాల సాంబశివరావు, మత్స సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, పిన్నింటి తమ్మినాయుడు, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, రాజు, నాయకులు బడ్డుకొండ మణిదీప్ నాయుడు, ప్రదీప్ నాయుడు, రేగాన శ్రీనివాసరావు, పతివాడ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కశింకోట లో ఘనంగా జరిగిన బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవాలు



**కశింకోట , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** కశింకోట గుర్రం జాషువా కాలనీలో స్వాతంత్ర సమర యోధుడు, సామాజిక సంస్కర్త, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. చెవిటి నాగరాజు ఆధ్వర్యంలో కొల్లి చిన్న అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు విచ్చేసి మాట్లాడుతూ బాబు జగజీవన్ రావ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాల వద్ద సామాజిక భవనం, కళ్యాణ మండపం నిర్మాణంలో సహకరించి పూర్తిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టిడిపి నాయకులు వేగి గోపి, పిఎసిఎస్ డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాస రావు, జనసేన నాయకులు బొబ్బిలీ పవన్, బుదిరెడ్డి మోహన్, తాకాసి కృష్ణ సిపిఎం పార్టీ నాయకులు దాకారపు శ్రీనివాసరావు, దళిత సంఘం నాయకులు కొల్లి రామాజీ కొల్లి సత్యారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు చెప్పేటి అప్పారావు, కమిటీ నాయకులు కమిటీ నెంబర్లు కొల్లి రమణ, చెవిటి పరమేశ్వరరావు చెవిటి నరసింహారావు కొల్లి ఆనంద్ కొన్ని సురేష్ తదితరులు హాజరై మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ బీహార్ లోని భోజ్పూర్ జిల్లా చాంద్వా గ్రామంలో 5 ఏప్రిల్ 1908వ సంవత్సరంలో దళిత కుటుంబంలో జన్మించారని అన్నారు. బాబు జగజీవన్ రామ్ హార్ర టౌన్ స్కూల్ తర్వాత బనారస్ హిందూ విశ్వవిద్యాలయం , కలకత్తా విశ్వవిద్యాలయంలో తన విద్యను అభ్యసించి తరువాత మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్వాతంత్ర పోరాటంలో చేరి ఆనాటి తెల్ల దొరల కబంధహస్తాల నుండి భారత దేశాన్ని కి స్వతంత్రం తేవడానికి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని ప్రజల కోసం జైలుకు వెళ్లారని అన్నారు. స్వతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ మంత్రివర్గంలో అతి చిన్న వయసులో కేంద్ర కార్మిక మంత్రిగా పనిచేశారు. బంగ్లాదేశ్ ఏర్పాటుకు దారి తీసిన ఇండో- పాక్ యుద్ధ సమయంలో 1971 వ సంవత్సరంలో కేంద్ర రక్షణ మంత్రిగా చాలా సమర్ధవంతంగా వ్యవహరించారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం ద్వారా దేశంలో ఆహార భద్రతను పెంపొందింప చేయడంలో విశేష కృషి చేశారు. బాబు జగ్జీవన్ రామ్ 1936లో కాంగ్రెస్లో చేరిన తర్వాత 1952వ సంవత్సరం నుండి 1986వ సంవత్సరం వరకు వరుసగా పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతూ 30 సంవత్సరాలకు పైగా కేంద్రమంత్రిగా తన సేవలను అనేక విధాలుగా అందించారు. 1977 నుండి 1979 వరకు జనతా పార్టీ ప్రభుత్వంలో ఉప ప్రధానిగా కీలకపాత్ర పోషించారు అని అన్నారు. బాబు జగజీవన్ రావ్ తన జీవితకాలంలో అంటరానితనం నిర్మూలన కోసం పోరాడి దళితుల హక్కుల కోసం ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ ను 35వ సంవత్సరంలో స్థాపించారు. ఏప్రిల్ 5వ తేదీన బాబు జగజీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని సమానత్వ దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆయన ఆశయాలను కొనసాగించి సాధించడమే ఆయనకిచ్చిన ఘనమైన నివాళిని అన్నారు. అనంతరం నిరుపేదలకు 10 కేజీల బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది.

## బయ్యవరం హాజరత్ అన్సర్ మద్ ని ఔలియా దర్గా 74వ ఉరుస్ చందనోత్సవం

పాల్గొన్న రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ & ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ



**కశింకోట , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** శనివారం నాడు రాత్రి కశింకోట మండలం, బయ్యవరంలో ఎంతో ప్రఖ్యాతగాంచిన హాజరత్ అన్సర్ మద్ ని ఔలియా దర్గా 74వ ఉరున్ చందనోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా వారికీ చాదర్ ను సమర్పించారులి .వారికీ దర్గా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు జనసేన బీజేపీ కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా 'ముఖ్యమంత్రి సహాయనిధి' : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఆదివారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఒకే రోజు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 7,28,729 విలువైన చెక్కులను ఆయన అందజేశారు. ఇందులో గొలుగొండ మండలానికి 6, మాకవర పాలెం 3, నాతవరం 6, నర్సీపట్నం మండలం మరియు మున్సిపాలిటీకి సంబంధించి 7 చెక్కులు ఉన్నాయి. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద కుటుంబాలకు ఆపద సమయంలో కొండంత అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. గత ఏడాది కాలంలో నర్సీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 184 మందికి పైగా లబ్ధిదారులకు రూ. 1,73,62,000 ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకున్నామని ఆయన వెల్లడించారు. అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వారికి ఈ నిధులు ఎంతో ఊరటనిస్తున్నాయని, భవిష్యత్తులోనూ ప్రతి అర్హుడికి ప్రభుత్వం నుండి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.తమ కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆర్థికంగా ఆదుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ప్రత్యేక చొరవ చూపిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు లబ్ధిదారులు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆర్థిక సాయం తమ కుటుంబాలకు ఎంతో భరోసానిచ్చిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రావ్ 118 వ జయంతి వేడుకలు

- పేదవారికి బట్టలు పంపిణీ చేస్తున్న టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు



**మునగపాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో బాబు జగన్ జీవన్ రావు కాలనీలో స్వాతంత్ర సమరయోధులు దళిత నాయకుడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగన్ జీవన్ రావు 118. వ జయంతి వేడుకలు పాల్గొన్న మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావుపాల్గొనిపూలమా వేసి నివాళులర్పించారు.అనంతరం. పేదవారికి బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలోమాజీ వైస్ ఎంపీపీ. ప్రస్తుతం ఎంపీటీసీ సభ్యురాలు చిందాడ దేవి, పోలమరశెట్టి నాగు, మాజీ ఉపసర్పంచ్ గోసాల గోవింద్ ,స్కూల్ కమిటీ చైర్మన్ పోలమర శెట్టి నూకాలయ్య, డొక్కా శివకుమార్,డొక్కా రాజు డొక్కా మురళి, డొక్కమోహన్ డొక్కా పరదేశి ముప్పిడి వెంకట్రావు పాల్గొన్నారు.

## జిల్లా ప్రగతికి భాగస్వామినై అల్లూరి జిల్లాకు ముందుకు నడిపిస్తా

- నూతనంగా బాధ్యతలు స్వీకారించిన జిల్లా కలెక్టర్టీ టి. నిశాంతి



**పాడేరు , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా పాడేరు లో నేడు కొత్త జిల్లా కలెక్టర్‌గా టి. నిశాంతి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం ఉదయం తొలుత ఆమె పాడేరు సమీపం లోని ప్రసిద్ధ దేవాలయంలోని మోదకొండమ్మ అమ్మ వారిని ఆమె కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ ప్రధాన ద్వారం వద్ద నుండి పాడేరు మండలనికిచెందిన ఇరిడపల్లి పంచాయతీ, ఈ కొత్తూరు గ్రామస్తులు శ్రీరామ దింసా ట్రూప్ వారు దింసా నృత్యంతో స్వాగతం పలకగా, అనంతరం శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యస్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికివారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులతో పాటు, పసుపు కుంకుమ, ప్రసాదం, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. దర్శన అనంతరం అమ్మవారి గుడి నుండి నేరుగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు, జిల్లా కలెక్టర్ వారికి పూల బొకే ఇచ్చి స్వాగతం పలికిన జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమాని శ్రీ పూజ. కలెక్టర్ వారికి ఏఎస్ఆర్ జిల్లా ఆర్మేడ్ ఆర్ఐ వారి పోలీస్ బృందంతో కలసి గౌరవ వందనాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ తన చాంబర్ కి చేరుకొని జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు జిల్లా కలెక్టర్‌గా సేవలందించిన ఏఎస్. దినేశ్‌కుమార్ కి ఇటీవల బదిలీ పై ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఎపిఐఐసి) మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితు లయ్యారని, ఆయనతో జిల్లాకు సంబంధించిన అన్ని విషయాలు చర్చించమన్నారు. ఆమే వివిధ కీలక పదవుల్లో పనిచేసి మంచి గుర్తింపు పొంది, ఇటీవల బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ పరిపాలనలో క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో వేగవంతం చెయ్యడం , సంక్షేమ పథకాల అమలులో చురుకు దనం ప్రదర్శించడం, గ్రామీణాభివృద్ధి, ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతుల పెంపు, మహిళా సాధికారత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన అధికారినిగా పేరు తెచ్చుకున్నారు.ఆమె గతంలో రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమ శాఖల్లో కూడా పని చేసి విస్తృత అనుభవాన్ని సంపాదించారు. ప్రజలకు చేరువగా ఉండే శైలి, పారదర్శక పరిపాలన ఆమె ప్రత్యేకతలుగా గుర్తించబడుతున్నాయి. ఈరోజు అల్లూరి జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని, జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి, మౌలిక వసతు లు కల్పన,రహదారి సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, విద్యా రంగాల్లో మరింత పురోగతి సాధించేం దుకు అధికారుల సమన్వయంతో పనిచేస్తామన్నారు. త్వరలో జిల్లాను పర్యటించి ప్రజలు అభిప్రాయాన్ని, సమస్యలను తెలుసుకొని వారి సమస్యలకు పరిష్కారం అందించే దిశగా చూస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్త కలెక్టర్ బాధ్యతలు స్వీకరిం చడంతో జిల్లాలో అభివృద్ధి పనులను మరింతగా ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ను కలిసి శాఖపరమైన ప్రగతిని తెలియజేసారు. ఈ క్రమంలో జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమాలు, జిల్లా ప్రగతి, పురోగతిని ప్రతి ఒక్కరికి పేరుపేరునా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమోషన్ పై ఏఎస్ అర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఛార్జి తీసుకున్న వెంటనే జిల్లాలో మారుమూల ప్రాంతాలలో సెల్ టవర్స్ లేని, సిగ్నల్స్ అందుబాటులో లేని ప్రాంతాలకు వెంటనే సెల్ టవర్ సదుపాయం కల్పించాలని, సెల్ టవర్కు సంబంధించిన పనులకు ఆమోదం తెలిపి మొదటి సంతకాన్ని పెట్టారు.

## పెనుగొల్లులో ఘనంగా జగజ్జీవన్ రామ్ జయంతి



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** పాయకరావుపేట నియోజకవర్గం యస్ .సీ. సెల్ అధ్యక్షులు గోరిఃట్ల ఆషా ఆధ్వర్యం లో ఆదివారం బాబు జగజ్జీవన్ రామ్జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానికయూత్, కుల పెద్దలు కలిసి బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనవిగ్రహానికిపూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామా రావు, చిన్ని, అభి ,అర్జున్, రాజు, చైతన్య,శ్రీను, జగదీశ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## బాబు జగ్జీవానరామ్ జయంతి వేడుకలు



**గాజువాక , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** పెదగంట్యాడ జంక్షన్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119 జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక నియోజవర్గ మాజీ శాసనసభ్యులు మరియు పొలిటికల్ అడ్వైజర్ నెంబర్ తిప్పల నాగిరెడ్డి , మాజీ మంత్రివర్యులు బాలరాజు , మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి , గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి కి విచ్చేసి అనంతరం బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ ఒక మారుమూల గ్రామంలో జన్మించి అంచలంచలుగా విద్యాభ్యసంచి కాంగ్రెస్ పార్టీలో నియోజవర్గం ఎమ్మెల్యే గా గెలిచి కేంద్రంలో ఆయన ఉప ప్రధానిగా ఏడు క్యాబినెట్ మంత్రి పదవులు పొంది ఈ యొక్క దేశం గర్వించే విధంగా ఆయన చేసిన మంత్రి పదవులకే వన్ని తెచ్చారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచించి దాని పార్లమెంట్లో పొందుపరచడానికి బాబు జగ్జీవన్ రామ్ గారు ఒక ఎంపీగా పార్లమెంట్లో అమల పరచడం జరిగింది .రాజ్యాంగం ద్వారా వచ్చే రిజర్వేషన్లు ఈరోజు కూడా దేశంలోనే రాష్ట్రంలోని అమలు అవుతున్నాయి అంటే డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గారు అంబేద్కర్ గారి పెట్టిన బిక్ష నిమ్మ జాతులకు దళిత బడుగు బలహీనవర్గాలకు అంబేద్కర్ గారు బాబు జగ్జీవన్ రామ్ గారు రెండు కళ్ళు లాంటి వారు అని నాయకులు కొనియాడని జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సభధ్యక్షుడు గంట్యాడ గురుమూర్తి, మారేడుపూడి పరదేశి, గంట్యాడ గోవిందరాజు, గొందేసి శ్రీనివాస్ రెడ్డి టబుజ్జిఊ ధర్మాల శ్రీనివాస్ రెడ్డి, రమణమూర్తి, గంట్యాడ పైడిరాజు, కాకినాడ పెంటారావు, పల్లా చిన్న తల్లి, గంగులూరి రోజా రాణి, కొయ్య భారతి, నక్క వెంకట్ రమణ, సంపంగి ఈశ్వరరావు, ములకలపల్లి వెంకటేష్, మంత్రి శంకర్ నారాయణ,డాక్టర్ రాజారావు, కాకినాడ సింహాచలం, ములకలపల్లి వంశీ, టేకటి శ్రీనివాస్, టేకటి అప్పలరాజు, ధనల ఉమా, గేదెల మధుసూదన్ రెడ్డి, ఇండివిల్లి ప్రకాష్, ములకలపల్లి చెన్నారావు, రాజా రావు, గంట్యాడ పైడికొండ, తదితరులు పాల్గొన్నారు

## చిట్టి చేతులతో చిన్న సహాయం

### పుట్టినరోజు సందర్భంగా
### పేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ



**పాడేరు రూరల్ , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** పుట్టినరోజు వేడుకలను విభిన్నంగా జరుపుకుంటూ చిన్నారి మోక్ష శ్రీ ఆదర్శంగా నిలిచింది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు రేకుల కాలనీలో నివసిస్తున్న సునీల్ కుమార్ – సుహాసిని దంపతుల రెండవ కుమార్తె మోక్ష శ్రీ తన పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు మరియు స్వీట్లు పంపిణీ చేసింది. సాధారణంగా పుట్టినరోజులు అంటే కేక్ కట్ చేయడం, స్వీట్లు పంచుకోవడం, స్నేహితులతో వేడుకలు జరుపుకోవడం గుర్తుకొస్తాయి.

అయితే దీనికి భిన్నంగా, తన కుమార్తెకు సేవా భావం నేర్పాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు ముందుకు వచ్చారు. వారి సూచనతో మోక్ష శ్రీ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. ట్రైబల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ట్రెజరర్ కోటేశ్వరరావు ద్వారా సమాచారం తెలుసుకుని, పెదబయలు మండలం అల్లంపుట్టు గ్రామానికి చెందిన భీమేశ్వరి కుటుంబాన్ని ఎంపిక చేశారు. భర్త మరణంతో ఇద్దరు పిల్లలతో జీవనోపాధి కష్టంగా మారిన ఆమె ప్రస్తుతం పాడేరు లోచలీపుట్టు లో నివసిస్తోంది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి. సూర్యరావు, ట్రైబల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఈశ్వరమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు పూర్వాంగ్ సర్వజిత్, లాస్య శ్రీ కూడా హాజరయ్యారు

## జిల్లాకు నూతన జిల్లా కలెక్టర్‌గా టి. నిశాంతి బాధ్యతలు స్వీకరణ

**- మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న నూతన కలెక్టర్**
**- జిల్లా ప్రగతికి భాగస్వామినై ముందుకు నడిపిస్తా : కలెక్టర్ టి. నిశాంతి**



**పాడేరు రూరల్ , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** జిల్లాకు నూతన జిల్లా కలెక్టర్‌గా టి. నిశాంతి ఆదివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఉదయం తొలుత పాడేరు సమీపంలోని ప్రసిద్ధ మోదకొండమ్మ అమ్మవారి ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్య స్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఇరిడపల్లి పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన శ్రీరామ దింసా ట్రూప్ సభ్యులు సంప్రదాయ దింసా నృత్యంతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. తరువాత కలెక్టరేట్‌కు చేరుకున్న కలెక్టర్‌ను ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమాని శ్రీ పూజ స్వాగతించారు. అనంతరం పోలీస్ బృందం గౌరవ వందనం నిర్వహించగా, కలెక్టరేట్ ప్రాంగణం లోని అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడిన నిశాంతి, ఇప్పటివరకు కలెక్టర్‌గా పనిచేసిన ఏఎస్ దినేశ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను ఏపీ ఎల్ ఎల్ సి మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించడం పట్ల అభినందనలు తెలియజేశారు. తాను గతంలో కోనసీమ జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేసి పరిపాలనలో క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, సంక్షేమ పథకాల అమలులో చురుకుదనం ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతుల పెంపు, మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, రహదారులు, ఆరోగ్య సేవలు, విద్యా రంగాల పురోగతికి అధికారులతో సమన్వయం చేస్తూ పనిచేస్తానని ఆమె తెలిపారు. త్వరలో జిల్లాను పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలసి శాఖల ప్రగతిని వివరించారు. అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించి, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. అదేవిధంగా, రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసిన నిశాంతి, బాధ్యతలు స్వీకరించిన వెంటనే మారుమూల ప్రాంతాల్లో సెల్ టవర్ సదుపాయం కల్పనపై తొలి సంతకం చేశారు.

## ప్రజాకవి కానూరి వర్ధంతి సందర్భంగా ఈనెల 11న రాష్ట్ర స్థాయి స్మారక సాహిత్య సభ



**కంచరపాలెం , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** ప్రజా సాంస్కృతికోద్యమ నిర్మాత, కవి కానూరి వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఈనెల 11న రాష్ట్రస్థాయి కానూరి స్మారక సాహిత్య సభ నిర్వహిస్తున్నట్టు అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కే నిర్మల తెలిపారు. ఆదివారం చినముషిడివాడ, అంబేద్కర్ నగర్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో సాహిత్య సభకు సంబంధించిన పోస్టర్లను కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాహిత్య సభ ఈ నెల 11న మధ్యాహ్నం 3.30 గంటలకు, చినముషిడివాడ, అంబేద్కర్ నగర్ లో జరగనున్నట్టు వెల్లడించారు. అదే విధంగా అరుణోదయ రాష్ట్ర స్థాయి శిక్షణా శిబిరం ఏప్రిల్ 16, 17, 18, 19 తేదీలలో ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవన్ జరగనున్నాయని వాటిని జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అరుణోదయ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి ఏడుకొండలు, బి రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా కవి కానూరి వెంకటేశ్వర రావు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో ప్రజా కళాకారుడుగా తన కార్యాచరణ ప్రారంభించారని, 99 సంవత్సరాల పాటు జీవించి అనేక రకాలైన కళారూపాలను తయారు చేశారని చెప్పారు. చివరకు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా విప్లవ సాంస్కృతికోద్యమ నిర్మాణానికి పూనుకున్నారన్నారు. అలాగే వందలాదిమంది కళాకారులను తయారు చేసి శిక్షణ శిబిరాలను నడిపారని గుర్తు చేశారు. పాలకవర్గాల దోపిడీ దౌర్జన్యాల మీద అనేక వ్యంగ్య రచనలు చేయడంతో పాటు కళారూపాలను ప్రదర్శించారని తెలిపారు. కానూరి కృషిని గుర్తు చేసుకుంటూ11వ వర్ధంతి సభను నిర్వహిస్తున్నామని, కళాకారులు కవులు రచయితలు మేధావులు ప్రజా స్వామ్యవాదులు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అల్లిపురం నేరెళ్లకోనేరులో పోలీసుల కార్డెన్ సెర్చ్..ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**కంచరపాలెం , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** స్థానిక అల్లిపురం, నేరెళ్లకోనేరులో పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి, ఇతర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ జె.రమేష్ ఆదివారం ఉదయం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కాలనీలోకి ప్రవేశించిన పోలీసులు ప్రతీ ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. 6 ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్బంగా సీఐ ఎర్రం నాయుడు మీడియాతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన చెప్పారు. పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే 1972 టోల్‌ఫ్రీ నంబరు కు సమాచారం అందించాలని సీఐ కోరారు. అనుమానిత నేర పూరిత సంఘటనలు ఉంటే 112కు కాల్ చేసి సమాచారం అందించాలని సీఐ ఎర్రం నాయుడు సూచించారు. సైబర్ క్రైం, గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, కొత్త చట్టాలపై అవగాహన, మూఢ నమ్మకాల గురించి స్థానిక ప్రజలకు ఎస్ఐ రమేష్ వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్ఐ సాయిరాం, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరాజు, కానిస్టేబుళ్ళ సోనోధర్, భార్గవ్, నవ్య పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సంక్షేమ సంఘం అధ్వర్యాన,,పిరట్ల నర్సింహామూర్త్రి కి ఘన సత్కారం



**అనకావల్లి ప్రతినిధి , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** అనకాపల్లి వి.వి.రమణ రైతు భారతి హాల్ లో ఆదివారం వయో వృద్ధుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ముఖ్య అతిధి రైతు సంఘ నేత, గౌరీ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు విల్లూరి రాము మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అందరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. సమాజానికి మంచిని భోదించాలన్నారు. సంఘ కార్యదర్శి కాండ్రేగుల దుర్గాప్రసాదరావు మాష్టారు మాట్లాడుతూ గతంలో వయో వృద్ధులకు రైల్వే ప్రయాణాలపై టికెట్స్ లో రాయితీ ఉండేదన్నారు. దానిని కరోనా సమయంలో రద్దు చేసిన రాయితీని, ఇంతవరకు పునఃరుద్దరించలేదన్నారు. ఏదేమైనా రైల్వే ప్రయాణం లో రాయితీ సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వయో వృద్ధులు కు మరిన్ని సౌకర్యాలు ప్రకటించాలని ఆయన కోరారు.అనంతరం సంఘ సేవకులు పిరాట్ల నరసింహ మూర్తి స్వంత నిధులతో అమరజీవి పొట్టి శ్రీరాములు పేరున వేలాదిమంది విద్యార్థులు కు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం వంటి సేవలకు సంఘ సభ్యులు ఆయనకు కండువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో సంఘ ప్రతినిధులు బుద్ధ తాతా రావు, కాండ్రేగుల కాశీవిశ్వేశ్వరావు, కొణతాల త్రినాధ్, కోటేశ్వరరావు, దాడి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం..ఘనంగా జయంతి వేడుకలు




**కంచరపాలెం , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఆదివారం జిల్లాలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు కమ్యూనిటీ హాళ్లు, పాఠశాలలు, వసతి గృహాల్లో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆయన జీవిత విశేషాలను ఈ మేరకు అతిథులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులోని ఆయన విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, ఎస్సీ కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం, తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అమోఘమని, సామాజిక సమానత్వం కోసం చేపట్టిన చర్యలు దేశానికి దిశానిర్దేశం చేశాయని ఉద్ఘాటించారు. సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా, వివిధ కీలక శాఖల్లో సేవలందిస్తూ దేశ



అభివృద్ధికి విశేషంగా తోడ్పడ్డారని గుర్తుచేశారు. ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయ కమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా జేసీ విద్యాధరి సూచించారు. నేటి యువత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పై అవగాహన పెంపొందించుకొని, తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సతీష్, సాంఘికసంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. రామారావు, జీవీఎంసీ ఏడీసీ సత్యవేణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యపద్మ, పీడీ ఏపీఎంఐపీ మన్మథ రావు, డీవీఎంసీ సభ్యులు రాంబాబు, ప్రొఫెసర్ సుబ్బా రాయుడు, ఎన్. శ్రీనివాసరావు, మాలతి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఈ. సుజాత, పూండి మల్లేశ్వరరావు, రాజబాబు, స్యామ్యూయేల్,జోసెఫ్,అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ప్రతినిధులు, మాజీ ఏపీ రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదన్ రావు, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు దీపక్, ఎంఆర్‌పీఎస్ నాయకుడు టి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ కోర్ట్ వ్యాపారుల మౌన పోరాటం..12వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్ష



**కంచరపాలెం , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** నగరంలోని సెంట్రల్ పార్క్ దగ్గర ఉండే నైట్ ఫుడ్ కోర్ట్ ను తిరిగి తెరిపించాలని చిరు వ్యాపారులు మౌన పోరాటానికి దిగారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ కోర్ట్ వ్యాపారులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష శనివారానికి 1వ రోజుకు చేరుకుంది. ఆదివారానికి 12వ రోజుకు చేరుకుంది. సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే శ్రీకాంత్ మాట్లాడుతూ గత 12 రోజులుగా నిరాహార దీక్షలు చేపడుతున్న నేటి వరకు అధికారులు గాని, నాయకులు గాని పట్టించుకోలేదన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన సామాన్యులు కష్టాల్లో ఉంటే దక్షిణ నియోజకవర్గానికి చెందిన నాయకులు కనీసం తమ కష్టాలను పట్టించుకోవడం లేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని తాము ఫుడ్ కోర్ట్ తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మునిసిపల్ శాఖ మంత్రి నారాయణలను వేడుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ నాయకులు తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో అసోసియేషన్ అధ్యక్షులు కె శ్రీకాంత్, ఎం ప్రసాద్, కార్యదర్శి ఎం.లలిత కుమారి, సభ్యులు దుంగ శ్రీను, బొగ్గు శ్యామ్ ,లక్ష్మీ, ఫుడ్ కోర్టు వ్యాపారులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు : జిల్లా కలెక్టర్ టి.నిశాంతి



**పాడేరు రూరల్ , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి 'బాబు' జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి. నిశాంతి బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో, ముఖ్యంగా సామాజిక సమానత్వం కోసం బాబు జగజీవన్ రామ్ చేసిన కృషి అపూర్వమని కొనియాడారు. ఆయన ఆశయాలను స్మరించుకోవడమే కాకుండా వాటిని జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. జగజీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను అధికారులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన స్ఫూర్తిగా నిలిచారని కలెక్టర్ తెలిపారు. చిన్న వయసులోనే మంత్రి పదవి చేపట్టి, కార్మిక శాఖ మంత్రిగా, రాజ్యాంగ సభ సభ్యుడిగా, అలాగే పార్లమెంటులో సుమారు 40 ఏళ్లపాటు వివిధ కీలక పదవుల్లో సేవలందించారని గుర్తుచేశారు. ఇండో-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని, హరిత విప్లవం ద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధికి చేసిన కృషి విశేషమని అన్నారు. 1974 కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు తీసుకున్న చర్యలను కూడా ప్రస్తావించారు. 1977లో జనతా పార్టీ కూటమిలో చేరి ఉపప్రధానిగా దేశానికి సేవలందించారని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమాని శ్రీ పూజ, ఇన్‌చార్జ్ డిఆర్ఓ బి. నీలకంఠరావు, ఇన్‌చార్జ్ ఆర్డీఓ ఎంవీఎస్ లోకేశ్వరరావు, డిడి సోషల్ వెల్ఫేర్ అధికారి పివిఎస్ఎస్ విజయలక్ష్మి, డిడి బీసీ వెల్ఫేర్ అధికారి వేణుగోపాల్, పరిపాలన అధికారి ప్రసాదరావు, సమాచార శాఖ డిపిఆర్ఓ కె. వెంకటరావు, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణారావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం దర్జీలను ఆదుకోవాలి



**యలమంచిలి టౌన్ , ఏప్రిల్ 05 (మనసులో మాట) :** వృత్తి పనిలేక ఆర్థిక పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్న టైలర్స్ ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అతికినిశెట్టి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.ఎలమంచిలి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు పి వి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో టైలరింగ్ వృత్తికి పూర్తిగా ఆదరణ తగ్గిపోయిందని ఆదాయం చాలక వృత్తి దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో టైలర్స్ ను ప్రభుత్వాలు ఆదుకోవాలనీ ప్రధాన మంత్రి విశ్వ కర్మ పథకం ద్వారా కుట్టు మిషన్లు అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే అనేక మంది టైలర్స్ అనులైన్ లో దరఖాస్తు చేసుకున్నారు. కాని ఒక్కరికి కూడా మిషన్ లు అందజేయలేదు. ఈ విషయం లో సంబంధిత అధికారిని సంప్రదించగ అధిక మొత్తం లో దరఖాస్తులు రావడం వలన ఆ పథకం నిలుపుదల చేసారని అంటున్నారు.50 సంవత్సరాలు దాటిన టైలర్స్కి పెన్షన్ పథకం అమలు చేయాలని,వృత్తి పనివారికి అమలు చేస్తున్నట్లు టైలర్ వృత్తి వారికి కూడా 150 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో పిల్లా శివ.డి.శేసుబాబు..కట్టా. సత్యనారాయణ. శంకర్ రావు.డి వెంకట రావు.వేగి రమేష్ కె. భద్రరావు.పసగడుగుల అప్పారావు. రమణ.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
సోమవారం 19 మార్చి 2026


# పుష్కరాలపై డీజీపీ సమీక్ష




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 5:** రానున్న పుష్కరాలను పురస్కరించుకుని స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పోలీసు, ఇతర శాఖల అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సమీక్ష నిర్వహించారు. ఆదివారం జిల్లాకు విచ్చేసిన డీజీపీ హరీష్ కుమార్ కి, అడిషనల్ డీజీ (లా అండ్ ఆర్డర్) ఎన్ మధుసూదన్ రెడ్డికి ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్, తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్, ఇతర పోలీసు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సమీక్షా సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, డీఐజీ కే ఫకీరప్ప, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్, కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీకి జిల్లా ఎస్పీ తూర్పు గోదావరి జిల్లా భౌగోళిక స్వరూపం, స్థితిగతులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) ద్వారా వివరించారు. అనంతరం అధికారులకు రానున్న పుష్కరాల సందర్భంగా డీజీపీ పలు సూచనలు చేశారు. అన్ని డిపార్ట్మెంట్లు కలసి సమన్వయంతో పనిచేసి రానున్న పుష్కరాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పుష్కర్ జాయింట్ యాక్షన్ టీమ్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడానికి ఏఐతో కూడినటువంటి "అస్త్రం" టీమును సంప్రదించి తగు విధి విధానాలు రూపొందించాలన్నారు. మొన్న ప్రయాగ్ లో నిర్వహించిన కుంభమేళాను అధ్యయనం చేయడానికి ఒక ప్రత్యేక టీమును అక్కడికి పంపి, తదనుగుణంగా ప్రణాళిక రూపొందించాలన్నారు. అన్ని ఘాట్లు నందు సీసీ కెమెరాలు 24*7 పర్యవేక్షించేందుకు గాను ఒక ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు స్టేట్ బోర్డర్స్, డిస్ట్రిక్ట్ బోర్డర్స్ పోలీసులతో సరైన కమ్యూనికేషన్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అన్ని ఘాట్ లకు స్నానాలకు వచ్చే భక్తులకు నిర్ణీత పరిధికి సంబంధించి తగినన్ని డ్రోన్ల ద్వారా (పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం) భక్తులకు ఎప్పటికప్పుడు రద్దీకి సంబంధించిన సూచనలు తెలియపరచాలన్నారు. పుష్కరాలకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఓఎన్జీసీ కి సంబంధించిన హెలికాప్టర్ ను ఉపయోగించి జాయింట్ ఏరియల్ సర్వే నిర్వహించాలన్నారు. ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, ఇతర వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఎమర్జెన్సీ రూట్ ప్లాన్ ను సిద్ధం చేసుకోవాలని, ఘాట్ లకు వచ్చే భక్తుల యొక్క రద్దీని క్రమబద్ధీకరించడానికి (క్యూ లైన్) టీటీడీ దేవస్థాన సంబంధిత అధికారులతో సంప్రదించి ప్రణాళికను రూపొందించాలన్నారు. పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు అన్ని ఘాట్లకు సమ ప్రాధాన్యత వచ్చే విధంగా సోషల్ మీడియా ద్వారా అవగాహన కలిగించాలన్నారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం నగర జనాభా, వాహన సాంద్రత పై గణాంకాలు తయారుచేసి, భవిష్యత్తులో పెరిగే జనాభా వాహన సాంద్రత పై నిర్దిష్టమైన ప్రణాళిక రూపొందించాలన్నారు. పుష్కరాలలో పనిచేసేటువంటి అన్ని శాఖల సిబ్బందికి భోజన సదుపాయాల (క్లౌడ్ కిచెన్) ఏర్పాటునకు ఒక ఏకీకృతమైనటువంటి సేవా వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.

అంతకు ముందు తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ సమీపంలో, రానున్న పుష్కరాల సందర్భంగా నిర్మించిన పోలీసు గెస్ట్ హౌస్ నూతన భవనం, జాంపేట ఓల్డ్ ఏఆర్ ఆఫీస్ నందు నూతన డాగ్ కెన్నెల్ ను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదివారం ప్రారంభించారు.

# పిఠాపురం కమిషనర్ పై ప్రభుత్వం సీరియస్

## 3 రోజుల్లో వివరణ ఇవ్వాలని మెమో జారీ!




**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 5:** పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు తీరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తన కింది స్థాయి సిబ్బంది పట్ల ఆయన ప్రవర్తిస్తున్న తీరు, ఉపయోగిస్తున్న అసభ్య పదజాలంపై ప్రభుత్వం చర్యలకు సిద్ధమైనట్లు తెలుస్తుంది . ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ ఏప్రిల్ 1న ఆయనకు అధికారిక మెమో జారీ చేసింది.

**ఘటన నేపథ్యం..**

శానిటేషన్ సెక్రెటరీ గమ్మిడి సుధీర్‌ను కమిషనర్ నామా కనకారావు ఫోన్‌లో అత్యంత దారుణంగా, అసభ్య పదజాలంతో దూషించిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తాను చెప్పిన పని గంటలో పూర్తి చేయకపోతే "తోలు వలిచేస్తా" అంటూ ఆయన బెదిరింపులకు దిగారు. ఈ పరిణామంతో మనస్తాపానికి గురైన సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున నిరసన చేపట్టారు.

**మెమోలోని ప్రధానాంశాలు..**

కమిషనర్ తన అధికార పరిధిని అతిక్రమించి, సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమాలను ఉల్లంఘించారని ప్రభుత్వం భావించింది.

**ఉత్కంఠ రేపుతున్న కమిషనర్ వివరణ**

మెమో జారీ కావడంతో ఇప్పుడు కమిషనర్ నామా కనకారావు ప్రభుత్వం అడిగిన ప్రశ్నలకు ఏమని వివరణ ఇస్తారన్న దానిపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

**పని ఒత్తిడి కారణమా?:** ఉన్నతాధికారుల నుండి తనపై ఒత్తిడి ఉందని, అందుకే విసుగులో అలా మాట్లాడాల్సి వచ్చిందని ఆయన సమర్థించుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

**అసలు ఆడియో తనదేనా?:** సాంకేతిక కారణాలను చూపుతూ వైరల్ అయిన ఆడియో తనది కాదని ఆయన వాదించే అవకాశం ఉందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**చర్యలు తప్పవా?:** పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ ఎన్.వి. శివరామ్ ఇప్పటికే విచారణకు ఆదేశించారు. విచారణ నివేదికలో ఆరోపణలు నిజమని తేలితే, కమిషనర్‌పై సస్పెన్షన్ లేదా బదిలీ వంటి కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

మెమో కి కమిషనర్ ఏం వివరణ ఇచ్చారు . అన్నదానిపై అటు రాజకీయ వర్గాల్లోనూ ఇటు ప్రజానికంలోనూ తీవ్ర చర్చ సాగుతుంది..



ప్రేమ, కరుణకు నిదర్శనం

# ఏసుక్రీస్తు పునరుత్థానం

**-ఈస్టర్ సందర్భంగా క్రైస్తవ సమాజానికి శుభాకాంక్షలు తెలిపిన దుర్గేష్**

**-ధవళేశ్వరంలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన బ్రెడ్, మజ్జిగను క్రైస్తవ సోదరులకు పంపిణీ చేసిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 5:** క్రీస్తు పునరుత్థాన పర్వదినమైన ఈస్టర్ సందర్భంగా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం ధవళేశ్వరంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పర్యటించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ కాలనీ ఐస్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న సమాధుల తోట వద్ద క్రైస్తవ సోదరులకు మంత్రి దుర్గేష్ స్వయంగా బ్రెడ్, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆరాధన పండుగ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. "లోకరక్షకుడైన ఏసుక్రీస్తు తనను హింసించిన వారిని సైతం క్షమించాలని కోరుకున్న గొప్ప కరుణామయుడు. దుష్టులకు సైతం మారుమనస్సు కలగాలని ఆకాంక్షించిన ఆయన మార్గం ప్రపంచ మానవాళికి ఆదర్శం" అని మంత్రి దుర్గేష్ అన్నారు. ప్రజల పట్ల జనసేన పార్టీకి ఉన్న సేవా తపనను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోందని, సత్యం, కరుణ, ఐక్యత వంటి విలువలను ఆచరించేలా ఈస్టర్ పండుగ స్ఫూర్తినిస్తుందని తెలిపారు. స్థానిక బరియల్ గ్రౌండ్ కమిటీ, దైవజనులు విన్నవించిన సమస్యలపై మంత్రి దుర్గేష్ సానుకూలంగా స్పందించారు. వందలాది చర్చిలున్న ధవళేశ్వరంలోని సమాధుల తోట వద్ద సరైన రోడ్డు సౌకర్యం, విద్యుత్తు దీపాల (లైట్లు) ఏర్పాటుతో పాటు ఒక ఫ్రీజర్ ఏర్పాటు చేయాలని, మృతదేహాల తరలింపు కోసం ఒక వ్యాన్ సౌకర్యం కావాలని వారు విన్నవించగా మంత్రి దుర్గేష్ స్పందిస్తూ వచ్చే ఈస్టర్ నాటికి ఈ పనులన్నీ పూర్తి చేసే దిశగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతి ఏటా ఈ వేడుకను నిర్వహిస్తూ పేదలకు సాయం చేస్తున్న విజ్జన శివను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం మంత్రి కందుల దుర్గేష్ చర్చి ప్రతినిధులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. క్యాండిల్ వెలిగించి ఏసుక్రీస్తుకు నివాళులర్పించారు. ఈ పవిత్ర దినం అందరి జీవితాల్లో శాంతి, ఆరోగ్యం, ఆనందాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. మంత్రి కందుల దుర్గేష్ రాక సందర్భంగా స్థానిక క్రైస్తవ నాయకులు, దైవజనులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి ప్రదాతగా మంత్రి దుర్గేష్ కు దేవుని ఆశీస్సులు ఉండాలని, మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని దైవజనులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఆయనను సత్కరించారు.

# నేడు యథావిధిగా పీజీఆర్ఎస్

**– జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 5:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీ కోసం' (వీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నేడు (సోమవారం) యథావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌తో పాటు డివిజన్, మండల, మున్సిపాలిటీ స్థాయిలలో క్షేత్ర స్థాయి అధికారులు కూడా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

క్షేత్ర స్థాయిలో తహశీల్దార్లు అందుబాటులో ఉండి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, అదే విధంగా పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం కూడా పర్యవేక్షణ చెయ్యడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలకు సులభంగా సేవలు అందే విధంగా మండల, మున్సిపాలిటీ స్థాయిలో కూడా గ్రీవెన్స్ డే కార్యక్రమాలు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు కీర్తి చేకూరి తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని కోరారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, ప్రతి అర్జీపై సమయానుకూలంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ ఫిర్యాదులను ఎవవనిశీయిఎ.ఖజా.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, అలాగే నమోదు స్థితి తెలుసుకోవడానికి, ఇతర సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. పౌర సేవలను మరింత సులభతరం చేయడానికి వాట్సాప్ నెంబరు 95523 00009 ద్వారా కూడా సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

# పదవి కన్నా ప్రజలకు చేసిన సేవే గొప్పది

**– ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**- నగరంలో నిర్వహించిన బాబూ జగ్ జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే వాసు**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 5:** పదవులు గొప్పవి... శాశ్వతం కాదని... ప్రజలకు చేసిన సేవ గొప్పదని, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ ఆ కోవకు చెందిన వారేనని, అందుకే ఆయనను మనమంతా నేటికీ స్మరించుకుంటున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన జయంతి కార్యక్రమాలకు ఎమ్మెల్యే వాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గోరక్షణపేట, బైపాస్ రోడ్డు, శారదా నగర్, 49వ డివిజన్ సుబ్బారావు నగర్‌లో నిర్వహించిన కార్యక్రమాలకు ఆయన హాజరై బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే చర్చిపేట గేటు వద్ద అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, నగర పాలక సంస్థ కమిషనర్ రాహూల్ మీనాతో కలిసి బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల వద్ద స్థానిక పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప సామాజిక సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జవన్ రామ్ అని కొనియాడారు. బాబూజీ జీవితం అంటే పోరాటం, కృషి, నిబద్ధత, సామాజిక న్యాయమన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాలు, కార్మికులు, అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని ఆయన కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశానికి సేవ చేయడమే కాదు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా సామాజిక సమానత్వం కోసం తన రాజకీయ జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు. కేంద్రంలో పలు కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తూ కార్మికులకు హక్కులు, సంక్షేమ విధానాలు తీసుకువచ్చి కార్మిక లోకానికి అండగా నిలిచిన మహానేత బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. అందుకే ప్రజలు ప్రేమగా ఆయనను "బాబూజీ" అని పిలిచారని, భారత రాజకీయ చరిత్రలో సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప దార్శనికుడిగా ఆయన చిర స్థాయిగా నిలిచిపోయారన్నారు. బాబూజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. దళితుల విద్య కోసం స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ సౌకర్యాలు, స్వయం ఉపాధి కోసం రుణాలు, సబ్సిడీ పథకాలు, ఇళ్ల కోసం గృహ నిర్మాణ పథకాలు, ఆరోగ్య సేవలు, పింఛన్లు, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, భూములు, ఉపాధి అవకాశాలు ఇలా అన్ని రంగాల్లో దళితుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.

**రూ. 10 లక్షలతో స్మారక భవనం నిర్మాణం చేశాం..**

తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు ఆర్థిక సహాయం రూ. 10 లక్షలతో 49వ డివిజన్ సుబ్బారావు నగర్ గత ఏడాది స్థానిక ప్రజల కోసం ఒక భవన నిర్మాణం చేపట్టి దానికి బాబూ జగ్జీవన్‌రామ్ వారి స్మారక భవనంగా నామకరణం చేయడం జరిగిందని గుర్తు చేశారు. స్థానిక 49వ డివిజన్ సుబ్బారావు నగర్‌లో డివిజన్ ఇన్‌ఛార్జ్ దుత్తరపు గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాసు హాజరయ్యారు. ఇదే ప్రాంతంలో గతంలో చాలా మంది నాయకులు తిరిగారని, అయితే స్థానిక ప్రజల కోసం ఇక్కడ ఒక భవనం నిర్మించాలన్న ఆలోచన రాలేదన్నారు. ఆ విషయాన్ని తాము గుర్తించి భవనం నిర్మించి దానికి తమ పేరు కాకుండా అందరికీ ఆదర్శులైన బాబూ జగ్జీవన్ రామ్ పేరు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని, ఒక్కొక్కటిగా చేసుకుంటూ వెళతామన్నారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ సీనియర్ కార్యకర్త కోరుమిల్లి కాసులమ్మను పరామర్శించి ధైర్యం చెప్పారు. తన భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సహాయం అందించారు.

**భారీ కారు ర్యాలీగా..**

కాగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ భారీ కారు ర్యాలీగా ఆయా ప్రాంతాలకు చేరుకున్నారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, దళిత రత్న కాశీ నవీన్ కుమార్ పర్యవేక్షణలో టీడీపీ నగర కమిటీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు నేతృత్వంలో ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు చాపల చిన్నరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, ఎస్సీ నాయకులు, కార్యకర్తలు వెంట రాగా సుమారు 50 కారుల్లో ఆయా ప్రాంతాల్లో జరిగిన బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరయ్యారు.

# డా. బాబు జగజ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త

**ఏలూరులో డా. బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



**ఏలూరు, ఏప్రిల్, 5(మనసులో మాట)..** డా. బాబు జగజ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. డా. బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు స్థానిక కలెక్టరేట్ లో ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ డా. బాబు జగజ్జీవన్ రామ్ పేదవర్గాల సంక్షేమానికి ఎంతో కృషిచేశారని, విలువలతో కూడిన రాజకీయ జీవితం గడిపారన్నారు. అంతటి మహనీయుని జీవితాన్ని ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజంలో అంటరానితనం, కులవివక్ష ను రూపుమాపేందుకు కృషిచేశారని, ఆయన చేసిన సేవలను ప్రజలలోనికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. డా. బాబు జగజ్జీవన్ రామ్ అందించిన స్ఫూర్తితో సమాజాభివృద్ధికి నేటి యువత కృషిచేయాలన్నారు.

# ఆలయాల్లో పూజలకు సంబంధించి...

## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలు ఇప్పుడు కీలకంగా మారాయి...

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 5..** అర్చకులు, వారు చేసే పూజలు, నిబంధనలకు సంబంధించి రాష్ట్ర దేవాదాయ శాఖ సర్క్యులర్ (ధార్మిక పరిషత్), శృంగేరి శారదా పీఠం ఇచ్చిన మార్గదర్శకాలను అమలు చేయాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, దేవాదాయ శాఖ కమిషనర్‌లకు తాజాగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇతర దేశాలకు వెళ్లి వచ్చిన అర్చకులు దేవస్థానాల ప్రధాన గర్భాలయాల్లోకి ప్రవేశించి పూజలు చేసేందుకు వీలు లేదంటూ ఉన్న మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు జరిగేలా చూడాలని ధర్మాసనం తేల్చి చెప్పింది. దీనికి సంబంధించి ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మార్చి 30వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. దేవాలయాల్లో అర్చకుల పూజల విషయంలో 2010 నవంబరు 10వ తేదీన దేవాదాయ శాఖ జారీ చేసిన సర్క్యులర్ 2024 డిసెంబరు 20వ తేదీన శృంగేరి శారదా పీఠం జగద్గురువులు మహాతీర్థ భారతీస్వామి రిలీజ్ చేసిన ప్రామాణికను పూర్తి స్థాయిలో అమలు పరచడం లేదంటూ విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన శ్రీచక్ర నవావరణ అర్చన పారాయణదారు డీఎస్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం సోమయాజి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన ఏపీ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. పిటీషనర్ డీఎస్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం సోమయాజి తరఫున వాదనలు వినిపించిన లాయర్ కేఆర్ శ్రీనివాస్ విదేశాలకు వెళ్లి వచ్చిన పూజారులు రూల్స్‌ను అతిక్రమించి ఆయా ఆలయాల్లోని ప్రధాన గర్భాలయాల్లో పూజలు చేసేందుకు అనుమతులు ఇస్తున్నారని వాదించారు. శారదాపీఠం ప్రామాణిక ధార్మిక పరిషత్ సర్క్యులర్ ప్రకారం అసలు విదేశాలకు వెళ్లేందుకే అర్చకులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అలా కాదని ఎవరైనా విదేశాలకు తప్పకుండా వెళ్లాల్సి వస్తే వారికి అనుమతి ఇవ్వవచ్చని పేర్కొంటూనే వారు తిరిగి విదేశాల నుంచి ఇక్కడికి వచ్చిన తర్వాత వారిని గర్భగుడుల్లో పూజలు చేసేందుకు అనుమతించరని గుర్తు చేశారు.



## జిల్లాలో ఘనంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**-నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 5:** నగరంలోని జాంపేట చర్చి గేట్ వద్ద ఆదివారం డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, బహుజనులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం గౌరవ కరమని తెలిపారు. సమాజంలో అసమానతలను ఎదుర్కొంటూ ఎదిగిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషిని ఆదర్శంగా తీసుకుని సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలో వాడవాడలా జయంతి వేడుకలను పండుగలా నిర్వహించడం ఆనందకరమన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ జీవితం, ఆయన తీసుకున్న నిర్ణయాలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదపడ్డాయని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అన్నారు. ఎంఎల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుల్లో బాబు జగజ్జీవన్ రామ్ ఒకరన్నారు. దేశానికి సంక్షోభ సమయాల్లో ఆయన ఇచ్చిన మార్గదర్శకత ఎంతో ఉపయోగపడిందని, ఆయన సేవలను తరతరాలకు తెలియజేయడం మన బాధ్యత అన్నారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల సాధికారత కోసం బాబు జగజ్జీవన్ రామ్ చేసిన కృషి అమూల్యమని, ఆయన చూపిన మార్గంలోనే సమాన అవకాశాల సమాజం నిర్మాణం సాధ్యమని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన చివరి వ్యక్తికి చేరినప్పుడే బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలకు నిజమైన నివాళి అవుతుందని, అందుకు అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం సందీప్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, బహుజన సంఘాల నాయకులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 6వ తేదీ సోమవారం నాడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

**- ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధ్రప్రసాద్**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 5..** ఏప్రిల్ 6వ తేదీ సోమవారం కాకినాడ జిల్లాలో పీజీఆర్ఏ, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధ్రప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా స్థాయిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కాకినాడ కలెక్టరేట్ గ్రివెన్స్ హాలులోను, రెవెన్యూ అంశాలపై రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం వివేకానంద హాలులోను నిర్వహించడం జరుగుతుందని జిల్లాస్థాయి అధికారులు అందరూ విధిగా ఈ కార్యక్రమాలకు హాజరు కావాలన్నారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేసి సంప్రదించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీఖఎ. ఖజా.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చు.

# ఓబీసీ మహిళా సబ్ కోటాపై అన్ని పార్టీలు మౌనం వీడాలి

**- బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళల సమావేశం**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 5:** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు పిలుపు మేరకు స్థానిక రాజేంద్ర నగర్ లోని సంఘ ఉభయ గోదావరి జిల్లాల కన్వీనర్ కడలీ వీర వెంకట సత్యనారాయణ (కేకే) కార్యాలయంలో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం మహిళా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు ముచ్చకర్ల సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి కేంద్రం 2029 నుండే అమలు జరపాలనుకోవడాన్ని స్వాగతిస్తున్నామని, కానీ మూడు దశాబ్దాలుగా ఓబీసీ సంఘాలు పోరాడుతున్న ఓబీసీ మహిళలు ఉప కోట గురించి నోరెత్తకుండా అన్ని పార్టీలు మౌనం వహించడం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. కేంద్రం ఓబీసీ మహిళలకు సబ్ కోటా తేల్చకుండా మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయడాన్ని అన్ని జాతీయ ఓబీసీ సంఘాలతో పాటు మొత్తం ఓబీసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకరిస్తోందన్నారు. విశిష్ట అతిథులు కడలి వీర వెంకట సత్యనారాయణ (కేకే), జిల్లా గౌరవ అధ్యక్షుడు దొమ్మేటి సోమశంకర్ రావు తదితర్లు మాట్లాడుతూ తాను ఓబీసీనేనన్న ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ఎన్డీఏ కూటమి గాని, అణగారిన వర్గాల ముఖ్యంగా ఓబీసీల అభ్యున్నతికే మా లక్ష్యం అని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈ మహిళా రిజర్వేషన్లు ఓబీసీ లో ఓబీసీ మహిళల సబ్ కోటా గురించి ఎందుకు మాట్లాడటం లేదో, ఓబీసీలు పట్ల వారికున్న చిత్తశుద్ధి ఏ పాటిదో తేల్చాలన్నారు. పలువురు మహిళలు మాట్లాడుతూ ఓబీసీ మహిళలకు సబ్ కోట చట్ట సవరణలను ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే చేసి 2029 నుండే నూతన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని భారత ప్రభుత్వానికి, పార్లమెంటుకు, మొత్తం రాజకీయ వ్యవస్థకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏవీవీ సత్యనారాయణ, బొక్కం సింహాచలం, విన్నకోట మోహన్, పల్లి సుజాత, కే వాణి, రాజనాదేవి, టీ శ్రీదేవి, ఎన్ అప్పయ్యమ్మ, వీ దుర్గాభవాని, ఆకుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగజ్జీవన్ రామ్ కు బీజేపీ ఘన నివాళి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 5:** భారత దేశ చరిత్రలో సామాజిక న్యాయానికి, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బీజేపీ నేతలు ఘన నివాళులర్పించారు. స్థానిక 3వ మండలం 14వ వార్డు లో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తగరం సురేష్ బాబు అధ్యక్షతన, యెందం రాము ఆధ్వర్యంలో బాబూ జగజ్జీవన్ రామ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర హాజరయ్యారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ భారతదేశపు రాజకీయాల్లో అత్యంత బలమైన నాయకుల్లో ఒకరని, ఆయన ఉప ప్రధాని కావడంలో అప్పటి జనసంగ్ కీలక పాత్ర వహించిందని గుర్తు చేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి బాబు జగజీవన్ రామ్ నాయకత్వానికీ అయినా అనుభవానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. సమానత్వం, న్యాయం, సామాజిక సమగ్రత అనే విలువలను ఆయన మనకు అందించారన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అడబాల రామకృష్ణ, రాము, భవాని, చింతపల్లి సతీష్, కొల్లాపు శీను, పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సంస్కరణల యోధుడు బాబు జగజ్జీవన్ రామ్

**- నివాళులర్పించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 5:** సంస్కరణల యోధుడు బాబూ జగజ్జీవన్ రామ్ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ నివాళులర్పించారు. ఆదివారం జగజ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను వై.సి.పి పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ ఘనంగా నిర్వహించారు. స్థానిక బొమ్మూరు: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తూర్పు గోదావరి జిల్లా వైసీపీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అధ్యక్షతన బాబు జగజ్జీవన్ రామ్ కి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ జీవితాంతం దళిత, బహుజనుల హక్కుల కోసం, సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన సమతామూర్తి దేశం గర్వించదగిన గొప్ప పాలనాదక్షుడు, భారత దేశ తొలి ఉప ప్రధాని, బడుగు బలహీన వర్గల, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, 27 సంవత్సరాలకే శాసనసభ్యునిగా గెలుపొందిన వ్యక్తి అని గుర్తు చేశారు. అనంతరం 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా, ఎన్నో సేవలు అందించి, దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహా నాయకుడు అని..50 సంవత్సరాలు సుదీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతూ దేశ ప్రజలకు సేవలందించి ఎన్నో సంస్కరణలు చేసిన మహోన్నత వ్యక్తి, భారత దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆ మహనీయుడి ఆశయ సాధనలో అట్టడుగు వర్గల అభ్యున్నతి కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పునరకితం అవుతోందని అన్నారు. ఆయన జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లీగల్ సెల్ అధ్యక్షుడు చింతపర్తి రాంబాబు, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి అంగాడ సత్య ప్రియ, చాప రాజా, ఓడూరి రాంకీ, పెనుమాక సునీల్, కొడమంచిలి కోటిబాబు, ఉంద్రజవరపు సూర్య, అరుగుల రమణ, ఎండీ హమీద్ బాషా, షేక్ ఇబ్రహీం బాషా తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగజ్జీవన్ రామ్ కు ఘన నివాళులర్పించిన షర్మిళా రెడ్డి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 5:** స్థానిక 30 వ వార్డు చర్చిపేట లో రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కాటం రజనీకాంత్ ఆధ్వర్యంలో భారత ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాటం ఆహ్వానం మేరకు ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్, రుడా మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిళా రెడ్డి, రాజమండ్రి పార్లమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు పాల్గొని బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు వాసంశెట్టి గంగాధర్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు దాసి వెంకటరావు, రాజమండ్రి సిటీ ఎస్సీ సెల్ చైర్మన్ తిరగడ దుర్గారావు, సప్త ఆదినారాయణ, 28వ వార్డు ఇంచార్జ్ బిల్డర్ చిన్న, 31వ వార్డు ఇంచార్జ్ కాటం ప్రియాంక, రాష్ట్ర బీసీ యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ 32 వ వార్డు వైఎస్ఆర్సీపీ బూడిద శరత్ కుమార్, హ్యాపీ వార్డు ఎస్సీ సీనియర్ నాయకులు కాటం సంజయ్ కాంత్, 31 వ వార్డు ఎస్సీ సీనియర్ నాయకుడు గద్దం ఏసు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బూరుగుపల్లి శేషారావు



**నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 5..** నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం వేలివెన్ను గ్రామం లో జరిగిన స్వాతంత్ర్య సమరయోధుడు ,దళితుల అభ్యున్నతికి పోరాడిన నిత్య కృషీవలుడు డా"బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ & మాజీ శాసనసభ్యుడు మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు . ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శ్రీ అత్తిలి సత్యనారాయణ , ఉప సర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాసరావు ,నిడదవోలు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు గాలింకి రాము ,సీనియర్ నాయకులు మండవల్లి రాజేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బాబు జగజ్జీవన్ రామ్ కి రౌతు ఘన నివాళి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 5:** భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వతంత్ర సమర యోధుడు బాబు జగజ్జీవన రామ్ జయంతిని స్థానిక 13వ డివిజన్ ఏసీవై కాలనీలో నిర్వహించారు. బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, రూడా మాజీ చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం బాబు జగజ్జీవన్ రామ్ సేవా సమితి అధ్యక్షుడు శ్రీమంతుల రమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రౌతు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ పేద బడుగు బలహీనవర్గాల వారి జీవితాలు బాగుండాలని.. అది విద్యతోనే సాధించగలమని, అప్పుడే భావితరాలు బాగుంటాయని ఆనాడే అలోచించి ఆ దిశగా కృషి చేశారని అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. అనంతరం పేద మహిళకు రౌతు చేతుల మీదుగా చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి మార్తి నాగేశ్వర రావు, సుల్తాన్, వీర్రాజు, వార్డు పెద్దలు ప్రసాద్, రాజు, పెంకే సురేష్, కొండబాబు, ప్రతాప్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**- వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..**

**- 80మందికి 40 వేల రూపాయలు ఫించన్ల పంపిణీ**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 5:** వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాజేష్ డయాబెటిస్ అండ్ ఎండోక్రైన్ సెంటర్ వారిచే ఉచిత మెడికల్ క్యాంప్, వృద్ధులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక ఎస్ కేవీటీ డిగ్రీ కళాశాల ఆనంద గార్డెన్స్లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాకర్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ రాజు, రీజినల్ కౌన్సిలర్ మాసవరపు భాస్కర్ రావు, సెక్రటరీ మంచాల మల్లేశ్వరరావు, ట్రెజరర్ వీ నాగ సత్య, డిప్యూటీ గవర్నర్ కీర్తి బాబ్జీ, డాక్టర్ వీ నాగ కార్తీక్ (ఎం.డి.న్యూరాలజీ) హాజరయ్యారు. క్లబ్ సెక్రటరీ గుబ్బల గంగాభవాని ముఖ్య అతిథులను వేదిక మీదకు ఆహ్వానించారు. ముఖ్య అతిథుల గురించి సూరపురెడ్డి తాతారావు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగ కార్తిక్ వృద్ధుల గురించి ఆరోగ్యకరమైన సూచనలు చేశారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ రాజు యోగా - లాఫింగ్ క్లబ్ గత పదిహేను సంవత్సరాల నుండి చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల అభినందనలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా వృద్ధులకు, వికలాంగులకు ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున 80 మందికి రూ.40 వేలు అందజేశారు. వృద్ధులకు ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్, థైరాయిడ్ పరీక్షలను సుమారు 80 మందికి చేశారు. అబ్బులు అనే వికలాంగునికి చనపురెడ్డి రాజు ఉచితంగా వీల్ చైర్ అందించారు. డిప్యూటీ గవర్నర్ కీర్తి బాబ్జీ 5000 రూపాయలు వికలాంగుల సహాయ నిధికి అందించారు. పామర్తి నైనిక పుట్టిన రోజు సందర్భంగా అల్పాహారం అందించారు. గుబ్బల గంగాభవాని, భేరి రత్నాంబ, కందుల జయ వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. మెడికల్ మూర్తి వృద్ధులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ పామర్తి గోపాలరావు, రామబ్రహ్మం, ఆదిరెడ్డి రామకృష్ణ, రొక్కం గోపి, వైస్ ప్రెసిడెంట్ అనసూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అంతా వాకర్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కోఆర్డినేటర్ సూరపురెడ్డి తాతారావు ఆధ్వర్యంలో జరిగింది.

# వాతావరణం లో మార్పులు ప్రజలు గ్రహించాలి...



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 5..** వాతావరణం లో వచ్చే మార్పులను ప్రజలు గ్రహించాలని వాతావరణం శాఖ ప్రజలను హెచ్చిరిక జారిచేసింది. అకాల వర్షాలుకు సంబంధించిన సమాచారం. తెలంగాణ 5, 6,7,8, తారీఖు ల్లో 5 తారీఖులాల్లో నా పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో 6 తారీఖు ఉత్తర తెలంగాణ, తూర్పు తెలంగాణ ప్రాంతాలు + హైదరాబాద్ 7,8 తూర్పు తెలంగాణ , సెంట్రల్ తెలంగాణ+ హైదరాబాద్. ఆంధ్రప్రదేశ్ 5,6,7,8 తారీఖు ల్లో కోస్తాంధ్ర అంతటా రాయలసీమలో తేలికపాటి వర్షాలు. ఇదే సమయం లో ఉత్తరాంధ్ర లో ఎక్కువుగా ప్రభావం వుంటుంది. లక్షణాలు ఉరుములు, మెరుపులు, కొన్ని ప్రాంతాల్లో పిడుగులు, వడగళ్ళు కూ అవకాశం కారణం బలమైన పశ్చిమ అవాంతరం ఉత్తర భారతం గుండా ప్రయాణిస్తున్న అందువలన , పశ్చిమ, తూర్పు ఆగ్నేయ గాలుల సంగమం వలన ఈ వర్షాలు ఇంటెన్సివ్ గా మారుతున్నాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నేడు కలెక్టర్ కార్యాలయం లో యధావిధిగా పీజీఆర్ఎస్

**అమలాపురం(మనసులో మాట) ఏప్రిల్ 5..** నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పిజిఆర్ఎస్ మీకోసం రెవెన్యూ క్లినిక్ యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు అలాగే డివిజన్ మండల కేంద్రంలో మీకోసం కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్ యధావిధిగా నిర్వహిస్తారన్నారు.అర్జీదారులు తమ అర్జీలను వీవవనేశీయిఎ.ఖజూ. ప్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకుని పరిష్కార మార్గా లు పొందాలన్నారు. అలాగే నమోదైన అర్జీల ప్రస్తుత స్థితి తదితర వివరాల కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి పరిష్కార స్థితిగతుల ను తెలుసుకొనవచ్చునని సూచించారు.జిల్లా కేంద్రం తో పాటు డివిజన్ మండల స్థాయిలలో కూడా మీకోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు యధా విధిగా నిర్వహిస్తారన్నారు. రెవెన్యూ డివిజన్ అధికా రులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు జిల్లా స్థాయిలో రెవెన్యూ క్లినిక్‌కు హాజర వుతారన్నారు. తహశీల్దార్లు తమ ప్రధాన కార్యాలయాల నుంచి హాజరై ప్రజల అర్జీలను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు.

### జి.మేడపాడు ఘటనలో

## ఐదుగురు అరెస్టు

### - సీఐ కృష్ణ భగవాన్



**సామర్లకోట (మనసులో మాట) ఏప్రిల్ 5;** సామర్లకోట మండలం జి.మేడపాడులో ఏప్రిల్ 2న మదిన లోవలక్ష్మిపై జరిగిన దాడి ఘటనలో ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ తెలిపారు. ఆదివారం సామర్లకోట సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఘటనలో మదీనా లోపలకి మృతి చెందగా, అదే కుటుంబానికి చెందిన మరికొందరు గాయాలకు గురయ్యారు. ఈ కేసులో ఆదివారం మేడపాడు గ్రామానికి చెందిన బొద్దపు ఆదిత్య వినయ్ కుమార్, బొద్దపు శ్రీనివాసరావు, బొద్దపు భవాని, బొద్దపు నూక రత్నం, బొద్దపు లలిత సౌమ్య అనే ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ తెలిపారు. ఇరు కుటుంబాల మధ్య పాత కక్షాల నేపథ్యంలో, దాడి జరిగిందన్నారు. ఇదే కుటుంబాల మధ్య 2020,2021లో కూడా కేసులు నమోదు జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ తెలిపారు. జిల్లా ఎస్పీ హిందూ మాధవ్ ఆధ్వర్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు చేపట్టినట్లు కృష్ణ భగవాన్ తెలిపారు

## అలై డాక్టర్ తురగా సూర్యారావుకు ప్రైడ్ ఆఫ్ ఇండియా పురస్కారం



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 5..** అలై డా.తురగా సూర్యారావుకు 2026సంవత్సరానికి సంబంధించి ప్రైడ్ ఆఫ్ ఇండియా పురస్కారం లభించింది.కాకినాడ జెఎన్టియుకే వైస్ చాన్సలర్ సి.ఎస్. కె ప్రసాద్ చేతులమీదుగా సృజన ఆర్ట్స్ క్రియేషన్ కల్చరల్ ఆర్గనైజేషన్ హైద్రాబాద్ రాజేష్ అలై డాక్టర్ తురగా సూర్యారావుకు ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డ్ 2026 అందించారు. అవార్డ్ అందుకున్న తురగా సూర్యారావును విసి. ప్రసాద్ ,అద్దంకి రాజ. మాణికిరెడ్డి సత్యనారాయణ తదితరులు అభినందించినారు.

### భారతదేశ చరిత్రలోసమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన

# మహానుభావుడు డాక్టర్ బాబు జగజ్జివన్ రామ్

### - కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం (మనసులోమాట) ఏప్రిల్ 5..** సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసి దేశ చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయే మహోన్నత నాయకుడు డాక్టర్ బాబు జగజ్జివన్ రామ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కొని యాడారు. ఆదివారం భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుక లను స్థానిక కలెక్టరేట్ నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఆయన చిత్రపటా నికి పూలమాలు అలంక రించి పుష్పగుచ్చాలతో నివాళు లర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన త్వానికి నిదర్శనమైన బాబు జగజ్జీవన్ రామ్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడన్నారు. అంటరానితనం, వివక్ష అనే చీకట్లను చీల్చుకుంటూ అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారన్నారు. ఒక సాధారణ కుటుంబం లో జన్మించి, దేశ ఉపప్రధాని స్థాయికి ఎదిగిన ఆయన జీవితం నేటితరం యువ తకు పెద్ద స్ఫూర్తి దాయక మన్నారు. దేశం ఆహార స్వయం సమృద్ధి సాధించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నా రు.రక్షణ శాఖ మంత్రిగా భారత్–పాక్ యుద్ధ సమయంలో ఆయన నాయకత్వంలో మన సైన్యం చారిత్రాత్మక విజయాన్ని సాధించిందన్నారు. కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలను తీసు కువచ్చిన ఘనత ఆయన దేనన్నారు.అనంతరం జిల్లా పౌర సర ఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యు న్నతి కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రతి లబ్ధిదారుడికి చేరేలా మన మందరం కృషి చేయాలన్నారు.ఒక మనిషి తన పుట్టుకతో కాకుండా, తన గుణగణాలతో, చేసే పనులతోనే గొప్పవాడు అవుతాడన్న జగజ్జీవన్ రామ్ మాటలను మనం స్మరించుకుందామన్నారు. ఆ మహనీయుని ఆశయ సాధనలో మన మందరం భాగస్వాములవుదామన్నారు. జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే బిఆర్ అంబేద్కర్ జయంతుల నేపథ్యంలో భారత సామాజిక న్యాయానికి ఏప్రిల్ మాసం ప్రత్యేకగా నిలుస్తుందన్నారు. నేడు బాంగ్లాదేశ్ ప్రపంచ చిత్రప టంలో నిలవడానికి మహిళలకు దళిత వర్గాలకు ఓటుకు రావడానికి ప్రధాన కారణం డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్, ప్రధాన కారణమన్నారు. ప్రతి ఏడాది ఏప్రిల్ 5 న ఆయన జయంతిని ఘనం గా దేశ వ్యాప్తంగా జరుపు కుంటు న్నామన్నారు. ఐఐఎఛ సభ్యులు వి సుధీర్ ప్రసంగిస్తూ భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప స్వాతం త్ర్య సమర యోధుడన్నారు. అణగారిన వర్గా ల హక్కుల కోసం, సామా జిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన ఆయన, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా పని చేశా రన్నారు. భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజి క సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అన్నారు దళితుల వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన నాయకుడిగా ఆయన ప్రసిద్ధులన్నారు.30 ఏళ్లకు పైగాకేంద్ర మంత్రిగా వివిధ శాఖలను (రక్షణ, వ్యవసాయ, కార్మిక) సమ ర్థవంతంగా నిర్వహించార న్నారు.సామాజిక సమనత్వం, కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శమన్నారు ఈ కార్యక్రమంలో డివి ఎంసి సభ్యులు శ్రీనివాస్ రాజు డిటిఓ రామనాథం హాస్టల్ విద్యార్థినిలు సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సమానత్వానికి జీవితాన్ని అంకితం చేసిన

# మహానేత బాబూ జగజ్జీవన్ రామ్

### - కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం



**కాజులూరు (మనసులో మాట) మార్చి 5..** అణగారిన వర్గాల అభ్యున్నతికి, దళితుల హక్కుల కోసం నిరంతరం పాటుపడిన మహానేత డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. 119వ జయంతిని పురస్కరించుకొని కాజులూరు గొల్లపాలెం గ్రామాలలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ భారతదేశ సామాజిక, రాజకీయ మార్పులలో ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు.

భారత రాజకీయాల్లో సుమారు 50 ఏళ్ల పాటు చురుగ్గా పనిచేస్తూ ఎన్నో కీలక బాధ్యతలను నిర్వహించిన మహానేతగా బాబూజీ గుర్తింపు పొందారని తెలిపారు. అందుకే ప్రజలు ఆయనను ప్రేమగా "బాబూజీ" అని పిలుచుకునేవారని చెప్పారు. అతి పిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారని అన్నారు. ఉప ప్రధానమంత్రి, రక్షణ మంత్రి గా దేశానికి సేవలు

భారత ఉప ప్రధానమంత్రిగా, దేశ రక్షణ మంత్రిగా ఆయన విశిష్ట సేవలు అందించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా ఉన్న సమయంలో భారతదేశంలో హరిత విప్లవం విజయవంతం కావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జయంతిని "సమతా దివస్"గా దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. దేశం కోసం, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు నేటికీ ఎందరికో స్ఫూర్తిదాయకమని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జులు వనుము వీరబ్రహ్మం పలివెల రాజు మండల తెదేపా అధ్యక్షుడు నారాయణమూర్తి కాజులూరు సహకార సంఘ అధ్యక్షుడు యాళ్ల వెంకటరమణ మాజీ ఎంపీపీ యాళ్ల కృష్ణారావు జనసేన నాయకుడు అన్యం శ్రీరామ్ కాజులూరు మండల కూటమి పార్టీ నాయకులు, మేడిశెట్టి పెద్ద , దడాల నాగార్జున కోమలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య పీఠమునకు పల్లకి సమర్పించిన దివిలి వీరబ్రహ్మం



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 5 :** గోకవరం మండలం గంగంపాలెం గ్రామానికి చెందిన దివిలి వీరబ్రహ్మం తన స్వహస్తములతో దేవుని ఊరేగింపు పల్లకిని తయారుచేసి సూర్య పీఠమునకు సమర్పించారు. తొలుత గ్రామ పెద్దలు, మహిళా భక్తులు పల్లకీని గ్రామంలో ఊరేగించారు. అలాగే సూర్య పీఠం ట్రస్టు తరపున వీరబ్రహ్మమును సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సూర్య పీఠం ట్రస్టు ఫౌండర్ ట్రస్టి తోట సాయిబాబు, సూర్య పీఠం స్థలదాత అక్షింతల రాజా, ట్రస్ట్ సభ్యుడు దోసపాటి సుబ్బారావు మాట్లాడుతూ దివిలి వీరబ్రహ్మం గంగంపాలెంలో హిందూ ధర్మా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని, చిన్ననాటి నుంచి అనేక ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామంలో సత్సంగాలు జరగడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి చక్కరావు, కొరిపిల్లి అప్పలస్వామి, పిల్లంగోరు పాపారావు, ద్వారంపూడి వీరమాంబ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బాబు జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**రౌతులపూడి, (మనసులో మాట) ఏపియల్ 05 :** మాజీ ఒక ప్రధానమంత్రి బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిపా నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు. ముందుగా స్థానిక హరిజన పేట లో ఉన్న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ పేద మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక వ్యక్తి బాబు జగజీవన్ రావ్ అని ముద్రగడ గిరిబాబు అన్నారు. ఇటువంటి వ్యక్తుల గాధలను మన పిల్లలకు తెలియచేయాలని ప్రతి ఒక్కరూ చదువుకొని ఆయన అంత స్థాయికి వెళ్లాలని గిరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతకాయల వీర వెంకట సత్యనారాయణ, రౌతులపూడి మాజీ ఉప సర్పంచ్ వాసిరెడ్డి భాస్కర బాబు, రౌతులపూడి మండల జడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి (చిన్న దివాణం), ఎస్ అగ్రహారం మాజీ సర్పంచ్ సర్వం శ్రీనివాస్, బీసీ సెల్ అధికార ప్రతినిధి గొల్లు వెంకటరమణ. పోలుపొత్తి తాతాజీ, పాల్గొన్నారు.

**బాబు జగజ్జీవన్ రావు కు నివాళులర్పించిన తెలుగుదేశం నాయకులు.**

మాజీ ఉప ప్రధాని జగజీవన్ రావ్ జయంతి వేడుకలను రౌతులపూడి మాజీ ఉప సర్పంచ్ కొత్తేలా అబ్రహం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం యువ నాయకులు పైల వేణుగోపాల్, రౌతులపూడి సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పాలభిషేకం చేసి నివాళు లర్పించారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్తల అబ్రహం మాట్లాడుతూ ఒక అణగారిన వర్గంలో నుంచి వచ్చి అత్యున్నతమైన విద్య అభ్యసించి ఉప ప్రధాని స్థాయికి వెళ్లిన బాబు జగజీవన్ రావ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని చదువు మాత్రమే మన జీవితాలు మారుస్తుందని తల్లిదండ్రుల ప్రతి ఒక్కరూ తమ పిల్లలను అత్యుత్తమ విద్యను తీర్చిదిద్దాలని అబ్రహం అన్నారు. ఈ కార్యక్రమంలో అరుంధతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## జనసేన ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రావు కు ఘన నివాళి

ముమ్మిడివరం ( మనసులో మాట) ఏప్రిల్ 5. జనసేనపార్టీ కార్యాలయం వద్ద బాబుజగజ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ముమ్మిడివరం లోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద అనంతరం పోలమ్మ చెరువుగట్టు వద్ద ఉన్న బాబుజగజ్జీవన్ రావు విగ్రహానికి జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రావ్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేనపార్టీ త్రిసభ్య కమిటీ సభ్యులు ఆకుల ప్రవీణ్,వాసంశెట్టి కుమార్ పాల్గొన్నారు.అనంతరం కర్రివానిరేవు గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుద్దటి జమ్మి,గోదశి పుండరీష్,యలమంచిలి బాలరాజు,నవరపు వెంకట్,దూడల స్వామి,మోకా బాలప్రసాద్,రాచకొండ శ్రీను,అయ్యల రమేష్ ,వంగ సీతారాం,రాయపురెడ్డి సిద్దు,గుద్దటి విజయ్,పెమ్మిరెడ్డి సత్య,రంబాల చౌదరి,బద్రి రమ,గిడ్డి రత్నశ్రీ ,రంబాల రమేష్,గాలిదేవర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం ఆర్టీసీ డిపో వద్ద ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అమలాపురం (మనసులోమాట) ఏప్రిల్ 5:** అమలాపురం ఆర్టీసీ డిపో నందు ఎస్ సి, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డా"బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు . ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిపో మేనేజర్ డిఎల్ ఎన్ శర్మ ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ సత్తిబాబు యూనియన్ నాయకులు నారాయణ డిపో సెక్రటరీ దొరబాబు, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నారాయణ,శీజూతీం సూపర్వైజర్ వరహాలబాబు డిపో సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ గారి సేవలను కొనియాడారు.

## బాబు జగజ్జీవన్ రావు కు ఘన నివాళి



**ముమ్మిడివరం (మనసులో మాట) ఏప్రిల్ 5..** ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం,ముమ్మిడివరం శాఖ ఆధ్వర్యంలో మట్టా శ్రీనివాసరావు అధ్యక్షతన డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగజీవన్ రావ్ బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి దళితులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జనిపల్లి సత్యనారాయణ, కాశి వెంకటాచార్య, నక్క శ్రీనివాస్, పాము ఆనందరావు, చికిలే తిరుపతిరావు, పాము సత్యనారాయణ, గంటి బ్రేసింగ్టన్, మోర్త రాజశేఖర్ , సబ్బతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కంబాల దంపతుల చే...

## సీఎండీ కార్యాలయం వద్ద ఘనంగా లక్ష్మి గణపతి హోమం



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 5 :** సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ఆదివారం గోకవరంబి తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు పద్మావతి దేవి (గంగారత్నం) దంపతులచే అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ లక్ష్మీ గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో ప్రతి నెల లోక కళ్యాణార్థం లక్ష్మి గణపతి హోమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కంబాల శ్రీనివాసరావు దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమం లో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, రామసేన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## సంస్కరణలు ప్రవేశ పెట్టిన మహనీయుడు జగ్గజీవన్ రామ్

### - ఎమ్మెల్సీ తోట

**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 5..** ఈ దేశంలో సంస్కరణలు ప్రవేశ పెట్టిన మహనీయుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను మండపేట కరాచీ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొని, పార్టీ శ్రేణులతో కలిసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 7వ వార్డు, 8వ వార్డుల్లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశ ఉపప్రధానిగా పనిచేస్తూ అనేక సంస్కరణలు చేపట్టిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అనేక కీలక సంస్కరణలు తీసుకొచ్చి వారి ఉన్నతికి కృషి చేశారన్నారు. సూర్యచంద్రులుగా బాబు జగ్జీవన్ రామ్, డా. బి.ఆర్. అంబేద్కర్‌ను ప్రజలు గుర్తించుకుంటారని తోట త్రిమూర్తులు అన్నారు. మండపేట కరాచీ సెంటర్‌లో అనేక జాతీయ నాయకుల విగ్రహాలు ఉండటం వల్ల దీన్ని జాతీయ నాయకుల విగ్రహాల సెంటర్గా నామకరణం చేశామని గుర్తు చేశారు. నందమూరి తారకరామారావును కూడా జాతీయ నాయకుడిగా గుర్తించి, ఈ సెంటర్‌లో బడుగు బలహీన వర్గాల నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడం వారికి ఇచ్చే గౌరవమని తెలిపారు. పేదల అభివృద్ధికి ప్రభుత్వాలు, పార్టీలు అతీతంగా కృషి చేయాలని, జాతీయ నాయకులను పేటలకు పరిమితం చేయడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ అభిప్రాయపడ్డారు. కరాచీ సెంటర్‌ను ఎన్టీఆర్ సెంటర్‌గా ఉన్నప్పటికీ, ఎన్టీఆర్‌ను జాతీయ నాయకుడిగా గుర్తించి మహానాయకుల విగ్రహాలు ఏర్పాటు చేసిన నుండి దీన్ని జాతీయ నాయకుల సెంటర్‌గా ఆలోచించి నామకరణం చేశామని వివరించారు. పార్టీలకు అతీతంగా నాయకుల త్యాగాలను గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ విగ్రహాల కన్వీనర్ మందపల్లి రవి కుమార్, ముమ్మిడివరపు బాపిరాజు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో రెడ్డి రాజబాబు, ఓగిరాల దేవి, పిల్లి శ్రీనివాస్, ముమ్మిడివరపు బాపిరాజు, ఎర్రగుంట అయ్యప్ప, మాజీ కౌన్సిలర్ కొల్లి వరలక్ష్మి, కొల్లి సత్యనారాయణ, సన్మాన ధనరాజు, కనికెళ్ళ ప్రసాద్, కొడమంచిలి భాస్కరరావు, గుడిమెట్ల శ్రీనివాస్, మందపల్లి చిన్నారి, కొల్లి చిన్నారావు, అయినవిల్లి రామణ, శ్యామ్, విప్పర్తి సింహాచలం, యార్లగడ్డ పృథ్వీరాజ్, సత్తిబాబు, మందపల్లి సతీష్, శీలి సత్యనారాయణ, యంద్రా బుజ్జి, సీరంగి శ్రీనివాస్, టేకుమూడి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మాడిశెట్టి సత్యనారాయణ, మొండి మురళి, అలీఖాన్ బాబా, మీగడ శ్రీను, జొన్నపల్లి సత్తిబాబు, ముక్క సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో... బాబూ జగజ్జీవనరామ్ జయంతి



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 5..** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబూ జగజ్జీవనరాం జయంతి బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ స్థానిక 8 వవార్డులో ఉన్న జగజ్జీవనరాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కోన మాట్లాడుతూ బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చి బాబూజీగా ప్రసిద్ధిగాంచారు. భారత పార్లమెంటు లో నలభైఏళ్లపాటు వివిధ మంత్రిపదవులు నిర్వహించడమే కాకుండా భారత 4వ ఉపప్రధానిగా పదవీభాద్యతలు నిర్వహించారన్నారు. 1953లో అంటరానివారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారనీ చెప్పారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారన్నారు. ఆతర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారన్నారు. బడుగు బలహీనవర్గాలకొరకు పాటుపడిన మహనీయులని స్మరించు కోవడం మనందరి భాద్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ మాజీ అద్యక్షులు మద్దుల సుబ్బారావు, డి.అచ్చియ్య,రామారావు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కార్మిక, వ్యవసాయ శాఖ మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

### - బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 5..** పేదరికంలో పుట్టి, స్వాతంత్ర సమరంలో పాల్గొని, రాజ్యాంగ రచనా సభ్యునిగా, దేశ ఉపప్రధానిగా మన దేశానికి సేవలందించిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని, ఆయన బాటలో పయనించడం మనందరి కర్తవ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా కొత్తపేటలో జరిగిన వేడుకల్లో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ ఆ జీవన పర్యంతం పాటు పడ్డారని కొనియాడారు. సఫాయి కార్మికుల సంక్షేమం కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి పని చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 50 సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యునిగా పనిచేసి రికార్డు సృష్టించారన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ఏర్పడిన తొలి మంత్రివర్గంలో అతి చిన్న వయస్సులో కార్మిక శాఖామంత్రి గా పనిచేసిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ ది,ఆయన హయాంలో కార్మిక అనుకూల చట్టాలు తెచ్చి కార్మికులకు ఎంతగానో మేలు చేశారని,కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో కరువు వచ్చి అందరూ ఆకలి బాధలతో ఉండడం గమనించి హరిత విప్లవానికి నాంది పలికి భారతదేశానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. తృటిలో ప్రధానిగా అవకాశం కోల్పోయారని, భారతదేశ ఉప ప్రధానిగా గొప్ప గొప్ప నాయకులతో కలిసి దేశానికి సేవ చేశారన్నారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా ఉంటూ గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించడంలో బాబూ జగ్జీవన్ రామ్ తనదైన శైలిలో కృషి చేశారని కీర్తించారు. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ చూపించిన మార్గం లోని భారతదేశాన్ని శ్రీరామ రక్షలా ముందుండి నడిపిస్తుందన్నారు. ప్రజల కోసం ప్రజలే తమ నాయకుల్ని ఎన్నుకునేలా ప్రజాస్వామ్య విధానాలను, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలను ఏర్పాటు చేశారని ఇందులో జగ్జీవన్ రామ్ సైతం కీలక పాత్ర పోషించారన్నారు. అట్టడుగు వర్గాలు,పేద వర్గాలు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారని, వర్గీకరణతో అణగారిన వర్గాల్లో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. అందరూ బాగుండాలని ఆనాడు ఆ మహానుభావులు సంకల్పించారని, దాన్ని నేడు ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల మార్గదర్శకత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరి అభివృద్ధి కోసం, ప్రధానంగా అట్టడుగున ఉన్న వర్గాల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెళుతున్నాయన్నారు. ఎన్డీఏ కూటమి నేతలుగా తామంతా బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కంకణ బద్ధులమై ఉన్నామన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కూతమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 5 :** ఎం ఎస్ పి గోకవరం మండల అధ్యక్షుడు గరభారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గోకవరం మండల అధ్యక్షుడు చాపల సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రం గోకవరం పంచాయితీ పరిధిలోని సంజీవయ్య నగర్ లో బాబు జగజ్జీవన్ రామ్ కమ్యూనిటీ భవనం ఆవరణంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధుడు, సామాజిక సంస్కర్త, షెడ్యూల్ కులాల హక్కుల కోసం పోరాడిన పోరాట యోధుడు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కా ర్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా హరిత విప్లవం సామాజిక ఉద్యమం భారత రాజకీయాల్లో సుదీర్ఘంగా 40 సంవత్సరాలు పాటు సేవలందించిన నాయకుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి సీనియర్ నాయకులు గున్నురి లాజర్ మాదిగ, ఇందుగమిల్లి పోసియ్య మాదిగ, దిగుమర్తి శ్రీను మాదిగ, మోర్త సోమరాజు మాదిగ, అరసాల వెంకన్న మాదిగ, కొడమంచిలి మోహన్ మాదిగ, చీకట్ల నాని మాదిగ, బొడ్డపాటి చిన్ని మాదిగ, కందుకూరి నాగరాజు మాదిగ, కందుకూరి వెంకన్న మాదిగ, అరసాల బాపిరాజు మాదిగ, కందుకూరి నరసయ్య మాదిగ, మోర్త యేసు మాదిగ, దొండపాటి వెంకన్న మాదిగ, కందుకూరి రాజేష్ మాదిగ, బొద్దాని ఆది మాదిగ, కలదిండి శ్యామ్ మాదిగ, తోలేటి చందు మాదిగ, తోలేటి మనీష్ మాదిగ, గరభారపు అశోక్ వర్మ మాదిగ, పైడిమల్ల సంజయ్ మాదిగ, పసలపూడి వెంకటేష్ మాదిగ, చింతాటి ప్రకాష్ మాదిగ, మజీద్ పెద్దన్న మరియు మహిళలు కందుకూరి సత్యమ్మ, వెంకయ్యమ్మ , సారిక, స్రవ్య, సాహితి, ఐశ్వర్య, శ్రీలక్ష్మి, శ్యామల, అవని పాల్గొన్నారు

# కాపు రాక్స్ 10వ వార్షికోత్సవ, ఉగాది పురస్కారాలలో పాల్గొన్న కంబాల

### - వార్షికోత్సవ వేడుకల్లో భోజనాలకు కంబాల రూ 1.50 లక్షల విరాళం



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 5 :** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం, మోరంపూడి బీఆర్కే కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన కాపు రాక్స్ 10వ వార్షికోత్సవ వేడుకలు, ఉగాది పురస్కారాల కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. కంబాలకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి, సాలువకప్పి మెమెంటో అందజేసి, ఘనంగా సత్కరించారు. కంబాల శ్రీనివాసరావు పేద ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కొనియాడారు. కాపు రాక్స్ వార్షికోత్సవ సందర్భంగా పలు శాఖల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఉగాది పురస్కారాలను కంబాల శ్రీనివాసరావు , కాపు పెద్దలు అందజేశారు. కాపు రాక్స్ వార్షికోత్సవ వేడుకల్లో భోజనాలకు 1,50,000 రూపాయలు విరాళాన్ని నిర్వాహకులకు కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, పలు పార్టీల నాయకులు, కాపు పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు

### అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన

# మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

### - కార్మిక, వ్యవసాయ శాఖ మంత్రిగా దేశ ఉప ప్రధానిగా ఆయన సేవలు చిరస్మరణీయం

### - జయంతి వేడుకలలో జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 5..** పేదరికంలో పుట్టి, స్వాతంత్ర సమరంలో పాల్గొని, రాజ్యాంగ రచనా సభ్యునిగా, దేశ ఉపప్రధానిగా మన దేశానికి సేవలందించిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని, ఆయన బాటలో పయనించడం మనందరి కర్తవ్యమని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు ,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక జరిగిన వేడుకల్లో నవీన్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ ఆ జీవన పర్యంతం పాటు పడ్డారని కొనియాడారు. కార్మికుల సంక్షేమం కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి పని చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 50 సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యునిగా పనిచేసి రికార్డు సృష్టించారన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ఏర్పడిన తొలి మంత్రివర్గంలో అతి చిన్న వయస్సులో కార్మిక శాఖామంత్రి గా పనిచేసిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ ది అన్నారు. ఆయన హయాంలో కార్మిక అనుకూల చట్టాలు తెచ్చి కార్మికులకు ఎంతగానో మేలు చేశారని తెలిపారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో కరువు వచ్చి అందరూ ఆకలి బాధలతో ఉండడం గమనించి హరిత విప్లవానికి నాంది పలికి భారతదేశానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. తృటిలో ప్రధానిగా అవకాశం కోల్పోయారని, భారతదేశ ఉప ప్రధానిగా గొప్ప గొప్ప నాయకులతో కలిసి దేశానికి సేవ చేశారన్నారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా ఉంటూ గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించడంలో బాబూ జగ్జీవన్ రామ్ తనదైన శైలిలో కృషి చేశారని కీర్తించారు. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ చూపించిన మార్గం నేడు భారతదేశాన్ని శ్రీరామ రక్షలా ముందుండి నడిపిస్తుందన్నారు. ప్రజల కోసం ప్రజలే తమ నాయకుల్ని ఎన్నుకునేలా ప్రజాస్వామ్య విధానాలను, శాసన,కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలను ఏర్పాటు చేశారని ఇందులో జగ్జీవన్ రామ్ సైతం కీలక పాత్ర పోషించారన్నారు. అట్టడుగు వర్గాలు,పేద వర్గాలు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలని వారు కోరుకున్నారని, అవన్నీ నేడు సాకారమవుతున్నాయన్నారు. వర్గీకరణతో అణగారిన వర్గాల్లో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. అందరూ బాగుండాలని ఆనాడు ఆ మహానుభావులు సంకల్పించారని, దాన్ని నేడు ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల మార్గదర్శకత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరి అభివృద్ధి కోసం, ప్రధానంగా అట్టడుగున ఉన్న వర్గాల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెళ్తున్నాయన్నారు. ఎన్డీఏ కూటమి నేతలుగా తామంతా బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కంకణ బద్ధులమై ఉన్నామన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, దండోరా జెండా ఆవిష్కరించింది వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, కార్యకర్తలు, దళిత నేతలు, మహిళలు సంఖ్యలో పాల్గొన్నారు.



బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల్లో పాల్గొన్న

# జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 5..** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి గ మహానేత బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా రావులపాలెం వైసిపి క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో పాల్గొని చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్, దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప నాయకుడిగా గుర్తుండిపోతారని తెలిపారు. ముఖ్యంగా దళితుల హక్కుల పరిరక్షణకు, సమానత్వం సాధనకు ఆయన చేసిన సేవలు అపారమని, కేంద్ర మంత్రిగా దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని, వ్యవసాయ రంగంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు రైతులకు ఎంతో మేలు చేశాయని వివరించారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ఇలాంటి మహానేతల జయంతులు జరుపుకోవడం ద్వారా యువతకు చరిత్ర, విలువలు తెలియజేయడం ముఖ్యమని, వారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముని రెడ్డి,కప్పల శ్రీధర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయానికి లక్ష రూపాయల విరాళం



కాట్రేనికోన(మనసు లోమాట )ఏప్రిల్ 5. కాట్రేనికోన మండల పరిధిలో గెద్దనపల్లి పంచాయతీ శివారు చింతల మెరకలో వేంచేసి యున్న శ్రీ విజయలక్ష్మి దుర్గ అమ్మ వారికి దాతలు భారీ విరాళాన్ని అందజేశారు. హైదరాబాద్ కు చెందిన వనచర్ల వెంకట రెడ్డి(మాస్టర్) కుమార్తె అప్పారి సత్యనారాయణ,శ్రీలక్ష్మి కుమార్తె నవీన, అర్జున్ కుటుంబ సభ్యులు ఒక లక్ష రూపాయలను బహుకరించారు.ఆలయం పురోహితులు ఆకొండి శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనచర్ల బాలాజీ, కముజు లక్ష్మి రమణారావు,దొమ్మేటి బాబ్జి,సంసాని గంగాధర్,విత్తనాల పండు,మోహన్ రావు, వనచర్ల సూర్య పవన్, దుర్గాప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయ అన్నదాన పథకానికి విరాళాలు వెల్లువ



**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 5..** కోనసీమ తిరుమల గా పేరు పొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి ఆలమూరు గ్రామానికి చెందిన వెత్సా వెంకట సూర్య గణపతి గుప్త,పద్మజ, కుటుంబ సభ్యులు రూ, 1,లక్ష. ధంచలపురం చెందిన రేపకుల గోపి,మాధవి, కుటుంబ సభ్యులు రూ, 50వేలు,116, విరాళాన్ని ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లకు అందజేశారు. దాతలకు అర్చకులు ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

### జగ్గంపేట ప్రజలకు జి ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా

# వాటర్ ట్యాంక్ బహుకరణ



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 5..** జగ్గంపేట గ్రామంలోని ప్రజలకు నీటి అవసరాలు తీర్చేందుకు గిరి రెడ్డి కాశిరెడ్డి జ్ఞాపకార్థం జి ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేశారు. ఈ యొక్క వాటర్ ట్యాంక్ ద్వారా గ్రామంలోని ప్రజలకు నీరు అవసరమైన వారికి ఉపయోగించుకునే విధంగా ఈ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని గిరి రెడ్డి భాను తెలిపారు. ప్రజలకు అనేక విధములుగా జి ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ ట్యాంకును సమకూర్చడం జరిగిందన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## ప్రతి గ్రామంలో మన ఊరు..

**- మన జెండా బీజేపీ సీనియర్ నాయకులు కొల్లా శ్రీనివాస్**

**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 5..** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి యన్ మాధవ్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సూచనలతో ఆదివారం మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ కార్యకర్తల ఇంటిపై బీజేపీ జెండా ఎగురవేయడం జరిగిందని బీజేపీ కాకినాడ జిల్లా పూర్వ కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ తెలిపారు. ఏప్రిల్ 6 బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాలు ఆవిష్కరణ , సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా జెండా స్తూపాన్ని జియో ట్యాగ్ చేసి, క్యూ ఆర్ కోడ్ అమర్చుతున్నామని ,కోడ్ ద్వారా ఆ గ్రామానికి వచ్చిన కేంద్ర ప్రభుత్వ నిధుల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. 1980 ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పేయి,అద్వానీ స్థాపించిన పార్టీ నేటికి 46 సంవత్సరాలు అవుతుందని, ఏకాత్మ మానవతా వాదం, అంత్యోదయ సిద్ధాంతంతో కేంద్రంలో ప్రధాని మోదీ సర్కారు పని చేస్తుందని అన్నారు. ప్రతి కార్యకర్త ఇంటిపై పార్టీ జెండాను ఎగురవేసి గౌరవాన్ని, నిబద్దత ను చాటాలని కోరారు.పార్టీ సిద్ధాంతాలను,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఏప్రిల్ 6 న జరిగే బీజేపీ ఆవిర్భావ దినోత్సవం లో కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.

## కరప మండలంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

**బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు**



**కాకినాడ ( మనసులో మాట ) ఏప్రిల్ 5..** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలంలో కరప, జెడ్.బావారం తదితర గ్రామాలలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ నాయకులు చాట్రా ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ మాజీ జడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు,టిడిపి కాకినాడ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి దేవు వెంకన్న ముఖ్యఅతిథులుగా హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సి సెల్ నాయకులు చాట్రా ఇమ్మానుయేల్ మాట్లాడుతూ బలహీన సామాజికవర్గంలో పుట్టి అనేక అవాంతరాలను అధిగమించి ఒకే పార్లమెంట్ నియోజకవర్గం నుండి 50 సంవత్సరాల పాటు ప్రాతినిధ్యం వహించిన ఏకైక నాయకులు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ చిన్ననాటి నుండి స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ స్వాతంత్ర్యానంతరం తొలి దళిత కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేసి అనేక సంస్కరణలకు కార్యరూపం తీసుకువచ్చిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అటువంటి నాయకుడిని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఎందరో మహానుభావుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని భావిభారత నిర్మాణానికి ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ మాజీ జడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5న జన్మించిన జగజీవన్ రామ్ భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య పాత్ర పోషించారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఆయనను "బాబూజీ"గా ప్రజలు గౌరవంగా పిలిచేవారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, దేశంలో సామాజిక మార్పుకు పునాది వేసిన మహనీయుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయి చిన్న, సవరపు పాపారావు, చాటర్ జానురత్నం, చింతల కిషోర్, ఉందూర్తి ప్రకాశరావు, ఆకుమర్తి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత రాజధాని చట్టం చెయ్యడం పట్ల హర్షం

**- టీడీపీ శ్రేణులు సంబరాలు...**



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) ఏప్రిల్ 5..** అమరావతి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధాని గా పార్లమెంట్ లో చట్టం చేయడం పట్ల మండలం లోని పలు గ్రామాల్లో పలువురు టీడీపీ నేతలు సంబారాలు చేసుకుంటున్నారు.అందులో భాగంగా కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం దివంగత మాజీ సీఎం ఎన్ టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 2014 వ సంవత్సరంలో సీఎం చంద్రబాబు నాయుడు రాజధానిలేని నవ్యాంధ్ర ప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా రైతులు నుండి ల్యాండ్ పూలింగ్ ద్వారా 33వేల ఎకరాలు సేకరించి అమరావతి లో నిర్మాణాలు చేపట్టారని మాజీ ఎంపిటిసి అంగర రామనరసింహ రావు మీడియా సమావేశంలో పేర్కొన్నారు.అనంతరం 2019 వ సంవత్సరంలో అధికారం చేపట్టిన జగన్ మోహన్ రెడ్డి అమరావతి రాజధానిని అటకెక్కించి మూడు రాజధానులు పేరిట ఆంధ్రులను అయోమయానికి గురిచేశారని అంగర రామ నరసింహ రావు విమర్శించారు. 2024 లో మరల అధికారం చేపట్టిన సి ఎమ్ చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారం తో అమరావతి లో రాజధాని నిర్మాణాలు వేగం పుంజుకున్నాయి. కేంద్రం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సర్కారు సహకారం తో అమరావతి నే శాశ్వత రాజధానిగా పార్లమెంటు ఉభయ సభల్లో చట్టం చేసి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చెయ్యడం వలన భవిష్యత్ లో ఇబ్బందులు తొలగాయని హర్షం వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్ అమరావతి ని కాదని మావిగన్ కారిడార్ పేరిట కొత్త ప్రతిపాదన తెరమీదకు తెచ్చిన ప్రజామోదం లేదని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి డి. భాస్కరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ త్రిపురశెట్టి నాని, ఎమ్ .గంగరాజు,ఆచంట చిన్న, తదితరులు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# సత్తెమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 5..** జగ్గంపేట మండలం వెంగయమ్మపురం గ్రామంలో సత్తెమ్మ ఆలయం వద్ద మూడో వార్షికోత్సవం పురస్కరించుకొని కోన బాబ్జి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి వెంగయమ్మపురం, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం కోన బాబ్జి ఆర్థిక సహాయంతో వారి స్థలంలో సత్తమ్మ విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగిందని అప్పటినుంచి ఇప్పటివరకు కూడా అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుందని అదే విధంగా ఈ సంవత్సరం కూడా ఈ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందనిసుమారుగా 2000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అలాగే ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న కోనా బాబ్జి కుటుంబానికి సత్తమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా కోన బాబ్జి మాట్లాడుతూ గ్రామ పెద్దలు మరియు భక్తుల సహకారంతో ఈ సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవాలు నేను చేయడం జరుగుతుందని నేను గత మూడు సంవత్సరాల క్రితం ఇక్కడ గుడి నిర్మాణం చేసినప్పటినుండి నాకు సహకరిస్తూ గుడిని ఇంత అద్భుతంగా అభివృద్ధి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనంచేసుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# కోటనందూరులో ఘనముగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**కోటనందూరు (మనసులో మాట )ఏప్రిల్ 5..** కాకినాడ జిల్లా కోటనందూరులో బాబూ జగజీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఆదియాంధ్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా బాబూ జగజీవన్ రామ్ విగ్రహానికి ఆదిఆంధ్ర యువజన సంఘం వ్యవస్థాపకులు నందిక కళ్యాణం, నందిక పెద సత్యనారాయణ, నందిక జాన్ విక్టర్ మరియు యువకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశానికి దిశా నిర్దేశం చేసిన వారిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందిస్తే, అమలు చేయడానికి బాబూ జగజీవన్ రామ్ ముఖ్యపాత్ర పోషించారని, దేశానికి ఉప ప్రధానిగా ఎన్నో మంత్రి పదవులు చేసి 50 సంవత్సరాలు పార్లమెంటేరియన్ గా సేవలు కొనసాగించి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధుడిగా, హరిత విప్లవ నిర్మాతగా, ప్రముఖ రాజనీతిజ్ఞుడిగా కొనియాడబడుతున్నారని, షెడ్యూల్ కులాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ఈయనను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు కొనసాగాలని తెలియజేశారు. నందిక సురేష్ కుమార్ మాస్టారు, నందిక పాప ప్రభుదాసు, నందిక నానాజీ, నందిక నానిబాబు, నందిక చిన్నయ్య, నందిక చిన్న సత్యనారాయణ,నందిక ప్రేమ సుధాకర్, గంటేడ ఏసురత్నం, నందిక వెంకన్నబాబు, నందిక చిన్నారావు, నందిక రవిబాబు, నందిక తరుణ్ పాల్గొన్నారు.

# జగజ్జివన్ రావు యూత్ ఆధ్వర్యంలో 118 వ జయంతి



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 5..** ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధి పెద్ద వీధిలో డాక్టర్ బాబు జగజీవన్ రావ్ 118 వ జయంతి జగజీవన్ రావ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా యూత్ సభ్యుల ఆధ్వర్యంలో పెద్దవీధి నుండి కోరిపేట వరకు బైక్ ర్యాలీగా వెలుతూ జై జగ్జీవన్ రామ్ జై మాదిగ అంటూ నినాదాలు చేసుకుంటూ కొనసాగారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాకాడ నాగేశ్వరరావు రాచర్ల రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రావ్ మన దేశ మొట్టమొదటి ఉప ప్రధానిగా దళితుల సంక్షేమం పట్ల ఆయన దళితులందరూ మనలను పొందారని 118 వ జయంతి సందర్భంగా అన్నారు. దళితుల సంక్షేమం కోసం పార్లమెంట్లో అనేక సంస్కరణలు చేశారని ఈ సందర్భంగా అన్నారు. కాకాడ చక్రవర్తి, రొట్ట వీర్రాజు, గోడత రాజు, కాకాడ రాజ్ కుమార్, కాకర నానాజీ, వేమగిరి నాగరాజు, కాకాడ నాగేంద్ర, తాతపూడి నూకరాజు, తాతపూడి చిన్నప్ప అన్న, డోకు బుర్ర జార్జి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కోన లోవలో నాలుగు తాటాకు ఇల్లులు దగ్ధం

**- సర్వం కోల్పోయిన బాధితులు - కొంప ముంచిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్..**

**- బాధితులకు అండగా ఉంటామన్న ఎమ్మెల్యే శిరీషాదేవి - నిత్యావసర సరుకులు, బియ్యం అందించిన ఎమ్మెల్యే**



**రంపచోడవరం మనసులో మాట ఏప్రియల్ 05;** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ పేదల పాలిట శాపంగా మారింది. అందరూ ఈస్టర్ పండుగ వాతావరణంలో ఉంటే ఆ కుటుంబాలను విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నిరాశ్రయులను చేసింది. వివరాల్లోకి వెళితే అడ్డతీగల మండలం కోనలోవ గ్రామంలో నిరుపేదల తాటాకు ఇళ్లపై విద్యుత్ షార్ట్ సర్క్యూట్ రూపంలో ఆ కుటుంబాలకు చీకటి మిగిల్చింది.

కోనలోవ గ్రామానికి చెందిన చెవ్వేటి. రత్నమ్మ, దూలపల్లి. మార్తమ్మ, ఎల్లబెల్లి. వెంకటేశులు, కొమ్ముకూరి. సూర్యకాంతం లకు చెందిన తాటాకు గృహాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఆదివారం ఉదయం ప్రమాదానికి గురయ్యాయి. దీనితో ఆయా కుటుంబాలు కట్టుబట్టలతో వీధిన పడ్డారు. విషయం తెలుసుకున్న రంప చోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల. శిరీషాదేవి హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితులతో మాట్లాడిన ఆమె వారి బాధను చూసి కన్నీటి పర్యంతమయ్యారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి, జరిగిన నష్టంపై క్షుణ్ణంగా ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ బాధితులకు తన స్వంత ఖర్చులతో నిత్యావసర సరుకులు, బియ్యం అందజేశారు. ప్రభుత్వం ద్వారా కూడా నష్ట పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ రూపంలో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సదరు విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక , రెవెన్యూ సిబ్బందికి సమచారం అందించగా, వారు వచ్చి మంటలు అదుపులోకి తీసుకు రావటానికి ప్రయత్నం చేశారు. అప్పటికే పూర్తిగా గృహాలు కాలిపోవటంతో బాధితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రమాదంలో గృహాలు పూర్తిగా కాలిపోయాయి ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లక పోవటంతో అధికారులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు . బాధితులను ఆదుకుంటామని ఎమ్మెల్యే శిరీష దేవి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బూర్లె .హరిబాబు, అడ్డతీగల మండలం పార్టీ నాయకులు ఎడ్ల. శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షులు సాకేటి. రాజు, రాజవొమ్మంగి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం శెట్టి. గంగాధర్, తెదేపా సీనియర్ నాయకులు గణజాల. తాతారావు, అడ్డతీగల జనసేన నాయకులు పొడుగు. సాయి , బండారు కృపమ్మ, బేలెం. రాఘవ, పాలేటి. అబ్రహం, కొసనం. సురేష్, తెదేపా యువజన విభాగం ప్రతినిధి కంభం. ప్రమోద్, కంటపురెడ్డి .వీరబాబు, వేమగిరి అర్జున్, అడ్డతీగల ఎస్ ఐ వినోద్, వీఆర్వో పుడిగి .జాన్, పద్మ, రాజేశ్వరి అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఇర్రిపాకలో జై అమరావతి సంబరాలు నిర్వహించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 5..** ఆంధ్రప్రదేశ్ ప్రజా రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందడాన్ని పురస్కరించుకుని ఆదివారం జగ్గంపేట నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జై అమరావతి అంటూ ముగ్గులు వేసి తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు సంబరాలు చేసుకున్నారు. జగ్గంపేట మండలం ఇ ర్రిపాకలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా పాల్గొని గాంధీ విగ్రహం కూడలి వద్ద నాయకులతో కలిసి పూలతో ముగ్గులు వేసి, 'మన రాజధాని మన అమరావతి' అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆంధ్రుల కలల రాజధాని, ప్రజా రాజధాని అమరావతికి చట్టభద్రత వచ్చిందని జగన్ రెడ్డి ఎన్ని కుతంత్రాలు చేసినా ఆంధ్రుల రాజధాని అమరావతిని ఏమీ చేయలేరని ఆంధ్ర రాష్ట్రం కోసం 33 వేల ఎకరాల భూమిని ఇచ్చిన రైతులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, కుటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వల్లూరులో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, ఇందిరా గాంధీ విగ్రహాల ఆవిష్కరణ...



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) ఏప్రిల్ 5..** కపీలేశ్వరపురం మండలం, వల్లూరు గ్రామంలో సామాజిక న్యాయం, సేవా భావం సమానత్వానికి ప్రతీకలైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, ఇందిరా గాంధీ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికి సమాన హక్కుల సాధనకు ఈ మహనీయుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా దేశానికి చేసిన అపార సేవలను, బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం కోసం చేసిన నిరంతర పోరాటాన్ని, ఇందిరా గాంధీ మానవ సేవలో చూపిన అపార త్యాగాన్ని ఆయన స్మరించుకున్నారు. వారి ఆలోచనలు, ఆదర్శాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

# ఘనంగా ఈస్టర్ ఆదివారం



**అనపర్తి (మనసులో మాట) ఏప్రియల్ 5:** అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం అనపర్తి పరిసర ప్రాంతాల్లో ఆదివారం తెల్లవారుజామున, సమాధు ల దగ్గర పూలదండలతో అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో ఘనంగా పునరుద్ధానం ఈస్టర్ ఆదివారం పండగను జరుపుకున్నారు . దైవజనులు మాట్లాడుతూ, ఆయన తిరిగి వచ్చేదనని చెప్పినట్టుగానే సిలువవేసిన మూడవ దినమున మనకోసం సమాధి నుండి తిరిగి లేచియున్నారు. ఇదే పునరుద్ధానం ఈస్టర్ ఆదివారం పండుగ పునరుద్ధానం అంటే, మరణం లేదా పతనం తర్వాత మళ్లీ జీవితం పొందడం "పునరుద్ధానం" ఈస్టర్ పండుగ అనగా సర్వ పాప పరిహారం దేవుడు తన బిడ్డల పాపాలకు బదులుగాతానే, సిలువ శిక్షను శుక్రవారం గుడ్ ఫ్రైడే రోజున పొందిన దేవుడు, సమాధిలో ఉంచబడి, మూడవరోజున తిరిగి మరణపు ముల్లును విరిచి తిరిగి లేస్తానని చెప్పిన విధంగా ఈ రోజు ఆదివారం రోజున సమాధి నుండి తిరిగి లేచెను. ఇదే పునరుద్దానం కొయ్యపై మరణించి, అనే పదానికి తెలుగు మరియు ఆధ్యాత్మికంగా చాలా గొప్ప అర్థం. పునరుద్ధానం అంటేట మరణించినవాడు మళ్లీ జీవించుట లేదా నశించినది తిరిగి పునరుద్ధరించబడుట, క్రైస్తవ విశ్వాసంలో పునరుద్ధానం క్రైస్తవ్యంలో పునరుద్ధానం అంటే ముఖ్యంగా ఆయన శిలువపై మరణించిన తరువాత మూడవ దినమున లేచి బ్రతికినది, ఈ సంఘటనను ఈస్టర్ పండుగ గా జరుపుకుంటారు అని దేవుని యొక్క వాక్యం ద్వారా అందరికీ సందేశాన్ని అందించారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఇబ్రహీం ఖాన్



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 5..** ఏలేశ్వరం మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షునిగా ఎండి ఇబ్రహీం ఖాన్ రెండోసారి తిరిగి ఎన్నిక అయ్యారు.ఆదివారం ఉపాధ్యాయునిగా అనేక సేవలందించి పదవి విరమణ పొందిన తర్వాత ఖాన్ మాస్టారును విశ్రాంత ఉద్యోగులు రెండోసారి ఎన్నుకోవడానికి కారణం కాన్ మాస్టారు గతంలో యుటిఎఫ్ అధ్యక్షునిగాను, జిల్లా కౌన్సిల్ సభ్యునిగాను అనేక సేవలు అందించిన అనుభవమే కారణం అని పలువురు పేర్కొంటున్నారు. సంఘం నూతన కార్యదర్శిగా పి గంగాధర్, కోశాధికారిగా మజ్జి తాతారావు, మహిళ కార్యదర్శిగా చిల్లా రేవతి, గౌరవ అధ్యక్షునిగా బీరక విశ్వనాథం, ఉపాధ్యక్షునిగా వాస పుల్లయ్య, సంయుక్త కార్యదర్శిగా జి జాన్ విల్సన్ బాబు ఎన్నికయ్యారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# ఎదురెదురుగా వచ్చి రెండు ద్విచక్ర వాహనాలు ఢీ వ్యక్తి మృతి

**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 5..** ఆత్రేయపురం మండలం మెర్లపాలెం రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా వచ్చి ఢీ కొనడంతో మెర్లపాలానికి చెందిన ఎల్లిపే శ్రవణ్ కుమార్ అమలాపురం బొబ్బర్లంక కాల్వలో పడిపోవడంతో మృతి చెందినట్లు ఆత్రేయపురం ఎస్ఐ రాము తెలిపారు. మరొక వాహనం పై ప్రయాణించిన ఇద్దరు కు తీవ్ర గాయాలు కావడంతో 108 లో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# తిమ్మాపురం లో కులం సర్టిఫికెట్ రద్దు చేసి ఒక కుటుంబాన్ని నిర్దాక్షిణ్యంగా రోడ్డుని పడేసిన అధికారులు

- పీసా గ్రామ సంఘం చేసిన తీర్మానాన్ని కూడా తోసి పుచ్చిన అధికారులు
- కులం సర్టిఫికెట్ రద్దు చేయడం వెనుక ఏదో మతలబు ఉందన్న కుల సంఘాలు



**రంపచోడవరం (మనసులో మాట)..** ఏప్రిల్ 5 పోలవరం జిల్లా అడ్డతీగల మండలం తిమ్మాపురం గ్రామంలోని ముత్యాల హోసిని కొండ రెడ్డి కులమునకు చెందిన కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇటీవల అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ రద్దు చేయడాన్ని కొండ రెడ్లు కులానికి చెందిన జిల్లా నాయకులు మండల నాయకులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే తిమ్మాపురం గ్రామానికి చెందిన ముత్యాల రామిరెడ్డి పూర్వకాలం నుండి కొండ రెడ్డి కులస్తులుగా చలామణి అవుతూనే ఉన్నారని ఇదే ఇంటిపేరు గల కులస్తులు అడ్డతీగల మండలంలో కూడా అనేక మంది కుటుంబాలు కొండ రెడ్లుగానే ప్రస్తుతం చాలామంది ఉన్నారు అని వనవాసి సంఘం అధ్యక్షులు బొగ్గుల కాటంరెడ్డి తెలియజేశారు. అయితే ఇటీవల ఈ కుటుంబానికి ఎల్ టి ఆర్ పి లో సుమారు 13 ఎకరాలు భూమి ముత్యాల రామ్ రెడ్డి పరం అవడంతో ఈ 13 ఎకరాల భూమిపై రిటైర్ అయిన గిరిజనేత్రుడికి చెందిన ఒక అధికారి కళ్ళు పడడంతో ఆ భూమిని ఏ విధంగానైనా తిరిగి వాళ్ల దగ్గర నుండి లాక్కోవాలని ఆ గిరిజనేతరుడు ఒక గిరిజనుని ద్వారా ఆ భూమిపై ఎల్ టి ఆర్ పి కేసు పెట్టించి ఆ భూమిని లాక్కునే ప్రయత్నంలో భాగంగా ముందుగా దేవి పట్నం నకు చెందిన ఒక ముంపు బాధితుడికి ముత్యాలు ఇంటిపేరు గల ఆ వ్యక్తి అక్కడ గిరిజనేత్రుడుగా ఉన్న ధ్రువీకరణ పత్రం ద్వారా తిమ్మాపురం నకు చెందిన ముత్యాల రామి రెడ్డి కూడా గిరిజనేత్రుడే అని అతని కుల సర్టిఫికేట్ వెంటనే రద్దు చేయాలని ఈ భూమిపై కళు బడిన గిరిజనేత్రుడు అధికారులను తన జేబులో వేసుకుని సంవత్సరం కూడా కాకుండానే ముత్యాల రామిరెడ్డి సర్టిఫికెట్లను రద్దు చేయడం వెనుక అధికారులు కూడా అతనితో మిలాకితమై పీసా గ్రామ సంఘం తీర్మానాలను కూడా ప్రక్కన పెట్టి ఈ కుటుంబం చెందిన కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేయడం చాలా అన్యాయమని కొండరెడ్ల గిరిజన సంఘం నాయకులు అధికారుల తీరుపై మండిపడ్డారు వీళ్ళకి జరిగిన అన్యాయం పై కోర్టు ద్వారా అధికారుల మీద కేసులు నమోదు చేయించి వీళ్ళకి తిరిగి కొండారెడ్డి సర్టిఫికేట్ ఇచ్చేవరకు పోరాడుతామని గిరిజన సంఘం నాయకులు వెదుళ్ళ లచ్చిరెడ్డి బొగ్గుల కాటంరెడ్డి సమర్థ కృష్ణ పల్లాల మంగిరెడ్డి అధికారులను హెచ్చరించారు. ఏళ్ల తరబడి డి ఎల్ ఎస్ లో అనేక కుల సర్టిఫికెట్లు పెండింగ్ ఉన్నప్పటికీ ఈ ఒక్క కుల సర్టిఫికెట్ రద్దు చేయడం వెనుక అధికారుల అత్యుత్సాహం తేట తెల్లం అవుతుందని గిరిజన సంఘం నాయకులు ఆరోపించారు. ఈ గిరిజనేత్రుడు ఈ కుటుంబానికి పెట్టిన మానసిక వేదనకు గురై ముత్యాల రామిరెడ్డి అకాల మరణం చెందాడని రామిరెడ్డి కుటుంబీకులు ఆరోపిస్తున్నారు . మృతి చెందిన ముత్యాల రామిరెడ్డి కి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు అనాథలు అయ్యారని గ్రామస్తులు కుల సంఘాలు విలవిస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి తిరిగి పీసా గ్రామ సంఘాశీ ఇచ్చిన తీర్మానాన్ని అమలుపరిచి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కుల పెద్దలు అధికారులకు విన్నవిస్తున్నారు.

# బడుగు,బలహీన వర్గాలు, కార్మికులు ఆశాజ్యోతి స్వర్గీయ డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

## డా.బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలలో జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ



**ఏలూరు, ఏప్రియల్ 05:(మనసులో మాట)..** స్థానిక ఓవర్ బ్రిడ్జి వద్ద ఆదివారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ సామాజిక సేవ చేస్తూనే కుల నిర్మూలన కొరకు అనేక ఉద్యమాలు నడిపిన సామాజిక విప్లవ యోధుడుగా బాబు జగ్జీవన్ రామ్ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయారని అన్నారు. రాజకీయరంగంలోనూ ప్రవేశించిన ఆయన వివిధ పదవుల్లో సమర్థంగా పనిచేసి, ప్రధానంగా కుల నిర్మూలన కోసం ఉద్యమాలు నడిపారన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థను ప్రవేశపెట్టి ఆహార సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారన్నారు. కార్మికులు కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి వారి అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారన్నారు. వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరి, దేశానికి, రాష్టానికి మంచి సేవలు అందించాలని సూచించారు. కేంద్రమంత్రిగా పని చేసిన సమయంలో అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు, కార్మికులు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప నాయకుడని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని భావితరాలకు మార్గదర్శకులుగా ఉండాలని, మన పిల్లలను బాగా చదివించుకుని ఉన్నత స్థితికి తీసుకువెళ్ళవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భారతదేశ చరిత్రలో సుమారు 30 సంవత్సరాలు కేంద్రమంత్రులు గాను, ఉపప్రధాని మంత్రిగా పనిచేయడం ఎంతో గర్వకారణం అన్నారు. వివిధ శాఖలను అలంకరించిన ఆయా శాఖలలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టి, తనదైన ముద్రను వేశారని అన్నారు. బడుగు,బలహీన వర్గాలు కోసం అలుపు ఎరగని పోరాడిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. స్త్రీలు కూడా విద్యావిషయంలో అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడంలో ప్రత్యేక దృష్టి పెట్టారని, స్త్రీలు చదువుకుంటే కుటుంబంతో పాటు గ్రామం అంతా చదువుకున్నట్టేనని భావించిన మహనీయుడని అన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే పేదరిక నిర్మూలనకు మార్గం

## - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి మనసులో మాట ఏప్రిల్ 5 :** అనపర్తి మండలం దుప్పలపూడి గ్రామంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ భారతదేశపు ముద్దుబిడ్డ అయిన శ్రీ బాబు జగ్జీవన్ రామ్ దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన తన రాజకీయ జీవితంలో ప్రధాని, రాష్ట్రపతి పదవులు మినహా కేంద్ర ప్రభుత్వంలో దాదాపు, అన్ని కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తుచేశారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న సమయంలో సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. నేటి సమాజంలో ఇంకా ఎంతో మంది పేదరికంలో మగ్గుతున్నారని, అటువంటి వారందరూ ఆర్థికంగా అభివృద్ధి చెంది తమ కాళ్ళ మీద తాము నిలబడినప్పుడే నిజమైన సామాజిక పురోగతి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి అభిప్రాయపడ్డారు. బాబు జగ్జీవన్ రామ్ తో పాటు మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులు కన్న కలలు, వారి ఆశయాలు అప్పుడే నెరవేరుతా యని సూర్యనారాయణ రెడ్డి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), వైయస్ఆర్‌సీపీ తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, సత్తి సూరారెడ్డి, వాడ్రేవు శ్రీ చంద్రశేఖర్, చిలకమర్తి శ్రీను, ఓగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పడాల గోపి, కోట ఏసు, ఉండ్రాజవరపు వెంకట్రావు, ఉండ్రాజవరపు రాజు, జంపా రాజు, పంచికట్ల నూకరాజు, చంద్రమళ్ళ యాకాబు, పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన అజెండా

## - రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ రాజ్



**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 5..** జర్నలిస్టుల సంక్షేమమే ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన అజెండా అని రాష్ట్ర ఉపాధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీ బిజేఎ జిల్లా కార్యవర్గ సమావేశం రావులపాలెం పారా సంస్థ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశం లో ముఖ్యఅతిథి మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులను అందరిని సంఘటితపరిచి వారి సంక్షేమానికి సంఘం కృషి చేస్తున్నట్లు చెప్పారు. జర్నలిస్టులకు ఏ సమస్య ఉత్పన్నమైన జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు వృత్తి పరంగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు జర్నలిస్టులు అందరూ ఐక్యమత్యంగా ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గాల వారీగా నూతన కమిటీల నియామకాన్ని చేపట్టాలని జిల్లా కార్యవర్గానికి సూచించారు. ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులను ఆదుకునేందుకు స్థిర నిధిని ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. బి జె ఏ జిల్లా అధ్యక్షులు కడలి రాజు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ వర్తించేలా కృషి చేస్తామని చెప్పారు. సమావేశంలో పలువురు జర్నలిస్టుల సంక్షేమం కోసం జిల్లా కమిటీకి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సమయమంతుల హరి, ఉమ్మడి జిల్లాల మాజీ ప్రధాన కార్యదర్శి బంగారాజు, ఉమ్మడి జిల్లాల మాజీ కోశాధికారి సిహెచ్ వివి సత్యనారాయణ ( బాబి ) ప్రధాన కార్యదర్శి వాకాడ బాబులు, ట్రెజరర్ కడలి సూరిబాబు, ఆకుల సురేష్. ఉపాధ్యక్షులు పి.వెంకటేశ్వర రావు, , ప్రధాన కార్యదర్శి పరమట భీమా మహేష్, పల్నాటి ప్రసాద్ కుమార్(చంటి) , తదితరులు పాల్గొన్నారు.

# మేడవాయి లో ఘనంగా ఈస్టర్ వేడుకలు



**ఎటపాక( మనసులో మాట) ఏప్రిల్ 5 :** క్రైస్తవుల శాంతి బోధనలు సమాజానికి అవసరమని, ఆ మార్గంలో నడుస్తూ అందరికీ ఆదర్శంగా ఉండాలని మేడువాయి యేసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ నవీన్ లాజరస్ అన్నారు. ఎటపాక మండల వ్యాప్తంగా ఈస్టర్ పండుగ వేడుకలు పాస్టర్ నవీన్ లాజరస్, హెప్సీబ లాజరస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా మేడు వాయిలో ముఖ్య అతిథిగా హాజరైన యోబు ఈస్టర్ సందేశం అందించారు. ఈ సందర్భంగా పాస్టర్ నవీన్ లాజరస్, యోబు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని యువత పెడ త్రోవ నడుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహనతో నడుచుకోవాలన్నారు. అందరికీ స్ఫూర్తి నింపే విధంగా ఉండాలన్నారు. ఈర్ష్య, అసూయ, ద్వేషం, పగ , ప్రతీకరాలకు చోటు ఇవ్వకూడదన్నారు. మంచి దారిలో నడుస్తూ అందరిని నడిపించాలన్నారు. అనంతరం చిన్నారులు ఈస్టర్ పాటలకు నృత్యాలు చేశారు. పాస్టర్లు తిమోతి, పీటర్, వోబధ్యా, గిద్యోను, మేరి, రాజు, జకరయ్య, డాక్టర్ ప్రమీలరాణి తదితరులు పాల్గొన్నారు.

# గృహహింస చట్టం ద్వారా మహిళలకు రక్షణ



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 5..** మహిళల రక్షణకు అత్యంత శక్తివంతమైన ఆయుధంగా గృహంస చట్టం అమలులో ఉందని ప్రముఖ న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. ఆదివారం రమణయ్యపేట లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భర్త అత్తమామలు పెట్టే వేధింపులకు పలువురు మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. దాని నివారణకు గాను గృహ హింస నిరోధక చట్టం అమలు లోకి వచ్చిందన్నారు. అదనపు కట్నం కోసం ఒత్తిడి చేయడం, వేధించడం, అవమానకరణ ధోరణితో మాట్లాడటం, ఆత్మాభిమానాన్ని కించపరచడం, స్త్రీ మనోభావాలను దెబ్బతీయడం వంటి చర్యలకు పాల్పడితే నిందితులకు మూడు సంవత్సరాలు వరకూ జైలు శిక్ష జరిమానా విధిస్తారని రామం తెలిపారు .

ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, రాజా, పి ధర్మచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.



# క్రీస్తు సందేశం అందరికి ఆదర్శం

## కేశవరం లో ఈస్టర్ వేడుకలు....

**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 5..** ఏసు క్రీస్తు తన సందేశం లో శాంతి సామరస్యం సౌభ్రాతృత్వం తో జీవనం సాగించాలని చెప్పారని కేశవరం పాస్టర్ దేవిడ్ పాల్ పేర్కొన్నారు. మండపేట మండలం కేసవరం లో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీస్తు పునరుత్థాన (ఈస్టర్) వేడుకలను క్రైస్తవులు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముందురోజు సాయంత్రం సమాదుల తోటను శుభ్రపరచుకుని, పూర్వీకుల సమాదులను అలంకరించారు. ఆదివారం వేకువజామునే సమాదుల వద్ద కు వెళ్లి పూర్వీకుల సమాదుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి, ప్రార్థనలు చేశారు. కుటుంబ సమేతంగా పూర్వీకులకు నివాళులర్పించారు. అనంతరం చర్చిలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి తుపాకుల ప్రసన్న కుమార్ మాట్లాడుతూ క్రీస్తు మార్గం లో ప్రతి ఒక్కరూ శాంతి యుత జీవనం సాగించాలని పేర్కొన్నారు.

# జిజిహెచ్లో పెద్దాపురం డయేరియా బాధితులకు చికిత్స.

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 5..** పెద్దాపురం పట్టణానికి చెందిన 16 మంది అల్పాహారం సేవించిన వ్యక్తులకు డయేరియా లక్షణాలు కనపడడంతో సుమారు 16మంది వ్యక్తులు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. వాంతులు, విరేచనాలతో ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో వీరిని శనివారం రాత్రి 11:30 గంటల సమయంలో కాకినాడ జిజిహెచ్ కు తరలించి చిన్నపిల్లల వార్డులో 6గురు పిల్లలు, మెడికల్ వార్డులో 8మంది స్త్రీలు, ఇద్దరు పురుషులు చికిత్స అందిస్తున్నారు. పెద్దాపురం పట్టణం నందు 16 మంది డయేరియా బాధితులు కాకినాడ జిజిహెచ్ నందు అడ్మిట్ అయినారు. ఈనెల 3 వ తేది గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం నాడు చర్చిలో ప్రార్థనలు చేసుకుని ఇడ్లీ మరియు చట్నీ వండుకొని తినడం జరిగినది.వారిలో కొందరు రాత్రికి వాంతులు విరోచనములతో బాధపడి శనివారం రాత్రి కాకినాడ జిజిహెచ్ కు వచ్చి అడ్మిట్ అవడం జరిగినది. వీరందరికీ సత్వర మెరుగైన చికిత్స అందిస్తున్నామని,ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. కాకినాడ ఆసుపత్రి లో పెద్దపురం పట్టణానికి చెందిన భాదితుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మేకల వెంకట్రావు (36) మేకల కీర్తన (7) మేకల సోనాలిక (11) గొర్రెల సత్య వేణి (33) జి. సుగుణ (13) జి. మోజెస్ (10)దుళ్ళ వెంకటలక్ష్మి. (46) చీపురుపల్లి దుర్గ, (36) చింతల రమణమ్మ, మలిరెడ్డి శాంతకుమారి (40) అల్లుమల్ల నూకరత్నం (33) జ్యోతుల అమ్మాజీ (41) లోవ నాగమణి (8) లోవ దివ్యశ్రీ(9) బొడ్డు పూజిత సత్య సాయి వీర( 10) బొడ్డు బ్లెస్సి (10)చికిత్స పొందుతున్నారు.

# టిడిపి కార్యాలయంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రావ్ జయంతి



**ముమ్మిడివరం (మనసులో మాట) ఏప్రిల్ 5..** ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి లో గల తెలుగు దేశం పార్టీ ఆఫీసు లో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జివన్ రావు 118 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆదివారం ముమ్మిడివరం టౌన్ ప్రెసిడెంట్ కట్టా సత్తిబాబు ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అధితులు గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు,నగర పంచాయతీ మాజీ కౌన్సిలర్ ములపర్తి బాలకృష్ణ,యేళ్ళఉదయ టౌన్ ఎస్ సి. సెల్ ప్రెసిడెంట్ గొల్లపల్లి గోపి, చింతపల్లి రాజు, కెసిఆర్,నీతి పూడి వంశీ,చౌదరి, జంగా శ్రీను దేవస్థానం డైరెక్టర్ అయినవిల్లి సత్యనారాయణ, అన్నా బత్తుల చంద్రమౌళి, పితాని నరసింహుర్తి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కాకినాడ లో ఘనంగా క్రీస్తు పునరుత్థాన దినం



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 5..** సత్యాన్ని అంతం చేయాలని ప్రయత్నించిన ప్రతిసారి అది ఎదిరించడానికి ఏదో ఒక రూపంలో తిరిగి జన్మిస్తూనే ఉంటుంది. అదే ఈస్టర్ మనకు నేర్పే పాఠం. యేసు క్రీస్తు పునర్జీవనానికి గుర్తుగా మరణంపై సాధించిన విజయానికి సూచికగా జరుపుకునే పండుగ ఈస్టర్. ఈసందర్భంగా క్రైస్తవులు ఈస్టర్ పర్వదినశీ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాపుల కోసం శిలువనెక్కిన ఏసు ప్రభువు పునరుత్థానం చెందిన పవిత్రమైన ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి తమ పూర్వీకుల సమాధులను పువ్వులు,కొవ్వొత్తుల దీపాలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు పునరాగమనంపై ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇంటిలో తయారు చేసిన వంట పదార్థాలు నివేదన చేశారు. ఈస్టర్ పండుగ ప్రేమ, విశ్వాసం, నమ్మకం లాంటి పవిత్ర భావనలను పాదుగొలిపే పవిత్ర దినం. పాప ప్రక్షాళన కోసం క్రీస్తు చేసిన త్యాగం మనకు ఆదర్శం కావాలని క్రైస్తవ మతపెద్దలు సూచించారు. ఆయన చూపిన శాంతి మార్గంలో నడుస్తూ మీరు మీ కుటుంబ సభ్యులు కలకాలం ఆనందంగా ఉండాలని ఆకాంక్షిశీ చారు. ఈసందర్భంగా ప్రార్థనా మందిరాలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. బీదలకు తమవంతు సాయమందించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# 2029 ఆంధ్రప్రదేశ్ పొలిటికల్ హీట్

## కూటమి వర్సెస్ వైసీపీ

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 5..** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉన్నాయి. 2024 విజయం కూటమికి ఉత్సాహాన్నిచ్చినా, 2029 నాటికి అధికారాన్ని నిలబెట్టు కోవాలంటే కేవలం జగన్ వ్యతిరేకత సరిపోదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

కూటమి ఐక్యత మనుగడకు మార్గమా?
టిడిపి, జనసేన, బిజెపిలు కలిసి ఉంటేనే జగన్‌ను ఢీ కొట్టగలరనేది వాస్తవం. ఓట్ల చీలిక 2019లో జరిగిన పొరపాటు (విడివిడిగా పోటీ చేయడం) మళ్ళీ జరిగితే, అది నేరుగా వైసీపీకి లాభిస్తుంది.సీట్ల సర్దుబాటు సవాలు 2029లో జనసేన మరిన్ని సీట్లు ఆశించడం సహజం. టిడిపి తన కేడర్‌ను కాపాడుకుంటూనే, మిత్రపక్షాలకు ఎన్ని సీట్లు త్యాగం చేస్తుందనేది ముఖ్యం. సీటు రాని పక్షంలో ఇన్చార్జ్ లు పార్టీలు మారే ప్రమాదం (జంపింగ్స్ ) పొంచి ఉంది.ప్రాంతీయ అభివృద్ధి అమరావతి దాటి ఆలోచించాలా? అభివృద్ధి కేవలం అమరావతికే పరిమితమైతే ఇతర జిల్లాల్లో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడతాయి.
వెనుకబడిన జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం వంటి జిల్లాలకు భారీ పరిశ్రమలు, ఐటీ హబ్‌లు రాకపోతే, ఉత్తరాంధ్ర నిర్లక్ష్యం అనే పాత నినాదాన్ని వైసీపీ అస్త్రంగా వాడుకుంటుంది.
సమతుల్య పాలన రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు, కోస్తాలో పారిశ్రామికాభివృద్ధి జరిగితేనే కూటమిపై ప్రజల్లో సానుకూలత ఉంటుంది.సామాన్యుడికి అందని టికెట్ ధనబలం రాజ్యమేలుతుందా?
ప్రస్తుత రాజకీయాల్లో అత్యంత ఆందోళనకరమైన అంశం డబ్బు. ఖరీదైన ఎన్నికలు సామాన్యులు, విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలనుకున్నా, వేల కోట్ల బ్లాక్ మనీ ఉన్నవారితో పోటీ పడలేకపోతున్నారు.
కేడర్ అసంతృప్తి పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు కాకుండా, కేవలం డబ్బున్న వారికే టికెట్లు ఇస్తే 2029లో ఓటర్లు భిన్నంగా తీర్పు ఇచ్చే అవకాశం ఉంది.
వైసీపీ వ్యూహం గెలుపే లక్ష్యం.వైసీపీ 2029 ఎన్నికలను జీవన్మరణ సమస్య గా భావిస్తోంది. కూటమిలో చిన్న చిన్న విభేదాలు వచ్చినా (కోల్డ్ వార్ ), వాటిని పెద్దది చేసి లబ్ధి పొందాలని జగన్ టీమ్ చూస్తోంది.
ప్రభుత్వ వ్యతిరేకతను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా మళ్ళీ పుంజుకోవాలని వైసీపీ ప్లాన్ చేస్తోంది. ముగింపు కూటమి ముందున్న లక్ష్యాలు
2029లో కూటమి మళ్ళీ గెలవాలంటే ఈ క్రింది పనులు తప్పనిసరి.ఐటీ, పరిశ్రమలు ప్రతి జిల్లాలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.అంతర్గత సమన్వయం టిడిపి–జనసేన కార్యకర్తల మధ్య క్షేత్రస్థాయిలో విభేదాలు లేకుండా చూసుకోవాలి.
నిధుల కేటాయింపు అన్ని జిల్లాలకు సమానంగా నిధులు కేటాయించి, అభివృద్ధిని ప్రజల కళ్ళకు కట్టాలి.బాటమ్ లైన కేవలం మాటలతో కాకుండా చేతల్లో అభివృద్ధి చూపిస్తేనే 2029లో కూటమికి తిరుగుండదు. లేదంటే వైసీపీ రూపంలో బలమైన పోటీ తప్పదు.పెన్షన్లు,హౌసింగ్ కూటమి ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

# బాబూ జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులర్పించిన టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి...




**ఏలూరు, ఏప్రిల్ 5(మనసులో మాట)..** కులరహిత సమాజంతో పాటు బడుగు,బలహీన వర్గాల కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని, ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఏలూరు ఓవర్ బ్రిడ్జి సమీపంలోని ఆయన కాంస్య విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ పేదవర్గాల సంక్షేమానికి ఎంతో కృషిచేశారని, విలువలతో కూడిన రాజకీయ జీవితం గడిపారని ప్రస్తుతించారు. అంతటి మహనీయుని జీవితాన్ని ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజంలో అంటరానితనం, కులవివక్షతను రూపుమాపేందుకు కృషిచేశారని, ఆయన చేసిన సేవలను ప్రజలలోనికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అందించిన స్ఫూర్తితో సమాజాభివృద్ధికి నేటి యువత కృషిచేయాలన్నారు. కూటమి ప్రభుత్వం కూడా కులరహితంగా పేదల సంక్షేమానికి విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి ఏలూరు ఓవర్ బ్రిడ్జి సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు పూనుకున్నారని ఆయన గుర్తు చేశారు. పేదలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని,ఏ సమయంలోనైనా తనను కలిసి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చునని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం చెప్పులు కుట్టుకుని జీవించే వారికి వ్యాపారం చేసుకునేందుకు భారీ గొడుగులను ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. ఆ తర్వాత చలివేంద్రాన్ని ప్రారంభించారు.

# వృద్ధాప్యంలో జాగ్రత్తలు అవసరం - డాక్టర్ సూర్య కిరణ్




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** ప్రతి ఒక్కరికి వృద్ధాప్యం సహజమని ఆ వయసులో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ సలాది సూర్యకిరణ్ పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సూర్య కిరణ్ మాట్లాడుతూ ఈ వయసులో ఒంటరిగా ఉండకుండా నలుగురితో కలిసిమెలిసి ఉండాలన్నారు. అవకాశం ఉంటే స్వచ్ఛంద సంస్థల ద్వారా సేవ చేయాలన్నారు. వృద్ధాప్యంలో రోగ నిరోధక శక్తి నశిస్తుందన్నారు. కాబట్టి త్వరగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలన్నారు. రోజు ఎనిమిది గ్లాసుల మంచినీరు తాగాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్లు, పీచు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు, కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాల వసరమని అన్నారు. దీనికిగాను ముడి బియ్యం, రాగులు, సజ్జలు, పాలు, చేపలు, ఆకుకూరలు, పండ్లు, తృణధాన్యాలు, మాంసాహారం, పప్పుధాన్యాలు వంటివి తీసుకుంటూ క్రమబద్ధంగా వ్యాయామం చేయాలని సూర్యకిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ముద్రించిన డైరెక్టరీ కి ఆర్థిక సహాయం అందించిన గౌరవ అధ్యక్షులు గోపాల నరసరాజును ఘనంగా సత్కరించారు. అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్ సభ్యులు ఆచంట రామా రాయుడు, కే శ్రీరామరాజు, కెవి రమణ రావు, ప్రసాద్ నాయుడు, యనమల రామం, భమిడి శివమూర్తి, చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల వలకు చిక్కిన భారీ మొసలి

### - గత 7 నెలలుగా లంక ప్రజలను హడలెత్తించిన మొసలి



**అయినవిల్లి( మనసులో మాట) ఏప్రిల్ 5 :** గత ఏడాది భారీ వరదకు ఎగువ ప్రాంతం నుండి వరదనీటి ప్రవాహంతో లంక గ్రామాల్లో ఉన్న గోతిలో చిక్కుకున్న మొసలి లంక గ్రామ ప్రజలను హడలెత్తించింది. అప్పటి నుండి అటవీశాఖ అధికారులు ఎంత ప్రయత్నించినా అది వారికి చిక్కలేదు. ఆదివారం మత్స్యకారుల వలలకు భారీ మొసలి చిక్కిందంతో లంక గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే గత ఏడాది అక్టోబర్ నెలలో వచ్చిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతం నుండి కోటిపల్లి గోదావరి గుండా గోదావరి సమీపంలో ఉన్న అయినవిల్లి లంక గ్రామాల్లో చెరువులను తలపించే గోతిలో మొసలి చిక్కుకుంది. అప్పట్లో వరదనీరు ప్రవాహం ఎక్కువగా ఉండటంతో మొసలి గోతిలో చిక్కిపోయింది. గోతిలో ఉన్న మొసలి ఎటు వెళ్లలేక అక్కడే ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో లంక గ్రామాల ప్రజలు పొలం పనులకు వెళుతున్న సమయంలో ఆ గోతిలో ఉన్న భారీ మొసలి వారి కంటపడింది .దీంతో వారు హడలెత్తి గ్రామస్తులకు విషయం తెలిపారు. దీంతో వారు అటవీ శాఖ సిబ్బందికి విషయాన్ని చేరవేశారు. అటవీశాఖ అధికారులు అప్పట్లో ఆ ప్రాంతాన్ని పరిశీలించి చుట్టుపక్కల ఉన్న లంక గ్రామస్తులు ఎవరు ఆ మొసలి ఉన్న ప్రాంతం వైపు రాకుండా దండోరా వేయించడంతోపాటు ఆ గోతి చుట్టూ హెచ్చరిక బోర్డులను పెట్టి అటవీశాఖ సిబ్బందిని కాపలా పెట్టారు. తర్వాత కోనసీమ జిల్లా అటవీ శాఖ అధికారి తన సిబ్బందితో మొసలి రాత్రుల సమయంలో సంచరించే ప్రాంతంలో పెద్ద పెద్ద మొసలి బోన్లు అమర్చి కోడిని ఎరగా పెట్టారు. ఇలా పలు మార్లు బోన్లు పెట్టినా మొసలి వారికి చిక్కలేదు. గోతిలో నీటి ప్రవాహం అధికంగా ఉండటం గ్రామస్తులు అరుపులు కేకలు తో నీటిలో ఉన్న మొసలి భయపడి వారి కంటపడకుండా ఆ గోతులోనే నక్కి ప్రజలు కంట పడకుండా తప్పించికొంది. నెలలు గడిచినా మొసలి జాడ కనిపించక పోవడంతో అటవీశాఖ సిబ్బంది అక్కడి నుండి వెళ్లిపోయారు. సుమారు 7 నెలల గడిచాయి. ప్రస్తుతం వేసవికాలం సమీపించడంతో ఆ గోతిలో ఉన్న నీరు అడుగంటింది. ఈ క్రమంలో ఆదివారం మత్స్యకారులు ఆ గోతిలో ఉన్న చేపల కోసం వలలు వేయగా భారీ మొసలి వారి వలకు చిక్కడంతో మత్స్యకారులు హడలెత్తి పోయి యారు.వెంటనే విషయాన్ని అటవీ శాఖ అధికారులకు తెలపడంతో హుటాహుటీన ఆ ప్రాంతానికి చేరుకొని మొసలికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి బందించారు. సురక్షిత ప్రాంతంలో వదిలిపెట్టడం జరుగుతుందని అటవీ శాఖ సిబ్బంది తెలిపారు. దీంతో ఏడు నెలలుగా కంటిమీద కునుకు లేకుండా ఉన్న లంక గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# మతం మారినా కులవివక్ష పోవడం లేదు

### - దళిత క్రైస్తవులకు ఎస్.సి. రిజర్వేషన్ కొనసాగించాలి - సిపిఎం చర్చా గోష్టి వక్తల డిమాండ్




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 5** మతం మారిన కుల వివక్ష పోవడం లేదని, దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ కొనసాగించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.
శనివారం సాయంత్రం కాకినాడ సుందరయ్య భవన్ లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో "దళిత క్రైస్తవులకు రిజర్వేషన్" అంశంపై చర్చా గోష్టి నిర్వహించారు.
సిపిఎం నగర కమిటీ సభ్యుడు కె. సత్తిరాజు అధ్యక్షత వహించిన ఈ చర్చా గోష్టి లో ప్రముఖ వైద్యులు డాక్టర్ భానుమతి, డాక్టర్ రాముడు, ప్రముఖ న్యాయవాది సయ్యద్ సలార్, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ మలసాని శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు, బయ్యా రాజేంద్రకుమార్, మోతా కృష్ణమూర్తి, పిల్లి రామారావు, టి. నూకరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషబాబ్జి, జెవివి జిల్లా అధ్యక్షుడు కెఎంఎంఆర్ ప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకుడు ఎం సంజయ్, రవి , పావన మూర్తి తదితరులు మాట్లాడారు.
భారతదేశంలో తరతరాలుగా దారుణమైన అంటరానితనం సాగిందన్నారు. అంబేద్కర్ లండన్ రౌండ్ టేబుల్ సమావేశంలో అంటరాని వారికి ప్రత్యేక హక్కులకోసం పోరాడి కమ్యూనల్ అవార్డు సాధించడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగం లో అణగారిన వర్గాలకు విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించడం వల్ల కొంతవరకు మేలు జరిగిందన్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 25 ద్వారా మత స్వేచ్ఛ కల్పించారని, ఎవరైనా మతం మారినా వారి సామాజిక హోదా మారడం లేదన్నారు. దళితులు ముస్లిం, సిక్కు, బౌద్ధం లోకి మారినా ఎస్.సి. లు గానే పరిగణించ బడుతున్నారని గమనించాలన్నారు . క్రైస్తవం లోకి మాత్రం మారితే ఎస్.సి. రిజర్వేషన్ కోల్పోవడం, అత్యాచార నిరోధక చట్టం నుండి మినహాయించడం జరుగుతుందన్నారు. దళితులు మతం మారినంత మాత్రాన కుల వ్యవస్థ పోవడం లేదని న్యాయ నిపుణులు గమనించాలన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ కల్పించాల్సిన తరుణంలో దళితులకు మతం పేరుతో అవకాశాలు తొలగించడం జరుగుతుందన్నారు. దీనివల్ల అసమానతలు మరింతగా పెరుగుతాయన్నారు. సామాజిక అసమానతలు, ఆర్థిక అంతరాలు తొలగించి, సమసమాజం దిశగా భారత దేశం ముందుకు సాగాలని రాజ్యాంగ లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ఈ నేపథ్యంలో పౌర సమాజం స్పందించాలని వక్తలు పిలుపు నిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబిరాణి, ఆలిండియా లాయర్స్ యూనియన్ నాయకురాలు కె. నాగజ్యోతి, యుటిఎఫ్ నాయకులు జిపి వర్మ, కెవిన్ రాజు, ఎస్ఎఫ్ఐ నగర నాయకులు సత్యం, జైరాం, జెవివి నగర కార్యదర్శి బివివి సత్యనారాయణ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జి. భూలక్ష్మి లతో పాటు ఎం. శాంతి సుకుమార్, వి. జాన్ ప్రకాష్, ఎం. డేవిడ్ రాజు, కుంచే శ్రీహరి, కె. రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు ఆహ్వానం పలుకగా, నగర కమిటీ సభ్యుడు మలక వెంకటరమణ వందన సమర్పణ చేశారు.




# ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 5 :** అనపర్తి మండలం అనపర్తి మార్కెట్ గ్రామపంచాయతీ ఆవరణంలో, శ్రీ శ్రీ వీరులమ్మ తల్లి ఆశీస్సులతో ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో, గత ఎనిమిది సంవత్సరములుగా వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఆదివారం ఘనంగా చలివేంద్రంలో మజ్జిగ మరియు డ్రింకింగ్ వాటర్ ఇచ్చి బాట చారులు దాహార్తిని తీర్చారు. ఈ కార్యక్రమానికి ఫ్రెండ్స్ సర్కిల్ యూత్ సభ్యులు తేతలి అప్పారెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి , చింతా దొరబాబు, కే బి ఆర్ వాసు, కె. శ్రీనివాస్ రెడ్డి, కర్రి పల్లారెడ్డి, జి. దొర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితం కోసం బ్రాహ్మణులు మరింత ముందుండాలి...

### - సంఘ అధ్యక్షులు చిట్టి రాజు పిలుపు...



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 5..** అనాధిగా భారత హిందూ ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకుంటూ వస్తున్న బ్రాహ్మణులు మరింత జాగ్రత్తతో మన దేశ ఔనిత్యాన్ని కాపాడాలని బ్రాహ్మణ సేవా సంఘం కాకినాడ అధ్యక్షులు చింతలపూడి చిట్టి సత్తి రాజు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం మెహర్ నగర్ లో ఉన్న ఆయన స్వగృహంలో బ్రాహ్మణ ప్రముఖులతో మాట్లాడుతూ, మన దేశ సంస్కృతి సంప్రదాయాలు గత కొన్ని వందల సంవత్సరాలుగా అనేక ఒడిదుడుకులకు లోనవుతున్న సరే ఇప్పటికీ తన మహోన్నతమైన ఉనికిని కాపాడుకోవడానికి మూల కారణంలో బ్రాహ్మణులు ప్రముఖ పాత్ర పోషించారని సత్తిరాజు తెలిపారు. అయితే ప్రస్తుత కాలంలో మన బ్రాహ్మణుల మీద అలాగే హిందూ దేవాలయాల మీద సంస్కృతి మీద పరోక్షంగా జరుగుతున్న దాడుల పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమయంలో దేశ వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులందరూ ఎకో ముఖమై మన దేశ సంస్కృతి సాంప్రదాయం కాపాడుతూ బ్రాహ్మణులందరూ కలిసి జాతిపై జరుగుతున్న దాడులను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాయవరపు ప్రభాకర్, వై పద్మనాభ మూర్తి, చావలి రామనాథం, కప్పగంతు వెంకట్, బాలాంత్రపు రామకృష్ణ, జివిఎస్ శర్మ, భమిడి శివమూర్తి, ఎన్.శ్రీనివాస్ తదితర బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.

# మత్స్యకార గ్రామాలలో గొల్లపల్లి విస్తృత ప్రచారం

- అశోక్ కు అడుగడుగునా జన నీరాజనం
- పూల వర్షం కురిపించిన అభిమానులు
- మత్స్యకారుల ఒఎన్జిసి పరిహారం లబ్దిదారుల అకౌంట్లలో జమచేసి చరిత్రసృష్టించాం..
- 5 వేల కుటుంబాలకు రూ.137కోట్ల36 లక్షల పరిహారం పంపిణీ చేసి రికార్డు సృష్టించాం
- నియంతృత్వవిధానాలపై విజయం.. మత్స్యకారుల అభ్యున్నతే తన ధ్యేయం
- సావిత్రినగర్, గిరియాంపేటల్లో అశోక్ విస్తృతప్రచారం



**యానాం (మనసులో మాట), ఏప్రిల్ 5:** యానాంలో ఎన్నికల ప్రచారాలు జోరందుకున్నాయి. అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధానంగా యానం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ప్రచారంలో అందరి కంటే ముందున్నారు. ఆదివారం ఆయన ధ్యానం వారి ప్రాంతాలైన సావిత్రి నగర్, గిరియాం పేట గ్రామాలలో విస్తృత ప్రచారం చేశారు. మత్స్యకార గ్రామాలలో గొల్లపల్లికి అభిమానులు పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ తీరప్రాంతాల్లో పేదరికంతో జీవించే మత్స్యకారులకు ప్రతి పథకంలోను న్యాయం జరగాలన్నదే తన ధ్యేయమన్నారు. ఆవిధంగా తన హయాంలో ఒఎన్జిసి సంస్థ నావలకు ఇచ్చే కోట్లాది రూపాయిల నష్టపరిహారం గతంలో వలే కాకుండా సరాసరి లబ్దిదారుల అకౌంట్లలో జమ చేసిన ఘనత తనకే దక్కుతుందని శ్రీనివాస్ అశోక్ అన్నారు. సుమారు 5వేల మంది మత్స్యకార కుటుంబాలకు 22 నెలలకు గాను ఒకటవ, రెండవ జాబితా కలిపి రూ.137 కోట్ల రూపాయిలను ఆయా లబ్దిదారుల అకౌంట్లలో జమ చేసి చరిత్రను నెలకొల్పామన్నారు. గతంలో మత్స్యకారుల ఒఎన్ జిసి నష్టపరిహారం సొమ్ము ముందుగా మత్స్యకార సొసైటీకి వేసేవారని అక్కడనుంచి తమకు నచ్చిన వారికి ఇచ్చేవారన్నారు. ఆ విధంగా ఆ సొమ్ము కొంత పక్క దోవ పట్టేదన్నారు. అయితే తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఏకపక్ష నియంతృత్వ విధానాలపై ఉక్కుపాదం మోపానని ధైర్యంగా మత్స్యకారులకు న్యాయం జరగాలనే ధ్యేయంతో పుదుచ్చేరి ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్తో మాట్లాడి వారిని అనేక విధాలు గా ఒప్పించి మత్స్యకారుల సొమ్ము వారికే దక్కాలని పక్కదోవపట్టకూడదనే పట్టుదలతో చేసిన ప్రయత్నం ఫలించిందని దీంతో ఒక్కో మత్స్యకార కుటుంబం లక్షల్లో పరిహారం అందిందన్నారు. ఒక దశలో పరిహారంపై తాను అర్హులైన ప్రతి ఒక్క మత్స్యకార కుటుంబానికి అందాల్సిందేనని ఆమరణదీక్షా శిబిరంలో తాను డిమాండ్ చేసానన్నారు. దీనిని మత్స్యకారులు గుర్తించారని తనకు మద్దతునిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. గతంలో పరిహారం సొమ్ము సగంపైగా పక్కదోవ పట్టేదన్నారు. ఏకపక్ష విధానాలకు స్వస్తిపలికేలా ప్రజాస్వామ్యయుతంగా ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలన్నారు. హస్తం గుర్తు కే ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా మహిళలు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## మాత్స్యపురి అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 5 : వీరవాసరం మండలం మాత్స్యపురి గ్రామంలోని పెన్నమ్మ, మారెమ్మ వెంకమ్మ మహాలక్ష్మమ్మ పోలేరమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనం అందించారు. ఎంతో సాంప్రదాయ బద్దంగా అమ్మవార్ల జాతర మహోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతిఒక్కరూ అధ్యాత్మిక చింతనా కలిగి ఉండాలన్నారు. అనంతరం అమ్మవారి జాతరను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు భక్తులు పాల్గొన్నారు..

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



పిఠాపురం, ( మనసులో మాట) ఏప్రిల్ 5: నేటి ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు పిఠాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద గల పాడా కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాడా పీడీ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ స్థాయి అధికారులు అందరూ ఈ సమావేశానికి విధిగా హాజరుకావాలని ఆదేశించారు. నేరుగా రాలేని అర్జీదారులు వారు తమ సమస్యలను మీకోసం డాట్ ఏపీ డాట్ గవర్నమెంట్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల



గండేపల్లి(మనసులో మాట ),ఏప్రిల్ 5: మహానేత బాబు జగజ్జీవన్ రామ్ గారి 119వ జయంతి సందర్భంగా గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో పోతుల మోహనరావు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోతుల మోహనరావు మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప నాయకుడిగా గుర్తుండిపోతారని తెలిపారు. ముఖ్యంగా దళితుల హక్కుల పరిరక్షణకు, సమానత్వం సాధనకు ఆయన చేసిన సేవలు అపారమని అన్నారు. అలాగే కేంద్ర మంత్రిగా ఆయన దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని, వ్యవసాయ రంగంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు రైతులకు ఎంతో మేలు చేశాయని వివరించారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ఇలాంటి మహానేతల జయంతులు జరుపుకోవడం ద్వారా యువతకు చరిత్ర, విలువలు తెలియజేయడం ముఖ్యమని, వారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని పోతుల మోహనరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కిన నాగేశ్వరరావు, బోళ్ల సతీష్, కే రమేష్, జి వెంకన్న, బి రవి, దుర్గారావు, వాసు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

### ఆయన ఆశయాలు నేటి యువతరం

# స్ఫూర్తిదాయకంగా స్వీకరించాలి

- సమ సమాజ సాధన నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్...
- కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం ఎం హరేంద్ర ప్రసాద్





కాకినాడ (మనసులో మాట ) ఏప్రిల్ 5.. సమ సమాజ సాధన, నవ భారత నిర్మాణం కోసం కృషి చేసిన డాక్టర్ బాబూజగ్జీవన్ రామ్ జీవితం, ఆశయాలు నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.

డా. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఉదయం స్థానిక లేడీస్ క్లబ్ కూడలిలోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఎంఎల్సీ కర్రి పద్మశ్రీ, హాజరై బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ అందరికీ డా. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు. బీహార్ రాష్ట్రం లోని మారుమూల గ్రామంలో పుట్టి తన స్వయంకృషి, పట్టుదలతో దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన మహనీయుడని బాబూ జగ్జీవన్ రామ్ ను కొనియాడారు. ఆయన స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల యువత చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని కోరారు. డా. బి ఆర్ అంబేద్కర్, డా. బాబూ జగ్జీవన్ రామ్ లు, రాజ్యాంగం, ప్రత్యేక చట్టాల ద్వారా అందించి హక్కులను, సమాన అవకాశాలను బలహీన వర్గా ప్రజలు సద్వినియోగించుకుని మంచి పౌరులుగా ఎదగాలని, అదే వారికి నిజమైన నివాళని తెలిపారు. స్వతంత్ర సమర యోధునిగా దేశ స్వేచ్ఛ కోసం, స్వాతంత్ర్య అనంతరం వివిధ మంత్రి పదవులు చేపట్టి నవ భారత నిర్మాణం కోసం ఆయన ఎన లేని కృషి చేసారని కొనియాడారు. ప్రధానంగా భూసంస్కరణ ద్వారా దున్నేవాళ్ళకే భూమి మీద హక్కు కల్పించారన్నారు. వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికి గోధుమలు, ఇతర ఆహార దినుసులను దిగుమతి చేసుకునే మన దేశానికి స్వయం సమృద్ధి తెచ్చారన్నారు. ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడే 1971లో పాకిస్తాన్ పై మన దేశం విజయం సాధించిందని, కొత్త ఆయుధ సంపత్తిని సమకూర్చుకుందని తెలిపారు. కేంద్ర మంత్రిగా పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాల చట్టం, భవిష్యనిధి చట్టం వంటి ఎన్నో కార్మిక సంక్షేమ చట్టాలు తెచ్చారని, ఎయిర్ లైన్స్, రైల్వేల విస్తరణకు బాటలు వేసారని కొనియాడారు. సమావేశంలో ఎంఆర్పీఎస్ కార్యకర్తలు స్థానిక రెవెన్యూ కాలనీలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం చుట్టూ ప్రహరీ గోడ కట్టించి, భవన్ నిర్మాణ పనులు సత్వరం ప్రారంభించాలని చేసిన వినతి పై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, అందుకు కృషి చేస్తామని తెలియజేసారు.

ఎంఎల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై, ప్రజా సంక్షేమం కొరకు పాటు పడిన బాబూ జగ్జీవన్ రామ్ 50 సంవత్సారాల సుధీర్ఘ కాలం పార్లమెంటేరియన్ గా కొనసాగి రికార్డు నెలకొల్పారని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన ఆయన జయంతిని సమతాదివస్ గా జరుపుకుంటున్నామని తెలిపారు. జగ్జీవన్ రామ్ సేవా నిరతి, అంకిత భావం యవతకు ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమంలో కాకినాడ మున్సిపల్ కమీషనర్ ఎన్.వి.వి.సత్యన్నారాయణ, మాదిగ కార్పొరేషన్ డైరక్టర్ వల్లూరి రాజ, విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు నక్కా చిట్టిబాబు, ఎంఆర్పిఎస్ కార్యకర్తలు వల్లూరి సత్తిబాబు, కొండేపూడి ఉదయ్ కుమార్, ప్రసంగించి డా.బాబూ జగ్జీవన్ రామ్ జీవిత విశేషాలు, సేవలు, విజయాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎంఎస్ శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి, సెట్రాజ్ సి ఈ ఓ, అర్బనన ఎంఆర్ఓ, దళిత సంక్షేమ సంఘాల నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్రవరంలో ఘనంగా బిజెపి 47 ఆవిర్భావ దినోత్సవం



ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 5.. కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గ ఏలేశ్వరం రూరల్ మండలం ఎర్రవరం గ్రామం లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిధి కాకినాడ జిల్లా, పూర్వ అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్ వచ్చి ఎర్రవరం 56 భూత్ అధ్యక్షులు గొడుగు నలభై చేతుల మీదుగా 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో రామ్ కుమార్ గారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం గురించి పార్టీ గొప్పతనం గూర్చి తెలియజేయడం జరిగింది ఎగ్ సర్వీస్ మాన్ కర్రీ ధర్మరాజు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ నాయకులు కూరాకుల. రాజా, బండారు సూరిబాబు తమరాల సత్యవతి తోట వీర మహేశ్వరరావు రాఘవరావు ఎర్రమిల్లి గంగారావు, తిరుమాలి గ్రామ నాయకులు ఎలుగుబంటి సూరిబాబు బొజ్జ శ్రీనివాసరావు లింగంపర్తి గ్రామ అధ్యక్షులు కరిని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### పేదల పట్టా భూములపై కూటమి సర్కారు కన్ను

# నేడు పిఠాపురంలో భారీ ఆందోళన!

- జగనన్న కాలనీ స్థలాలను ఇతర అవసరాలకు మళ్లించడంపై వెల్లువెత్తుతున్న నిరసనలు..
- బాధితులకు మద్దతుగా రంగంలోకి వంగా గీత.



పిఠాపురం, (మనసులో మాట)ఏప్రిల్ 5 (సోమవారం): పిఠాపురం నియోజకవర్గంలో పేదలకు కేటాయించిన పట్టా భూములను ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఇతర అవసరాలకు, ప్రభుత్వ కట్టడాలకు దారాదత్తం చేస్తోందంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిరుపేద మహిళలకు మంజూరు చేసిన జగనన్న కాలనీ స్థలాలను ఇప్పుడు అధికారులు తిరిగి స్వాధీనం చేసుకోవడంపై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా పిఠాపురం పట్టణంలోని మసీదు మాన్యం, నర్సింగపురం ప్రాంతాల్లోని భూములను అన్యాక్రాంతం చేసేలా ప్రభుత్వం అడుగులు వేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రెండేళ్లు గడుస్తున్నా ఇళ్ల మంజూరు చేయకపోగా, ఉన్న పట్టాలను కూడా లాక్కునే ప్రయత్నం చేయడం పేదల పొట్ట కొట్టడమేనని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

**నేడు ఉదయం 9:30 గంటలకు మసీదు మాన్యం వద్ద నిరసన.**

ఈఅన్యాయానికి వ్యతిరేకంగా, బాధిత మహిళలకు మద్దతుగా వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ (సోమవారం) ఉదయం 9:30 గంటలకు పిఠాపురం మసీదు మాన్యం వద్ద ప్రత్యక్ష పోరాటానికి దిగుతున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ భారీ ఎత్తున చర్చా కార్యక్రమం నిరసన చేపట్టనున్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపమని బాధితులు హెచ్చరిస్తున్నారు.

## పిఠాపురంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ



పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 5 : ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ పట్టణంలోని ఏబీసీ చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు పునరుత్థానం సత్యం పట్ల విశ్వాసానికి నిదర్శనమని, ఆయన బోధించిన ప్రేమ, శాంతి, అహింసా మార్గాలు మానవాళికి అనుసరణీయమని పేర్కొన్నారు. క్రైస్తవ సోదరులందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిఠాపురంలో వైభవంగా ఈస్టర్ పునరుత్థాన ర్యాలీ




పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 05: ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని పిఠాపురం ఏబీసీ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం భారీ పునరుత్థాన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి ఉప్పాడ బస్టాండ్ వరకు జరిగిన ఈ శోభాయాత్రలో క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీస్తు పునరుత్థాన సందేశాన్ని చాటుతూ సాగిన ఈ ర్యాలీలో భక్తిగీతాలు, ప్రబోధాలు మిన్నంటాయి.



# దళితుల మధ్య చిచ్చు పెడుతున్న మల్లాడి

- విష్ణుమూర్తిపై మల్లాడి అనుచరుల విమర్శలకు ఖండన...

యానాం, (మనసులో మాట) ఏప్రిల్ 5.. విభజించి పాలించు అన్న విధంగా ఎన్.ఆర్.అభ్యర్థి మల్లాడి కృష్ణారావు దళితుల మధ్య చిచ్చు పెడుతున్నారని పలువురు దళిత నాయకులు ఆరోపించారు. ఆదివారం అంబెద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుర్రపు ప్రహల్లాదుడు, సికిలే జయరాం, మోర్త శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, బీర పుల్లారావు, సిఐటియు నాయకుడు జి.దుర్గాప్రసాద్ తదితరులు మాట్లాడారు. మల్లాడిని ఏ సామాజికవర్గం వారు విమర్శించారో అదే సామాజికవర్గం వ్యక్తులతో ఖండనలు చేయించడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు. ఇటీవల కొందరు మల్లాడికి మద్దతుదారులు గిడ్ల చంద్రరావు, మోకా బుజ్జి, బంగారంలు జనమిత్ర సంపాదకులు, సీనియర్ దళితనేత, కళైమామిణి పొనుగుమట్ల విష్ణుమూర్తిపై అనుచిత వాక్యాలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆయనను విమర్శించే స్థాయి వారికి లేదన్నారు. మల్లాడిని మెప్పించడం కోసం ఏకంగా విష్ణుమూర్తిని విమర్శించారన్నారు. మల్లాడి మొదట ఎమ్మెల్యేగా గెలుపొందారంటే అది విష్ణుమూర్తి చలవేనన్నారు. ఆయన కాంగ్రెసుకు మద్దతు ఇవ్వడాన్ని వారు జీర్ణించుకోలేక ప్యాకేజి తీసుకున్నారని ఆరోపించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఆయన ఏభై ఏళ్లుగా ఏ రాజకీయ నాయకుడికి లొంగకుండా దళితుల పక్షాన నిలిచి పోరాడుతున్నారని తెలిపారు. అటువంటి నేతపై స్వార్థ రాజకీయాలు కోసం అర్థంలేని ఆరోపణలు చేయడాన్ని యానాంలో దళితులు చూస్తూ ఊరుకోరన్నారు. మల్లాడినైజం ఏమిటో అందరికీ తెలుసు అన్నారు. ఆయనకు తొత్తులుగా మారి తప్పుడు ఆరోపణలు చేస్తూ దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

## అన్నవరం సెయింట్ మేరీస్ స్కూల్లో ఘనంగా 'విద్య శ్రీ' వార్షికోత్సవ వేడుకలు




కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 5.. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో ఈరంగి వారి వీధి లో ఉన్న సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 3వ వార్షికోత్సవ వేడుకలు (విద్య శ్రీ) అత్యంత వైభవంగా జరిగాయి. స్కూలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలు విద్యార్థుల కేరింతలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడిగా సాగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ ప్రతిభతో క్లాసికల్ డ్యాన్స్‌లు, వెస్ట్రన్ నృత్యాలు, జానపద గీతాలకు అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ ఎన్ సూర్య రోహిణి మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, ఇతర పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని, విద్యార్థుల ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించి వారిని అభినందించారు.

## అయ్యన్న పాత్రుని పై కేసు నమోదు చేయాలి

తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసంబ్లీ స్పీకర్ గా బాధ్యతాయుత పదవిలో ఉండి గుడిలో డప్పు వాయిస్తున్న మాదిగ వాయిద్య కళాకారుడిని భక్తులు, పెద్దలు, ప్రజల సమక్షంలో చెంపమీద కొట్టి అవమానించిన చింతకాయల అయ్యన్నపాత్రుడు పై కేసు నమోదు చేయాలని విశ్వ జన కళామండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు యడ్ల కుటుంబరావు డిమాండ్ చేశారు. ఈ ఘటనను తీవ్రంగా తప్పు పట్టారు. ప్రస్తుత పరిస్థితుల్లోకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సందర్భాల్లో దళితులపై దాడుల చేయడం పరిపాటిగా మారిందని ఇలాంటి దుచ్చర్యలకు పాల్పడడం తగదని వీటిపై భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని మాల, మాదిగలు ఏకమై ఉద్యమం తీవ్రతరం చేస్తామని, డప్పు కళాకారుడికి వెంటనే అయ్యన్నపాత్రుడు క్షమాపణ చెప్పాలని ఈసందర్భంగా కుటుంబరావు డిమాండ్ చేశారు.

## జగజ్జీవన్ రామ్ కు ఘన నివాళి



తాళ్ళరేవు (మనసులో మాట)ఏప్రిల్ 5: స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్119 జయంతి తాళ్ళరేవు మండలం జార్జి పేట గ్రామం ఎం ఎల్ కె నగర్ లో గ్రామ పెద్దలు యువకులు ప్రజలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జగజ్జీవన్ రామ్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి సభ నిర్వహించారు. ఈ సభలో వ్యవసాయ శాఖ విశ్రాంత జెడి పెట్ల సూర్యనారాయణ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు తదితరులు మాట్లాడారు. బాబు జగజీవన్ రామ్ దేశంలో ఉప ప్రధాని కార్మిక మరియు వ్యవసాయ మంత్రి పదవులు చేసి అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ అభివృద్ధికి సమాజ అభివృద్ధికి ఎంతో కృషి చేసినారని, అయితే గత 20 సంవత్సరాల నుండి పాలకవర్గాలు ప్రజలను కుల మతాలుగా విభజిస్తూ ఐక్యతకు భంగం కలుగజేస్తున్నారన్నారు. ప్రజలందరూ దీనిని గమనించి ఐక్యంగా ఉండి జగజ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అనంతరం గ్రామ యూత్ స్వీట్స్ పంపిణీ చేసినారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
సోమవారం 19 మార్చి 2026





# శిల్పారామంలో మయమరపించిన
# నృత్య ప్రదర్శనలు






**తిరుపతి ఏప్రిల్ 5( మనసులో మాట)..** శిల్పారామం తిరుపతి లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు లో భాగంగా నేడు శ్రీ సాయి మేఘన నృత్య కళాశాల , తిరుపతి వారి ఆధ్వర్యం లో భరతనాట్య నృత్య ప్రదర్శన. గురువు: బాలసుబ్రహ్మణ్యం ఉమా 20 మంది కళాకారులతో సాయంత్రం 6:00 గంటలు నుండి ప్రారంభం;కళాకారుల జాబితా: బి. అక్షయ, జి. చిన్మయి, ఎస్. జ్ఞానశ్రీ,డి. హిమజా రెడ్డి, ఎ. లీనా,ఎం.బి. మౌలికా, ఎం.బి. హితిక,ఎ. శ్రీ రసజ్ఞ, డి. రెడ్డి హెష్విత,జి. షణ్ముఖ ప్రియ, వి . భావిగ్న, కె. ధన్య శ్రీ,ధాత్రి శ్రీ, జి. హిమ వర్షిణి. సాయి పూర్వికా రెడ్డి, కె. నవ్య శ్రీ, కె. లక్ష్మి సాయి అక్షిత, ఎం. చర్విణి, ఎం. గుణ శ్రీ గీత,పాటల జాబితా నకశాసక్, గోవింద గోవింద ఆకి కలువర్ రామ కోదండ రామ. సాలీ శుక్లం వరరరం విష్ణుం . జగడపు చదువుల జాజర, బ్రర్మంట్ నాయకుని బ్రహ్మోత్సవం, బ్రహ్మమొక్కటే దుర బ్రహ్మ మొక్కటే.మూషిక వాహన, గరుడ గమన తవ జయ జనార్ధన కృష్ణ రాధికా పతే చూడరే శ్రావణ బహుళాష్టమి శివతాండవం ఈ కార్యక్రమ లో శిల్పారామం సాంస్కృతిక కార్యక్రమాలు ఇంచార్జ్ అధికారి ఖదీర్ వలి, ఇంచార్జ్ పరిపాలన అధికారి సూర్య తేజ, రాధ కృష్ణ, వెంకటేశ్వర రెడ్డి మరియు శ్రీమతి పప్పీ తదితరులు పాల్గొన్నారు.



## నాగరత్నమ్మ మృతికి ఎమ్మెల్యే సంతాపం

పలమనేరు ఏప్రిల్ 5 (మనసులో మాట):గంగవరం మండలం ఏడూరు గ్రామానికి చెందిన ఏ. మోహన్ రామిరెడ్డి భార్య అమూరి నాగరత్నమ్మ,అలియాస్ చిన్నపాపక్క మృతి పట్ల పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి, ఆయన సతీమణి రేణుకా రెడ్డి తమ సంతాపాన్ని తెలియజేశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నాగరత్నమ్మ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మండల టీడీపీ నాయకులతో కలసి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబీకులను పరామర్శించి సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సంతాప కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డితో పాటు పలువురున్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాబు జగ్జీవన్ రామ్

### - యుటిఎఫ్ నాయకులు




**ధర్మవరం ఏప్రిల్ 05 (మనసులో మాట)..** భారతదేశ గతిని మార్చిన మహోన్నత నాయకుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలోని పిఆర్టి సర్కిల్లో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు 1908లో బీహార్లో ఏప్రిల్ 5 జన్మించిన ఆయన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు కేంద్ర మంత్రిగా రక్షణ,వ్యవసాయం, కార్మిక వంటి కీలక శాఖలను నిర్వహించి దేశాభివృద్ధికి బాటలు వేశారని గుర్తుచేశారు. ముఖ్యంగా 1971 భారత్-పాకిస్తాన్ యుద్ధం సమయంలో రక్షణ మంత్రిగా ఆయన ప్రదర్శించిన ధైర్యసాహసాలు, వ్యూహరచన చరిత్రలో నిలిచిపోతాయని తెలిపారు. గాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అంటరానితనంపై పోరాడుతూనే దేశ విముక్తి కోసం బ్రిటిష్ వారితో తలపడ్డారని కొనియాడారు. కుల వివక్ష లేని, సామాజిక న్యాయంతో కూడిన భారతావనిని నిర్మించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోధర్మవరం డివిజన్ యూటీఎఫ్ నాయకులు ఆంజనేయులు, చంద్రశేఖర్, సురేష్, రామాంజనేయులు, వెంకట కిషోర్ ,కృష్ణ తేజ, సంజీవ్ కుమార్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శం

### - ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి



**ధర్మవరం ఏప్రిల్ 05 (మనసులో మాట)..** బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శమని ఆర్డిఓ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తదుపరి ఆర్డిఓ, సిబ్బందితోపాటు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్ (సీనియర్ అసిస్టెంట్), గోపాల్ (డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్) కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి

సర్వేపల్లి /మనుబోలుఏప్రిల్ 5 (మనసులో మాట)ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అక్కడ అన్ని ఉచితమే ఎంఈఓ రమేష్ కుమార్ అన్నారు.మనుబోలు మండలం లక్ష్మీనరసింహాపురం లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. భోజనం తో పాటు బుక్స్ అన్ని ఉచితంగా అందజేస్తామన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో తమ పిల్లలను జరిపించాలని ఆయన తల్లిదండ్రుల కోరారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నవి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు క్లస్టర్ ఉపాధ్యాయులు వెంకటరాధాకృష్ణ మాజీ సర్పంచి సునీల్ కుమార్ గ్రామ పెద్దలు కడియాల మధు నాయుడు చదలవాడ కృష్ణమ నాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయలు సిబ్బంది రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కార్మికులతో చర్చించి

# దీక్ష విరమింపజేయాలి




ప్రొద్దుటూరు పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో అకారణంగా తొలగించిన కార్మికుడు వెంకటేష్ ను వీధులలోకి తీసుకోవాలని గత నాలుగు రోజుకు నుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కార్మికులతో అధికారులు చర్చలు జరిపి వారి న్యాయమైన కోర్కెలు ను పరిష్కరించాలని వారికి ఏమి జరిగిన అధికారులదే బాధ్యత అని వారి ఆమరణ నిరాహార దీక్షకు డి.వై.ఎఫ్.ఐ యువజన సంఘంగా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని డి.వై.ఎఫ్.ఐ ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ లు తెలిపారు.ఆదివారం ప్రొద్దుటూరు నందు ఆమరణ నిరాహార దీక్షా శిబిరం వద్ద డి.వై.ఎఫ్.ఐ గా మద్దతు తెలపడం జరిగింది.. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపల్ అధికారులు మొండి వైఖరి ప్రదర్శించడం దారుణంగా ఉన్నదని అన్నారు.కార్మికులు వెంకటేష్,భాస్కర్ ఇద్దరు ప్రాణాలకు తెగించి నాలుగు రోజులుగా ఏమి తినకుండా విధులనుండి తొలగించిన కార్మికుడి నీ విధుల్లోకి తీసుకోవాలని గత కొద్దికాలంగా వివిధ ఆందోళన రూపాలలో అధికారులకు, ప్రభుత్వానికి వింతులు ఇచ్చినా ప్రయోజనం లేదన్నారు.చివరకు ఆమరణ దీక్షలు చేస్తున్న ఒక్కరు కూడా వారి వద్దకు వచ్చి చర్చలు జరపకపోవడం దారుణం అన్నారు.దీక్షలో ఉన్న కార్మికులకు ఏమి జరిగినా ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయ అధికారులదే బాధ్యత అన్నారు.ఈ విషయ.లో కలెక్టర్ గారు జోక్యం చేసుకోవాలని అన్నారు.వారి సమస్యలు పరిష్కరించకుంటే డి.వై.ఎఫ్.ఐ యువజన సంఘంగా వారికి మద్దతుగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఉచిత నేత్ర చికిత్స శిబిరానికి విశేష స్పందన



**పలమనేరు ఏప్రిల్ 5( మనసులో మాట)** : ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో ఆదివారం చెన్నై శంకర్ నేత్రాలయ వారి సహకారంతో ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు.వివిధ ప్రాంతాలకు చెందినమహిళలు పురుషులు 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో కంటి ఆపరేషన్ల కొరకు40 మందిని ఎంపిక చేసినట్లు డాక్టర్ తెలిపారు. వీరిని సోమవారం సాయంకాలం ప్రత్యేక బస్సులోచెన్నై శంకర్ నేత్రాలయంకు తీసుకువెళ్లి కంటి ఆపరేషన్ చేయించి తిరిగి వారి స్వస్థలాలకు పంపడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ కు ఎంపికైన వారు ఆధార్ కార్డు జిరాక్స్, తట్టా దుప్పటి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ప్రభాకర్, సెక్రటరీ రామచంద్ర రెడ్డి, ట్రెజరర్ ఏరు గుత్తి బాలాజీ, ఉపాధ్యక్షులు చిదంబరం బాబు, టి.కే షణ్ముగం, నాగరాజ్,క్లబ్ నెంబర్లు, జేపీ రావు,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# ధర్మవరం జేజేఆర్ నగర్‌లో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**ధర్మవరం ఏప్రిల్ 05 మనసులో మాట..** శ్రీ సత్య సాయి జిల్లా, ధర్మవరం పట్టణంలోని జేజేఆర్ నగర్‌లో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ధర్మవరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సి. రెడ్డి, బూదెప్ప మాదిగ, మండల అధ్యక్షులు సాకే నాగరాజు మాదిగ, ఎన్. నారాయణ పూజారి, పెద్దన్న ఓబులేసు, రామకృష్ణ, మంద బాబన్న, సాకే జోసఫ్ రూబేను, నాగచైతన్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ వర్కర్స్ మహిళలు సహా సుమారు 50 మంది వరకు హాజరై జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో జన్మించిన మహానీయుడని గుర్తుచేశారు. అస్పృశ్యత, అంటరానితనం వంటి సామాజిక అన్యాయాలపై ఆయన నిరంతరం పోరాటం చేసి, స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా కీలక పాత్ర పోషించారని తెలిపారు. అతి చిన్న వయసులోనే రాజకీయాల్లోకి ప్రవేశించి జాతీయ స్థాయిలో కీలక పదవులు అలంకరించిన గొప్ప నాయకుడని కొనియాడారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. పుల్లన్న, మేకల బాబు, ఓబులేసు, బి. ప్రసాద్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# వరంగల్ పెద్దమ్మ గడ్డ లో ఒక యువకుడి పై హత్యాయత్నం



వరంగల్ పెద్దమ్మ గడ్డ లో ఒక యువకుడి (24) పై హత్యాయత్నం. ఆర్థిక లావదేవీలు కారణం అంటున్న స్థానికులు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఎంజిఎం ఆసుపత్రికి తరలింపు. యువకుని పరిస్థితి విషమం.

# డ్రైవర్ హత్య.

**తిరుపతి.** తన పల్లి క్రాస్ వద్ద ఉన్న వైన్ షాప్ లోమద్యం సేవించి స్నేహితులు గొడవపడి కె ఎం ఎం కాలేజ్ సమీపంలోని ఫారెస్ట్ లోకి తీసుకెళ్లి హత్య.
మార్చి 28న జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి.....



మృతుడు రైల్వే కాలనీ కి చెందిన టాక్సీ డ్రైవర్ శ్రీనివాసులు గా గుర్తింపు. స్నేహితుల మధ్య జరిగిన గొడవల్లో హత్య విషయం ఆలస్యంగా బయటపడ్డ వైనం. హోంగార్డ్ మురళి పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. ముగ్గురిని అదుపులోకి తీసుకున్న తిరుచానూరు సీఐ సునీల్ కుమార్ బృందం విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఘనంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్

# 119వ జయంతి వేడుకలు



**ధర్మవరం ఏప్రిల్ 05 (మనసులో మాట)** పేద దళిత కుటుంబంలో జన్మించి, దళితుల హక్కుల సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత, మాజీ ఉప ప్రధానమంత్రి కీ.శే. డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ గారి 119వ జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జివిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ నాయక్, సోషల్ మీడియా విభాగం ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాడిన మహోన్నత నాయకుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. భారత స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన ఆయన, కేవలం 27 ఏళ్ల వయస్సులోనే బీహార్‌లో ఎమ్మెల్యేగా గెలిచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించారని తెలిపారు. అదేవిధంగా, దాదాపు 50 సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యుడిగా సేవలందించిన విశిష్ట వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి, షేక్ దాదు, నాగేంద్ర, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ఘంటసాల వర్ధంతి వేడుకలు



**ధర్మవరం ఏప్రిల్ 05 (మనసులో మాట)..** పట్టణములోని కళాజ్యోతిలో స్వర్గీయ పద్మశ్రీ గంటసాల వర్ధంతి వేడుకలు కళాజ్యోతి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా జిల్లా టూరిజం ఆఫీసర్ జయరాం, కళాజ్యోతి అధ్యక్షులు కుంటివల నారాయణ, జాతీయ రహదారులు అనంతపురం సూపర్డెంట్ ఇంజనీర్ సంజీవ రాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రపంచంలోనే ఘంటసాల పాటలు నేడు ఇంకను ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. అటువంటి ఘంటసాల వర్ధంతి వేడుకలను మనం జరుపుకోవడం నిజంగా సంతోషకరంగా ఉందని తెలిపారు. ఎంతోమంది కళాకారులు వారికి అభిమానంగా ఉంటూ, వారి అడుగుజాడల్లో నడుస్తున్నారని తెలిపారు. వారు పాడిన పాటలను నేడు స్మరించుకుంటూ కళాకారుల ద్వారా వినడం ఓ గొప్ప అదృష్టమని తెలిపారు. ప్రముఖ గాయకులు అంగడి శివప్రసాద్ కాకినాడ వారి బృందం చే ఘంటసాల పాటల కచేరి నిర్వహణకు ప్రేక్షకులు రావడం సంతోషకరమని తెలిపారు. గాయనీ గాయకులు కాకినాడ నుండి అంగడి శివప్రసాద్, గుంతకల్లు నుండి వీరలక్ష్మి, అనంతపురం నుండి జ్యోతి పాడిన పాటలు ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేసిందని తెలిపారు. తదుపరి గాయనీ గాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, సహకార దర్శి అశ్వత్ నారాయణ, గౌరవ సలహాదారుడు సింగనమల రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు రాంప్రసాద్, సోమశేఖర్, ఓ వి ప్రసాద్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ - కాకాణి





**సర్వేపల్లి /వెంకటాచలం ఏప్రిల్ 5 (మనసులో మాట)..** బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వ యోధుడని మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా"కాకాణి గోవర్ధన్ రెడ్డి కొనియాడారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకుని సూళూరు పేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య తో కలిసి ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరం బాబు జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడుద్దాం అన్నారు. రైతు పక్షపాతి బాబు జగ్జీవన్ రామ్, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు.
కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల హక్కుల కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం చిరస్మరణీయమ న్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా బాబూజీ దేశంలో హరిత విప్లవానికి నాంది పలికారు తద్వారా దేశాన్ని ఆహార ధాన్యాల కొరత నుండి విముక్తి చేశారని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు నేటికీ ఆదర్శప్రాయమ న్నారు. అట్టడుగు వర్గాల నుండి వచ్చి దేశ అత్యున్నత పదవులను అధిరోహించిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం సామాజిక న్యాయం, సమానత్వం కోసం బాబూజీ కన్న కలలను సాకారం చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు మందల వెంకట శేషయ్య. నరేష్ నాయుడు, మనుబోలు మండల వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసేన సభ్యుడి కుటుంబానికి

# రూ.5 లక్షల ఆర్థిక సహాయం

### జనసేన సభ్యత్వంతో కుటుంబానికి ఆర్థిక భరోసా



**అనంతపురం జిల్లా..,** రాయదుర్గం నియోజకవర్గంలో గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసేన సభ్యుడు రంగప్ప కుటుంబానికి ఆర్థిక భరోసా లభించింది. రాయదుర్గం పట్టణంలో జనసేన పార్టీ ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రంగప్ప నివాసానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా మంజునాథ్ గౌడ్ మాట్లాడుతూ, గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన రంగప్ప కుటుంబానికి జనసేన పార్టీ ఆర్థిక సహాయం అందించిందని తెలిపారు. రంగప్ప జనసేన పార్టీ సభ్యుడు కావడంతో, ఆయన కుటుంబానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రూ.5 లక్షల చెక్కును జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో అందజేసినట్లు వెల్లడించారు. అనంతరం ఆదివారం సాయంత్రం రంగప్ప కుటుంబ సభ్యులకు ఆ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.



# మధురవాడలో మద్యం మత్తులో కారు బీభత్సం

### చిన్నారికి గాయాలు. వైయస్సార్ కాలనీలో ఘటన

**మధురవాడ:** ఆదివారం రాత్రి ఐటీ సెజ్ రోడ్డు నుంచి వైఎస్సార్ కాలనీ మీదుగా ఓ యువకుడు మద్యం మత్తు లో కారుతో బీభత్సం సృష్టించాడుఅతివేగంతో
అడ్డదిడ్డంగా కారు నడుపుతూ రోడ్డు పక్కన పార్కింగ్ చేసి ఉన్న వాహ నాలను ఢీకొట్టాడు. ఈ క్రమం లో ఓ చిన్నారికి గాయా లయ్యాయి ప్రజలు భయాం దోళనతో పరుగులు తీయగా స్థానిక యువత కారును వెంబడించి కొమ్మాది జంక్షన్ వద్ద అడ్డుకున్నారు అప్పటికే పూర్తి మత్తులో ఉన్న డ్రైవర్ కారు దిగి రోడ్డుపైనే కూర్చుండిపోయాడు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# జనసేనలో చేరిన డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ కు మద్దతుగా పెద్ద పంజాణి జనసేన పార్టీ నాయకులు

**పలమనేరు ఏప్రిల్ 5( మనసులో మాట) :** గంగవరం మండలంలోని జనసేన పార్టీ కార్యాలయం జనసేన పార్టీ లో చేరిన డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ ను పెద్ద పంజాణి జనసేన పార్టీ అధ్యక్షులు శివ ఆధ్వర్యంలో ఆకుల గజేంద్ర ప్రసాద్ కు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పెద్ద పంజాణి జనసేన అధ్యక్షుడు శివ మాట్లాడుతూ.... పలమనేరు నియోజకవర్గంలో డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్, జనసేన పార్టీ లోకి రావడం చాలా సంతోషదగ్గ విషయమని తెలిపారు. అదేవిధంగా పార్టీ బలోపితం చేయడానికి మంచి మార్గం అని కొనియాడారు. డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ వెంట నడవడానికి పెద్ద పంజాణి జనసేన పార్టీ నాయకులు నడడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. అనంతరం జనసేన పార్టీ నాయకుడు డాక్టర్ గజేంద్ర ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడవడానికి, ఆయన ఆదేశాలు మేరకు మనం అందరం కలిసి మెలసి నడుచుకుంటూ జనసేన పార్టీని బలోపితం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆకుల గజేంద్ర ప్రసాద్ అను నేను ఎల్లప్పుడు అందరికి అందుబాటులో ఉంటూ జనసేన పార్టీ అభివృద్ధి కీ తోడ్పడతానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపంజాణి జనసేన పార్టీ అధ్యక్షులు శివ ఆధ్వర్యంలో ఆయనకు గజమాలతో సత్కరించడం జరిగింది. పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద పంజాని మండల జనసేన అధ్యక్షుడు శివ,సోమశేఖర్, సుబ్రమణ్యం, పూల చైతన్య మోహన్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరు బజారు వీధిలో చోరీ



పలమనేరు ఏప్రిల్ 5( మనసులో మాట) : పలమనేరు పట్టణంలోని బజారు వీధిలో ఉన్న రామనాథం శెట్టి ప్రొవిజన్ స్టోర్ నందు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి షట్టర్ తాళాలు తీసివేసి గళ్ళ పెట్టిలోని లక్ష రూపాయలు వరకు నగదు దొంగలించకపోయినట్లు రామనాథం శెట్టి స్టోర్ యజమాని కార్తీక్ తెలిపారు. ఈ విషయాన్ని వారు పోలీసులకు తెలియజేయడం జరిగిందన్నారు. బజారు వీధిలో ఎప్పుడూ రెడీగా ఉండే ప్రాంతం కాబట్టి రాత్రి పూట గుర్తు తెలియని వ్యక్తులు సీసీ కెమెరాలలో నిల్వ ఉండే స్టోరేజ్ బాక్స్ ను కూడా దొంగలించకపోయినట్లు వారు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో సర్పంచ్ కు సన్మానం




పలమనేరు ఏప్రిల్ 5( మనసులో మాట):పలమనేరు నియోజకవర్గంలోని పెద్దపంజాణి మండలం శివాడి గ్రామానికి చెందిన గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం పంచాయతీ సర్పంచ్ లలితమ్మను ఘనంగా సన్మానించినట్లు గ్రామ సేవా సమితి అధ్యక్ష ,కార్యదర్శి రామ్మూర్తి, ధనంజయ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ....గ్రామపంచాయతీకి గతంలో ఎంతోమంది సర్పంచులు పనిచేశారని కానీ ప్రస్తుత సర్పంచ్ గా విధులు నిర్వహించి పదవి విరమణ చేస్తున్న లలితమ్మ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ప్రజలు ఏ నమ్మకముతో ఓటు వేసి గెలిపించారో అదే నమ్మకాన్ని నిలబెట్టుకొని నిరూపించారని కొనియాడారు. గడిచిన5 సంవత్సరాల కాలంలో పంచాయితీలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ నిర్మాణం, వీధిలైట్లు, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఏనాడు నిర్లక్ష్య వైఖరి అవలంబించలేదని పేర్కొన్నారు. ప్రజలు చేత ప్రజల కొరకు ఎన్నుకోబడే ప్రజా ప్రతినిధి అంటే లలితమ్మ లాగే ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో శివాడి గ్రామ పంచాయతీకి ఎన్నికయ్యే సర్పంచ్ లలితమ్మను ఆదర్శంగా తీసుకోని ప్రజలకు సేవ చేయాలని కోరారు. లలితమ్మ ప్రజలకు పంచాయితీ అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తించి శివాడి గ్రామ సేవా సమితి ప్రధాన కార్యాలయంలో ఆమెకు పట్టు శాలువ కప్పి ఘనంగా సన్మానించిన అనంతరం అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ సేవా సమితి ట్రెజరర్ కళ్యాణి, సభ్యులు ముని లక్ష్మమ్మ, శివ శంకర్ గ్రామ పెద్దలు ఆనంద్, ప్రభాకర్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
| | | | | |
|---|---|---|---|---|
| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

సోమవారం 06 ఏప్రిల్ 2026


# ఉమ్మడి ఏపీకి తిండిలేని సింగరేణి అన్నం పెట్టింది

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, ఏప్రిల్ 5(మనసులో మాట):** హైదరాబాద్‌లో సేవ్ సింగరేణి పేరుతో ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ బొగ్గు ప్రకృతి ఇచ్చిన వరం అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తినడానికి తిండిలేని సమయంలో సింగరేణి అన్నం పెట్టిందన్నారు. 'అండర్ గ్రౌండ్‌లో వంగి నడుస్తూ ఆక్సిజన్ సరిగా అందకపోయినా.. ఊపిరి తీసుకున్నపుడు లంగ్స్‌లో బొగ్గుచేరి ఎన్నో అవస్థలు పడుతూ కార్మికులు బొగ్గు తీస్తున్నారు. కార్మికులు సరైన రీతిలో సమయం ప్రకారం డ్యూటీ చేస్తున్నారు. మైనింగ్ అంటే తెలియని వారు అధికారంలో ఉన్నారు. నాడు తెలంగాణ వచ్చాక.. సుమారు 25వేల మందికి ఉద్యోగాలిచ్చారు. 'నియమ నిబంధనలను పక్కనపెట్టి వారికి ఉద్యోగాలెలా ఇచ్చారు, ఎందుకిచ్చారో ఎంక్వయిరీ చేస్తా'నని డిప్యూటీ సీఎం అనడం సరైంది కాదు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క సింగరేణి మీద చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. సింగరేణి జోలికొస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు' అని భట్టీని ఉద్దేశించి హెచ్చరించారు. సింగరేణి జోలికి వచ్చినవారు ఇప్పటివరకు ఎవరూ బాగుపడలేదని ఈ సందర్భంగా కవిత వ్యాఖ్యానించారు. 'మీ చేతకాని తనంతో వేల కోట్ల రూపాయలు నష్టం చేశారు. సింగరేణి కార్మికుల కోసం జాగృతి మరోసారి సమ్మెకు మద్దతు తెలుపుతుందని ఆమె భరోసానిచ్చారు.

# డ్రెస్ మార్చుకున్నంత ఈజీగా నేను పార్టీలు మారను

## బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్, ఏప్రిల్ 5(మనసులో మాట):** బట్టలు మార్చినంత ఈజీగా తాను పార్టీలు మారను అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కుండబద్దలు కొట్టారు. నేటీకి బిఆర్ఎస్ నుంచి తనను కేసీఆర్ మెడ పట్టి బయటకు గెంటేసి ఐదేళ్లు అవుతోందన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఈటల రాజేందర్ మాట్లాడుతూ తాను పార్టీ మారతానంటూ జరుగుతున్న ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. బిఆర్ఎస్ నిరంకుశ విధానాలు నచ్చకనే తాను బయటకు వచ్చానన్నారు. అదే విధంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి లాంటి నేతలు సైతం ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు. ఏ పార్టీలో అయినా పోటీ ఉంటుందని ఎంపీ ఈటల అన్నారు. తాను పదవుల కోసం పార్టీ మారే వ్యక్తిని కాదన్నారు. ఏదో ఆశించి పార్టీ మారినట్లు కొంత మంది తనపై ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ తప్పు అని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని ఈ సందర్భంగా ఈటల గుర్తు చేసుకున్నారు. రాజేంద్ర నీలాంటి ప్రోటెన్షియల్ ఉన్న లీడర్ తమ పార్టీలోకి రావాలని ఆయన ఆకాంక్షించారని చెప్పారు. పార్టీ మారే విధానంలో తాను చేసింది కరెక్ట్ అనుకోవడం లేదని ఎంపీ ఈటల అభిప్రాయపడ్డారు. కానీ అప్పటి పరిస్థితుల్లో పార్టీ మారక తప్పలేదని ఆయన పేర్కొన్నారు. తాను నిత్యం సోషల్ మీడియాలో ఉండే వ్యక్తిని కాదని, ప్రజలతో ఉండే మనిషినని చెప్పారు. పార్టీ నుంచి బయటకు పంపే క్రమంలో తనను తీవ్ర భయభ్రాంతులకు గురి చేశారని, వాటిని ఎప్పటికీ మరచిపోలేనని చెప్పారు. ఆనాడు కేసీఆర్ చేసిన నియంత పోకడలన్నీ సమాజానికి తెలిశాయన్నారు. మొత్తం వ్యవస్థను చేతిలో పెట్టుకొని తనను అత్యంత దారుణంగా అవమానించారని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కొత్తగా మళ్లీ తాను అదే బిఆర్ఎస్ లోకి వెళ్తాననే ప్రచారం సాగుతోందని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లాల్లో కొత్తగా జీవన్ రెడ్డి, తాను, బొడిగె శోభ తదితరులు బిఆర్ఎస్‌లోకి వెళతారనే పిచ్చి ప్రచారం సాగుతోందని ఎంపీ ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఇరవై ఏళ్ళ పాటు బిఆర్ఎస్‌లో ఉన్నానని, దీంతో సహజంగానే ఆ పార్టీలోని నేతలతో తనకు పరిచయాలు ఉంటాయని పేర్కొన్నారు. తన క్యారెక్టర్ మొత్తం ప్రజల వద్ద కించపరిచే ప్రయత్నం చేశారంటూ బిఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. తనను అభిమానించే చాలా మంది ఈటెల రాజేందర్ లాంటి లీడర్ బిఆర్ఎస్ లోకి వెళితే బాగుంటుందనే ఒక చర్చ సైతం సాగుతోందన్నారు. ఇలా అని తాను అనడం లేదని, కేవలం చర్చ మాత్రమేనని ఈ సందర్భంగా రాజేంద్ర క్లారిటీ ఇచ్చారు. ఈ చర్చను ఆపాల్సిన అవసరం, బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు మినహాయిస్తే మిగిలిన ఆరుగురు ఎంపీలు ఇకపై ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేలా పని చేస్తామని ఈటల పేర్కొన్నారు.

# మార్పు కోసం ఓటు.. కాంగ్రెస్‌తోనే భవిష్యత్తు..

- తెలంగాణ మోడల్‌నే కేరళంలో అమలు చేస్తాం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 5(మనసులో మాట):** కేరళంలో యూడిఎఫ్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మాదిరిగానే ప్రజలకు ఇచ్చే ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మావేలిక్కర అసెంబ్లీ నియోజకవర్గంలో యూడిఎఫ్ అభ్యర్థి ముతర రాజ్‌కు మద్దతుగా ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారెంటీలను పారదర్శకంగా, సమర్ధవంతంగా అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందని తెలిపారు. అదే విధంగా కేరళంలోకూడా యూడిఎఫ్ ప్రభుత్వం ఏర్పడితే ఐదు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కేరళంలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎల్‌డిఎఫ్ పాలన ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు. అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక రంగాల్లో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. "కేరళం ప్రజలు ఈసారి స్పష్టమైన మార్పు కోరుకుంటున్నారు. పది సంవత్సరాల అసమర్థ పాలనకు ముగింపు పలికి, అభివృద్ధి, పారదర్శక పాలన కోసం యూడిఎఫ్‌కు అధికారం అప్పగించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా విభజన రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విభేదాలు పెంచే బీజేపీకి కేరళంలో స్థానం లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం యూడిఎఫ్ మాత్రమేనని స్పష్టం చేశారు. "ఇది సాధారణ ఎన్నిక కాదు. కేరళం భవిష్యత్తును నిర్ణయించే ఎన్నిక. ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాన్ని గద్దె దించి, యూడిఎఫ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి ప్రచారానికి ప్రతిచోట ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.






# హైకోర్టు నూతన భవన సముదాయాల నిర్మాణాలను వచ్చేఏడాది పూర్తి చేస్తాం

- రాష్ట్రంలోని నగరాల్లో పట్టణాలలో మరో 49 కోర్టులు, నివాస భవనాల నిర్మాణాలను చేపడుతున్నాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- రాజేంద్రనగర్లో రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తో కలిసి శంకుస్థాపన చేసిన సీఎం

**హైదరాబాద్, ఏప్రిల్ 5(మనసులో మాట):** 2027 డిసెంబర్ నాటికి తెలంగాణ హైకోర్టు నూతన భవన సముదాయాల నిర్మాణాలను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైకోర్టు కొత్త భవన సముదాయ నిర్మాణంతో పాటు రాష్ట్రంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో 49 కోర్టులు, నివాస భవనాల నిర్మాణ ప్రాజెక్టులను కూడా చేపడుతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-×× నూతన భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి ఎస్ నరసింహ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎస్ వెంకటనారాయణ భట్టి, జస్టిస్ అలోక్ ఆరాధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ రితో పాటు ఇతర న్యాయ కోవిదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "2023 డిసెంబర్‌లో మా ప్రభుత్వం ఏర్పడినప్పుడు తీసుకున్న మొదటి నిర్ణయాల్లో హైకోర్టుకు కొత్త భవన సముదాయాన్ని నిర్మించాలన్న నిర్ణయం ఒకటి. అందుకోసం రాజేంద్రనగర్‌లో వంద ఎకరాలకు పైగా భూమిని కేటాయించాం. భవనాల కోసం జోన్-1లో ఇప్పటికే ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. జోన్-2లో నివాస భవనాలకు ఆదివారం శంకుస్థాపన చేసుకున్నాం. వీటి నిర్మాణాలను డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది" అని చెప్పారు. "న్యాయవ్యవస్థకు అత్యుత్తమ సౌకర్యాలు అందించడం కార్యనిర్వాహక విభాగం బాధ్యతగా భావిస్తున్నాం. ఇక్కడ నిర్మించబోయే భవనం దేశంలోనే అతిపెద్ద హైకోర్టు సముదాయాల్లో ఒకటిగా మాత్రమే కాకుండా, ఆధునికత, మౌలిక వసతుల పరంగా ఒక ప్రమాణంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు పరస్పర ఆధారపడి, గౌరవంతో పనిచేస్తాయి. సాధారణ పౌరుడు న్యాయం కోసం చివరగా ఆశ్రయించేది న్యాయస్థానాన్నే. అలాంటి న్యాయస్థానానికి కావలసిన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జీవితంలో నాకు లభించిన ఒక గొప్ప అవకాశంగా భావిస్తా" అని అన్నారు. "కొత్తగా నిర్మించే హైకోర్టు సమాజానికి, ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుంది. ఇది పేదలు, బలహీనులు న్యాయం కోసం వచ్చే వారికి వేదికగా నిలుస్తుంది. రాబోయే వంద సంవత్సరాల పాటు పేదలు, బలహీనులు, అణగారిన వర్గాలు న్యాయం కోసం ఈ మందిరానికి వస్తారు. దేశంలో ఒక దేవాలయం, మసీదు, చర్చి, గురుద్వారా నిర్మించడం గొప్ప విషయం. కానీ ఒక కోర్టు సముదాయం నిర్మించడమంటే, అందుకోసం ప్రత్యేకంగా ప్రాంగణం సృష్టించడమంటే, దీన్ని ప్రజలందరి కోసం నిర్మించే ఒక పవిత్ర ఆలయంగా భావిస్తా" అని ముఖ్యమంత్రి చెప్పారు. "ఇదొక ప్రత్యేకమైన సందర్భం. భారతదేశంలోని అగ్రశ్రేణి న్యాయ మేధావులతో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా ఉంది. ఇలాంటి సందర్భం చాలా అరుదుగా వస్తుంది. దేశంలోనే అతిపెద్ద హైకోర్టు భవన సముదాయమే కాకుండా అత్యున్నత ప్రమాణాలు, మౌలిక సదుపాయాలతో నిర్మిస్తున్నాం. ఈ భవన సముదాయం కేవలం నిర్మాణం కాదు. ఇది మా ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబం. అన్ని వ్యవస్థలు పరస్పర గౌరవంతో సహకారంతో పనిచేయాలని మేం విశ్వసిస్తాం. న్యాయవ్యవస్థ పట్ల మా ప్రభుత్వం అత్యున్నత గౌరవాన్ని ఇస్తుంది. ఇది హైదరాబాద్‌కు ఒక సుదినం. వచ్చే శతాబ్దం కోసం ఒక అద్భుతమైన భవనాన్ని, ప్రజా జీవితానికి ఒక కీలకమైన స్థంభాన్ని నిర్మించడానికి ఒక అడుగు వేస్తున్న సందర్భం. న్యాయకోవిదులందరితో కలిసి ఇక్కడ ఉండటం అదృష్టంగా భావిస్తున్నా" అని ముఖ్యమంత్రి అన్నారు.



# అణగారిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## సామాజిక సమానత్వానికి బాబూజీ స్ఫూర్తి

## సీఎం రేవంత్ రెడ్డి నివాళి



**హైదరాబాద్, ఏప్రిల్ 5(మనసులో మాట):** భారత మాజీ ఉప ప్రధానమంత్రి, గొప్ప స్వాతంత్ర్య సమ-రయోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడు దేశానికి చేసిన సేవలను సీఎం స్మరించుకున్నారు. అణగారిన వర్గాలు, కార్మికుల సంక్షేమం కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని రేవంత్ రెడ్డి కొనియాడారు. "సమాజంలో వేళ్లూనుకున్న కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా బాబూజీ మొక్కవోని దీక్షతో పోరాడారు. దళితుల హక్కుల కోసం, వారి సామాజిక సాధికారత కోసం ఆయన జీవితాంతం అంకితభావంతో పనిచేశారు" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను తెలంగాణ ప్రభుత్వం తు.చ. తప్పకుండా పాటిస్తుందని సీఎం స్పష్టం చేశారు. "ఆయన అందించిన స్ఫూర్తితోనే తెలంగాణలో సామాజిక న్యాయం దిశగా మా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అన్ని వర్గాల మేలు కోసం, ముఖ్యంగా వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది" అని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొని బాబూజీ సేవలను స్మరించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# సిద్దిపేటలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

## నివాళులర్పించిన కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట, ఏప్రిల్ 5 (మనసులో మాట):** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజీఆర్ చౌరస్తా వద్ద డా. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దళిత సంఘాల నాయకులతో కలిసి ఆమె జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ.. బాబూ జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం విశిష్ట సేవలు అందించి, సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. "ఒక నాయకుడు ఉన్నత స్థాయికి ఎదగాలంటే అనేక సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం ఉండాలి. కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో వివక్ష లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలి" అని ఆమె ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి డా. బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషిని కూడా కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. మహిళల సాధికారత, సామాజిక సమానత్వం కోసం రిజర్వేషన్ విధానాన్ని అమలు చేసిన ఘనత ఆయనదేనని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి నిధుల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని ఆమె వెల్లడించారు. జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని బీజీఆర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీఆర్ఓ నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్డీఓ సదానందం, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి హమీద్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు బొమ్మల యాదగిరి, బైరి రాజేశం, ఎర్ర మహేందర్, లింగంపల్లి శ్రీనివాస్, బయ్యారం ఇస్తారి, పరశురాములు, డి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ ఉచిత శిక్షణకు స్పందన




**వరంగల్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** గంట రవికుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం శివనగర్ లోని రామాలయ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పై విద్యార్థుల్లో అపోహలు, అనుమానాలు నివృత్తి చేసేందుకు ఉచిత అవగాహన సదస్సుకు అనూహ్య స్పందన లభించింది. నూతన టెక్నాలజీ అయిన ఏఐపై జరిగిన సదస్సుకు వందలాది మంది విద్యార్థులు, యువత పాల్గొన్నారు. నిరుద్యోగులు కాలానుగుణంగా మారుతున్న టెక్నాలజీని అందించాలనే ఉద్దేశంతో ఏఐ కెరీర్స్, కంప్యూటర్ విజన్, ఐటి రోడ్ మ్యాప్, కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సును ఫౌండేషన్ ఉచితంగా నిర్వహించింది. ఏఐ రంగ నిపుణులు పునిత్ శర్మ, రంజిత్ చిన్నపల్లి, బండి ప్రవీన్‌కుమార్‌లు ఏఐ రంగంలో వస్తున్న మార్పులు, అవకాశాలను వివరించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండగా, తాజాగా సాంకేతికపై నైపుణ్యం కల్పించేందుకు ఈ సదస్సులు నిర్వహించినట్టు పేర్కొంది. వరంగల్ యువతకు, విద్యార్థుల కోసం కంప్యూటర్ విద్యను అందిస్తున్న గంట రవికుమార్, వస్తున్న నూతన టెక్నాలజీని సైతం ఇక్కడి యువత విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా, ఏఐ టెక్నాలజీని అందించి విద్యార్థుల నైపుణ్యానికి దోహదపడాలనే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహించి రానున్న రోజులలో ఉద్యోగ అవకాశాల్లో కూడా మెరుగైన ప్రదర్శన, విద్యార్థులు అందించేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ గంట రవికుమార్, ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు బంగారు అవకాశం

**రాయపోల్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం అవుతున్నాయి. ఈ క్రమంలో ఎస్. రష్మి పెరుమాళ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రారంభమైన "సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర మెగా జాబ్ మేళా"పై మండల కేంద్రం రాయపోల్ తో పాటు మండల కేంద్రం దౌల్తాబాద్ లో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాయపోల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మానస, దౌల్తాబాద్ పోలీస్ సబ్ఇన్‌స్పెక్టర్ జి. అరుణ్ కుమార్ లు సిబ్బందితో కలిసి "BUILDING CAREERS, SECURING FUTURES" (కెరీర్‌లను నిర్మించడం -- భవిష్యత్తును సురక్షితం చేయడం) అనే ఆకర్షణీయమైన ఇతివృత్తంతో యువతకు ఉద్యోగ అవకాశాలపై విపులంగా వివరించారు. మండలంలోని నిరుద్యోగ యువత ఈ అరుదైన అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జాబ్ మేళాకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా ఉచితమని, అర్హతల ఆధారంగా పలు సంస్థల్లో ఖాళీల భర్తీ జరుగుతుందని తెలిపారు. అదనంగా, నమోదు విధానం, ఎంపిక ప్రక్రియ, అవసరమైన అర్హతలు వంటి కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి మార్గాలు విస్తరిస్తాయని పేర్కొన్నారు.

# జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ, ఏప్రిల్ 5 (మనసులో మాట):** హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాకారం చేసేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన పార్లమెంట్‌లో దళితుల సమస్యలపై నిరంతరం గళమెత్తి, సుమారు 34 ఏళ్లపాటు ఉప ప్రధానిగా, కేబినెట్ మంత్రిగా సేవలందించిన మహానేత అని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తదితరులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ రూపొందించిన 2025-26 వార్షిక ఎస్సీ ప్రణాళికను ఆవిష్కరించారు. ఎంపీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమారి లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. హనుమకొండలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమిపూజ చేయడం సంతోషకరమని, వచ్చే ఏడాది విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతిని మరింత ఘనంగా నిర్వహిద్దామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థుల మధ్య ఉన్న అసమానతలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. దళిత, ప్రజా సంఘాల నాయకులు ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల పరిస్థితులను పరిశీలించి మెరుగుదలకు కృషి చేయాలని సూచించారు. అసైన్డ్ భూముల విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరాదని హెచ్చరించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ చేయడం తనకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, సాధారణ కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను అధిగమించి ఉప ప్రధానిగా ఎదిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దాదాపు 30 సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యునిగా, రక్షణ, వ్యవసాయ తదితర శాఖల మంత్రిగా దేశానికి విశిష్ట సేవలందించినట్లు గుర్తుచేశారు. దళితుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యపాల్ రెడ్డి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఎస్సీ వెల్ఫేర్ డీడీ నిర్మల, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కొంగర జగన్మోహన్, వివిధ సంఘాల ప్రతినిధులు బండారి సురేందర్, మంద కుమార్, అంకెశ్వరపు రామచంద్రారావు, పుట్ట రవి, చుంచు రాజేందర్, , బోడ డిన్న, కన్నం సునీల్, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ మార్గంలో నడవాలి

- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపు





**వికారాబాద్, ఏప్రెల్, 5 (మనసులో మాట):** ఆదివారం వికారాబాద్ పట్టణంలో జరిగిన స్వాతంత్ర్య సమరయోధులు, దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొని స్పీకర్ మాట్లాడుతూ...సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధులు, సంఘ సంస్కర్త, దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ కేంద్రంలో వివిధ శాఖల మంత్రిగా, ఉప ప్రధానిగా సుదీర్ఘ కాలం దేశానికి సేవలు చేశారని ఆయన తెలిపారు. స్వాతంత్రోద్యమం సందర్భంగా క్విట్ ఇండియా, సత్యాగ్రహం తదితర కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని జైలుకు వెళ్లారని, 1935లో అంటరానితనం పారదోలేందుకు, ప్రజలందరికి సమానత్వం కోసం "ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్"అనే సంస్థ ఏర్పాటులో బాబు జగ్జీవన్ రామ్ ప్రముఖ పాత్ర పోషించారని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలిసి సామాజిక న్యాయం కోసం తన వంతు కృషి చేశారని తద్వారా రాజ్యాంగ ఫలాలు దేశంలోని అట్టడుగు వర్గాలకు అందడంలో ఆయన భూమిక పోషించారని తెలిపారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా సేనలను నడిపించి బంగ్లాదేశ్ ఏర్పాటులో ఆయన కీలకపాత్ర పోషించారని స్పీకర్ తెలిపారు. 1974 లో ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో "హరిత విప్లవం" తీసుకురావడంలో బాబు జగజ్జీవన్ రామ్ క్రియాశీలక పాత్ర అని చెప్పారు. సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడని ఆయన చూపించిన సమానత్వం, సామాజిక న్యాయం అవకాశాల సమాన పంపిణీకి దారితీసిందని ఆయన అన్నారు. దేశ నిర్మాణంలో ముఖ్యంగా వ్యవసాయం, కార్మిక రంగాల అభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయం సభాపతి కొనియాడారు. బాబు జగజ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుని వారి జయంతిని సమానత్వ దినోత్సవంగా ప్రతి ఏటా ఏప్రిల్ 5 వ తేదీన దేశ వ్యాప్తంగా జరుపుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలు, కులాల వారికి సమానంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుంది. కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన అన్ని వర్గాలకు అందిస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడి గ్యాస్ సిలెండర్, ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణి ఇవన్ని కూడా అన్ని వర్గాలకు సమంగా అందుతున్నాయి. అదేవిధంగా బిసి లకు 42 శాతం వరకు రిజర్వేషన్ల పెంపు నిర్ణయం, దేశంలోనే మొదటగా ఎస్సీ ల వర్గీకరణ కూడా తెలంగాణ రాష్ట్రంలోనే జరిగిందని ఆయన తెలిపారు. పేదల పిల్లలు చదువుకునే ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉదయం అల్పాహారం, మద్యాహ్నం భోజనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. పదేళ్ళ తరువాత బడుగు బలహీన వర్గాల పిల్లలు ఆశ్రయం పొందే ప్రభుత్వ హాస్టల్ లలో కాస్మోటిక్ చార్జీలను 200 శాతం, డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని స్పీకర్ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ....జ్ఞానాన్ని పెంపొందిచేందుకు వీలుగా స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలంటే విద్య ద్వారానే సాధ్యమని దీనిపై ఎక్కువ శ్రద్ధ చూపాలని కలెక్టర్ తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడమే కాకుండా స్వతంత్ర భారత రాజకీయాల్లో ఎన్నో ఉన్నత పదవుల్లో ఉండి హరిత విప్లవ ఉద్యమం, ఇండియా పాకిస్థాన్ యుద్ధ సమయం ప్రధాన పాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ... ప్రజలందరికీ సమాన అవకాశాలు కలగాలని ఎంతో మంది మహనీయులు కృషి చేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర పోరాటాలలో పాల్గొనమే కాకుండా ప్రత్యక్షంగా ప్రజల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహా వ్యక్తిగా ఆమె కొనియాడారు. పోలీస్ శాఖ పరంగా నిస్వార్ధంగా ప్రజలందరికీ సేవలు చేస్తామని ఆమె అన్నారు. ముందుగా బిజేఆర్ చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్పీకర్ ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా, ఎమ్మెల్యే యాదయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జయంతి ఉత్సవాల్లో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య , వైస్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఎస్సీడి డబ్ల్యూఓ జైపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి రామచంద్రయ్య, పుష్పా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలో పారదర్శకత

## మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** మెదక్ జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సాగుతోందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పత్తి నగర్ ప్రాంతంలో గల షాప్ నెంబర్-04 చౌక ధరల దుకాణాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, బియ్యం తూకాలను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్ సరుకులను లబ్ధిదారులకు ఒకేసారి పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. "ప్రజలు ఎలాంటి వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మవద్దు. ఎటువంటి గందరగోళానికి లోనుకాకుండా ఈ నెల 30వ తేదీ వరకు తమకు కేటాయించిన మూడు నెలల సరుకులను ప్రశాంతంగా పొందవచ్చు" అని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న 520 రేషన్ దుకాణాల్లో పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. తనిఖీ సమయంలో కలెక్టర్ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, సరుకుల నాణ్యత మరియు తూకాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తూకాల్లో ఎటువంటి తప్పులు జరగకుండా చూడాలని, లబ్ధిదారులు ఫిర్యాదు చేస్తే తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పిడిఎస్ ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో చౌక ధరల దుకాణాల పనితీరు ఆదర్శంగా ఉందని, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, పౌరసరఫరాల ఇన్‌స్పెక్టర్ నరసింహులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లై సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 60ఏళ్లు పైబడిన మహిళలకు సువర్ణావకాశం

- ప్రత్యేక పొదుపు సంఘాలతో ఆర్థిక భద్రతకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్, ఏప్రిల్ 5(మనసులో మాట):** తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత దిశగా మరో ముఖ్యమైన అడుగు పడబోతోంది. రాష్ట్రంలో 60 ఏళ్లు పైబడిన మహిళల కోసం ప్రత్యేకంగా పొదుపు సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల మంత్రి సీతక్క తెలిపారు. ఇప్పటికే 60 ఏళ్ల లోపు మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో, ఇప్పుడు వృద్ధ మహిళలకు కూడా అదే విధంగా ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రత్యేక పొదుపు సంఘాల ద్వారా వృద్ధ మహిళలు చిన్న మొత్తాల్లో పొదుపు చేసి, అవసరమైనప్పుడు తక్కువ వడ్డీతో రుణాలు పొందే అవకాశాన్ని కల్పించనున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు పొందడంతో పాటు, ఆర్థికంగా మరింత బలపడే అవకాశం ఉంది. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా రెండు లక్షల మందికి పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రక్రియలో పారదర్శకతను పాటిస్తూ, ఒకేసారి రెండు పింఛన్లు పొందుతున్నవారిని మరియు మరణించిన వారి పేర్లను జాబితా నుంచి తొలగిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు, వారికి ఆర్థిక భద్రత మరియు సామాజిక గౌరవం పెరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు...

# గురుకుల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 'డెడ్‌లైన్'

- ఈనెల 23తో ముగియనున్న సేవలు
- విధుల నుంచి తప్పుకోవాలని మైనార్టీ సొసైటీ స్పష్టీకరణ
- ఆందోళనలో 12 వేల మందికి పైగా సిబ్బంది



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** తెలంగాణలోని మైనార్టీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. విద్యా సంవత్సరం ముగియడంతో వారి సేవలను నిలిపివేస్తున్నట్లు సొసైటీ స్పష్టం చేస్తూ డెడ్‌లైన్ విధించింది. ఈ మేరకు గురుకుల పాఠశాలల్లో పనిచేసే ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఈ నెల 23వ తేదీనే చివరి పనిదినంగా ప్రకటిస్తూ, ఆ మరుసటి రోజు నుంచి విధులకు రావొద్దని ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. మైనార్టీ జూనియర్ కాలేజీల్లో పనిచేసే సిబ్బందిని ఇప్పటికే మార్చి 31 నుంచే విధుల నుంచి తొలగించారు. ఇప్పుడు పాఠశాలల వంతు వచ్చింది. తాజా ఆదేశాలతో దాదాపు 2,250 మంది ఉద్యోగులు ఉపాధి కోల్పోనున్నారు. వీరికి కేవలం ఈనెల 23వ తేదీ వరకు మాత్రమే వేతనాలు చెల్లిస్తారు. ఆ తర్వాత వారి సర్వీసు కొనసాగింపుపై ఎటువంటి స్పష్టత లేకపోవడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది.

### మొత్తం 12 వేల మందిపై ప్రభావం

కేవలం మైనార్టీ గురుకులాలే కాకుండా.. సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల సొసైటీల పరిధిలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ గురుకులాల్లో దాదాపు 12 వేల మందికి పైగా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో బోధన, బోధనేతర విధులు నిర్వహిస్తున్నారు. వీరిందరి సేవలకు ఈనెల 23తో బ్రేక్ పడనుంది.

### ఉద్యోగ భద్రత ఏది?

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఏడాదిలో కేవలం 10 నెలల వేతనాలు మాత్రమే చెల్లిస్తుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వేసవి సెలవుల్లో జీవనోపాధి కోసం వీరు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. 12 నెలల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పలుమార్లు విన్నవించినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని ఉద్యోగ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. "రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నా మాకు కనీస భద్రత లేదు. 10 నెలలు ఇక్కడ పనిచేసి, మిగిలిన రెండు నెలలు మేమెక్కడ పని చేయాలి? ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రక్షణ కల్పించాలి." అని రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పులి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో కీలక సేవలు అందిస్తున్న వేలాది మందిని అర్ధాంతరంగా విధుల్లోంచి తొలగించడం వారి కుటుంబాలను రోడ్డున పడేయడమేనని బాధితులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ మట్టి బిడ్డల రుణం తీర్చుకుంటా

- 'పీపుల్స్ మార్చ్' మూడేళ్ల వేళ భట్టి విక్రమార్క భావోద్వేగం
- ఆదిలాబాద్ అడవుల నుంచి ఖమ్మం గడ్డ వరకు 1,364 కి.మీ. ప్రయాణం
- పాదయాత్రే ప్రజా ప్రభుత్వానికి పునాది



**హైదరాబాద్, ఏప్రిల్ 5(మనసులో మాట):** తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర ప్రజలకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 16, 2023న ప్రారంభమైన ఈ సుదీర్ఘ ప్రయాణం తన జీవితంలో ఒక మహాయజ్ఞమని, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం నాడు వేసిన అడుగులే నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు బాటలు వేశాయని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ఒక ప్రకటన విడుదల చేస్తూ.. "సరిగ్గా మూడేళ్ల క్రితం మండుతున్న ఎండలను లెక్కచేయకుండా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పీపుల్స్ మార్చ్‌కు శ్రీకారం చుట్టాను. అదిలాబాద్ అడవుల నుంచి ఖమ్మం గడ్డ వరకు సాగిన ఆ 1,364 కిలోమీటర్ల ప్రయాణం నా జీవితంలో మర్చిపోలేని అనుభూతి. పాదాలకు బొబ్బలు ఎక్కినా, శరీరం అలసిపోయినా నన్ను ముందుకు నడిపించింది తెలంగాణ ప్రజల ఆత్మీయత మాత్రమే" అని పేర్కొన్నారు.

### నాయకుల సహకారం - ప్రజా సంకల్పం

పాదయాత్ర సమయంలో తనకు వెన్నుదన్నుగా నిలిచిన పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ మాణిక్ రావు ఠాకూర్, క్యాబినెట్ సహచరులు మరియు సీనియర్ కాంగ్రెస్ నేతలందరికీ భట్టి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు శ్రమించి ఈ యాత్రను ఒక ప్రజా ఉద్యమంగా మార్చారని, అదే నేడు పేదవాడి కళ్లల్లో ఆనందం చూసే స్థాయికి మనల్ని చేర్చిందని కొనియాడారు.

### లక్ష్యం ఒక్కటే.. ప్రజా సేవ

నాడు పాదయాత్రలో తాను కళ్లారా చూసిన కష్టాలను, తన డైరీలో రాసుకున్న సమస్యలను పరిష్కరించడమే తన ఏకైక లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. "మన వనరులు మనకే దక్కాలి, మన ఆదాయం మన పేదలకే చేరాలి. తెలంగాణను ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతూనే, అట్టడుగున ఉన్న ప్రతి మనిషికి సంక్షేమ ఫలాలు అందించడమే ఈ ప్రభుత్వ ధ్యేయం. ప్రజా సేవలో నా ఆఖరి శ్వాస వరకు మీ వెంటే ఉంటాను" అని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. పల్లె పల్లెనా తల్లులు పెట్టిన గోరుముద్దలు, రైతన్నల కరచాలనం, నిరుద్యోగ బిడ్డల ఆశలు తనలో నిరంతరం సేవా కాంక్షను రగిలిస్తూనే ఉంటాయని ఆయన ఈ సందర్భంగా ఆవేదనతో కూడిన ఆనందాన్ని వ్యక్తం చేశారు.






# జూబ్లీహిల్స్ సొసైటీ ఎన్నికలు రద్దు

### హైకోర్టు సంచలన తీర్పు

### బీఆర్ నాయుడు వర్గానికి చుక్కెదురు

### నిబంధనల ఉల్లంఘనపై ధ్వజమెత్తిన ధర్మాసనం

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** ప్రతిష్ఠాత్మకమైన జూబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల ప్రక్రియపై తెలంగాణ హైకోర్టు ఆదివారం కీలక తీర్పు వెలువరించింది. ఈ నెలలో జరగాల్సిన ఎన్నికలను పూర్తిగా రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత పాలక వర్గం, ముఖ్యంగా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కుమారుడు రవీందర్ అధ్యక్షతన ఉన్న కమిటీ వ్యవహారశైలిని కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఈ తీర్పు బీఆర్ నాయుడు వర్గానికి రాజకీయంగా, నైతికంగా పెద్ద ఎదురుదెబ్బగా పరిణమించింది. ఎన్నికల నిర్వహణలో పాలక వర్గం నిబంధనలను తుంగలో తొక్కిందని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితా రూపకల్పన నుంచి సభ్యత్వాల రద్దు వరకు ప్రతి దశలోనూ తీవ్ర అవకతవకలు జరిగాయని ధర్మాసనం నిర్ధారించింది. "సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించడం, అధికార దుర్వినియోగానికి పాల్పడటం వంటివి స్పష్టంగా కనిపిస్తున్నాయి. వందలాది మంది పాత సభ్యులను ఏకపక్షంగా అనర్హులుగా ప్రకటించడం కేవలం సాంకేతిక లోపం కాదు, ఉద్దేశపూర్వకమైన ఉల్లంఘన" అని కోర్టు అభిప్రాయపడింది. న్యాయస్థానం స్టే ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ, రికార్డులను తారుమారు చేసి 271 మంది కొత్త సభ్యులను వెనక తేదీలతో ఓటర్ల జాబితాలో చేర్చడంపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అక్టోబర్ 24, 2024 తర్వాత సభ్యులుగా చేరిన వారిని ఎన్నికల ప్రక్రియలో చేర్చకూడదని గతంలోనే ఆదేశాలు ఉన్నప్పటికీ, అధికారులపై ఒత్తిడి తెచ్చి జాబితాలో మార్పులు చేయడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనివల్ల అసలైన సభ్యుల హక్కులకు భంగం వాటిల్లిందని పేర్కొంది. తెలంగాణ సహకార సంఘాల చట్టం, 1964లోని సెక్షన్ 21(3) మరియు రూల్ 22 ప్రకారం ఎన్నికల ప్రక్రియ సాగలేదని కోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుత కమిటీ తన పట్టును నిలుపుకోవడానికి చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నించిందని, ఈ లోపభూయిష్టమైన చర్యల వల్ల మొత్తం ఎన్నికల ప్రక్రియే 'కలుషితం' అయిందని కోర్టు అభివర్ణించింది. అందుకే ఈ ఎన్నికలను కొనసాగించడం భావ్యం కాదని రద్దు చేసింది. తాజా ఉత్తర్వులతో ప్రస్తుతం జరగాల్సిన ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. త్వరలో కొత్తగా, పారదర్శకమైన పద్ధతిలో ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని సహకార శాఖకు కోర్టు దిశానిర్దేశం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం మరియు నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే వారికి ఈ తీర్పు ఒక గట్టి హెచ్చరికగా నిలుస్తుందని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో ముగిసిన జాతీయ స్థాయి టెక్ ఛాలెంజ్

### 15 బృందాలకు నగదు బహుమతులు

### 36 గంటల పాటు కొనసాగిన హ్యాకథాన్

### 85 విద్యాసంస్థల నుంచి 900 మంది విద్యార్థుల భాగస్వామ్యం



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** యువ ఆవిష్కర్తలు మరియు భవిష్యత్తు సాంకేతిక నిపుణులను ప్రోత్సహించడంలో భాగంగా బ్రెయినో విజాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ సహకారంతో నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక సవాల్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమం కోసం దేశవ్యాప్తంగా 1,200కు పైగా దరఖాస్తులు రాగా, వివిధ వడపోతల అనంతరం 85 విద్యాసంస్థలకు చెందిన 300 బృందాలను (మొత్తం 900 మంది విద్యార్థులు) తుది పోటీలకు ఎంపిక చేశారు. గణేష్ నాగు దొడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేలా ఈ వేదికను రూపొందించారు.

### 36 గంటల నిరంతర ఆవిష్కరణలు

సుమారు 36 గంటలకు పైగా నిర్విరామంగా కొనసాగిన ఈ హ్యాకథాన్‌లో విద్యార్థులు కృత్రిమ మేధస్సు (ఏఐ), వెబ్ డెవలప్‌మెంట్, డేటా అనలిటిక్స్ మరియు సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక రంగాలపై ప్రాజెక్టులను రూపొందించారు. ప్రముఖ ఐటీ సంస్థలకు చెందిన 32 మంది నిపుణులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థుల ప్రతిభను అంచనా వేశారు. ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన డీటీ కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు వాస్తవ ప్రపంచ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను చూపడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 15 బృందాలకు మొత్తం రూ. 75,000 నగదు బహుమతులను అందజేశారు. పాల్గొన్న విద్యార్థులందరికీ జాతీయ స్థాయి ధృవపత్రాలతో పాటు ఇంటర్న్‌షిప్ మరియు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, వారిని గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సంస్థ ప్రతినిధి గణేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అరవింద్, శివప్రసాద్ చెబోలు మరియు జేఎన్‌టీయూహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సిపిఎం రాష్ట్ర యువ కార్యకర్తల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి.. సహకరించండి

- సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



**ఎల్బీనగర్, ఏప్రిల్ 5 ( మనసులో మాట):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) యువ కార్యకర్తల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం మే నెల 9,10,11 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ లో నిర్వహించే సమ్మేళనానికి హార్దికంగా, ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మనసురాబాద్ లోని సహారా ఎస్టేట్ చెరుపల్లి సీతారాములు నివాసం లో ప్రసాద్ కు రసీదు అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ నేటి పాలకులు 33 శాతం ఉన్న పన్నును 25 శాతానికి తగ్గించి, కార్పోరేట్ శక్తులకు స్వర్గం – సామాన్య ప్రజలకు నరకం అనే పద్ధతిలో పాలకవర్గాలు వ్యవహరిస్తున్నాయని, కార్పోరేట్ శక్తులకు 55 లక్షల కోట్లు ముట్టజెప్పింది. సెస్ ద్వారా, జీఎస్టీ పేరుతో డీజిల్ పెట్రోల్ గ్యాస్ నిత్యవసర సరుకులపై అధిక భారాలు మోపుతుందని, ప్రభుత్వం రైతాంగం సంక్షోభం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రైతులని బలి చేస్తుందని అన్నారు. నేడు నిరుద్యోగ సంక్షోభం తీవ్ర రూపం దాల్చి, భగ్నమైన యువత స్వప్నాలు దిగజారుతున్నాయి. వేతనాల కుదింపుతో ఆధునిక బానిసత్వంలో కార్మికులు ఉన్నారు. భారతదేశాన్ని కొల్లగొడుతున్న కార్పొరేట్లతో ఆదాని, మోడీ ల బంధం బలపడిందని అన్నారు. అంతులేని అవినీతి విస్తరించిన మాఫియా, తదితర సమస్యలపై నిరంతరం ప్రజలను ఐక్యం చేస్తూ సిపిఎం పార్టీ పోరాడుతుందని పోరాడుతుందని తెలియజేశారు. సిపిఎం. రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్ లు మాట్లాడుతూ నేడు జిల్లాలో డిండి, శివన్న గూడెం ప్రాజెక్టుల నిర్మాణానికి నిధుల కేటాయింపు కోసం విద్య, వైద్యం, ఇండ్ల స్థలాల సమస్యలపై సిపిఎం రాజీలేని పోరాటం చేస్తూ పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కందుకూరి ఇళ్ల స్థలాలు, అనాధపురం సీలింగ్ భూములు, చేవెళ్ల, మంచాల డబుల్ బెడ్ రూములు, రంగాపూర్ పోడు భూములు కాపాడాలని, సీలింగ్ భూములు, గ్రీన్ఫీల్డ్ రోడ్డు ఫార్మాసిటీ భూములు కోల్పోతున్న రైతుల కోసం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ పోరాటాలు ఉధృతం చేస్తున్నామని ఈ పోరాటాల జయప్రదం కొరకు ప్రజలు, యువ కార్యకర్తల సమ్మేళనం జయప్రదం కొరకు విరివిగా విరాళాలు ఇచ్చి హార్దిక, ఆర్థికంగా, సహకరించి యువ కార్యకర్తల సమ్మేళనాన్ని జయప్రదానికి తోడుపడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ నరసింహ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీసర నర్సిరెడ్డి, జంగయ్య, సహారా ఎస్టేట్ అధ్యక్ష, కార్యదర్శులు జానీ బాయ్, నోముల సుదర్శన్ రెడ్డి, సిపిఎం సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, ఆలేటి ఎల్లయ్య, ఎం వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల సిపిఐ పార్టీకి చేయూతనివ్వండి

- ఇంటింటి సీపీఐ కార్యక్రమంలో పిలుపునిచ్చిన
- ఆందోజు రవీంద్ర చారి, సామిడి శేఖర్ రెడ్డి




**ఎల్బీనగర్, ఏప్రిల్ 05 ( మనసులో మాట):** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మన్సూరాబాద్ డివిజన్‌లో 'పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి' అనే నినాదంతో 'ఇంటింటి సీపీఐ' కార్యక్రమాన్ని ఆదివారం డివిజన్ కార్యదర్శి కందుల సుధాకర్ ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, ప్రజల నుండి విరాళాలు సేకరించి, కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూరేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాలకు, పోరాటాలకు ఎప్పుడూ ప్రజా విరాళాలే మూలధనమని వారు గుర్తుచేశారు. ప్రజల మద్దతుతోనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని, తద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత బలంగా పోరాడుతుందని వారు స్పష్టం చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఏప్రిల్ 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు అన్ని డివిజన్ లలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుస్తామని వారు తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 7వ తేదీన హైకోర్టు కాలనీ డివిజన్‌లో, 9వ తేదీన లెక్చరర్స్ కాలనీ డివిజన్‌లో పర్యటిస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి సుజాత, మమత, పద్మ, స్వప్న, జ్యోతి, కృష్ణలీల, గంగాధర్, శ్రీను, గడ్డపాటి యాదయ్య, కట్టి పార్వతి, సుమలత, భద్రమ్మ, విక్రం, సీపీఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు మాకొద్దు రాజ్యాధికారమే మాకు ముద్దు

- బీసీ సంఘాలు సంఘటితమై పాలకులమవుదాం
- బీసీ ఆత్మ గర్జన సభలో పలువురు నేతలు



**ఎల్బీనగర్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** ఎల్బీనగర్ పరిధి లోని చింతలకుంట ప్రలవి గార్డెన్స్ లో బీసీ ఆత్మ గర్జన సభ ను బీసీ రాజ్యాధికార వేదిక ఆధ్వర్యంలో ఆర్ జివి మీడియా సౌజన్యంతో ఐతగోని రాఘవేంద్ర గౌడ్ అధ్యక్షతన సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభ కు ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు, బి సి ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్య, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు మాజీ ఐఏఎస్ చిరంజీవులు తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త 70 సంవత్సరాలకు క్రితం మన తెలంగాణలో భూమికోసం, భుక్తి కోసం సాయుధ పోరాటాలు చేశామని, నేడు నీళ్లు, నిధులు, నియామకాల కోసం, విద్యా, ఉద్యోగం, వైద్యం కోసం నేడు తెలంగాణ ఉద్యమాన్ని చేశాం కానీ అధికారం గద్దల్లా తన్నుకొని పోయారు అగ్రవర్ణాల నాయకులు. మా బీసీలకు రిజర్వేషన్లు కావాలని, జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 47% ఇవ్వడానికి ఎన్నో అడ్డంకులు తెచ్చారు. మీరిచ్చే రిజర్వేషన్లు, సబ్ ప్లాన్లు, మాకొద్దు రాజ్యాధికారమే ముద్దు అదే మా నినాదం అని గొంతు ఎత్తి చాటారు. పాలకులు మా శత్రువులు, అధిక సంఖ్యలో ఉన్నవారు అధికారంలో ఉండాలి కానీ, స్వల్ప సంఖ్యలో ఉన్న ఉగ్రవర్ణాల చేతులలో రాజకీయ పార్టీలు, రాజ్యాధికారం ఉన్నది అని వారు అన్నారు. ఇకనుండి మా బీసీ బిడ్డలకే ఓట్లు వేసుకుంటాం, బీసీలను ఓటు బ్యాంక్ గా మారుస్తాం, బీసీ రాజ్యాధికారమే ధ్యేయంగా, ప్రతి బీసీ బిడ్డ సైనికునిగా పని చేస్తామని వారు పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యను పెంచి పోషిస్తున్న, అధికార అగ్రవర్ణాలు విద్య, వైద్యాన్ని వారి చేతుల్లోకి తీసుకొని నిర్వీర్యం చేశారని వారు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి, ప్రభుత్వ విద్య, వైద్యాన్ని బలోపేతం చేయాలని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పాలకుల (పెద్దలు) రూపంలో ఉన్న గద్దలు, ప్రభుత్వ విద్యను అంతం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మన బీసీ లందరూ ఒకటై ఓటు వజ్రా ఆయుధాన్ని ప్రయోగించి, రాజ్యాధికారం అని పీఠాన్ని అధిరోహించి బీసీలకు న్యాయం చేయాలని వారు కోరారు. మనకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ, దేశంలో ఎక్కువ జనాభా కలిగిన ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం ఎంతో విచారకరమని వారు అన్నారు. బీసీ లందరూ ఐక్యమత్యంతో బావ వ్యాప్తి సోషల్ మీడియా ద్వారా విపరీతంగా జరగాలని, బీసీ సంఘాలను సంఘటితం చేసి, బీసీ ఉద్యమానికి రాజకీయ త్యాగాలు చేయాలని వారు వివిధ రాజకీయ పార్టీలో ఉన్న ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, గుజ్జ సత్యం, మన ఆలోచన సమితి అధ్యక్షుడు కటకం నర్సింగరావు, ఎర్రమాద వెంకన్న నేత, పల్లె రవికుమార్ గౌడ్, కాచం సత్యనారాయణ, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, గొపా అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న గౌడ్, సుప్రజా హాస్పిటల్ ఎండి సిగ విజయ్ గౌడ్, డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, అరుణోదయ సాంస్కృతిక నిర్మల, పాలకూరి అశోక్, ఈశ్వరమ్మ యాదవ్, వేములయ్య గౌడ్, రామకోటి, కే వి గౌడ్, పిడికిలి రాజు, గజ్జె శ్రీనివాస్ గౌడ్, రామకోటి, చామకూర రాజు, మనోహర్, డాక్టర్ విజయ రాణి, మేనం శ్యామ్, తల్వార్ తాత, మహేష్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయానికి అంకితమైన మహానేత జగ్జీవన్ రామ్

## జక్కిడి రఘువీర్ రెడ్డి

**ఎల్బీనగర్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** స్వాతంత్ర సమరయోధుడు, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ రింగ్ రోడ్డులో ఆయన విగ్రహానికి జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, సేవామార్గం మన అందరికీ స్ఫూర్తిదాయకంఅని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలగాలనే ఆయన ఆశయం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోందని, అలాంటి మహానుభావుని స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనలో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆడాల రమేష్, నరసింహా, యాదగిరి, జయంత్, రాములు, నర్సయ్య, నవీన్, సతీష్, వరుణ్ గౌడ్, సాయిగౌడ్, మణికంట, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత సోదరులతో కలిసి జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన కళ్లెం



**ఎల్బీనగర్, ఏప్రిల్ 5 ( మనసులో మాట) :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, దళిత సోదరులతో కలిసి హయత్ నగర్ లోని బస్టాండ్ వద్ద వారి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ "డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని వారు కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేసిన మహానుభావుడు జగ్జీవన్ అని అన్నారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం గా ని లుస్తాయని వారు తెలియజేశారు. మనమంతా ఆయన చూపిన దారిలో నడుస్తూ సమానత్వ, సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, దళిత నాయకులు ఎర్ర రవీందర్, పారంద స్వామి, హయత్ నగర్ మాదిగ సంఘం అధ్యక్షులు చింతపట్ల బాబు, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, బీజేపీ నాయకులు సంఘీ అశోక్, మర్రి మధు, సూర్య నాయక్, సురేష్ రెడ్డి, బాలు, సుధాకర్, మహేందర్, పారంద శ్రీను, అమల్, విష్ణు, రితిక్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు



**రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 5 (మనసులో మాట):** బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్ పేట డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో జరిగిన బిల్లుల కుంభకోణంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపి 10 మంది అధికారులను సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అవినీతి జరిగినా అధికారులు సహా సంబంధిత వ్యక్తులు, కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ పాలనలో అధికారులపై ఒత్తిడి చేసి నాయకులు అవినీతికి పాల్పడ్డారని... ఆ పాపం అధికారులకు అంటుకుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఎక్కడా లంచం లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు పనులు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని లక్ష్మారెడ్డి చెప్పారు. కాంగ్రెస్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, సి యం ఆర్ ఎఫ్, ఎల్ ఓసి సహా అన్నింటినీ నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వారు తెలిపారు.

# అతను తెలుగు తల్లి ప్రార్ధనా గీతం



(ఈనెల 8న శంకరం బాడి సుందరాచారి వర్ధంతి సంరద్భంగా....)

(ఎం విజయభాస్కర్, విజయనగరం)

## వైవిధ్యభరితజీవితం:

అతనొక సర్వర్, రైల్వే కూలీ...పత్రికలో అచ్చుతప్పులు దిద్దే ఫ్రూఫ్ రీడర్, వ్యాససాంగకర్త..అన్నింటి కంటే అతనే తెలుగుతల్లి మెడలో పూదండ.. మృధువైన పదాలు, మధురమైన శైలి, మంచి కల్పన కలిగిన కవి.....కరుణ రసాన్ని..ఆనందాన్ని ఒకేపాళ్ళలో అందిచగలిగిన ధీశాలి. అతని పేరే శంకరంబాడి సుందరాచారి. 1914 ఆగష్టు 10 న తిరుపతిలో జన్మించాడు.అతని మాతృభాష తమిళం. మదనపల్లెలో బిసెంట్ థియొసాఫికల్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివాడు. చిన్నతనం నుండే ఆయన స్వతంత్ర భావాలు కలిగి ఉండేవాడు. తెలుగు పలుకు, కవితాశక్తి, సౌకుమార్యం, మూటకట్టిన కవికోవిదుడు. తండ్రి మందలింపునకు కోపగించి, పంతానికి పోయి, ఇంటి నుండి బయటికి వెళ్ళి పోయాడు.భుక్తి కొరకు ఎన్నో పనులు చేసాడు. తిరుపతిలో హోటలు సర్వరుగా పనిచేసాడు. రైల్వే స్టేషనులో కూలీగా కూడా పనిచేసాడు. ఆంధ్ర పత్రికలో అచ్చుదోషాలు దిద్దేవాడిగా, ఉపాధ్యాయుడిగా, పాఠశాల పర్యవేక్షకుడిగా ఎన్నో వైవిధ్య భరితమైన పనులు చేసాడాయన. ఒకసారి మద్రాసు వెళ్ళాడు. ఆంధ్ర పత్రిక ఆఫీసుకు వెళ్ళి పని కావాలని అడిగాడు. దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వర రావు పంతులు "నీకు తెలుగు వచ్చా" అని అడిగాడు. దానికి సమాధానంగా "మీకు తెలుగు రాదా" అని అడిగాడు. ఆంధ్ర పత్రికలో ఉద్యోగం చేస్తుండగా, ఒక ప్రముఖునిపై పద్యం వ్రాయవలసి వచ్చింది. నేను వ్యక్తులపై పద్యాలు వ్రాయను అని భీష్మించుకుని, దాని కోసం ఆ ఉద్యోగాన్ని కూడా వదులుకున్నాడు సుందరాచారి. తరువాత విద్యాశాఖలో పాఠశాల పర్యవేక్షకుడిగా పనిచేసాడు.

## సుందరాచారి రచనలు:

మహాత్మా గాంధీ హత్య జరిగినపుడు ఆవేదన చెంది, బలిదానం అనే కావ్యం వ్రాసాడు. ఆ పద్యాలను పాఠశాలలో పిల్లలకు ఆయనే చదివి వినిపించాడట. ఆ పద్యాలలోని కరుణ రసానికి పిల్లలు రోదించారని ప్రముఖ రచయిత పులికంటి కృష్ణారెడ్డి చెప్పాడు.సుందర రామాయణం అనే పేరుతో రామాయణం రచించాడు. అలాగే సుందర భారతం కూడా వ్రాసాడు. తిరుపతి వేంకటేశ్వర స్వామి పేరు మకుటంగా శ్రీనివాస శతకం రచించాడు. ఇవే కాక జపమాల, బుద్ధగీతి అనే పేరుతో బుద్ధ చరిత్ర కూడా రాసాడు.రవీంద్రుని గీతాంజలిని అనువదించాడు. మూలంలోని భావాన్ని మాత్రమే తీసుకుని, భావం చెడకుండా, తెలుగు నుడికారం పోకుండా చేసిన ఆ స్వతంత్ర అనువాదం బహు ప్రశంసలు పొందింది. ఏకలవ్యుడు అనే ఖండకావ్యం, కెరటాలు అనే గ్రంథం కూడా రచించాడు. సుందర సుధా బిందువులు అనే పేరుతో భావ గీతాలు వ్రాసాడు. జానపద గీతాలు వ్రాసాడు, స్థల పురాణ రచనలు చేసాడు. ఇవే కాక అపవాదు, పేదకవి, నాస్వామి, నేటికవిత్వము, బలిదానము, కార్వేటి నగరరాజ నీరాజనము మొదలైనవి వీరి ఇతర రచనలు.సినిమాలకు కూడా పాటలు రాసాడు.

## వెండితెర దొంతరలలో...

మహాత్మాగాంధీ, బిల్హణీయం, దీనబంధు అనే సినిమాలకు పాటలు వ్రాసాడు. దీనబంధు సినిమాలో నటించాడు కూడా. సుందరాచారి "మా తెలుగు తల్లికి" గీతాన్ని 1942లో దీనబంధు సినిమా కోసం రచించాడు. కానీ ఆ చిత్ర నిర్మాతకు యుగళగీతంగా వాడడానికి నచ్చక పోవటం వల్ల ఆ సినిమాలో చేర్చలేదు. టంగుటూరి సూర్యకుమారి గ్రామఫోన్ రికార్డు కోసం ఆ పాటను మధురంగా పాడిన తరువాతనే ఆ గీతానికి గుర్తింపు లభించింది.ఒకసారి ఢిల్లీ వెళ్ళి అక్కడ నెహ్రూను కలిసాడు. తాను రచించిన బుద్ధ చరిత్ర లోని ఒక పద్యాన్ని ఇంగ్లీషులోకి అనువదించి ఆయనకు వినిపించాడు. నెహ్రూ ముగ్ధుడై ఆయనను మెచ్చుకుని 500 రూపాయలు బహూకరించాడు. జీవిత చరమాంకంలో ఒక రకమైన నిర్లిప్త జీవితం గడిపాడు. ఏప్రిల్ 8 న తిరుపతి, గంగుండ్ర మండపం వీధిలో నివాసముంటున్న ఇంట్లో మరణించాడు.

## రచనలకు..నీరాజనాలు:

తిరుపతి 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తిరుపతి పట్టణం తిరుచానూరు రోడ్డులోని అన్నపూర్ణేశ్వరి సర్కిల్‌లో సుందరాచారి జ్ఞాపకార్థం, ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆయన పట్ల కృతజ్ఞతాసూచకంగా విగ్రహం దగ్గర ధ్వనివర్ధకం ద్వారా నిరంతరం మా తెలుగు తల్లికీ పాట నిరంతరంగా ధ్వనించే ఏర్పాటు చేసింది.సాహితీ వ్యాసంగం శంకరంబాడి సుందరాచారి గొప్ప కవి. పద్య కవిత్వం ఆయనకు ప్రీతిపాత్రమైన కవితా ప్రక్రియ. పద్యాలలోనూ తేటగీతి ఆయన ఎంతో ఇష్టపడ్డ ఛందస్సు. తేటగీతిలో ఎన్నో పద్యాలు వ్రాసాడు. "నా పేరు కూడా (శంకరంబాడి సుందరాచారి) తేటగీతిలో ఇమిడింది, అందుకనే నాకది బాగా ఇష్టం" అనేవాడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి.. కూడా తేటగీతిలో రాసిందే. ఈ పద్యం ఆయన రచనలలో మణిపూస వంటిది. రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని రమ్యంగా వర్ణించిన నాలుగు పద్యాలు అవి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించి గౌరవించింది.



## ఇతర కవుల అభిప్రాయాలు:

స్వర్గీయ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి మృదువైన పదములు, మధురమైన శైలి, మంచి కల్పన కలిగి వీరి కవిత్వము అనందం నాపాదించకలిగి ఉంది.

కీ.శే.కవిసాంరాట్ విశ్వనాధ సత్యనారాయణ అన్నారు- తెలుగు పలుకుబై, కవితాశక్తి, సౌకుమార్యము, ఈమూడు గుణములు మూటకట్టి వీరు పొత్తములను రచించుచున్నట్లున్నది. ఈ యుగములో వీరిదొక ప్రత్యేక వాఙ్మయముగా ఏర్పాటు కాబోవుచున్నట్లున్నది. వీరిశైలి సంస్కృత సమాసములనుండియు, మారుమూల పదములనుండియు విడివడి సరళమైనది.

**గడియారం వేంకటశేషశాస్త్రి అంటారు:** ఈతని శైలి మిక్కిలి సరళమైనది. భాష సుగమనమైనది. ధార సహజమైనది. పోకడలు, ఎత్తుగడలు, అలంకారములు చమత్కారములు, మున్నగు ప్రసాధనము లన్నియు సుమచిత సన్నివేశములే భావ శ్రుతిలో మేళవించినవి.

రాయప్రోలు సుబ్బారావుగారు మాటలలో-సుందరాచారి సూక్తి ఎంత తేటగా సూటిగా వినబడుతుందో అంత స్ఫురితంగా సుదూరంగా ధ్వనిస్తుంది. ఇది ఈ కవి రచనలలోని అనన్య విశిష్టత.

**శ్రీమాన్ రాళ్ళపళ్ళి అనంతకృష్ణ శర్మ గారు:**తేటగీతుల తెలుగు తీదీపిరుచులయూట.. కొంకుల కొసరుల కాటుపడక సారతరమిది సుందరాచారి కవిత.

రచనల నుండి ఇవొక ఉదాహరణలు,తేటతెనుగు తనము పుణికిపుచ్చుకుని ఎదుటపడిన సుందరాచారి తాటకిని చూసి రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ ముక్కున వేలు వేసుకున్నాడు.

**బిరుదులు:**శంకరంబాడి సుందరాచారిని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము ప్రసన్న కవి అని గౌరవించింది. ఆయనను భావకవి అనీ, అహంభావకవి అనీ కూడా అనేవారు. సుందరకవి అన్నది ఆయన మరోపేరు.

# ఏపీఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఏఎస్ దినేష్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.

### అల్లూరి జిల్లా కలెక్టర్ నుండి పదోన్నతి

2013 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన దినేష్ కుమార్, గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరుగా సమర్థవంతంగా సేవలందించారు. అక్కడి నుండి పదోన్నతిపై ఆయన ఏపీఐఐసీ ఎండీగా నియమితులయ్యారు.

### పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి:

బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పారిశ్రామిక మౌలిక సదు-పాయాల కల్పన మరియు పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో, పారిశ్రామిక వేత్తలకు అవసరమైన వసతులను కల్పించడంలో ఏపీఐఐసీ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొని నూతన ఎండీకి శుభాకాంక్షలు తెలిపారు.



# ఎన్నికల వేళ భారీగా నగదు, మద్యం సీజ్

### 5 రాష్ట్రాల్లో రూ. 651 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం



**న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 5 (మనసులో మాట):** భారత ఎన్నికల సంఘం దేశంలోని అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల అసెంబ్లీ సాధారణ ఎన్నికలు, 6 రాష్ట్రాల్లో ఉపఎన్నికల నేపథ్యంలో భారీ స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తోంది. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, భయాందోళనలు లేకుండా జరగాలనే లక్ష్యంతో ఫ్లయింగ్ స్క్వాడ్లు (5,173) మరియు స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు (5,200) ఏర్పాటు చేయబడ్డాయి. ఫిబ్రవరి 26, 2026న ప్రారంభించిన ఎలక్ట్రానిక్ సీజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ఏప్రిల్ 5 వరకు మొత్తం సుమారు ₹651.51 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాలు మరియు ఇతర ఉచిత వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా ₹319 కోట్లు, తమిళనాడులో ₹170 కోట్లు, అసోంలో ₹97 కోట్లు, కేరళలో ₹58 కోట్లు, పుదుచ్చేరిలో ₹7 కోట్లు స్వాధీనం అయ్యాయి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలను పౌరులు "సీ విజిల్" యాప్ ద్వారా నివేదించవచ్చని కమిషన్ సూచించింది.

# కడపలో ఆర్టీసీ బస్సు ప్రమాదం

### డ్రైవర్ అప్రమత్తతపై మంత్రి మండిపల్లి ప్రశంసలు



**అమరావతి, ఏప్రిల్ 5:** కడప జిల్లాలో ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయన అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బస్సులో మంటలు చెలరేగిన సమయంలో డ్రైవర్ అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, ప్రయాణికులను కాపాడటంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 21 మంది ప్రయాణికులు ఉన్నారు. ఇంజిన్ నుంచి మంటలు రావడం గమనించిన డ్రైవర్, వెంటనే బస్సును ఆపి ప్రయాణికులను కిందకు దింపేశారు. "డ్రైవర్ అప్రమత్తత వల్లనే పెద్ద ప్రమాదం తప్పింది. 21 మంది ప్రయాణికులు ఎటువంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడటం ఊరటనిచ్చే అంశం" అని మంత్రి పేర్కొన్నారు. డ్రైవర్ చూపిన సమయస్ఫూర్తిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. బస్సు దగ్ధమైన ఘటనకు గల సాంకేతిక కారణాలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బస్సుల ఫిట్‌నెస్ మరియు నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రయాణికుల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## క్రీస్తు పునరుత్థాన ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్న

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** ఎల్బీనగర్ గుంటి జంగయ్య కాలనీ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన క్రీస్తు పునరుత్థాన ఆరాధన కార్యక్రమానికి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్బంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈస్టర్ యేసుక్రీస్తు పునరుత్థానాన్ని (చనిపోయి తిరిగి లేవడం) జరుపుకునే పవిత్రమైన పండుగ అని అన్నారు. ఇది ఆశ,నూతన జీవితం, దేవుని ప్రేమకు చిహ్నం. మరణంపై జీవం సాధించిన విజయానికి ప్రతీకగా, ఈస్టర్ విశ్వాసులకు కొత్త నిరీక్షణను, సంతోషాన్ని, ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవి కుమారు, క్రైస్తవ సభ్యులు డాక్టర్.కె.వి.ఎన్.జాకబ్, దేవానంద్, బి.వి.ప్రసాద్, సురేష్, ఎపాప్రా, ఏసుపాదం, సుదర్శన్, ఎన్.రంగారావు, జోసఫ్, సన్నీ, ఇస్సాకు, జాన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మేము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం

### వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి



**ఎల్బీనగర్ , ఏప్రిల్ 5 (మనసులో మాట):** వనస్థలిపురం సబ్ డివిజన్ పరిధిలోని వనస్థలిపురం, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ల సరిహద్దు కాలనీలలో వనస్థలిపురం ఏసీపి కాశిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా కాశిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు స్నేహపూర్వకంగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని వారు తెలిపారు. నేడు యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు. మారుమూల కాలనీలైన సామ నగర్, ముదిరాజ్ కాలనీ, సాయి నగర్ కాలనీ, తదితర కాలనీలలో సిబ్బందితో కలిసి వారు తిరిగి, ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఎస్ హెచ్ ఓ పి నాగరాజు గౌడ్, వనస్థలిపురం ఎస్ హెచ్ ఓ ఎస్ రవిబాబు, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీలో జగ్జీవన్ రామ్ జయంతి



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ప్రధాన కార్యాలయంలో ఆదివారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ (అడ్మినిస్ట్రేషన్) సత్యనారాయణ, యూబీడీ డైరెక్టర్, పీఆర్వో మొహమ్మద్ ఖాజా మొయిజుద్దీన్ పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన సామాజిక న్యాయం, దేశ నిర్మాణంలో చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. నేతలు ఆయన చిరస్మరణీయ వారసత్వాన్ని ప్రస్తావిస్తూ, సమానత్వం మరియు సమగ్ర అభివృద్ధి అనే ఆయన ఆదర్శాలను అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.

## ప్రజావాణికి సకాలంలో హాజరు కావాలి

**కొత్తగూడెం, ఏప్రిల్ 5 (మనసులో మాట):** ఏప్రిల్ 06 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన

# ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతిని పురస్కరించుకొని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ఎల్.బి.నగర్‌లోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మహోన్నత వ్యక్తిత్వం కలిగినవారని, వారు బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అర్పించిన మహానుభావులు అని కొనియాడారు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, పరిపాలన నిపుణుడు అయిన ఆయన, జాతీయ నాయకుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేస్తూ అణగారిన వర్గాల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడాల రమేష్, చింతల రవి కుమార్, నర్సింహా, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను విస్మరించింది

- కేసిఆర్ హయాంలోనే ఎస్సీలు అభివృద్ధి
- తెలంగాణ భవన్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి
- బిఆర్ఎస్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ పేరిట మోసపు మాటలు చెప్పి,ఎస్సీ ఎస్టీ వర్గాల ఓట్లతో గెలిచి,అధికారంలోకి వచ్చాక దళితులను విస్మరించిందని,కనీసం ఎస్సీ కార్పొరేషన్ లోన్లు ఇచ్చే పరిస్థితి కూడా లేదని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఈ రోజు తెలంగాణ భవన్ లో నిర్వహించిన,మాజీ భారత ఉప ప్రధాని,స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు 25 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా ఇస్తానని,విద్యార్థులకు 5 లక్షల వరకు పారితోషికం ఇస్తామని మోసం చేశారన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం బదులుగా, ఎస్సీ వర్గాలకు చెందిన యువకులను కోదాడలో కర్ల రాజేష్,ఎర్ర రాజశేఖర్ లను హత్య చేశారని ఆరోపించారు. గురుకులాల్లో చదువుకుందామని వెళ్తే కాంగ్రెస్ ప్రభుత్వం 128 మంది విద్యార్థులను చంపిందని,వందలాది విద్యార్థులకు విషాహారం పెట్టిందని గుర్తుచేశరు. ఇప్పటివరకు అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల కోసం చేసిందేమీ లేదన్నారు. ఎస్సీల ప్రభుత్వం,ఎస్సీ ఎస్టీలను అభివృద్ధి చేసే ప్రభుత్వం అని చెప్పుతూనే,బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తాళం వేసి బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు జగ్జీవన్ రామ్ సుదీర్ఘకాలం పాటు ఎంపిగా పని చేసి, భారత్ పాక్ మధ్య యుద్ధం కాలంలో రక్షణ మంత్రిగా దేశం కోసం ఎంతో సేవ చేశారన్నారు,ఉప ప్రధానిగా పని చేసిన ఆయన దేశంలోని అట్టడుగు వర్గాల పేదల కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయాలను నెరవేర్చిన పార్టీ కేవలం బిఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ గారు అడగకుండానే ఎస్సీలకు మూడెకరాల భూమి ఇస్తామని,అందుబాటులో లేకుండా భూస్వాముల నుండి కొనుగోలు చేసి ఇస్తామని చెప్పి భూపంపిణీ చేశారన్నారు. ఎస్సీలకు పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు 10 లక్షల రుణాలు పూర్తి సబ్సిడీతో ఇచ్చారని తెలిపారు.వందలాది గురుకుల పాఠశాలలు నెలకొల్పి నాణ్యమైన విద్య అందించారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ గార్ల కలలు నెరవేర్చేది కేవలం బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,మ్జీ జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమ,మాజీ బిసి కమీషన్ మెంబర్ కిషోర్ గౌడ్,మాజీ టిఎస్పిఎస్సీ మెంబర్ సుమిత్రానంద్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో ఘనంగా హిందూ కుటుంబాల మహా సమ్మేళనం

**గజ్వేల్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** హిందూ సమ్మేళన ఉత్సవ సమితి గజ్వేల్ వారి ఆధ్వర్యంలో గడప లోపల కులం గడప దాటితే హిందువులం అనే నినాదంతో హిందూ సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి, పిల్లలలో కుటుంబ విలువలు పెంచాలని చెప్తూ గజ్వేల్ లో ఘనంగా హిందూ కుటుంబాల మహాసమ్మేళనం నిర్వహించారు, మహిళలు సాంప్రదాయ దుస్తులతో, భగవద్గీత పారాయణం, సాంకృతిక కార్యక్రమాలు ఆటపాటలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి చిన్నారులు, భక్తి పాటలు పాడారు, పట్టణ ప్రముఖులు, పెద్దలు, మహిళలు, యువకులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు, హోమం నిర్వహించి, అల్పాహారం అందజేశారు,ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, సామాజిక సమరసత వేదిక నేతలు, ముఖ్య వక్తలు మాట్లాడుతూ సనాతన ధర్మ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సమరసత గురించి వివరించారు, నేటి తరం పిల్లలకు భారతీయ సంస్కృతి విలువలను చాటిచెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ ప్రతినిధులు,పెద్ద ఎత్తున హిందూ ఉత్సవ సమితి సభ్యులు, హైందవ సోదరులు, హిందూ సమాజం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు



### కొలంబియా బిజినెస్ స్కూల్ వేదికగా

# తెలంగాణ ప్రగతిని చాటిచెప్పిన కేటీఆర్

### అంతర్జాతీయ వేదికపై ఐటీ, లైఫ్ సైన్సెస్ వృద్ధిపై కేటీఆర్ ప్రసంగం

**న్యూయార్క్/హైదరాబాద్, ఏప్రిల్ 5 (మనసులో మాట):** అమెరికాలోని న్యూయార్క్ నగరంలో గల ప్రతిష్టాత్మక 'కొలంబియా బిజినెస్ స్కూల్'లో నిర్వహించిన 21వ వార్షిక 'ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్'లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా ప్రసంగించారు. స్వతంత్ర భారతదేశంలో అత్యంత విజయవంతమైన 'స్టార్టప్ స్టేట్' తెలంగాణ అని ఆయన ఈ సందర్భంగా అభివర్ణించారు. అంతర్జాతీయ ఇన్వెస్టర్లు, విద్యార్థులు, పారిశ్రామికవేత్తలతో నిండిన సభలో తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతిని ఆయన వివరించారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత దశాబ్ద కాలంలో జరిగిన అభివృద్ధిని కేటీఆర్ వివరిస్తూ.. "తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష మరియు పురోగతికి నిదర్శనం. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పరిపాలన, ఆవిష్కరణలు మరియు ఆర్థిక వృద్ధిలో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిచింది. మేము అవకాశాల కోసం ఎదురుచూడలేదు, పటిష్టమైన పాలసీల ద్వారా వాటిని సృష్టించాం" అని పేర్కొన్నారు. భారతదేశ సమాఖ్య స్ఫూర్తిని ప్రస్తావిస్తూ.. "భారతదేశం 28 ఇంజన్లు కలిగిన 'ఫార్ములా 1' రేసింగ్ కార్ లాంటిది. ప్రతి రాష్ట్రం తన ప్రత్యేక బలాలను వినియోగించుకుంటూ దేశ ప్రగతికి తోడ్పడాలి" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ పెట్టుబడులు చివరికి రాష్ట్రాలు మరియు నగరాల స్థాయిలోనే జరుగుతాయన్న నిజాన్ని కేంద్రం గుర్తించాలని ఆయన సూచించారు. తెలంగాణ సాధించిన గణాంకాలను కేటీఆర్ ఈ సందర్భంగా ప్రదర్శించారు. 2014లో రూ. 57,000 కోట్ల నుండి రూ. 2.72 లక్షల కోట్లకు వృద్ధి, ఐటీ ఉద్యోగాల సంఖ్య 3.23 లక్షల నుండి 10 లక్షలకు చేరిక, అమెజాన్ (ప్రపంచంలోనే అతిపెద్ద క్యాంపస్), గూగుల్, ఆపిల్, మెటా వంటి సంస్థల కీలక కార్యకలాపాలు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. ప్రపంచ వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 1/3 వంతు (ఏటా 10 బిలియన్ డోసులు) తెలంగాణలోనే తయారవుతున్నాయి. టీ-హబ్, వీ-హబ్, టీ-వర్క్స్ వంటి సంస్థల ద్వారా ప్రభుత్వం ఆవిష్కరణలకు పెద్దపీట వేసిందని, దీనివల్ల స్కైరూట్ ఏరోస్పేస్, డార్విన్ బాక్స్ వంటి యూనికార్న్ సంస్థలు హైదరాబాద్ నుండి పుట్టుకొచ్చాయని తెలిపారు. వ్యవసాయ రంగంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జరిగిన విప్లవాత్మక మార్పులను కూడా ఆయన వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫిన్‌టెక్,




అగ్రి-టెక్ వంటి రంగాల సమ్మేళనంతోనే తదుపరి వృద్ధి సాధ్యమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులు, నిపుణులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "కేవలం నేటి సమస్యల పరిష్కారమే కాదు, రేపటి అవసరాలకు తగిన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి" అని ఆయన యువతకు సూచించారు.

# చిన్నస్వామిలో పరుగుల వరద



## సీఎస్కేపై ఆర్సీబీ ఘన విజయం!



## 43 పరుగుల తేడాతో చెన్నై చిత్తు

### ఆకాశమే హద్దుగా చెలరేగిన టిమ్ డేవిడ్, పడిక్కల్, పాటిదార్.. 250 పరుగుల భారీ స్కోరు సాధించిన బెంగళూరు

### పోరాడి ఓడిన చెన్నై బ్యాటర్లు.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా టిమ్ డేవిడ్

**బెంగళూరు, ఏప్రిల్ 05:** ఐపీఎల్ టోర్నీలో భాగంగా ఆదివారం బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆసక్తికర పోరులో రాయల్ ఛాలెంజర్స్ (ఆర్సీబీ) అద్భుత విజయం సాధించింది. సూపర్ కింగ్స్ (సీఎస్కే) తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సత్తా చాటి 43 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. టాస్ గెలిచిన సీఎస్కే బౌలింగ్ ఎంచుకోగా.. మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 250 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం కొండంత లక్ష్య ఛేదనకు దిగిన సీఎస్కే 19.4 ఓవర్లలో 207 పరుగులకు ఆలౌట్ అయి పరాజయాన్ని మూటగట్టుకుంది.

#### ఆకాశమే హద్దుగా చెలరేగిన ఆర్సీబీ బ్యాటర్లు

తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ బ్యాటర్లు చిన్నస్వామి స్టేడియంలో పరుగుల వరద పారించారు. సీఎస్కే బౌలర్లను ఊచకోత కోస్తూ భారీ స్కోరుకు బాటలు వేశారు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన దేవదత్ పడిక్కల్ 29 బంతుల్లో 50 పరుగులు చేసి జట్టుకు శుభారంభం అందించాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన రజత్ పాటిదార్ కేవలం 19 బంతుల్లోనే అజేయంగా 48 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. చివర్లో విధ్వంసకర బ్యాటర్ టిమ్ డేవిడ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. 25 బంతుల్లోనే అజేయంగా 70 పరుగులు సాధించి సీఎస్కే బౌలర్లకు చుక్కలు చూపించాడు. సీఎస్కే బౌలర్లలో శివమ్ దూబే 2 ఓవర్లలో 30 పరుగులిచ్చి 1 వికెట్, జామీ ఓవర్టన్ 3 ఓవర్లలో 42 పరుగులిచ్చి 1 వికెట్, అన్షుల్ కాంబోజ్ 4 ఓవర్లలో 52 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టారు.





#### పోరాడి ఓడిన చెన్నై

251 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సీఎస్కేకు ఆశించిన స్థాయిలో శుభారంభం దక్కలేదు. అయితే మిడిలార్డర్ బ్యాటర్లు గట్టి పోటీ ఇచ్చారు. సర్ఫరాజ్ ఖాన్ 25 బంతుల్లో 50 పరుగులు చేసి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. ప్రశాంత్ వీర్ 29 బంతుల్లో 43 పరుగులు చేసి పోరాడాడు. చివర్లో జామీ ఓవర్టన్ కేవలం 16 బంతుల్లోనే 37 పరుగులు చేసి గెలుపు ఆశలు రేపినా.. మిగతా బ్యాటర్ల నుంచి తగిన సహకారం అందకపోవడంతో సీఎస్కే ఇన్నింగ్స్ 207 పరుగుల వద్ద ముగిసింది.

#### కట్టుదిట్టంగా ఆర్సీబీ బౌలింగ్

భారీ లక్ష్య ఛేదనలో ఉన్న సీఎస్కేను ఆర్సీబీ బౌలర్లు కట్టుదిట్టమైన బంతులతో కట్టడి చేశారు. కీలక సమయాల్లో వికెట్లు తీసి ప్రత్యర్థిని కోలుకోకుండా దెబ్బతీశారు. భువనేశ్వర్ కుమార్ 4 ఓవర్లలో 41 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి చెన్నై నడ్డివిరిచాడు. అభినందన్ సింగ్ 3.4 ఓవర్లలో 30 పరుగులిచ్చి 2 వికెట్లు తీయగా.. కృనాల్ పాండ్యా 3 ఓవర్లలో 36 పరుగులిచ్చి 2 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆర్సీబీ విజయానికి పునాది వేసిన టిమ్ డేవిడ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. సొంతగడ్డపై తమ జట్టు భారీ విజయం సాధించడంతో ఆర్సీబీ అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు.

## సొంతగడ్డపై చేతులెత్తేసిన సన్ రైజర్స్..

# లక్నో జయభేరి!





- ఆఖరి బంతి వరకు నరాలు తెగే ఉత్కంఠ
- 5 వికెట్ల తేడాతో ఎల్ ఎస్ జీ అద్భుత విజయం
- ఒంటరి పోరాటం చేసిన క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి
- అజేయంగా నిలిచి గెలిపించిన రిషబ్ పంత్
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా మహ్మద్ షమీ

**హైదరాబాద్, ఏప్రిల్ 5:** ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌కు చుక్కెదురైంది. లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన ఉత్కంఠ పోరులో సొంతగడ్డపై ఎస్ ఆర్ హెచ్ 5 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. టాస్ గెలిచిన ఎల్ ఎస్ జీ బౌలింగ్ ఎంచుకోగా.. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన లక్నో 19.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 160 పరుగులు సాధించి విజయకేతనం ఎగురవేసింది.

#### క్లాసెన్, నితీష్ పోరాటం.. షమీ మాయాజాలం

బ్యాటింగ్ కు దిగిన సన్ రైజర్స్ కు లక్నో బౌలర్లు చుక్కలు చూపించారు. టాప్ ఆర్డర్ తడబడినా.. హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి బాధ్యతాయుతంగా ఆడి స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. క్లాసెన్ 41 బంతుల్లో 62 పరుగులు సాధించగా, నితీష్ కుమార్ రెడ్డి 33 బంతుల్లో 56 పరుగులతో రాణించాడు. లియామ్ లివింగ్ స్టోన్ కేవలం 14 పరుగులకే వెనుతిరిగాడు. లక్నో బౌలర్లలో మహ్మద్ షమీ అద్భుతమైన స్పెల్ తో చెలరేగాడు. 4 ఓవర్లు వేసి కేవలం 9 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. ఆవేష్ ఖాన్, ప్రిన్స్ యాదవ్ తలో 2 వికెట్లు తీసి ఎస్ ఆర్ హెచ్ భారీ స్కోరు చేయకుండా కట్టడి చేశారు.





#### కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆదుకున్న పంత్

157 పరుగుల మోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన ఎల్ఎస్‌జీకి ఆశించిన శుభారంభం దక్కలేదు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రిషబ్ పంత్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. 50 బంతుల్లో అజేయంగా 68 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఐడెన్ మార్క్రమ్ 27 బంతుల్లో 45 పరుగులు సాధించి పంత్ కు చక్కటి సహకారం అందించాడు. చివర్లో అబ్దుల్ సమద్ 12 బంతుల్లో 16 పరుగులు చేశాడు. హైదరాబాద్ బౌలర్లలో హర్ష్ దూబే 2 వికెట్లు పడగొట్టగా, ఇషాన్ మలింగ, శివాంగ్ కుమార్ తలో 1 వికెట్ తీశారు. పొదుపుగా బౌలింగ్ చేసి సన్ రైజర్స్ నడ్డివిరిచిన మహ్మద్ షమీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# 'అందరూ మహేశ్‌బాబులు అయిపోదామనే'

**అడివి శేష్ 'డెకాయిట్' ట్రైలర్ లాంచ్**

**ఏప్రిల్ 10న గ్రాండ్ రిలీజ్**

''అది నాకు ఏం సేసుండాదో.. అదే సేస్తా'' అంటున్నారు కథానాయకుడు అడివి శేష్. ఇప్పుడాయన.. మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన పాన్ ఇండియా చిత్రం 'డెకాయిట్'. షానియల్ డియో తెరకెక్కించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. అనురాగ్ కశ్యప్, ప్రకాశ్‌రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ సినిమా ఈనెల 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. ''హరి పెళ్లి చేసుకుందామా. నువ్వు నేను ఓ బుడ్డోడు'' అని హీరోని మృణాల్ అడగడం.. ''బుడ్డది. చిన్ని జూలియట్ కావాలి కదా'' అని అతను బదుల్విడం.. కట్ చేస్తే ఆ ఇద్దరూ విడిపోవడం.. కథ ఒక్కసారిగా యాక్షన్ టర్న్ తీసుకోవడం.. ఇలా ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. తన జీవితం తనకు కావాలని ఒకరు.. బిడ్డ ప్రాణాల్ని కాపాడుకునేందుకు డబ్బు కావాలని మరొకరు చేసే పోరాటమే ఈ చిత్ర ప్రధాన ఇతివృత్తమని ఈ ప్రచార చిత్రాన్ని బట్టి అర్థమవుతోంది. ముఖ్యంగా జైలు సన్నివేశాలు.. ఛేజింగ్, యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాపై అంచనాలు పెంచేలా ఉన్నాయి. ''దుబాయ్ పోయే ముందు ఓ పనుండాది'', ''డ్రైవర్ నువ్వు.. దొంగ నేను'', ''అందరూ మహేశ్‌బాబులు అయిపోదామనే'' అంటూ ట్రైలర్‌లో శేష్ పేల్చిన డైలాగ్స్ ఆసక్తిరేకెత్తించేలా ఉన్నాయి.

# వారిపై చర్యలు తీసుకుంటాం

**'ఫౌజీ' టీమ్ వార్నింగ్**

ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఫౌజీ'. ఇందులో హీరో లుక్ ఏవిధంగా ఉంటుందో తెలియజేసే విధంగా ఇటీవల కొన్ని ఫొటోలు ఆన్‌లైన్‌లో లీకయ్యాయి. ప్రస్తుతం అవి నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం కీలక ప్రకటన విడుదల చేసింది. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారికి వార్నింగ్ ఇచ్చింది. ''మా సినిమా సెట్స్ నుంచి లీకైన ఫొటోలను ఆన్‌లైన్ వేదికగా కొన్ని ఖాతాలు సర్క్యులేట్ చేస్తున్నాయనే విషయం మా దృష్టికి వచ్చింది. ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్న వారికి ఇదొక వార్నింగ్. అనధికారిక కంటెంట్‌పై ఫిర్యాదు చేస్తాం. చర్యలు కూడా తీసుకుంటాం. ఇలాంటి లీకులు మా వర్క్‌ను దెబ్బతీస్తున్నాయి. వెండితెర వేదికగా ఒక అద్భుతాన్ని మీకు అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. మీ ఎదురుచూపులకు తగిన ఫలితాన్ని అందిస్తాం. కాబట్టి, దయచేసి ఇలాంటి లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేయకూడదని కోరుతున్నాం'' అని చిత్రబృందం పోస్ట్ పెట్టింది. దర్శకుడు హను రాఘవపూడి సైతం ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ''మీకు ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా ఒక విశేషమైన కంటెంట్‌ను అందించేందుకు మేమంతా ఎంతో శ్రమిస్తున్నాం. ఇదే మా విన్నపం. లీక్స్‌తో ఆ మ్యాజిక్‌ను పాడు చేయకండి'' అని కోరారు. 'ఫౌజీ' విషయానికి వస్తే.. 1940ల నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందుతోంది. ఇమాన్వీ కథానాయిక. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది.



# పూజా హెగ్డే.. మరో స్పెషల్ సాంగ్!

**ఈసారి విజయ్ దేవరకొండతో**

**'జిగేల్' రాణి సందడి**

**తమన్నాకు గట్టి పోటీనిస్తున్న బుట్టబొమ్మ**

హైదరాబాద్: టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే తన కెరీర్‌లో సరికొత్త ఇన్నింగ్స్‌ను వేగవంతం చేస్తోంది. ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలిగిపోయిన ఈ పొడుగుకాళ్ల సుందరి, ఇప్పుడు స్పెషల్ సాంగ్స్‌తో వెండితెరపై మంటలు పుట్టిస్తోంది. ఇప్పటికే 'రంగస్థలం'లో జిగేల్ రాణిగా, 'ఎఫ్ 3'లో మెరిసిన పూజ, ఇప్పుడు రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం 'రౌడీ జనార్ధన'లో స్పెషల్ సాంగ్‌లో మెరవబోతున్నట్లు సమాచారం. నిజానికి సౌత్ ఇండస్ట్రీలో ప్రస్తుతం హీరోయిన్ల కంటే స్పెషల్ సాంగ్స్‌లో మెరిసే భామలకే క్రేజ్ అధికంగా ఉంటోంది. మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఈ విషయంలో అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు ఆమెకు గట్టి పోటీనిస్తూ పూజా హెగ్డే దూసుకొస్తోంది. గతేడాది లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన 'కూలీ' చిత్రంలోని 'మోనిక' సాంగ్‌తో పూజ సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. ఆమె గ్రేస్, ఎనర్జీకి సౌత్ ఇండియా మొత్తం ఫిదా అయిపోయింది. రవి కిరణ్ కోల దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా తెరకెక్కుతున్న 'రౌడీ జనార్ధన' చిత్రంలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ హైలైట్‌గా నిలవనుంది. ఇప్పటికే ఈ పాటకు సంబంధించిన మ్యూజిక్ కంపోజిషన్ పూర్తయిందని, త్వరలోనే భారీ సెట్టింగ్‌లో దీని చిత్రీకరణ జరగనుందని ఫిలిం నగర్ వర్గాల సమాచారం. విజయ్ దేవరకొండ మాస్ ఇమేజ్, పూజా హెగ్డే గ్లామర్ తోడైతే ఈ పాట రికార్డులు సృష్టించడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమాగా ఉంది. ఒకవైపు లీడ్ హీరోయిన్‌గా అవకాశాలు కాస్త తగ్గుముఖం పట్టాయన్న ప్రచారం జరుగుతున్నప్పటికీ, స్పెషల్ సాంగ్స్ విషయంలో మాత్రం పూజ పేరు మార్మోగిపోతోంది. హీరోయిన్‌గా సినిమాలు చేస్తూనే, ఇలాంటి స్పెషల్ నంబర్ల ద్వారా తన పాపులారిటీని, మార్కెట్‌ను స్థిరపరుచుకుంటోంది. మరి 'రౌడీ జనార్ధన'లో పూజ చేయబోయే ఈ కొత్త హంగామా ఏ రేంజ్‌లో ఉంటుందో చూడాలి.





# శరవేగంగా 'వారణాసి'

**సెల్ఫీ వీడియో షేర్ చేసిన ప్రియాంక చోప్రా**

కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు రాజమౌళి కలయికలో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా చిన్న విరామం తర్వాత కొత్త షెడ్యూల్ ప్రారంభించుకుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో సిద్ధం చేసిన ప్రత్యేక సెట్‌లో మహేశ్, ప్రియాంక, పృథ్వీరాజ్‌లపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించి ప్రియాంక ఓ సెల్ఫీ వీడియో నెట్టింట పంచుకుంది. అందులో తను సెట్‌కు వెళ్తూ కారులోనే ఫేస్ మాస్క్ వేసుకుని షూట్ కోసం సిద్ధమవుతున్నట్లు కనిపించింది. ఆమె ఈ సినిమాలో మందాకినిగా యాక్షన్ పాత్రలో అలరించనుంది. రుద్రగా.. శ్రీరాముడిగా మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఇది ప్రపంచంతో పాటు కాలాల్ని చుట్టేసే సాహసికుడి కథగా ముస్తాబవుతున్నట్లు తెలిసిందే. భారీ బడ్జెట్‌తో అంతర్జాతీయ సినిమాగా నిర్మితమవుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న థియేటర్లలోకి రానుంది.



# 15 ఏళ్ల వయసులోనే అశ్లీల సైట్‌లో నా ఫొటో

**నటి జాన్వీ కపూర్ ఆవేదన**

ముంబై: ప్రస్తుత కాలంలో సెలబ్రిటీలను వేధిస్తున్న 'డీప్‌ఫేక్' ముప్పుపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కేవలం 15 ఏళ్ల వయసులో స్కూల్‌లో చదువుకుంటున్నప్పుడే అశ్లీల వెబ్‌సైట్‌లో తన మార్ఫింగ్ ఫోటోను చూసి దిగ్భ్రాంతికి గురయ్యానని ఆమె వెల్లడించారు. ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె, సోషల్ మీడియాలో నైతికత లోపించడం వల్ల ఎదురవుతున్న సమస్యలను వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి ఘటనను గుర్తుచేసుకుంటూ.. "అప్పుడు దాన్ని డీప్‌ఫేక్ అంటారో లేదో నాకు తెలియదు కానీ, ఎవరో నా ఫోటోను అశ్లీల వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. ఆ విషయం తెలిసినప్పుడు నాకు ఏమీ అర్థం కాలేదు, ఎంతో బాధపడ్డాను. సోషల్ మీడియాలో కనీస నైతికత లేదని ఆ రోజే నాకు అర్థమైంది. సెలబ్రిటీగా ఉండాలంటే ఇలాంటి మూల్యం చెల్లించుకోక తప్పదని భావించాను" అని జాన్వీ పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వల్ల తన ప్రశాంతత కరువైందని ఆమె తెలిపారు. "డీప్‌ఫేక్ కారణంగా ఇప్పటికీ సమస్యలు ఎదుర్కొంటున్నాను. కొన్నిసార్లు అధికారిక న్యూస్ పేజీలు కూడా నా ఏఐ ఇమేజ్‌లను ఒరిజినల్ అనుకుని వాడేస్తుంటాయి. ఆ ఫోటోలను నేనే స్వయంగా షేర్ చేసినట్లు ప్రచారం జరుగుతుంటుంది. దీనివల్ల నా వర్క్ లైఫ్‌లో కూడా సమస్యలు వస్తున్నాయి. ఈ బాధను బయటపెట్టి గట్టిగా చెప్పాలని ఉన్నా, కొన్నిసార్లు నా గొంతు నొక్కేస్తున్నట్లు అనిపిస్తుంది" అని ఆమె వివరించారు. ఇక సినిమాల విషయానికి వస్తే, జాన్వీ కపూర్ ప్రస్తుతం 'పెద్ది' అనే చిత్రం కోసం పనిచేస్తున్నారు. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ ఇలాంటి అశ్లీల మార్ఫింగ్ దాడుల నుండి మహిళలకు, ముఖ్యంగా సెలబ్రిటీలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె వ్యాఖ్యలు మరోసారి చర్చకు దారితీశాయి.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861